సమావేశము - I
వాల్యూం - I
నెం. 5

వెల : రూ. 121-00
20 డిశంబర్, 2023
బుధవారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. సంతాప ప్రతిపాదనలు (సభాపతి స్థానం నుండి) ... 01

2. లఘు చర్చ : ... 02

"తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు – శ్వేత పత్రం" పై లఘు చర్చ

***

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(మొదటి సమావేశము - ఐదవ రోజు)

బుధవారం, డిశంబర్ 20, 2023

(సభ ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER:- Please resume your seats. There are some announcements.

ANNOUNCEMENTS

I am to announce to the House that Sri Akbaruddin Owaisi, Member of Legislative Assembly, has been recognized as the Floor Leader of All India Majlis-E-Ittehadul Muslimeen(AIMIM) in the Telangana Legislative Assembly as per the communication received by me from the General Secretary, AIMIM party.

I am to announce to the House that Sri Kunamneni Sambasiva Rao, Member of Legislative Assembly, has been nominated as Leader of Legislative Party of Communist Party of India in the Telangana Legislative Assembly as per the communication received by me from the State Secretary, Communist Party of India.

సంతాప ప్రతిపాదనలు

1. మెదక్ జిల్లా, పూర్వ రామాయంపేట్ శాసనసభ నియోజకవర్గపు మాజీసభ్యులు శ్రీ రామన్నగారి శ్రీనివాస్‌రెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ రామన్నగారి శ్రీనివాస్‌రెడ్డి గారు 1985 నుండి 1989 సంవత్సరం వరకు పూర్వ రామాయంపేట్ శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు 1971వ సంవత్సరం చేగుంట ఉపసర్పంచ్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. రెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023వ సంవత్సరం సెప్టెంబరు 21వ తేదీన మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు.

2. వికారాబాద్ జిల్లా పరిగి శాసనసభ నియోజకవర్గపు మాజీసభ్యులు శ్రీ కొప్పుల హరీశ్వర్ రెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కొప్పుల హరీశ్వర్ రెడ్డి గారు 1985 నుండి 1989 సంవత్సరం వరకు, 1994 నుండి 1999 సంవత్సరం వరకు, 1999 నుండి 2003 సంవత్సరం వరకు, 2004 నుండి 2009 సంవత్సరం వరకు మరియు 2009 నుండి 2014 సంవత్సరం వరకు పరిగి శాసనసభ నియోజక వర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు.

శ్రీ కొప్పుల హరీశ్వర్ రెడ్డి గారు 1972 నుండి 1977 సంవత్సరం వరకు పరిగి ఉప సర్పంచ్‌గా 1977 నుండి 1983 సంవత్సరం వరకు సర్పంచ్‌గా పనిచేశారు. వీరు 1986 నుండి 1988 సంవత్సరం వరకు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా, 1988 నుండి 1999 సంవత్సరం వరకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా పనిచేశారు. 1994 నుండి 1999 సంవత్సరం వరకు రాష్ట్ర ఆర్థిక సంస్థ అధ్యక్షుడిగా, 2001 డిశంబరు 31 నుండి 2003వ సంవత్సరం, నవంబరు 14 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. వీరు నిత్యం ప్రజలలో ఉంటూ తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023, సెప్టెంబరు 22వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరాలు.

3. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం శాసనసభ నియోజకవర్గపు మాజీ శాసనసభ సభ్యురాలు శ్రీమతి కుంజా సత్యవతి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీమతి కుంజా సత్యవతి గారు 2009 నుండి 2014 సంవత్సరం వరకు భద్రాచలం శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు 1988 నుండి 1994 సంవత్సరం వరకు ఐద్వా భద్రాచలం డివిజన్ సెక్రటరీగా, 1994 నుండి 2000 సంవత్సరం వరకు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, 2000 నుండి 2005 సంవత్సరం వరకు భద్రాచలం ఎంపిపిగా, 2006 నుండి 2008 సంవత్సరం వరకు ఐద్వా సెంట్రల్ కమిటీ మెంబరుగా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023 అక్టోబరు 16వ తేదీన మరణించారు. వీరి వయస్సు 52 సంవత్సరాలు.

శ్రీయుతులు శ్రీ రామన్నగారి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మరియు శ్రీమతి కుంజా సత్యవతి గార్ల ఆత్మకు శాంతి చేకూరేందుకు రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

11.10 ఉ. **మిస్టర్ స్పీకర్** :- సభ్యులకు ఒక విజ్ఞప్తి. సాధారణ ఎన్నికల తరువాత ఏర్పడిన ఈ మూడవ శాసనసభలో గతంలో అనేక పర్యాయాలు ఎన్నుకోబడి, విశేష అనుభవం గడించిన వారితోపాటు 57 మంది కొత్తగా ఎన్నుకోబడినవారు కూడా ఉన్నారు. అలా ఈ శాసనసభ పాత, కొత్తల మేలు కలయిక. ఒక సభ్యుడు ఉపన్యసించేటప్పుడు ఇతర సభ్యులు వారికి ఆటంకం కలిగించకుండా, వ్యాఖ్యానాలు (రన్నింగ్ కామెంటరీలు) చేయకుండా సావధానంగా ఆలకిస్తే, ఒక అర్థవంతమైన చర్చ జరిగి, ప్రజలకు ఒక మంచి సందేశాన్నిచ్చిన వారమవుతాము. అంతేగాకుండా అనుభవజ్ఞులైన సభ్యుల ప్రసంగాలు కొత్తగా ఎన్నిక కాబడిన సభ్యుల పరిణతికి ఉపయోగపడే విధంగానూ ఉంటాయి. దయచేసి ఈ సూచనను సభ్యులందరూ గమనించి, సభకు, సభాపతికి సహకరించి, ఈ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని సంరక్షించవలసిందిగా కోరుతున్నాను.

Now, Short Discussion on Telangana State Finances- White Paper. Opening remarks by the Deputy Chief Minister Sri Mallu Bhatti Vikramarka garu.

SHORT DISCUSSION ON TELANGANA STATE FINANCES - WHITE PAPER

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ దానం నాగేందర్‌గారి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడొచ్చు. మాకేం అభ్యంతరం లేదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నాగేందర్‌గారు మాట్లాడతానంటే మాకేం అభ్యంతరం లేదు. వారేదో సబ్మిషన్ చేస్తామంటున్నారు. చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- నాగేందర్ గారూ, మాట్లాడండి.

శ్రీ దానం నాగేందర్:- ధన్యవాదాలు సార్. ఉపముఖ్యమంత్రిగారికి కూడా మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సార్ ఇప్పుడే మీరు చెప్పారు– చర్చలన్నీ

అర్థవంతంగా జరగాలని, నిర్మాణాత్మకమైన సూచనలు రావాలని కోరారు. అయితే ఎప్పుడైతే ట్రెజరీ బెంచెస్ నుండి ప్రొవొకేషన్స్ వస్తాయో, అప్పుడే ఇక్కడి నుండి రియాక్ట్ అవుతారు. మేము కోరేది ఏమిటంటే ఈ సభ ద్వారా ప్రజలకు ఒక మంచి సంకేతం పంపాలని. మా ప్రతిపక్షం కోరేది ఏమిటంటే ప్రజలకు మీరు ఏవైతే వాగ్దానాలు ఇచ్చారో వాటిని పూర్తిచేయాలి. మీరు చెప్పాలనుకున్నది చెప్పండి. మీరు చెప్పిన తరువాత, మా నుండి మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్స్ అనేది చాలా ఇంపార్టెంట్. క్లారిఫికేషన్స్ ఎప్పుడు అడుగుతామంటే మాకు సరైనటువంటి సమాధానాలు రానప్పుడు. కాని క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇవ్వనందుకు చాలా తప్పుడు సంకేతాలు పోయినాయి. మొన్న ముఖ్యమంత్రిగారే చెప్పారు– మీరు నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ఇవ్వండి, తప్పకుండా స్వాగతిస్తాము అని. అవి ఇవ్వడానికి మాకు అవకాశం ఇచ్చినట్లయితే మేము చెబుతాము. ఒక మంచి సాంప్రదాయం నెలకొల్పడానికి ఈ సభ వేదిక కావాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర) :- అధ్యక్షా, ఎన్నో కలలు, ఎన్నో ఆశలు, ఎన్నో ఆకాంక్షలతో ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాలు మార్పు చెందాలని నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవంతో కూడినటువంటి తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని, అందులో అందరూ అభివృద్ధి చెందాలనే టటువంటి ఆశతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఒక దశాబ్ద కాలం పాలన చేసినటువంటి గత ప్రభుత్వం, మనం తెచ్చుకున్నటువంటి ఈ రాష్ట్ర వనరులని, ఆర్థిక మరియు సహజ వనరులని, మానవ వనరులని అన్నిటిని కూడా అనుకున్న లక్ష్యాల దిశలో నడిపించకపోవడం వల్ల, కన్న కలలు అన్నీ కూడా కల్లలు గానే మిగిలిపోయాయి.

ఈరోజు ఆర్థిక పరిస్థితిని ఒకసారి చూస్తే, చివరికి రోజువారీ ఖర్చులకి కూడా ways and means ద్వారానో, O.D. ద్వారానో డబ్బులు తెచ్చుకుని పాలన చేసుకోవలసిన దుస్థితిలో ఈరోజు ఈ రాష్ట్రపరిస్థితి ఉంది. ఇటువంటి దుస్థితి రావడం నిజంగా తెలంగాణ ప్రజల యొక్క దురదృష్టంగా నేను భావిస్తున్నాను. అందుకే ఈ దశాబ్ద కాలంలో జరిగినటువంటి ఆర్థిక అరాచకత్వాన్ని, జరిగినటువంటి తప్పిదాలను రాష్ట్ర ప్రజలందరికీ తెలియపరచవలసిన బాధ్యత, అవసరం ఈ తెలంగాణ ప్రజల కలలు, ఆశలు, కోరికలు తీర్చాలనే ఆలోచనతో, లక్ష్యంతో, తెలంగాణ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీగా మా అందరి ముందు ఉన్నటువంటి బాధ్యతగా మేము భావిస్తున్నాము. అందుకోసమే ఈ రాష్ట్రప్రజల ఆకాంక్షలను, కోరికలను నెరవేర్చడం కోసం ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితి ఏమిటి, ఇక్కడినుండి మనం మొదలుపెడితే మన భవిష్యత్తు నిర్మాణం చేసుకోవడం కొరకు ఏ రకంగా అడుగులు వేయాలి, ఏ రకమైనటువంటి ఆలోచనలు చేసుకోవాలి అని ఈ పవిత్రమైనటువంటి శాసనసభలో వాస్తవ పరిస్థితులను ఈ సభ దృష్టికి, సభ ద్వారా రాష్ట్రప్రజలకు కూడా తెలియజెప్పి, ఇక్కడనుండి కొత్త జీవితాన్ని, మార్పుని కోరుకుంటూ, ప్రజలు ఇచ్చిన తీర్పుకి సహేతుకమైన పాలన అందించాలనే ఒక ఆలోచనతో ఈరోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి అన్ని విషయాలు కూలంకషంగా, శ్వేతపత్ర రూపేణా ఈ సభలో ప్రవేశపెడుతూ, మీద్వారా గౌరవ శాసన సభ్యులందరినీ, ముఖ్యంగా ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ్యులు, ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలనే ఆలోచన కలిగిన ప్రతి సభ్యుడికి, తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అద్భుతమైన పురోగమనాన్ని సాధించడం కోసం మనందరం ప్రయత్నం చేయాలని, ప్రతి సభ్యుడికి మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మేము ఈ సభలో ప్రవేశపెడుతున్న ఈ వైట్ పేపర్‌ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని, అర్థం చేసుకుని, భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్ర ప్రజలందరి అభివృద్ధి కోసం సహేతుకమైన సలహాలు, సూచనలు ఇస్తారని నేను ఆశిస్తూ, ఈ షార్ట్ డిస్కషన్ క్రింద తీసుకున్న White Paper on Finances పైన చర్చ మొదలుపెట్టవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

MR. SPEAKER:- Now Short Discussion. శ్రీ టి. హరీశ్‌రావు గారూ..

శ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట) :- అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు 42 పేజీల బుక్కును మాకిచ్చి, నాలుగు నిమిషాలు కాలేదు. కనీసం ఇది మేము చదవకుండానే ఈరోజు మమ్మల్ని మాట్లాడమనేటటువంటి పరిస్థితి. నిన్నటి నుండి నేను మన అసెంబ్లీ సెక్రటరీగారిని, వారి కార్యాలయాన్ని కూడా దీని గురించి అడుగుతూ వచ్చాను. ఈ నోట్‌ను ఈ రోజు సభలో వారు లేచి మాట్లాడ్డం ప్రారంభించిన తరువాత మాకు ఇచ్చారు. కాని how a Member can speak on the subject? నేను మీతో కోరేది ఒక్కటే. భవిష్యత్తులోనైనా At least ప్రభుత్వం టేబుల్ మీద పెట్టే పేపర్‌ను ముందురోజు సభ్యులకు ఇచ్చినట్లయితే సభ్యులు ప్రిపేర్ అయి, రావడానికి ఉంటుంది.

రెండవది అధ్యక్షా. మీకొక సబ్మిషన్. మీరు ఇంతకుముందు చెప్పారు– కొత్త సభ్యులు 57 మంది ఉన్నారు, వాళ్లు కూడా చక్కగా నేర్చుకోవాలి, మీరందరూ సహకరించాలన్నారు. తప్పకుండా మేము సహకరిస్తాము.

11.20 ఉ. మీరు కూడా దయచేసి సభ్యుల హక్కులను కాపాడాలి. ప్రొటెస్ట్ అనేది సభ్యుల యొక్క హక్కు, ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో సభ్యులు సంతృప్తిపడనప్పుడు ప్రొటెస్ట్ చెప్పే హక్కు సభ్యులకు తప్పకుండా ఉంటుంది. చాలా సంవత్సరాల నుంచి మీరు, మేము సభలో ఉన్నాము. ఎప్పుడైనా సభ్యులకు ప్రొటెస్ట్ మీద తప్పకుండా అవకాశం ఇస్తారు. కానీ మొన్న దురదృష్టశాత్తు మీరు అవకాశం ఇవ్వలేకపోయారు. భవిష్యత్తులోనైనా సభ్యుల హక్కులు కాపాడాలని సభను మరింత హుందాగా నడపాలని, దానికి మాపూర్తి సహకారం అందిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇక సబ్జెక్ట్‌లోకి వెళితే .....

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవ సీనియర్ శాసన సభ్యులు హరీష్‌రావుగారు చర్చకు సంబంధించిన అంశం విషయంలో ఇప్పుడే ఈ శ్వేతపత్రంపైన చర్చ మొదలుపెట్టి, వెంటనే ఈ పేపర్స్ టేబుల్ చేయడం జరిగిందని చెప్పారు. వారికి కూడా తెలుసు, వారికి కూడా చాలా అనుభవం ఉన్నది. గతంలో అన్ని సందర్భాలల్లో, ఒక్క సందర్భం తప్ప అన్ని సందర్భాలల్లో కూడా ప్రతి లఘు చర్చపైన చర్చ మొదలవుతూనే పేపర్స్ లెయిడ్ చేయడం జరిగింది. అనేక సందర్భాలల్లో మేము ప్రతిపక్షంలో ఉండి కూడా పెద్దలు హరీష్‌రావుగారు చెప్పినట్లు మేము కూడా అదే విధంగా ప్రస్తావన తీసుకొచ్చాము. కానీ మేము మార్పు తీసుకొచ్చే ప్రయత్నంలోనే ఉన్నాము. తప్పకుండా వారు చెప్పిన ఒక పాజిటివ్ అంశాన్ని కూడా మీరు అనుమతిస్తే వచ్చే బడ్జెట్ సమావేశం నుంచి వారు చెప్పినట్లు తప్పకుండా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాము. We are open for any discussion. Positive criticism, constructive criticism చేస్తే we are open, కానీ instigate చేసే ఒక కార్యాచరణ తీసుకుంటే మాకు, మా గౌరవసభ్యులు instigate అవడానికి అవకాశం ఉంటుంది కనుక నేను గౌరవసభ్యులను కోరుతున్నాను. వారు చెప్పింది మేము గత శాసనసభ సమావేశాల సందర్భంలో కూడా అడిగాము. dissent చెప్పడానికి అవకాశం ఉండాలని, వాయిస్ ఉండాలని చెప్పాము. తప్పకుండా వారు చెప్పిన ఒకసూచనను మీరు అనుమతిస్తే మేము పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I thank you very much for giving me the opportunity. I would like to make a small request. The Hon'ble Legislative Affairs Minister saheb has just now mentioned about laying of a statement by Government for short discussion. But Sir, as we all know, this is a very important subject. We have to go through 40 pages of the book. Through you, I would like to make one request. If you can give us tea break of at least 40 minutes or one hour, we will be able to read the entire book and come up with good suggestions as constructive Opposition. Without reading, I don't think we will be making any fruitful discussion.

Sir, in the month of August, 2023 we had Assembly Session. All the details of the Finances were laid on the Table of the House in that Session. Now if we have to talk, we would be talking based on the information we were

provided in the month of August. But, Sir, we would like to talk on this book with updated information. If everybody agrees, I once again request the Hon'ble Chief Minister saheb and Hon'ble Finance Minister saheb to at least give a tea break of 40 minutes or one hour so that we can read the entire book and come up with good suggestions. Thank you.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, హరీష్‌రావుగారు, అక్బర్‌గారు చెప్పిన విధంగా మాకు కూడా కొద్దిగా ఇబ్బందికరంగా ఉన్నది. దయచేసి ఈ రోజు లఘు చర్చకు సంబంధించిన శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రిగారు వారి వివరణ మొదట ఈ నోట్ రూపంలో కాకుండా వారు ప్రసంగం రూపంలో ఈ పూట మాట్లాడిన తర్వాత కొద్దిగ మాకు మాట్లాడటానికి రేపటివరకు అవకాశం ఇస్తే ఈ విషయంపై సమగ్రమైన చర్చలు జరగడానికి అవకాశం ఉంటుందని నా భావన. ఆ మేరకు మీరు పరిశీలన చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, పెద్దలు అక్బరుద్దీన్‌గారు, సాంబశివరావుగారు చెప్పిన విషయాలకు సంబంధించి, మొత్తం శాసనసభ వ్యవహారాలకు సంబంధించి ఒక మార్పు తీసుకొని రావాలనే అంశంతో ఈ రోజు వారు చెప్పిన సలహా, సూచనలు తప్పకుండా మీరు అనుమతిస్తే వారు చెప్పిన సలహా ప్రకారం మీరు టీ బ్రేక్ ఇస్తే బాగుంటుంది. మేము ఒక మంచి ఆలోచనతోనే రాబోయే కాలంలో ఈ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచే ప్రయత్నంలో ముందుకు వెళుతున్న తరుణంలో వారిచ్చే సలహా, సూచనలు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నాము కాబట్టి మీ అనుమతితో తప్పకుండా టీ బ్రేక్ తరువాత చర్చను మొదలుపెడదాము. పెద్దలు హరీష్‌రావుగారికి సమయం అవసరం లేదు, ఎందుకంటే వారు అనుభవజ్ఞులు, వారు ఆర్థికశాఖ మంత్రిగా పనిచేశారు.

MR.SPEAKER:- Now Tea break for 30 minutes.

(The House then adjourned at 11.26 AM for tea break)

(టీ విరామానంతరం సభ మధ్యాహ్నం 12.47 నిమిషాలకు పునః ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ :- శ్రీ హరీష్‌రావు గారు..

లఘు చర్చ

"తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు – శ్వేత పత్రం" పై లఘు చర్చ

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం నుంచి తెలంగాణ ప్రజలు, తెలంగాణ రాష్ట్రం ఎంతో ఆశిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు కల్పించడంతో ప్రజలు వాటిని నమ్మి అధికారంలోకి తెచ్చారు. ప్రజలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, వారి పాలనలో తెలంగాణ మరింత అభివృద్ధిని, సంక్షేమాన్ని, ఉన్నతిని సాధించాలని బీఆర్ఎస్ పార్టీ ఆకాంక్షిస్తోంది. రాజకీయ కారణాల రీత్యా కాంగ్రెస్ నాయకులు అవునన్నా, కాదన్నా, ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలపడటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన పునాదులు వేసింది. సువిశాలమైన ప్రగతిదారులను నిర్మించింది. కొత్త ప్రభుత్వం ఆ దారుల వెంట ముందడుగు వేస్తూ, ప్రజలే కేంద్రంగా పని చేయాలనేటువంటిది మా కోరికే కాదు ప్రజల కోరిక కూడా. రాజకీయ కక్ష్యల చుట్టూ పరిభ్రమించే వైఖరికి భిన్నంగా అభివృద్ధి కక్ష్యలో పరిభ్రమిస్తే వారికి మంచిది, ప్రజాసామ్య వ్యవస్థలకు మంచిది, ప్రజలకు కూడా మంచిది అధ్యక్షా. కాని ఈ సభలో మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడినటువంటి తీరు గాని, ఈ శ్వేతపత్రం తీరును చూస్తుంటే, ప్రజలు – ప్రగతి అనే కోణం కన్నా రాజకీయ ప్రత్యర్థుల మీద దాడి, వాస్తవాల వక్రీకరణ కోణమే కనబడుతున్నది. ఎందుకంటే, ఈరోజు ఈ ఆర్థిక శ్వేతపత్రం ఒకసారి మనం చూసినట్లయితే చాలా విషయాలున్నాయి. మాకు ఇచ్చిన కొద్ది సమయంలో.... ఎందుకంటే, ఈ దేశంలోనే అనేక రాష్ట్రాల వివరాలు చాలా కన్వేనియంట్‌గా వాళ్లకు అవసరమైనవి ఇందులో పొందుపరిచే ప్రయత్నం చేశారు. బడ్జెట్ ఎస్టిమేట్స్ అండ్ ఎక్స్‌పెండీచర్‌కి సంబంధించి మేము

కాగ్ రిపోర్టు ఇప్పుడే నెట్‌లో నుంచి ప్రింట్ అవుట్ తీసి చూస్తే, కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.2,31,142కోట్లు ఉంటే, శ్వేతపత్రంలోని పేజీ నెం.5లో ఇక్కడ రూ.2,31,642కోట్లుగా చూపించారు. ఎక్స్‌పెండీచర్ విషయంలో కూడా కాగ్ నివేదిక ఆధారంగా ఎక్స్‌పెండీచర్ రూ.2,54,525 కోట్లు ఉంటే, ఇందులో రూ.2,61,932కోట్లుగా చూపించారు. అంటే ఈ కాగ్ రిపోర్టును బట్టి చూస్తే దాదాపు రూ.7,000కోట్లు ఎక్స్‌పెండీచర్ ఎక్కువగా చూపించారు. మొత్తంగా తప్పుల తడకతో ఈ వివరాలను వాళ్లు పొందుపరిచారు. ఇదంతా కేవలం గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ధోరణి కనబడుతున్నది.

12.50 మ. అదేవిధంగా ఇందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యయం తెలంగాణ రాష్ట్రం వాటా 1956-57 నుండి 2013-2014 వరకు 41.68శాతం ఖర్చు చేసినట్లు గంపగుత్త లెక్క తీసిన విషయం మనందరికి తెలుసు. వాస్తవానికి ఈ తెలంగాణ ఉద్యమం ఎందుకొచ్చింది, ఈ పోరాటాలు ఎందుకొచ్చినవి, 1969లో ఎందుకు పోరాటం చేశాము. తెలంగాణ రాష్ట్ర నిధులను తెలంగాణ ప్రాంతానికి ఖర్చు చేయాలనే జెంటిల్‌మెన్ అగ్రిమెంటును అమలు చేయకపోవడం వలన ఆరోజు తెలంగాణ ఉద్యమం వచ్చింది. దాని మీద గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు కూడా వేసింది. అప్పుడున్న కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లలిత్ కుమార్ కమిటీ, సుప్రీంకోర్టు జడ్జి వసిష్ఠ భార్గవ కమిటీ రిపోర్టు గానీ, బిపిఆర్ విఠల్ గారి రిపోర్టు గానీ .. అన్ని రిపోర్టులలో ఏముందంటే తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు పెట్టారని అన్ని రిపోర్టులు చెప్పినట్లుగా చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఈ రిపోర్టులలో లలిత్ కుమార్ కమిటీ 1956-58 పీరియడ్‌లో ఒక రిపోర్టు ఇచ్చారు. ఇందులో ఏముందంటే తెలంగాణ రెవిన్యూ ఇన్‌కమ్ నూటరెండు కోట్ల రూపాయలైతే మరి తెలంగాణ ఫండ్స్ ఇన్ ఆంధ్రా రీజియన్ 34.09 కోట్ల రూపాయలని రిపోర్టు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జస్టిస్ భార్గవ కమిటీలో కూడా వివరాలన్నీ తేల్చారు. ఇదంతా నేను ఎందుకు చెబుతున్నానంటే మీరు ఇక్కడ 41.68శాతం తెలంగాణలో ఖర్చు పెట్టారని లెక్క చూపారో అది శుద్ధ తప్పు, కావాలంటే దీని మీద ఒక హౌస్ కమిటీ వేసి లెక్కలన్నీ తీద్దాం, నిజంగా ఎంత ఖర్చు అయిందో కావాలంటే మేము చూపించడానికి, రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు 41.68శాతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు అయిందని అది మెరుగుగా ఉందని చూపించే ప్రయత్నం చేశారు which is totally false and wrong. అంటే బేసికల్లీ ఇంకొకటి జరిగింది. మాకు తెలిసిన సమాచారం మేరకు నీరు రిపోర్టు అంతా తెలంగాణ అధికారుల మీద నమ్మకం లేక మన ముఖ్యమంత్రి గారి పాత గురువు గారి శిష్యులు ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఒక సస్పెండ్ అయిన ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులను పెట్టి ఇదంతా కుక్‌డప్ స్టోరీని తయారు చేసి ప్రజల ముందుకు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ వివరాలు వాస్తవాలు వచ్చినపుడు నేను బయట పెడుతాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అందుకే మాకు తెలిసిన సమాచారం మేరకు అని అన్నాను . పేర్లు చెప్పమంటే చెబుతాను, ఆధారాలు చూపిస్తాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- ఆబ్జెక్షన్ సార్, సమాచారం పూర్తిగా సేకరించిన తరువాత వారు మాట్లాడితే బాగుంటుంది సార్. ఎందుకంటే వారు సీనియర్ శాసనసభ్యులు. నిరాధారమైన, సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ సభను పక్కదారి పట్టించే ఆలోచన చేస్తున్నారు. I request Hon'ble Member to withdraw such words. ఈరోజు లెక్కలు తప్పు ఉంటే తప్పో ఒప్పో మా ఆర్థిక శాఖ మంత్రిగారు చెబుతారు కానీ ఎవరో ప్రిపేర్ చేశారు, ఎవరి ముందు పెట్టారు అని ఏవో అపోహలతో మాట్లాడటం కరెక్టు కాదు. I request Hon'ble Member to withdraw such words or expunge the words from the records.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, మాకు ఉన్నటువంటి సమాచారం మేరకు అని అన్నాను తప్ప మీరు తప్పు అని

చెప్పగలిగితే మీ సమాధానంలో అది తప్పు అని చెప్పండి. ఈ రిపోర్టులో మొత్తం చూస్తే ముఖ్యంగా వారు బేసికల్లీ ఏ అంశాలలో అయితే గత ప్రభుత్వాన్ని తప్పు పట్టవచ్చో, ఏ అంశాలలో మనం మెరుగ్గా ఉన్నామని చెప్పవచ్చో ఆ విధంగా కన్వీనియంట్‌గా ఈ రిపోర్టు తయారు చేశారు. చాలా రంగాలలో గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అద్భుతమైన పరిపాలన అందించింది, అనేక విషయాలలో కూడా మన రాష్ట్రం మెరుగ్గా ఉంది. కానీ వీరి పట్టికలను చూస్తుంటే ఏవైతే వీరికి కన్వీనియంట్‌గా ఉంటాయో ఆ విధంగా చూపించే ప్రయత్నం చేశారు. నార్మల్‌గా అప్పులను ఎలా చూస్తామంటే డెట్ టు జిఎస్‌డిపి రేషియోలో చూస్తాము కానీ వీరు డెట్ టు జిఎస్‌డిపి రేషియో టేబుల్‌ను ఇందులో పెట్టకుండా డెట్ టు రెవెన్యూ రిసీట్స్ చూపించే ప్రయత్నం చేస్తున్నారు.

జాతీయంగా అయినా, అంతర్జాతీయంగానైనా అప్పులను కొలిచే విధానం డెట్ టు జీఎస్‌డిపి కానీ ఆ విధానంలో టేబుల్ ఎక్కడా చూపించకుండా వీరు డెట్ టు రెవెన్యూ రిసీట్స్ చూపిస్తూ అది కూడా 2021-2022 కరోనా సంవత్సరాన్ని తీసుకుని దాని ప్రకారం రేషియో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవానికి ఇది నా లెక్కకాదు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చినటువంటి లెక్కలు. డెట్ టు జీఎస్‌డీపి రేషియా చూస్తే అప్పులు తక్కువ తీసుకున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం క్రింది నుంచి ఐదవ స్థానంలో ఉంది. అంటే మన కంటే ఈ దేశంలో అప్పులు తీసుకున్న రాష్ట్రాలు ఇంకా ఇరవై రెండు రాష్ట్రాలున్నాయి. ఈ టేబుల్ కావాలంటే గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారికి, ప్రభుత్వానికి పంపడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. వాస్తావానికి మనకంటే అప్పులు ఎక్కువ తీసుకున్న రాష్ట్రాలు ఉన్నాయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు రాజస్థాన్ 2022-23 సంవత్సరానికి చూస్తే ఐదు లక్షల ఇరవై మూడు వేల పదమూడు కోట్ల రూపాయల అప్పు, కర్ణాటక రాష్ట్రం ఐదు లక్షల ముప్పై ఐదువేల నూట యాభైఏడు వేల కోట్ల రూపాయల అప్పులో ఉంది. ఇవన్నీ కూడా డెట్ టు జీఎస్‌డిపి రేషియో రూపంలో గానీ, సంఖ్యా పరిమాణంలో గానీ చూపించకుండా వారికి కన్వీనియంట్‌గా ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా ఒక కుక్డ్ స్టోరి తయారు చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారు.

అదేవిధంగా గత పదేళ్లుగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ వారు యాభైనాలుగు వేల కొట్ల రూపాయలు చేసినట్లుగా చూపించారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత గత తొమ్మిదేండ్లలో మూడు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల పదహారుకోట్ల రూపాయల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ జరిగింది కానీ దీన్ని చూపించే ప్రయత్నం చేయరు. ఎంత క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ జరిగింది,ఎటు పోయింది డబ్బు అంతా అంటే రాష్ట్రప్రజల అవసరాల కోసం రేపటి తరాల భవిష్యత్తు కోసం, మేము ఆస్తుల కల్పన చేసే ప్రయత్నం చేశాం. కానీ వారి పట్టికలో ఇంత పెద్ద ఎత్తున క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ జరిగిందని నివేదిక చూపెట్టకుండా పక్షపాతమైన నివేదిక చూపించే ప్రయత్నం చేశారు కావాలంటే ఈ పేపరు కూడా మీ ద్వారా వారికి పంపిస్తాను.

అదేవిధంగా SOTR.. రాష్ట్రప్రభుత్వ సొంత ఆదాయ వనరుల అభివృద్ధిలో ఇవాళ దేశానికే తలమానికంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపాము, దక్షిణ భారతదేశంలో 15.6 శాతం వృద్ధి రేటుతో సొంత ఆదాయ వనరుల వృద్ధిలో ఈ దేశంలో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపాము కానీ దీన్ని ఎక్కడ కూడా చూపించే ప్రయత్నము చేయలేదు. నాదగ్గర 2015-16 నుండి 2020-22 వరకు SOTRలో రాష్ట్రాల వృద్ధిని కాగ్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం 11.5శాతంతో 2020-21 మేజర్ స్టేట్స్‌లో ప్రథమ స్థానంలో ఉన్న పేపరును కూడా మీ ద్వారా వారికి పంపిస్తాను. తెలంగాణ ఆదాయం ఎట్లా పెరిగింది, ఎక్స్‌పెండిచర్ ఎలా పెరిగింది, ఆస్తుల కల్పన ఎలా పెరిగింది అవేవి చూపించకుండా కన్వీనియంట్‌గా మిస్‌లీడ్ చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. మెడికల్ అండ్ హెల్త్ విషయంలో తక్కువ ఖర్చు చేసినట్లుగా చెబుతున్నారు, వాస్తవానికి మెడికల్ అండ్ హెల్త్ విషయంలో 2014-15 సంవత్సరంలో మన రాష్ట్ర బడ్జెట్ 2,432 కోట్ల రూపాయలుంటే ఈ సంవత్సరం మన బడ్జెట్‌లో పెట్టింది

పన్నెండువేల ఒక వంద కోట్ల రూపాయలు అంటే దాదాపు ఆరు రెట్లు పెంచాము. పేపర్‌లో డీటైల్డ్‌గా ఇయర్‌వైజ్‌గా ఉంది. 2014–15లో 2,432, ఉంటే 2015–16 సంవత్సరంలో 3,344 లో2017–18 సంవత్సరంలో 5,130. I don't want to take much time, but finally, 12,161 కోట్ల రూపాయలు పెట్టి వైద్య ఆరోగ్య రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించాము. ఇందులో కొన్ని కారణాలు ఉన్నాయి ఎందుకంటే ఎంతసేపు కాంగ్రెస్ పార్టీ వారు అప్పులు పెరిగినవని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.

కరోనా వచ్చినప్పుడు కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కరోనా వచ్చిన రెండు ఆర్థిక సంవత్సరాలలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా మీ ఆదాయం తగ్గింది కాబట్టి మీ ఋణ పరిమితికి మించి డబ్బు తీసుకొని రాష్ట్రంలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేయమని కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.

1.00 మ. దాంట్లో చూస్తే డిస్కాం లోన్లు కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం ద్వారా రూ.8,923 కోట్లు తెలంగాణ రాష్ట్ర అప్పులలో జమ చేయడం జరిగింది. టాక్స్ డెవల్యూషన్‌లో 2019–20 సంవత్సరంలో టాక్స్ డెవల్యూషన్ ఒక హక్కుగా రాష్ట్రాలకు వచ్చేటటువంటి డబ్బు ఈ సంవత్సరం ఇవ్వలేక పోతున్నాము గనుక రూ.1,435 కోట్లను మీరు FRBMలో భాగంగా తీసుకోమని చెప్పారు. 2019–20 సంవత్సరంలో ఫైనాన్స్ కమిషన్ కూడా 0.25% FRBMలో అదనంగా తీసుకోవడానికి అనుమతినిచ్చింది. 2020–21లో కరోనా సంవత్సరంలో 1.75% FRBMలో అదనంగా తీసుకోవడానికి అంటే రూ.17,558 కోట్లు అదనంగా తీసుకోవడానికి అనుమతిచ్చింది. కరోనా వచ్చి దేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. మళ్లీ దేశంలో అన్ని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే మీరు FRBMలో అదనంగా రుణాలు సేకరించి క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద ఖర్చు పెట్టమని కేంద్రప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తే రూ.17,588 కోట్లు అదనంగా వచ్చాయి. 2021–22వ సంవత్సరం కరోనా సమయంలో మరో రూ.10,784 కోట్లు మొత్తంగా కేంద్రప్రభుత్వమే రాష్ట్రాలకు కరోనా సందర్భంగా కానీ, టాక్స్ డెవల్యూషన్‌లో కానీ ఫైనాన్స్ కమిషన్ కానీ, డిస్కాంల ఉదయ్ స్కీము లోన్లు కానీ, రూ.41,159 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్రాలపై అదనంగా భారం పడిందని చెబుతున్నాము.

మేము మా హయాంలో జాగ్రత్తగా చేశాము, ఒక వైపు కరోనా, మరొక వైపు కేంద్ర ప్రభుత్వం యొక్క వివక్ష. ఈ రెండింటి మధ్య కూడా మేము ఎక్కడ కూడా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆగకుండా ముందుకు వెళ్లాము. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా కేంద్రం వివక్ష చూపుతూ వచ్చింది. మేము ఇక్కడ అసెంబ్లీలో పోరాడాము, కేంద్రంలో బిఆర్ఎస్ ఎంపీలు పోరాడారు, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ఏ రోజూ హక్కుల గురించి, నిధుల గురించి మాట్లాడిన పరిస్థితి లేదు. ఈ రోజు ఒక లక్ష కోట్ల రూపాయలు కూడా.... ఉదాహరణకు ముఖ్యంగా 15వ ఫైనాన్స్ కమిషన్ నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన రూ.894 కోట్లు ఇవ్వలేదు, 14వ ఫైనాన్స్ కమిషన్ నుంచి రూ.817 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నుంచి మనకు... దేశంలో ఇది మొదటిసారి జరిగింది. ఆర్థిక సంఘం ఎప్పుడైనా ఒక రిపోర్టు ఇస్తే దాన్ని తు.చ. తప్పకుండా గత ప్రభుత్వాలు అమలు చేస్తే ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కమిషన్ రూ.5,374 కోట్లను సెక్టార్ స్పెసిఫిక్‌గా, స్టేట్ స్పెసిఫిక్‌గా తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వమంటే ఈ డబ్బు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అన్యాయం చేసింది.

పన్నుల్లో నిజంగా 41 శాతం వాటా ఇస్తామని చెప్పారు, కానీ ఎక్కడా సెస్సుల రూపంలో వాళ్లు వసూలు చేసుకొని 41 శాతం నిజాయితీగా ఇవ్వకపోవడంవల్ల ఈ రాష్ట్రానికి రూ.44,052 కోట్లు తక్కువ వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

తీసుకోక రూ.17,728 కోట్లు తగ్గాయి. CSS లో మనకు రావాల్సిన డబ్బు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చి తిరిగి దాన్ని అడ్జెస్ట్ చేయకపోవడం వల్ల రూ.495 కోట్లు, వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన రూ.1,800 కోట్లను, నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు ఇవ్వాల్సిన రూ.24,205 కోట్లు, మొత్తం కలిపి ఒక లక్ష కోట్లకు పైగా తెలంగాణ రాష్ట్రానికి డబ్బు ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం నుంచి రాకపోవడం వల్ల కూడా మనకు ఆర్థికంగా ఇబ్బంది కలిగింది. నిజంగా ఈ లక్ష కోట్ల రూపాయలు మన రాష్ట్రానికి వచ్చి ఉంటే మనకు ఇంకా ఒక లక్ష కోట్ల రూపాయలు అప్పు తక్కువ తీసుకునే పరిస్థితి ఉండేది.

అధ్యక్షా, ఈ రోజు ఈ బుక్‌లో కూడా మీరు చూసినట్లైతే రెండు, మూడు రకాలుగా అసలు... వీళ్లే స్పష్టంగా రాసారు ప్రభుత్వ హామీతో SPV ద్వారా సేకరించి, SPVలు చెల్లించే రుణాలు, అంటే Special Purpose Vehicle ద్వారా సేకరించారు, వాళ్లే రుణాలు చెల్లిస్తారు, రాష్ట్రప్రభుత్వ ఖజానా మీద భారం ఉండదు అని చెప్పి దాన్ని కూడా ఈ రోజు రాష్ట్ర అప్పులుగా చూపించే ప్రయత్నం చేశారు. ఈ బుక్‌లో పేజ్ నెం.24లో కూడా ప్రభుత్వం చెల్లించని, ప్రభుత్వం హామీలేని రుణాలు రూ.59,414 కోట్లు అని మీరే స్పష్టంగా రాశారు. కానీ, మీరు ఏం చేసే ప్రయత్నం చేస్తున్నారంటే అన్నీ కలిపి లెక్కపెట్టి రాష్ట్రప్రభుత్వం ఈ రోజు దాదాపు రూ.6,71,000 కోట్ల అప్పు ఉందని చెబుతున్నారు. మీరే ఒకవైపు ఈ బుక్‌లో అంటారు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించని, హామీలేని రుణాలు అని రాసారు. ప్రభుత్వ హామీతో సేకరించి SPVలే చెల్లించుకునే డబ్బులని చెప్పినారు. వాటన్నిటిని కలిపి అప్పు ఎక్కువగా చూపించే తప్పుడు ప్రచారానికి మీరు పాల్పడ్డారు. ప్రభుత్వ హామీతో SPV ద్వారా సేకరించి ప్రభుత్వమే చెల్లిస్తారని రాసారు, ఇందులో కూడా చాలా విషయాలు తప్పుగా పెట్టారు. ఉదాహరణకు TSIIC గురించి రాసారు, TSIIC, తెలంగాణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, హౌసింగ్ బోర్డు, రోడ్లు డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇట్లా చాలా విషయాలు... వాస్తవానికి వాళ్ల సొంత ఆదాయ వనరుల మీద వాళ్లు చెల్లిస్తారు. కానీ ఆ అప్పులను రాష్ట్రప్రభుత్వమే చెల్లింస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అప్పుగా చూపించే ఒక తప్పుడు ప్రయత్నానికి పాల్పడ్డారు. బేసిక్‌గా ఇదంతా కూడా ఒక తప్పుల తడక, అంకెల గారడి అని, గత ప్రభుత్వం మీద బురద జల్లాలి, లేదు వాళ్ల హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నానికి దారులు వెదుకుతున్నారేమోనని అనిపిస్తోంది.

పూర్తి వివరాలకు పోదామంటే మీరు సమయం ఇవ్వరు, చాలా విషయాలు చెప్పాల్సిన అవసరం ఉంది. అందువల్ల నేను షార్టుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. పేజీ నెం.41లో చేసిన అప్పుకు అనుగుణంగా ఎటువంటి స్పష్టమైన ఆస్తులు సృష్టించలేదు అని అన్నారు. ఇది శుద్ధ అబద్ధం, ఏం ఆస్తులు సృష్టించాము, ఏం చేశాము, నా ప్రసంగంలో నేను చెప్పే ప్రయత్నం చేస్తాను. మొత్తంగా వాళ్లు చేసిన ప్రయత్నం ఏమంటే గత ప్రభుత్వాన్ని తప్పుపట్టాలని, గత ప్రభుత్వం ఏం చేయలేదనే ప్రయత్నానికి కుక్‌డప్ స్టోరీ తయారు చేసి దానికి తగ్గట్లు కొన్ని విషయాలను ఈ పుస్తకంలో రాసి ఎక్కడైతే రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందో, ఎక్కడైతే ఇవ్వాళ డెట్ టు జిఎస్‌డిపి రేషియో చూపించాలి, STR చూపించాలి, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ చూపించాలి, ఇవన్నీ కన్వీనియంట్‌గా తప్పించే ప్రయత్నం చేశారు.

ఈ రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్టంగా, ఆరోగ్యకరంగా ఉందని అనేక రాజ్యాంగబద్ధ సంస్థలు నివేదికలు తేల్చిచెబుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆర్థిక పరిస్థితిపై అవాస్తవాలను ప్రచారం చేస్తోంది. తద్వారా రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని, ప్రతిపత్తిని భవిష్యత్తు ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. అల్పమైన రాజకీయ ప్రయోజనాల కోసం చేసే ఈ పని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు గొడ్డలి పెట్టుగా మారుతుందనేది గ్రహించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్థికంగా, పటిష్టంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రంగా దుష్ప్రచారం చేస్తే దాని పర్యవసానాలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి, ఇది కూర్చున్న కొమ్మను నరుక్కునే అవివేకమైన చర్య, ఈ వైఖరి ఇలాగే కొనసాగితే మార్కెట్‌లో తెలంగాణకు ఏర్పడ్డ విశ్వసనీయత దెబ్బతింటుంది, పెట్టుబడులు

రాకుండా పోతాయి, రాష్ట్రాలకు FRBM కింద ఇచ్చే 3 శాతం రుణాలకు వడ్డీ రేట్లు పెరుగుతాయి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గుతుంది. దివాళా, దివాళా అని ప్రభుత్వమే దిక్కుమాలిన ప్రచారం చేస్తే రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడతాయా? దివాళా తీసిన రాష్ట్రం నీళ్లు, కరెంట్ ఇవ్వగలుగుతుందా అనే అపోహలు, అనుమానాలు తలెత్తుతాయి. పర్యవసానంగా పెట్టుబడులు ఆగి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. ఎన్నికల ప్రచారంలో ఇదే అబద్ధాలు ప్రచారం చేశారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారం కోసం మా మీద బురద జల్లారని మేము అర్థం చేసుకుంటాము. కానీ, ఇవ్వాళ మీరే ప్రభుత్వంలోకి వచ్చి రాష్ట్ర భవిష్యత్తును దెబ్బతీయడం అవివేకం, అన్యాయం, మూర్ఖత్వం, ఇది మూఢత్వం. నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం బాలారిష్టాలను అధిగమించింది. పెద్ద నోట్ల రద్దు, ఆర్థికమాంద్యం, కరోనా వంటి సంక్షోభాలను తట్టుకొని బలీయమైన ఆర్థిక శక్తిగా తెలంగాణ నిలిచింది. కేంద్ర వివక్ష తట్టుకొని, సొంత వనరులను సమీకరించుకొని, అద్భుతమైన ప్రగతిని, సంక్షేమాన్ని, ప్రజలకు అందించింది. కరోనా మహమ్మారి దెబ్బకు యావత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తలకిందులైనటువంటి తరుణంలో రాష్ట్రంలో ఆదాయం తగ్గి, ఖర్చులు పెరిగిన సమయంలో కూడా ఆ సంవత్సరం వానాకాలం పంట కోసం రైతులకు సహాయాన్ని సీజన్ కంటే ముందు మేము అందించామని మీకు గుర్తు చేస్తున్నాను. ఆ ఒక్క సంవత్సరమే కాదు, ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో పదకొండు విడతలుగా దాదాపు రూ.72,000 కోట్లు రైతుబంధు సహాయాన్ని పంటకాలానికి ముందే రైతులకు ఉపయోగపడే విధంగా అందించామన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఒక్క రూపాయి, రెండు రూపాయలు కాదు రూ.72,000 కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలకు సకాలంలో నగదు బదిలీ చేసి ఇవ్వాళ రైతుల పట్ల మాకు ఉండే ప్రేమను చూపించే ప్రయత్నం చేశాము. తెలంగాణ రాష్ట్ర కీర్తిని పెంచాము, పరపతిని పెంచాము, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ హృదయం లోపించడం వల్లనే ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉన్న రాష్ట్రాన్ని కేవలం రాజకీయ లబ్ధికోసం అప్పుల రాష్ట్రంగా, దివాళా రాష్ట్రంగా, ఒక బీమార్ రాష్ట్రంగా సృష్టించే ప్రయత్నం చేస్తోంది.

1:10

మీరు విడుదల చేస్తున్నది శ్వేతపత్రాలా లేదంటే మీరిచ్చిన హామీలను ఎగవేయడానికి దారులు వెతుకుతున్న పత్రాలా అనే అనుమానాలు మాకు కలుగుతున్నాయి. మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారంటీలు ఇంకా అనేక రకాల హామీలు నెరవేర్చలేమనే భయంతో ఎగవేతలకు, కోతలకు రంగం సిద్ధం చేసుకోవడమే ఈ శ్వేతపత్రాల ఆంతర్యమని ఈ ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నట్లుగా అనిపిస్తున్నది. అయినా ఈ శ్వేతపత్రాలలో కొత్త విషయాలేమీ లేవు. ఈ ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కొత్తగేదో చెబుతున్నది. ఇదే శాసనసభలో అనేకమార్లు గతంలోనే చర్చించాము. గౌరవనీయులు నేటి ఉప ముఖ్యమంత్రిగారు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి వారు మాట్లాడారు. ఈ ప్రభుత్వం యొక్క మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ ప్రస్తుత మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారు కూడా అప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఈ వివరాలన్నింటిని ఈ సభలో చర్చించడం జరిగింది.

శ్వేత పత్రం అంటే కేవలం మా మీద బురద జల్లే ప్రయత్నం తప్ప కొత్త విషయాలేమీ కనబడటం లేదు. ఎందుకంటే నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి. ఫిబ్రవరి 8, 2023 నాడు ఇదే సభలో బడ్జెట్ మీద చర్చ జరిగినప్పుడు గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు ఇవే అంశాలు చెప్పారు. I can read out the details also. అంటే భట్టిగారు ఆరోజు ప్రతిపక్షంలో ఉండి ఏం మాట్లాడారో ఇవ్వాళ ఆర్థిక శాఖ మంత్రిగా అవే విషయాలు చెప్పారు తప్ప ఇందులో కొత్త విషయాలు చెప్పిందేమీ లేదు. కాకపోతే కొంత కన్వీనియంట్‌గా కొన్ని విషయాలను దాచిపెట్టి కేవలం గత ప్రభుత్వం మీద బురద జల్లే విధంగా కొన్ని టేబుల్స్ తయారు చేశారు. ఒక సీనియర్ శాసనసభ్యునిగా, నేనొక రాష్ట్ర ఆర్థిక

శాఖ మంత్రిగా చేసిన అనుభవంతో చెబుతున్నాను. ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా డబ్బులు బీరువాలలో, అల్మారాలలో కట్టల రూపంలో ఏ ప్రభుత్వం దగ్గర కూడా నిల్వ ఉండదు. రూపాయి అనేది ఖజానాకు రావడం, పోవడం అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఇది ఆర్థిక సూత్రం. ఈ చక్రం కదిలితేనే ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. భారతదేశం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలకు పన్నులు, పన్నేతర మార్గంలో ఆదాయం చేకూరుతుంది. ఇవ్వాళ చిప్ప చేతికివ్వడమో, దివాళా తీయడమో అనేది శుద్ధ తప్పు. 2014లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఆరోజు మేం ఖజానాలు ఖాళీ అని మాట్లాడలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే తపనతో మేం పనిచేశాము......

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, రాష్ట్రమంటే, ప్రభుత్వమంటే డబ్బులు అల్మారాలలో ఉంటాయని అనడం లేదు. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖునాడు జీతాలు ఇవ్వలేని ఆర్థిక పరిస్థితి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండేది. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి చెబుతుంటే గత పాలకులు ఎందుకు ఆరాటపడుతున్నారో తెలియడం లేదు. ఆర్భాటానికి, అట్టహాసానికి ఎలాంటి ఇబ్బంది లేదు గాని వాస్తవంగా ఉన్న లెక్కలు తీసుకుంటే మాత్రం వారు ప్రగతిభవన్ చూపెడతామన్నారు లేదంటే డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భవన్ చూపెడతామంటున్నారు తప్ప పేదలకు కట్టించే డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి మాత్రం మాట్లాడటం లేదు. మా దగ్గర హుస్నాబాద్‌కు వెళితే మునిసిపల్ శాఖ అధికారులు ఒక సామాన్యుడి ఇంటికి వెళ్ళి ఒక నోటీసు రూపంలో ఈ ఇంట్లో ఇంకా నివాసం ఉంటే చనిపోతావని బోర్డు పెట్టారు. అయినప్పటికీ అతను ఆ ఇంట్లోనే నివాసం ఉంటుంటే అలాంటి వారికి కూడా ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు.

నేనొక బలహీన వర్గాల శాఖకు చెందిన మంత్రిగా అధికారిక లెక్కలు చెబుతున్నాను. లక్షా ఇరవై అయిదు వేల రూపాయలు గురుకులాలలో చదివే విద్యార్థులకు ఇస్తున్నామని చెప్పారు. కాని 55వేల రూపాయలు కూడా దాటడం లేదు కాని చెప్పేది మాత్రం లక్షా ఇరవై అయిదు వేల రూపాయలు. ఆర్భాటంతో ప్రభుత్వాన్ని ఎన్ని రోజులు నడిపిస్తారు, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణను చేశామని గ్లోబెల్స్ ప్రచారం చేస్తే ఎలాగండీ ?

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను మిమ్మల్ని రిక్వెస్టు చేసేదేమంటే మాట్లాడితే ఆర్థిక శాఖ మంత్రిగారిని మాట్లాడమనండి. ఇందాక సభ ప్రారంభమైన వెంటనే సభను డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. సభ్యులు ఏది పడితే అది మాట్లాడితే మరలా నేను దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది. I will deviate from my subject.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, శాసనసభకు నేను కొత్త సభ్యుడిని కావచ్చు కాని పార్లమెంటు సభ్యునిగా పని చేసిన అనుభవం ఉన్నవాడిని. నాకు చట్టసభల పట్ల గౌరవం ఉన్నది. నేను ఎక్కడ కూడా ఒక్క పొరపాటు మాట మాట్లాడలేదు. డబ్బులు అల్మారాలలో నిల్వ ఉండవని తెలియనంత అవివేకులం కాదు. డబ్బులు అల్మారాలలో ఉంటాయని అనడం లేదు. కానీ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్‌లు ఇవ్వలేని పరిస్థితి గతంలో ఏర్పడింది. రాష్ట్రంలో రిటైర్ అయిన ఉద్యోగులు పెన్షన్‌ల కోసం ప్రభుత్వాఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకొస్తుంది? పెన్షన్ డబ్బులను వాయిదాల పద్ధతిలో ఇచ్చిన దుస్థితికి తీసుకొచ్చింది ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మధ్య, మధ్యలో ఈ విధంగా ఇంటరప్ట్ చేయడం సభకు మంచిది కాదు. ప్రజాస్వామ్యాన్ని దేవాలయంగా భావించే ఈ పవిత్రమైన శాసనసభ వేదికగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్టంగా ఉన్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక నిర్వహణ సమర్థవంతంగా జరిగిందని నిరూపించే వాస్తవాలతో కూడిన స్థూల ఆర్థిక వివరాలను మీద్వారా ఈ సభ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నాను. ఈ వివరాలన్ని కూడా నిన్న గాక మొన్న కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి మన రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రిగారు విడుదల చేసిన నివేదికలను చూసే చెబుతున్నాను తప్ప నేనేం సొంతంగా చెబుతున్నదేమీ లేదు. This is your own book released

by Finance Minister Garu. 2013-14 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోజు 1లక్ష 61వేల 348 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెడితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన వెంటనే 2014-15 ఆర్థిక సంవత్సరానికి పది జిల్లాల తెలంగాణ రాష్ట్రం కోసం 1లక్షా 637 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అదే 2023-24 సంవత్సరానికి 2లక్షల 90 వేల 296 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టాము. ఆ విధంగా తొమ్మిదేండ్ల మా ప్రభుత్వ హయాంలో దాదాపు మూడు రెట్లు బడ్జెట్ పెరిగిందనే విషయాన్ని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా జిఎస్‌డిపి, జిడిపికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. రాష్ట్ర ఏర్పాటుకు ముందు రెండేళ్లలో జిఎస్‌డిపి వార్షిక వృద్ధిరేటు 12శాతం మాత్రమే. ఇది జాతీయ వృద్ధి రేటు అయినటువంటి 13.4శాతం కంటే తక్కువ. రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత మా ప్రభుత్వం అనుసరించిన పటిష్టమైన ఆర్థిక విధానాల వల్ల జిఎస్‌డిపి క్రమేణా పెరుగుతూ వచ్చింది. 2013-14లో జిఎస్‌డిపి 4లక్షల51వేల 580 కోట్ల రూపాయలు, వృద్ధి శాతం 12.4శాతం. 2022 – 23లో మన రాష్ట్ర జిఎస్‌డిపి 13లక్షల 13వేల 391 కోట్ల రూపాయలు, వృద్ధి శాతం 16.3శాతంగా నమోదైంది. గత తొమ్మిదేండ్లలో తెలంగాణ రాష్ట్ర జిఎస్‌డిపి 159.6శాతం వృద్ధి రేటును సాధించింది. నాలుగు కోట్ల ప్రజానీకం కలిగిన తెలంగాణ చిన్న రాష్ట్రమైనా ఆర్థికంగా మిన్న రాష్ట్రంగా నిలిచింది. దేశంలో ఎక్కువ జిఎస్‌డిపి కలిగిన 8వ రాష్ట్రంగా నిలిచింది. ఇదే సమయానికి దేశ జిడిపి కోటి పన్నెండు లక్షల 33వేల 522 కోట్ల రూపాయల నుంచి 2కోట్లా 72 లక్షల 40వేల 712 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే 118 శాతం వృద్ధి రేటుకు పరిమితమైంది. తొమ్మిదేండ్లలో దేశ జిడిపి 118 శాతం వృద్ధి రేటు సాధిస్తే మన రాష్ట్ర జిడిపి మాత్రం 159.6 శాతం వృద్ధి రేటు సాధించింది. అంటే 41.6 శాతం అధిక వృద్ధి రేటును తెలంగాణ నమోదు చేసి మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. ఇదెక్కడా ఈ కాంగ్రెస్ పార్టీ నివేదికలో కనబడదు. దేశ జనాభాలో 2.9శాతం ఉన్న తెలంగాణ దేశ జిడిపికి 4.9 శాతం వాటా కాంట్రిబ్యూట్ చేయడం మన రాష్ట్ర ఆర్థిక పటిష్టతకు ఇది తిరుగులేని నిదర్శనం. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎక్కువ కాంట్రిబ్యూట్ చేస్తున్న టాప్ ఫైవ్ రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి. కాబట్టి దయచేసి ఈ కీర్తి మసకబారే ప్రయత్నం చెయ్యకండి. అది విజ్ఞత కాదు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా తన రాష్ట్ర కీర్తిని ఉన్న దానికంటే పెంచుకోవాలే గాని ఉన్నదానికంటే తగ్గించుకోవడం మంచి పద్ధతి కాదని మీద్వారా తెలియజేస్తున్నాను.

తలసరి ఆదాయానికి సంబంధించి రాష్ట్ర అభివృద్ధిని సూచించే ప్రజల సూచిక తలసరి ఆదాయం. 2013-14లో తలసరి ఆదాయం లక్షా 12వేల 162 రూపాయలు వృద్ధి రేటు 11 శాతం. 2022-23 సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం 3 లక్షలా 12వేల 398, వృద్ధి రేటు 15.3శాతం. దేశ తలసరి ఆదాయం లక్షా 72వేల 276 రూపాయలకంటే తెలంగాణ తలసరి ఆదాయం లక్షా 40వేల 122 రూపాయలు ఎక్కువ అంటే దాదాపు డబుల్. చిన్న రాష్ట్రాలైన సిక్కిం, ఢిల్లీ మినహా తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో నంబర్ వన్ స్థానంలో ఉన్నది. ఇది శ్వేత పత్రాలతోనో, రాత పత్రాలతోనో చెరిపేయలేని సత్యం, ఇది నిజం.

1.20 మ. కానీ ఇది ఎక్కడా మీ శ్వేత పత్రాల్లో కనిపించదు. రాష్ట్రం యొక్క ప్రతిష్టను తక్కువ చేశారు తప్ప, రాష్ట్రం సాధించిన విజయాలను శ్వేత పత్రంలో జాగ్రత్తగా దాచిపెట్టారు. 2014లో పదవ స్థానంలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు మొదటి స్థానానికి ఎగబాకింది. స్వంత పనుల రాబడి. నిన్న గాక మొన్న ఆర్‌బిఐ విడుదల చేసిన తాజా రిపోర్ట్. State Finances Study of Budget. ఇది మొన్ననే విడుదల అయింది. కావాలంటే మీద్వారా గౌరవ మంత్రివర్యులకు పంపిస్తాము. స్వంత పన్నుల రాబడి నుండి 84.02 శాతం రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ చేసి దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. మొదటి స్థానంలో హర్యానా 86.09శాతంతో ఉండగా, 84.02 శాతంతో తెలంగాణ దేశంలో రెండవ స్థానంలో నిలిచిందని ఈ నెల 11న ఆర్‌బిఐ ఇచ్చిన రిపోర్ట్‌లో స్పష్టంగా

తెలియజేయడం జరిగింది. అప్పుల విషయంలో కూడా వారు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 25శాతం దాటిందని ఒక దగ్గర నివేదికలో చెప్పినారు. ఆరోజు ఇదే ఆర్థిక శాఖ అధికారులున్నారు, ఈరోజు ఇదే ఆర్థిక శాఖ అధికారులున్నారు. కాకపోతే ప్రభుత్వం చెప్పినట్లుగా వారు కన్వీనియెంట్‌గా చెప్పి ఉండవచ్చు.

కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఉదయ్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం వల్ల 25శాతం దాటిన విషయం ప్రభుత్వానికి తెలుసు, అధికారుల దృష్టిలో కూడా ఉంది. అయినా అప్పులను ఏ రాష్ట్రమైనా ఇష్టారీతిన చేసేటువంటి అవకాశం ఉండదు. భారత రాజ్యాంగంలో 293 ఆర్టికల్ ప్రకారం కేంద్ర అనుమతి లేకుండా రాష్ట్రాలు అప్పులు తీసుకోజాలవు. Fiscal Responsibility and Budget Management (FRBM) అనే యాక్ట్ ఉంది. దీనినే మనం FRBM అని పిలుస్తుంటాం. ఈ చట్టానికి లోబడి, ఫైనాన్స్ కమిషన్‌కు లోబడి రాష్ట్రాలు అప్పులు తీసుకోవడం సాధ్యం అవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఎఫ్ఆర్‌బిఎం చట్ట పరిధి దాటకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించింది, పరిమితి మేరకు మాత్రమే ఋణాలు తీసుకుంది. ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా ఇంకా మేము అప్పులు తీసుకోవాలని అనుకుంటే ఆరోజు ఎలక్ట్రిసిటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం 0.5శాతం అదనంగా ఐదేళ్లపాటు ఎఫ్ఆర్‌బిఎంలో మీకు వెసులుబాటు కల్పిస్తాం మీరు తీసుకోండని చెప్పినారు.

నిజంగా మేము అప్పులు తీసుకోవడం అవసరమనుకుంటే, రాష్ట్ర ప్రయోజనాల కంటే అప్పులే ముఖ్యమని మేము అనుకొని ఉంటే మాకు మరో 35వేల కోట్ల రూపాయలు అదనంగా అప్పులు వచ్చేవి. ఇదే శాసనసభలో అక్కడి నుండి గౌరవనీయులు ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు ఒక మాట చెప్పినారు. ఈ 0.5శాతం ఎఫ్ఆర్‌బిఎం తీసుకోవాలంటే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులు ఏమిటంటే, బోరుబావుల దగ్గర మీటర్లు పెట్టి రైతుల ఇంటి కాడికి బిల్లు పంపించాలని కేంద్ర ప్రభుత్వం షరతులు పెడితే ఆనాడు కెసిఆర్ గారు ఇదే నిండు సభలో సభా నాయకుడిగా ఆయన చెప్పిన మాటలు మీద్వారా కొత్తసభ్యులకు గుర్తు చేస్తున్నాను. ఆరోజు ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, నా గొంతులో ప్రాణం ఉండంగా రైతుల బోరు బావుల దగ్గర మీటర్లు పెట్టము గాక, పెట్టము అని చెప్పింది మా నాయకుడు కెసిఆర్ గారు. ఒకవేళ ఎఫ్ఆర్‌బిఎం కింద 0.5శాతం అప్పులు గనుక మేము తీసుకొని ఉంటే, మరో 35వేల కోట్లు ఈ రాష్ట్రానికి వచ్చేవి. ఈ విషయాన్ని స్వయంగా శ్రీమతి నిర్మలా సీతారామన్ గారే చెప్పారు. వారు ఏమి చెప్పారంటే, అవును మిగతా రాష్ట్రాలు బోరు బావుల దగ్గర మీటర్లు పెడతామన్నారు కనుక వారికి డబ్బులు ఇచ్చాం, తెలంగాణ రాష్ట్రం మీటర్లు పెట్టలేదు గనుక డబ్బులు ఇవ్వలేదని స్వయంగా శ్రీమతి నిర్మలా సీతారామన్ గారే చెప్పారు. ఈ సందర్భంగా గౌరవ సభా నాయకుడికి, ఆర్థిక మంత్రివర్యులకు కూడా ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఎందుకంటే కాంగ్రెస్ రాష్ట్రఫలితాలు కూడా.....

మిస్టర్ స్పీకర్ :- పూర్తి చేయండి (బెల్ కొడుతూ).

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, నాకు ఇంకొక 45 నిమిషాలు కావాలి. ఎందుకంటే, ఇది చాలా ముఖ్యమైనటువంటి సబ్జెక్ట్. ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు ఇవ్వాలని అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ హరీష్ రావు గారు మీకు 30 నిమిషాల సమయం కేటాయించబడింది.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, 30 నిమిషాలా? ఎందుకు అధ్యక్షా, ఆయింత ఇవ్వకండి. ఎందుకు అధ్యక్షా, మాట్లాడకు అంటే, మాట్లాడను కూర్చుంటాం. వారినే మాట్లాడుకోమనండి, మేము బయటకు పోయి మాట్లాడుకుంటాం. You don't want to give us the mike. మొన్న కూడా మీరు మైకు కట్ చేశారు. ప్రొటెస్ట్‌కు కూడా అవకాశం ఇవ్వలేదు. మా గొంతు నొక్కుతాం, మీకు మైకు ఇవ్వమంటే కూర్చుంటాం.

మిస్టర్ స్పీకర్ :- నా మాట కొద్దిగా వినండి. 30 నిమిషాలు కేటాయించబడినప్పటికీ, ఇప్పటికే 45 నిమిషాలు అయింది. 45 నిమిషాల తరువాత కూడా బెల్ కొడితే మీరు ఈ విధంగా చేయడం మంచిది కాదు. హరీష్‌రావు గారు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, మీరు ఇట్లా బెల్ కొట్టడం మంచిది కాదు. ఇంతమంచి సబ్జెక్ట్ మీద మాట్లాడుతుంటే మీరు బెల్ కొట్టడం కరెక్ట్ కాదు సార్. ఇంత ముఖ్యమైన సబ్జెక్ట్ మీద మాట్లాడుతున్నాం. మేము 39మంది సభ్యులమున్నాం. వారు ఏదిపడితే అది మాట్లాడుతుంటే దానికి మేము సమాధానం చెప్పకపోతే ఎలా సార్?

అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఆరోజు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలు రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కూడా ఈ బోరు బావుల దగ్గర మీటర్లు పెడతామని ఈ 0.5శాతం ఎఫ్ఆర్‌బిఎంను వారు ఉపయోగించుకున్నారు. నిన్నగాక మొన్న కొత్తగా అధికారంలోకి వచ్చిన కర్ణాటక రాష్ట్రంలో కూడా 0.5శాతం వాడుకుంటామని వారు బడ్జెట్‌లో పొందుపరిచారు. కాబట్టి, బోరు బావుల దగ్గర మీటర్లు పెట్టడానికి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించవద్దని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ 0.5 శాతం ఎఫ్ఆర్‌బిఎం పరపతిని తీసుకోవద్దని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆనాడు కెసిఆర్ గారు ఆలోచించింది ఒక్కటే. 35వేల కోట్లు ముఖ్యమా? 70 లక్షల మంది రాష్ట్ర రైతుల ప్రయోజనాలు ముఖ్యమా? అని ఆలోచించారు. 35వేల కోట్లు వాళ్లిచ్చే అదనపు అప్పు కంటే..........

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, సీనియర్ శాసనసభ్యులు టి. హరీష్ రావు గారు ఈ విధంగా మాట్లాడటం అవాస్తవం. వ్యవసాయ కరెంట్ బిల్లు కట్టమని రైతులకు ఏ చట్టం, కేంద్ర ప్రభుత్వం సిఫారసు చేయలేదు. నేను ఎందుకు కల్పించుకుంటున్నాను అంటే, గతంలో వారి ముఖ్యమంత్రి గారు అబద్ధాలు మాట్లాడారు, ఈరోజు వారు అబద్ధాలు మాట్లాడుతున్నారు. బిల్లు కట్టమని చెప్పలేదు. నేను ఆ పార్లమెంట్ కమిటీ సభ్యుడిని. ఆ విషయం వారు పదే, పదే ప్రస్తావించడం మంచిది కాదు. దయచేసి ఈ అవాస్తవాలు శాసనసభలో ప్రస్తావించవద్దు.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, బోరుబావుల దగ్గర మీటర్లు పెట్టాలని చెప్పింది నిజమా? కాదా? నేను ఇప్పుడు గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని అడుగుతున్నాను. బోరుబావుల దగ్గర మీటర్లు పెట్టాలని చెప్పింది నిజమా? కాదా?

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, రైతుల దగ్గర నుండి బిల్లులు వసూలు చేయాలని చెప్పి ఆ రిఫామ్స్‌లో ఉన్నట్లుగా హరీష్‌రావు గారు శాసనసభలో ఇప్పుడే చెప్పారు. ఆ రిఫామ్స్‌లో రైతుల నుండి బిల్లు వసూలు చేయమని చెప్పి ఎక్కడా లేదు అని ఆ పార్లమెంట్ కమిటీ సభ్యుడిగా తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని నేను స్పష్టంగా అడుగుతున్నాను. బోరుబావుల దగ్గర మీటర్లు పెట్టాలి, ఎంత కరెంట్ కాల్చారో లెక్కతేల్చాలని ఆ రిపోర్ట్‌లో ఉందా? లేదా? అది చెప్పమనండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. వారేమన్నారు అధ్యక్షా. రైతులు బిల్లు కట్టాలని రిఫామ్స్‌లో ఉందని. ఆ రిఫామ్స్‌లో బిల్లు కట్టాలని లేదు అని నేను ఆ పార్లమెంట్ కమిటీ సభ్యుడిగా చెబుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, మీటర్లు పెట్టాలని మాత్రం వారు అంగీకరించారు. దానిమీద క్లారిటీ ఇవ్వలేదంటే, వారు అంగీకరించారు. వారికి ధన్యవాదాలు. విద్యుత్ మీద చర్చ ఉంది. మా గౌరవ సభ్యులు జగదీశ్ రెడ్డి గారు కూలంకశంగా తెలియజేస్తారు. అధ్యక్షా, కేంద్రంలో ఉన్న బిజెపి వైఖరి ఎలా ఉందంటే, గతంలో గ్యాస్ సిలిండర్ల విషయంలో ఏమి చేశారంటే, డబ్బులు కట్టి ఫుల్ సిలిండర్ తీసుకోండి, సబ్సిడీ మీ అకౌంట్స్‌లో వేస్తామని అందులోకి దించారు. దించాక ఏమి చేశారంటే, సబ్సిడీ సిలిండర్ ధర వెయ్యి రూపాయలు అయింది. కానీ, సబ్సిడీని మాత్రం

ఎత్తివేశారు. ఇది కూడా అట్లానే ఉంటుంది. రేపు మీటర్లు పెడుతారు, ఎల్లుండి బిల్లులు పంపించి కడితేనే చేస్తామని మెలిక పెట్టేటువంటి ప్రభుత్వం ఉన్నది.

అధ్యక్షా, జాతీయంగా, అంతర్జాతీయంగా చూస్తే, GSDP Verses Debt Ratio లోనే అప్పులు చూస్తారు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (మైకు లేకుండా) :-అధ్యక్షా, ఒక్క నిమిషం మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మీకు అవకాశం వస్తుంది.

శ్రీ టి. హరీష్‌రావు :- ఇందాక నేను చెప్పినట్లు. ఆర్‌బిఐ State Finances Study of Budget ప్రకారంగా దేశంలో 22 రాష్ట్రాల అప్పులు తెలంగాణ కంటే ఎక్కువగా ఉన్నాయి. GSDP to Debt Ratio ప్రకారం కొన్ని రాష్ట్రాల రుణాలు చూస్తే పంజాబ్ 48.07శాతం, రాజస్థాన్ 40.06శాతం, కేరళ 38.09శాతం, ఉత్తర్‌ప్రదేశ్ 36.04శాతం, తమిళనాడు 31.05శాతం, మధ్యప్రదేశ్ 29.08శాతం. చత్తీస్‌ఘడ్ 28.06శాతం. కానీ, తెలంగాణ తీసుకున్న రుణం కేవలం 28.02శాతం. ఇది ఆర్‌బిఐ తేల్చినటువంటి లెక్క అధ్యక్షా. ఈ పట్టిక కావాలంటే గౌరవ సభ్యులందరికీ నేను పంపిస్తాను. అత్యధిక రుణాలు తీసుకున్న పంజాబ్ మరియు రాజస్థాన్ రెండు కూడా నిన్న, మొన్నటిదాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలే. దేశంలో ఎప్పటినుండో ఉండి స్థిరపడ్డ రాష్ట్రాలు ఆర్థికంగా బలపడ్డ రాష్ట్రాలు తెలంగాణ కంటే ఎక్కువగా రుణాలు తీసుకున్నాయి. వివక్షతో, విద్రోహంతో విధ్వంసమైన తెలంగాణ పునర్ నిర్మాణం కోసం, ప్రజల ఆకాంక్షల్ని వేగవంతంగా తీర్చడం కోసం చేసిన తెలంగాణ అప్పు వాటికన్నా చాలా తక్కువగా ఉన్నది. తెలంగాణ రాష్ట్రానివి ఎక్కువ శాతం రుణాలు దీర్ఘకాలిక రుణాలు.

1.30 మ. ఈ రుణాలు 58% పదేళ్ళ తరువాత చెల్లించాల్సినవే. రీ పేమెంట్ ఒత్తిడి కూడా తక్కువగా ఉన్న రాష్ట్రం మనది. ఇది ఆర్.బి.ఐ చెప్పిన లెక్క. ఆర్థిక పరిపుష్టి ఉన్న రాష్ట్రం కావడం వల్లనే రీ పేమెంట్ కెపాసిటీని దృష్టిలో ఉంచుకుని అప్పు ఇచ్చిన సంస్థలు కూడా తక్కువ వడ్డీకే రుణాలు చెల్లించేందుకు ముందుకు వచ్చాయి. వడ్డీ చెల్లింపుల విషయంలో తెలంగాణపై ఉన్న ఒత్తిడి కూడా తక్కువనే.

ఒకసారి ఆ లెక్కలు చూస్తే పంజాబ్ 24.04%, హర్యాన 23.05%, బెంగాల్ 20.06%, తమిళనాడు 20%, గుజరాత్ 15.01%, తెలంగాణ కేవలం 15% మాత్రమే అధ్యక్షా. వారు అప్పుల పరిమాణాన్ని ఎక్కువగా చూపించేందుకు కార్పోరేషన్ లోన్లను కలిపి ఎక్కువగా అప్పులు తీసుకున్నారని చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఉదాహరణకు సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా మనం అప్పు ఎందుకు తీసుకుంటాము? It is a temporary arrangement. రైతులకు మనం రెండురోజుల్లోగా డబ్బు చెల్లించాలని, తీసుకున్న వడ్లకు వెంటనే డబ్బులు చెల్లించాలని మనం లోను తీసుకుని వెంటనే రైతులకు పేమెంటు చేస్తాము. మనకు ఎఫ్.సి.ఐ నుంచి డబ్బులు వచ్చిన తరువాత ఆ డబ్బు తిరిగి బ్యాంకులకు కట్టడం జరుగుతుంది. అదేవిధంగా కేంద్రప్రభుత్వం నుంచి డబ్బులు రావడానికి కొంత టైం పడుతుంటది, ఆ టైం పీరియడ్‌లో అప్పు తీసుకుని రైతులకు ఇబ్బంది కాకుండా ముందుకు పోతుంటాము. కానీ వీళ్ళు ఇదంతా రాష్ట్రప్రభుత్వ అప్పు, రాష్ట్రం అప్పుల కుప్పైంది అని చూపించే ప్రయత్నం చేస్తున్నారు.

విద్యుత్ కార్పోరేషన్ల విషయంలో కూడా రేపు మంత్రిగారు వివరంగా చెపుతారు. నేను ఆ వివరాల్లోకి పోను గానీ, మనం విద్యుత్ కార్పోరేషన్ల విషయంలో కూడా మా మాజీ మంత్రిగారు జగదీప్‌రెడ్డి గారు రేపు వివరంగా చెపుతారు. విద్యుత్ సంస్థలు కూడా – వారు ఎంతసేపూ అప్పుల గురించి చెపుతున్నారే తప్ప ఆస్తుల కల్పన గురించి చెపడంలేదు. అవి నేను చివరలో చెపుతాను. అయితే ఈరోజు విద్యుత్ సంస్థలు కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం కోసం, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మెరుగుచేయడం కోసం అప్పులు తీసుకుంటారు. ఎప్పుడైతే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమవుతుందో, ఆ ఉత్పత్తి నుంచి వచ్చిన ఆదాయం నుంచి అప్పులు చెల్లిస్తూ ఉంటారు. అప్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని, ఇతర దేశాలని కూడా చూడాలి కదా అధ్యక్షా. ఎక్కడా ఏ దేశంలోజరగనిది ఇక్కడ జరిగింది.. ఈరోజు మనకంటే ఇతర రాష్ట్రాలు ఎక్కువ అప్పులు

తీసుకున్నాయి. కేంద్రప్రభుత్వం అప్పు చూస్తే, 2014-15 సంవత్సరంలో భారతదేశపు అప్పు రూ.62,42,521 కోట్లు. 2022-23 సంవత్సరం నాటికి రూ.1,69,46,667 కోట్లు. అంటే అది జిడిపి టు డెట్ రేషియో ప్రకారం 56.02%. సగటున రోజుకు 4618 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం అప్పు చేసి, రోజుకు రూ.2959 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నారు. ఐ.ఎఫ్.ఎం నివేదిక ప్రకారం జిడిపిలో జపాన్ అప్పు 221%, గ్రీస్ 212%, సింగపూర్ 163%, అమెరికా 115%, యుకె 113%, అంటే ఇవన్నీ అప్పులకుప్పలైన దేశాలవుతాయా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ :- హరీష్ గారు, దయచేసి తొందరగా ముగించండి.

శ్రీ టి. హరీష్ రావు :- అర్ధగంట సార్ ప్లీజ్, అప్పులు ఎందుకు చేశారు, దేనికోసం చేశారు..

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరు హరీష్‌రావు గారు మాట్లాడుతూ.. సారీ మాజీ.. మాజీ.. మాజీ భవిష్యత్తులో ఉండదు కూడా. అధ్యక్షా, వారు మాట్లాడుతూ కార్పోరేషన్ తీసుకున్న అప్పులు ప్రభుత్వానికేం సంబంధం అని మాట్లాడుతున్నారు. నేను హరీష్‌రావు గారిని ఒకటే సూటిగా ప్రశ్నిస్తున్నాను ఏదైతే ఇరిగేషన్ కార్పోరేషన్ ద్వారా ప్రాజెక్టుల గురించి లోన్లు తీసుకున్నారో, మిషన్ భగీరథ ద్వారా ఎన్ని కార్పోరేషన్ లోన్లు తీసుకున్నారో .. అంటే నీళ్ళు త్రాగే ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి కార్పోరేషన్ లోన్లు కడతారా? ప్రభుత్వ డబ్బులతోని కడతారా? రైతాంగానికి ఇచ్చిన డబ్బులను రైతుల నుంచి పన్నులు వసూలు చేసి కడదాం అనుకున్నారా? అంటే directly or indirectly, is it not the responsibility of the Government? It is the responsibility of the Government not the Corporation. ఒకసారి చెప్పండి. ఇదే వేదిక ద్వారా ఒక మాట చెప్పమని చెప్పండి. మేము మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు ఇస్తున్నామో, ఆ నీళ్ళు త్రాగే ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి కడతారా? ఒప్పుకోమని చెప్పండి. రైతులకు ప్రాజెక్టుల కొరకు నీళ్ళు ఇస్తున్నారో, రైతుల దగ్గర నుంచి పన్నులు వసూలు చేసి అప్పులు కడతారా? గవర్నమెంటు కాదా కట్టేది. Is it not a fact? అంటే రాష్ట్ర ప్రజలను, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడం లేదా? You are misleading the State. ఇది ఒప్పు అని చెప్పమనండి. మేము ప్రాజెక్టులు కట్టిన దానిపైన రైతాంగం నుంచి పన్నులు వసూలు చేసి కార్పోరేషన్ ద్వారా ఈ రుణాలను చెల్లిస్తామని చెప్పమనండి. మీ దగ్గర ఉన్నటువంటి మేధాశక్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి టెక్నికల్‌గా మాట్లాడుతూ ఉంటే వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయి.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు, తొందరగా ముగించండి. ఇతర పార్టీలకు కూడా సమయం ఇవ్వాలి.

శ్రీ టి. హరీష్ రావు :- స్పీకర్ సార్, దయచేసి ఒక ముప్పై నిమిషాలు ఇవ్వండి. మీ దయ ఉండాలి సార్.

మిస్టర్ స్పీకర్ :- పది నిమిషాలలో ముగించండి. దయచేసి, ప్లీజ్.

శ్రీ టి.హరీష్ రావు:- ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం సార్, నాకోసం కాదు. అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ఒక విషయం అడిగారు. మీ హయాంలో అధ్యక్షా, మళ్ళీ చెపితేనేమో సబ్జెక్టు డీవియేట్ అవుతది, నా టైం కట్ అవుతది. మీ హయాంలో వచ్చీ రానీ నీళ్ళ కోసం నీటితీరువా వసూలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదైతే, నీటి తీరువాను రద్దు చేసి ఉచితంగా నీళ్ళు ఇచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. పాత నీటితీరువా బకాయిలను రద్దు చేశాము. ఈ రాష్ట్రంలో రైతులకు ఉచితంగా సాగునీరు ఇస్తూ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం మా బిఆర్ఎస్ అధ్యక్షా. ఇకపోతే మంచినీళ్ళ విషయంలో గత మూడు సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో ఎక్కడా ప్రజల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదు. ఈ రాష్ట్ర ప్రజలకు ఉచితంగా త్రాగునీరుని గత మూడు సంవత్సరాలుగా ఇస్తున్న విషయం రాష్ట్రప్రజలందరికీ తెలుసు.

ఇకపోతే ఈరోజు అప్పులు ఎందుకోసం చేశారు, దేనికోసం వినియోగించారు, దానివల్ల కలిగిన ఫలితం ఏంటి అనేది ముఖ్యం అధ్యక్షా. తెచ్చిన అప్పులు ఎలా వినియోగించాము అనే దానిపై ఈ రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణ

ఉంటుంది. ఈ విషయం సగటు ఆర్థిక పరిజ్ఞానం కలిగిన వారిని ఎవరినడిగినా కూడా చెపుతారు. తెలంగాణ ప్రభుత్వం పరిమితికి లోబడి తెచ్చిన అప్పులను క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌గా ఉపయోగించి తద్వారా సంపద సృష్టించింది, ఈ రాష్ట్రానికి ఆస్తులను సమకూర్చింది అధ్యక్షా. ఈరోజు బిఆర్ఎస్ తెచ్చిన రుణాల గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ రుణాలతో సృష్టించిన ఆస్తుల గురించి కానీ, వాటి విలువ గురించి కానీ తద్వారా పెరిగిన సంపద గురించి కానీ పెరిగిన తలసరి ఆదాయం గురించి మాట్లాడకపోవడం వారి కుట్ర పూరిత వైఖరికి నిదర్శనం. ఈ వైఖరిని ప్రజలు కూడా గమనిస్తున్నారు. గుమ్మినిండా వడ్లు ఉండాలి, గూటమోలె పిల్లలుండాలంటే ఎట్లా అధ్యక్షా? ఇదేం ఆలోచన? తెచ్చిన ప్రతి పైసా భవిష్యత్ ప్రయోజనాల కోసం పెట్టుబడి పెట్టాం. గర్వంగా చెపుతున్నాము. అత్యధిక క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఖర్చు చేసి సామాజిక ఆస్తులను ఈరోజు ఈ రాష్ట్రం కోసం బిఆర్ఎస్ పార్టీ సమకూర్చింది. తెలంగాణ రాష్ట్రం .. ఒక విధ్వంసమైన రాష్ట్రాన్ని, కరెంటు, త్రాగునీరు సక్కగలేని రాష్ట్రాన్ని, తుమ్మలు మొలిసిన చెరువులు, తెగిన కట్టలు, శిధిలమైన తూములు, అలుగులు. ప్రాజెక్టులు లేక, సాగునీరు లేక బోరుబావులే దిక్కైన రాష్ట్రం, భూగర్భ జలాలు అడుగంటి 200 అడుగుల లోతు బోర్లు వేసినా చుక్కనీరు పడని రాష్ట్రాన్ని, ఉపాధి లేక జనం వలస బాటలు పట్టిన రాష్ట్రాన్ని ఒక దరికి చేర్చాలంటే, ప్రజల కన్నీరు తుడవాలంటే దానికి ఎంత నిబద్ధత ఉండాలి, ప్రజల మీద ఎంత మమకారం ఉండాలి, ఎంత తపన ఉండాలి, ఎంత తపస్సు చేయాలి, ప్రజల శ్రేయస్సు కోసం, అభివృద్ధి యజ్ఞం కోసం నిధులు సమీకరిస్తే ఇది తప్పైతుందా అధ్యక్షా? క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌తో ఈరోజు సంపద సృష్టించినాం. తెచ్చిన పైసలతో సాగునీటి ప్రాజెక్టులు కట్టాం. పడావు బడ్డ బీడు భూములకు నదీజలాలు మలిపినం, నీరు పల్లమెరుగు అని ఆరోజు అవహేళన చేసిన కాంగ్రెస్ నాయకుల నోర్లు ఎత్తకుండా మూసినాం, విధ్వంసమైన చెరువులను పునరుద్ధరించాము. చెరువులకు ప్రాజెక్టులను అనుసంధానం చేశాము. నీటి నిలువ సామర్థ్యం పెంచాం. భూగర్భజలాలు పెంచాం, భూమికి బరువయ్యేంత పంట పండేలా చేశాము. రైతుల గుండెల్లో ఎనలేని భరోసా నింపాము. త్రాగునీటికోసం బిందెమీద బిందె పెట్టుకుని మైళ్ళ దూరం నడుస్తున్న ఆడబిడ్డల ఆవేదన తీర్చాము. నడి ఇంట్లో నల్లాలుపెట్టి శుద్ధి చేసిన నదీజలాలను త్రాగునీరుగా అందించాము. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి పెంచాం. పంపిణీ వ్యవస్థని బలోపేతం చేశాము. నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా వ్యవసాయానికి అందించాము. అన్ని రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేశాము. క్రాప్ హాలిడే, పవర్ హాలిడేలు లేకుండా చేశాము. రహదారులు, బ్రిడ్జిలు, భవనాలు, జిల్లా కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు, పాఠశాలల మీద క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేశాము. తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు నిర్మించినాం. అధ్యక్షా, ఈరోజు ఏమి విజయాలు సాధించాము అని వాళ్ళు మాట్లాడుతున్నారు. ఈరోజు పంటల విస్తీర్ణం, 2014-15 సంవత్సరంలో 1 కోటి 31 లక్షల ఎకరాలు కాగా, 2022-23 సంవత్సరం నాటికి 2 కోట్ల 8 లక్షల 67 వేల ఎకరాలకు చేరింది. అంటే 59% పెరిగింది.

మిస్టర్ స్పీకర్ :- హరీష్ రావు గారూ..

శ్రీ టి. హరీష్ రావు :- పంట దిగుబడి అన్ని రకాల పంటలు కలిపి ఆరోజు కోటి మెట్రిక్ టన్నులు..

శ్రీమతి కొండా సురేఖ :- అధ్యక్షా, అప్పులు తెచ్చి అన్ని బిల్డింగులు కట్టాము అని చెపుతున్నారు, చాలా సంతోషం. ఏం బిల్డింగులు కట్టారు. పురాతనమైన నిజాం నవాబుల కాలం నాటి సెంట్రల్ జైలు కూలగొట్టారు. కూలగొట్టి అక్కడ ఆసుపత్రి కట్టారు. అదే ఆసుపత్రి ఊరవతల కట్టి ఉంటే పేషంట్లకు కూడా మంచిగా ఉండేది, పురాతనమైన జైలు కూడా అక్కడ ఉండేది. అక్కడ ఎంజిఎం ఉంది, అందులో సరిగా సిబ్బంది లేరు. దాన్ని డెవలప్‌మెంట్ చేయకుండా కొత్త బిల్డింగు ఎందుకు కట్టారు? ఆ స్థలంలో ఎందుకు కట్టారంటే, వీళ్ళకి పర్సెంటేజీల కొరకు కట్టారు. ఈరోజు సెక్రటేరియట్ పాత భవనాన్ని కూలగొట్టారు, అంత పెద్ద భవనాన్ని, అన్ని కోట్ల విలువైన భవనాన్ని కూలగొట్టాల్సిన అవసరమేముంది. దాన్ని ఒక గాంధీనో ఒక నిమ్స్ ఆసుపత్రులుగానో చేసి పేదవారికి

ఆసుపత్రులను కేటాయించి, ఈ సెక్రటేరియట్ బిల్డింగును ఇంకా ఎక్కడైనా కట్టి వుంటే అది ఆస్తి కూడగట్టినట్టు అవుతది.

1.40 మ. అధ్యక్షా, ఉన్న ఆస్తులను ధ్వంసం చేసి, కొత్త ఆస్తులను ఎవరికోసం? వారి కోసం, వారి పర్సెంటేజీల కోసం. ఈరోజు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కడా కూడా నిరుపేదల కోసం కట్టలేదు. నేను గత ముఖ్యమంత్రిగారిని వందసార్లు అడిగాను. స్థలాలు ఉన్నవారికి మూడు లక్షలో, నాలుగు లక్షలో ఇవ్వండి, వాళ్లు ఒక్క షెడ్డు అన్నా వేసుకుంటారు అంటే, మేక ఎక్కడుండాలి, కోడి ఎక్కడుండాలి, అల్లుడెక్కడుండాలి, బిడ్డెక్కడుండాలి, డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని, కనీసం ఒక నియోజకవర్గానికి వంద డబుల్ బెడ్‌రూం ఇళ్లయినా ఇవ్వలేదు. ఆ ఇచ్చిన ఇళ్లు కూడా ఎన్నికల ముందు వాళ్ల కార్యకర్తలకు మాత్రమే ఇచ్చుకున్నారు తప్ప, నిరుపేదల కెవరికీ ఇవ్వలేదు.

(అంతరాయం)

ఈరోజు మనం ఇక్కడనుండి బోరబండ పోదాం. అక్కడ వాళ్లు టైల్స్ వేసుకుని, షెల్ఫులు పెట్టుకుని డబుల్‌బెడ్ రూం ఇళ్లను పది పదివేల రూపాయల కిరాయిలకి ఇచ్చుకుంటున్నారు. వీళ్లు డబ్బులను దుర్వినియోగం చేశారు. అప్పులు తెచ్చి, నిరుపేదలకు ఉపయోగపడే పని ఒక్కటీ చేయలేదు. స్కూల్స్ డెవలప్ చేయలేదు, ఉన్న హాస్పిటల్స్ డెవలప్ చేయలేదు. ఆసుపత్రుల్లో సిబ్బందిని రిక్రూట్ చేయలేదు. విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది టిఆర్ఎస్ ప్రభుత్వమే. మనం తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కొరకు. ఈరోజు కృష్ణా జలాలను ఆంధ్రాకు అమ్ముకుంటున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. పక్క రాష్ట్రాలతో ఫ్రెండ్లీగా ఉండాలి. సిఎం కేసీఆర్‌గారి కుటుంబం పొయ్యేవెూ జగన్మోహన్ రెడ్డిగారింట్లో భోజనం చేస్తారు, జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబం వచ్చి, సిఎం కేసీఆర్ గారింట్లో భోజనం చేస్తుంది. వాళ్ల వెనకాలేవెూ కేటీఆర్‌గారు వెళతారు. మామూలుగా అయితే సిఎంలు కూర్చుని, మాట్లాడుకుంటే వాళ్ల చీఫ్ సెక్రటరీ, వీళ్ల చీఫ్ సెక్రటరీ ఉండాలి, ఇద్దరు సిఎంల మధ్య ఏం సంభాషణ జరిగిందనేది ప్రజలకు తెలవాలి. ఇన్నిసార్లు వీళ్లు కలిసినా కూడా, వీళ్లేం మాట్లాడుకున్నారో అన్నది ప్రజలకు తెలవదు. మళ్లీ వచ్చి, బయట ఆంధ్రా వాళ్లను తిడతారు. లోపల మాత్రం భోజనాలు చేసుకుంటారు. వాళ్లేదో అభివృద్ధి గురించి మాట్లాడుకున్నారని కేటీఆర్‌గారు ప్రెస్ ముందు చెబుతారు.

కేంద్ర ప్రభుత్వం నీటి వనరుల గురించి సమావేశం ఏర్పాటుచేసినప్పుడు ఎంతమంది ఇక్కడినుండి వెళ్లారు, ఎవరెవరు పొయ్యారు అనే వివరాలు ఒకసారి చెప్పమనండి అధ్యక్షా. ఈరోజు కేంద్రాన్ని ఎందుకు బద్‌నాం చేస్తున్నారు? ప్రధాని మోదీగారితో మీరు సత్సంబంధాలు ఎందుకు పెట్టుకోలేదు? యాదాద్రి విషయంలో చినజీయర్ స్వామిని ఎందుకు ఎంకరేజ్ చేశారు? ఆయన ఇంకొక చోట దేవాలయం నిర్మించి, మోదీగారిని పిలిచారని, మోదీగారిని పక్కకు పెట్టేసి, మోదీగారితో సంబంధాలు లేకుండా, సెంట్రల్ ఫండ్స్ తెచ్చుకోకుండా, కేంద్రం ఇవ్వడం లేదని బద్‌నాం చేయడం దేనికి అధ్యక్షా? కేంద్రాన్ని దూరం పెట్టింది వీళ్లు. కేంద్రం ఫండ్స్ ఉపయోగించుకోని వీళ్లు. ఈరోజు చాలా ఫండ్స్ కేంద్రానికి వాపసు పోయినాయి. దాని వైఫల్యం పూర్తిగా గత ప్రభుత్వానిదని మేము చెబుతున్నాము. లాభాల బాటలో ఉన్న తెలంగాణాను మీకు అప్పజెప్పింది. అటువంటి తెలంగాణాను నష్టాల బాటలోకి తీసుకవెళ్లి, నిరుపేదలను బాధలకు గురిచేశారు. కేవలం పెద్దవాళ్లను బాగుచేసి, పేదవాళ్లను ఎక్కడున్నవాళ్లను అక్కడే ఉంచారు. ఈ వాస్తవాలను ఒప్పుకోవలసిన బాధ్యత మీమీద ఉందని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు :- ఏంది అధ్యక్షా, ఇంతమంది మంత్రులు మధ్యమధ్య లేస్తే, మేం ఎట్ల మాట్లాడాలి? What is this? కాని ఎనీ హౌ, ఏం చేస్తాం అధ్యక్షా? ఇప్పుడు మీరు ఐదుగురు మంత్రులకు అవకాశం ఇచ్చారు. శ్రీధర్‌బాబుగారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు, పొన్నం ప్రభాకర్‌గారు, కొండా సురేఖగారు, జూపల్లిగారు, ఇంతమంది మంత్రులకు ఇచ్చి,

నన్ను ఇన్నిసార్లు డిస్టర్బ్ చేసి, నా ఫ్లో డిస్టర్బ్ చేసి, ఇదొక కుట్ర సార్. అన్యాయం సార్ ఇది.

ప్రజలు కూడా చూస్తున్నారు అధ్యక్షా. మా సోదరీమణి సురేఖగారు ఒక మాటన్నారు. హాస్పిటల్స్ ఊరవతల ఉండాలట, జైళ్లేమో నడి ఊరిలో ఉండాలట. ఇది ఏం ప్రేమ అధ్యక్షా? ప్రజలు ఇబ్బంది పడొద్దు, వరంగల్ నడిబొడ్డున ప్రభుత్వ ఆసుపత్రి ఉంటే ప్రజలకు మేలవుతుందని ప్రజల కోసం నడిబొడ్డున మేము ఆసుపత్రి కడితే దాన్ని కూడా మా సోదరీమణి తప్పు పడితే నేను అది వారి విజ్ఞతకు వదిలేస్తాను.

శ్రీమతి కొండా సురేఖ:- ఆసుపత్రి ఊరి బయట ఉంటే రోగుల ఆరోగ్యం బాగుంటుందని చెప్పాను. పురాతనమైన జైలు భవనాన్ని పడగొట్టాల్సిన అవసర మేమొచ్చింది? ఎందుకు దాన్ని మీరు పడగొట్టారు?

శ్రీ టి. హరీష్ రావు :- ఏంటి సార్ ఇది? అరడజను మంది మంత్రులు మధ్యలో అడ్డు తగులుతుంటే ఎట్లా సార్? మా సోదరీమణి వైద్యం నిర్లక్ష్యమయిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అని పాటలొస్తే, మా హయాంలో పోదాం పద బిడ్డా సర్కారు దవాఖానాకు అన్నంత గొప్పగా ప్రభుత్వ ఆసుపత్రులను డెవలప్ చేశాం. ఆరోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు 30 శాతమైతే, ఈరోజు 78 శాతం డెలివరీలు జరుగుతున్నాయి. ఇది మా ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం.

ఈ రాష్ట్రం అనేక గొప్ప విజయాలను కూడా సాధించింది అధ్యక్షా. 2014–15లో కోటీ ముప్పై లక్షల ముప్పై ఎకరాలు సాగు అయితే, ఈ సంవత్సరం రెండు కోట్ల ఎనిమిది లక్షల అరవై వేల ఎకరాలు, అంటే యాభై తొమ్మిది శాతం అదనంగా సాగు సాధించాము. వానాకాలంతో పోటీపడేలా యాసంగి సాగు జరుగుతున్నది. పక్క రాష్ట్రాల నుండి కూలీలు వచ్చి, తెలంగాణలో ఉపాధి పొందుతున్నటువంటి పరిస్థితి. గత సంవత్సరం వరి ఉత్పత్తి రెండు కోట్ల, యాభై ఎనిమిది లక్షల పదహారు వేల నాలుగు వందల ఎనభై మెట్రిక్ టన్నులకు పెరిగింది. పౌర సరఫరాల సంస్థ ద్వారా 2014–15లో 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే, 2020–21లో కోటి, నలభై ఒక్క లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాము. 2014–15లో రూ.3,392 కోట్ల విలువైన ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తే, ఇప్పుడు అదే సంస్థ గత సంవత్సరం రూ.25,037 కోట్ల విలువైనటువంటి ధాన్యాన్ని కొన్నది. అంటే 483 శాతం వద్ద కొనుగోలులో వృద్ధి సాధించాము. తొమ్మిదేళ్లలో రైతుల నుండి 1,34,768 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశాము. ఇది నిజం కాదా అధ్యక్షా? అన్ని రకాల పంటలు కలిపి మేము అధికారంలోకి వచ్చిన నాడు కోటి మెట్రిక్ టన్నుల పంట దిగుబడి వస్తే, ఇవ్వాళ నాలుగు రెట్లు అంటే నాలుగు కోట్ల మెట్రిక్ టన్నుల పంట దిగుబడి వచ్చింది.

ఇక ఇరిగేషన్ విషయానికి వస్తే,

(అంతరాయం)

అధ్యక్షా, నిజాలు చెబుతుంటే వాళ్లకు వినే ఓపిక లేకపోతే ఎలా? మీరు కంట్రోల్ చెయ్యండి, ప్లీజ్. ఇరిగేషన్ రంగంలో దాదాపు 200 టిఎంసీల కొత్త రిజర్వాయర్ల సామర్థ్యాన్ని కొత్తగా రాష్ట్రంలో ఏర్పాటు చేశాము. అది సాధ్యం కావాలంటే దానికి డబ్బు ఖర్చు కాదా అధ్యక్షా? ఒక కాళేశ్వరం గాని, పాలమూరు ఎత్తిపోతల పథకంగాని, మిడ్‌మానేర్‌గాని, గౌరవెల్లి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, సుందిళ్ల వంటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, 200 కొత్త రిజర్వాయర్ల సామర్థ్యం తెచ్చాము. అదే విధంగా విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్ల నుండి 18,568 మెగావాట్లకి పెంచినాము అధ్యక్షా. కొత్తగా 33 జిల్లా కలెక్టరేట్లను రూ.1649 కోట్ల వ్యయంతో చేపట్టి, 25 కలెక్టరేట్‌లను పూర్తి చేశాము. రోడ్ల విషయానికి వస్తే, కొత్తగా 8,218 కిలోమీటర్ల డబుల్ లేన్ రోడ్లు, 321 కిలోమీటర్ల ఫోర్ లేన్ రోడ్లు, 39 కిలోమీటర్ల సిక్స్‌లేన్ రోడ్లు, 382 బ్రిడ్జిలను పూర్తి చేసి, ఈ రాష్ట్రానికి ఆస్తిని క్రియేట్ చేశాము.

ఆరోజు కాంగ్రెస్ పాలనలో గురుకులాలు 293 ఉంటే, మేము వాటిని 1022కి పెంచాము. అంగరంగ వైభవంగా రూ.1200 కోట్ల వ్యయంతో యాదాద్రి దేవాలయాన్ని కట్టాము. ఈ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి 280 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. ఐటి ఉత్పత్తులు 55 వేల కోట్ల

రూపాయల నుండి రూ.2.41 లక్షల కోట్లకి, నాలుగు రెట్లు పెంచాము. ఐటి ఉద్యోగాలు మూడు లక్షల ఇరవై మూడు వేల నుండి తొమ్మిది లక్షలకు, దాదాపు మూడు రెట్లు పెంచాము. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో నీతి ఆయోగ్ ఆరోజు 11వ ర్యాంక్ ఇస్తే, నేడు 3వ ర్యాంకుకి వచ్చింది. మాతృ మరణాలు 92 నుండి 35కి తగ్గించాము. శిశు మరణాలు 39 నుండి 21కి తగ్గించాము. ఐసియులు 5 నుండి 80కి పెంచాము. డయాలసిస్ సెంటర్లు 5 నుండి 85కి పెంచాము. 500 బస్తీ దవాఖానాలు పెట్టాము. వరంగల్‌లో బ్రహ్మాండంగా హెల్త్‌సిటీ పెట్టాము. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, శుద్ధిచేసిన తాగునీరు అందించాము. ఫ్లోరైడ్ రహితంగా ఈ రాష్ట్రాన్ని మార్చాము. వర్షాకాలంలో అంటురోగాలు లేకుండా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాము. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుచేసి, నీటి సామర్థ్యాన్ని పెంచాము. ఆయకట్టును పెంచాము. పోలీస్ కమాండ్ కంట్రోల్ కట్టాము. గ్రౌండ్‌వాటర్ టేబుల్ ఈరోజున 56 శాతానికి పెరిగింది.

1.50 మ. అధ్యక్షా, నేడు వెలకట్టలేని సామాజిక మార్పులు, మిషన్ భగీరథతో నేడు ఫ్లోరోసిస్ మటుమాయమైంది. మైళ్ల దూరం ప్రయాణించి నీళ్లు మోసే బాధలు తప్పాయి. నిరంతర కరెంటు సరఫరాతో ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు మూలనపడ్డాయి. అర్థరాత్రి పొలాలకు వెళ్లి నీళ్లు పెట్టే బాధలు తప్పాయి. పాము కాట్లు లేవు, కరెంటు షాకులు లేవు, రైతులకు మనోవేదన లేకుండా చేశాము. ఎంతోమంది ప్రాణాలు కాపాడాము. వీటన్నింటికి విలువ ఎలా కడుతాము. నీళ్లు, కరెంటు సమస్య లేకపోవడంతో రైతుబంధుతో అన్నదాతకు భరోస ఇచ్చే చర్యలు తీసుకోవడంతో రైతుల జీవితాలల్లో ఇప్పుడిప్పుడే వెలుగు వస్తోంది. నేడు భూముల విలువ కూడా ఎంతో పెరిగింది. ఇక్కడున్న ఎమ్మెల్యేలు చాలా మందికి భూములున్నాయి. 2014వ సంవత్సరానికి ముందు లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు కూడా ధరలేని భూములు నేడు పెద్దఎత్తున పెరిగాయి.

మిస్టర్ స్పీకర్ :- హరీష్ రావు గారూ, ఇతర సభ్యులకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. త్వరగా ముగించండి.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, I am trying to conclude. గత మా ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టులు కట్టినా, ప్రగతిభవన్ కట్టినా అది ప్రజల కోసమే కట్టాము. కానీ వాళ్లు ఏమి చేశారంటే, ప్రాజెక్టుల మీద, చివరకు ప్రగతిభవన్ మీద కూడా దుష్ప్రచారం చేశారు. ఇటీవల గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు ప్రగతిభవన్‌లో గృహప్రవేశం చేశారు. చాలా సంతోషం, వారికి నా శుభాకాంక్షలు. గతంలో ఇదే నాయకులు ఏమని చెప్పారు? ప్రగతిభవన్‌లో 150 గదులున్నాయని, బుల్లెట్‌ప్రూఫ్ బాత్రూమ్‌లున్నాయని, 250సీట్లున్న సినిమా థియేటర్లున్నాయని, స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయని చెప్పారు. మరి ఇప్పుడు భట్టిగారే చెప్పాలి, ఎన్ని రూములున్నాయో, ఎన్ని స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి ఏమున్నాయో ఇప్పుడు భట్టిగారు సమాధానం చెప్పాలి. మా నాయకుడు తన కోసం ఆలోచించలేదు. మొన్న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయితే .. ఆయన కనీసం ఉండడానికి ఒక ఇల్లు కూడా కట్టుకోలేదు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 500 గజాల స్థలంలో కట్టుకున్న ఇంటికి, అదే పడావుబడ్డ ఇంటికి సున్నం వేసుకొని తిరిగి ఆ ఇంటికే పోయే ఉన్నటువంటి నిజాయితి మా గత ప్రభుత్వానిది, మా కేసీఆర్‌గారిది. కాళేశ్వరం, మేడిగడ్డ విషయంలో ఇదే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. నేను చూస్తున్నాను. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు అనేక సందర్భాల్లో వారు కానీ, వాళ్ల నాయకులు కానీ చెబుతున్నారు. ఏమని చెబుతున్నారంటే, మేము సిట్టింగ్ జడ్జీతో విచారణ జరుపుతామని చెబుతున్నారు. నేను డిమాండ్ చేస్తున్నాను, వెంటనే సిట్టింగ్ జడ్జీతో విచారణ జరపండి. బంగారంను నిప్పుల్లో కాల్చితేనే దాని మేలిమి బయటపడుతుంది. నిజమేమిటో ప్రజలకు తెలియాలి. బంగారం ఏమిటో కంచు ఏమిటో ప్రజలకు అర్థమవుతుంది. నేను ఒక్కటే కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- హరీష్ రావు గారూ, దయచేసి ముగించండి. మైక్ కట్ చేస్తే మళ్లీ బాధపడుతారు.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, మూడు నిమిషాల్లో ముగిస్తాను. దాదాపు 80వేల కోట్ల రూపాయలు ఖర్చు అయిన కాళేశ్వరానికి, లక్ష కోట్ల రూపాయలకు అవినీతి జరిగిందని చేసిన వీళ్ల అవినీతి ప్రచారం, గ్లోబెల్స్ ప్రచారంగా పెద్దఎత్తున ప్రచారం చేశారు. దురదృష్టవశాత్తు ప్రజలు కూడా కొంత నమ్మారు. నిజం నిలకడ మీద తెలుస్తుందంట. తప్పకుండా మీరు మేడిగడ్డ మీద వేస్తారా, సుందిళ్ల మీద వేస్తారా, దేనిమీద విచారణ జరుపుతారో సిట్టింగ్ జడ్జీతో విచారణ తక్షణమే వేయండి. మేము రెడీగా ఉన్నాము. మా నిజాయితీ బయటకు వస్తుంది. మేము ఎలాంటి తప్పులు చేయలేదు కనుక నిజానిజాలు ప్రజలకు తెలియాలంటే విచారణ జరపాలి. వెంటనే వేయాలని .....

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి :- అధ్యక్షా, మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు గారు ఐదుసార్లు శాసనసభ్యుడిగా, నాకు తెలిసిన లెక్క ప్రకారం ఐదుసార్లు శాసనసభ్యుడిగా ..... ఆయనేదో దొంగలెక్కలు కలుపుకొని ఏడుసార్లు అని చెబుతుంటారు. ఆయన 2005లో ఎన్నికయ్యారు. 2005, 2009, 2014, 2018, 2023 ..

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇంక అన్ని రాసుకోండి, బై ఎలక్షన్స్ రాసుకోండి, వాళ్ల మామ గెలిచినవి కూడా ఆయన దాంట్లోనే రాసుకోండి. మాకు ఏమి అభ్యంతరం లేదు. వివిధ హోదాలల్లో వారు పని చేయడం జరిగింది. 2014 నుంచి 2018 వరకు వారే సాగునీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. వారి తరువాత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుగారు సాగునీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. అంటే తొమ్మిదిన్నర సంవత్సరాలు వాళ్ల కుటుంబం తప్ప ఇతరులెవ్వరూ సాగునీటిపారుదల శాఖ మంత్రిగా పని చేయలేదు. వారు తరువాత ఆర్థిక మంత్రిగా పని చేశారు. ఈ రాష్ట్రం మీద ఉన్న అప్పులు కానీ వివిధ కార్పోరేషన్ల పేరు మీద చేసిన అప్పుల విషయం సంపూర్ణంగా వారి దగ్గర సమాచారం ఉంటుంది. ఎందుకంటే ప్రతిరోజూ రిజర్వ్‌బ్యాంకు వాళ్ల దగ్గర ఉన్న నిల్వలెన్ని మన అవసరమెంత అనే రిపోర్టు ఫైనాన్స్ సెక్రటరీగారికి ఇస్తారు. ఫైనాన్స్ సెక్రటరీగారికి ఇచ్చారంటే ఫైనాన్స్ మినిస్టర్‌కి ఇచ్చినట్లే. ఇప్పుడు వారు పదేపదే ఎన్నికల సందర్భంలో .. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలే 80వేల కోట్ల రూపాయలు, లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఎట్లా అంటారు. వీళ్లు లీడర్లు కాదు, వీళ్లు రీడర్లు రాసిిచ్చింది మాత్రమే చదువుతారని చెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి సాయశక్తులా వాళ్ల కుంటుంబమంతా ప్రయత్నం చేశారు. ప్రజలల్లో మేము ఏమి చెప్పాము, వాళ్లు ఏమి చెప్పారు అన్న విషయాన్ని పక్కన పెడితే వాస్తవాలనేవి కొన్ని ఉంటాయి.

ఆర్థికశాఖకు మొన్నటివరకు పని చేసిన మంత్రిగారు పేజీ నెం.21ని వారు చూసుకోవాలి. తమరి ద్వారా మిగతా సభ్యులకు కూడా తెలియజేస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ఏదైతే ఉన్నదో పేజీ నెం.21లో ప్రభుత్వ హామీతో ఎస్‌పివిల ద్వారా సేకరించబడి ప్రభుత్వమే చెల్లింపులు చేయబడుతాయని చెప్పిన దాంట్లో మొట్టమొదటిది కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పోరేషన్ లిమిటెడ్, దానికి 97,449కోట్ల రూపాయల రుణం మంజూరైంది. ఇందులో లోన్ విడుదలయింది 79,287కోట్ల రూపాయలు. నేను ఇప్పుడు తమరి ద్వారా మాజీ ఆర్థిక మంత్రిగారిని సూటిగా ప్రశ్నించదలచుకున్నాను. ఈ రోజు అధికారిక లెక్కల ప్రకారం కార్పోరేషన్ ద్వారా లోన్లు చేయబడిన అప్పు 97,449కోట్ల రూపాయలు. ఇవి కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందనే వాటి వివరాలను కూడా తీసుకొని మేము ఇస్తాము. ఈ రోజు వారు సభను మళ్లీ మీ ముందు తప్పుదోవ పట్టిస్తున్నారు కాబట్టి సభలో సంపూర్ణమైన సమాచారంతో అనుభవంతో ఆ సభ్యులు మాట్లాడితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ సభ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించి కాళేశ్వరం అద్భుతం అని చెప్పుకునే ప్రయత్నం ఏదైతే చేస్తున్నారో ఈ సభ ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయడమనేది ఇది దుర్మార్గమైన చర్య. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అంచనాలు ..... నేను ఆర్థికశాఖకు ఆదేశాలిచ్చాను. రేపు మా సాగునీటిపారుదల శాఖ మంత్రిగారు మాట్లాడేటప్పుడు టోటల్‌గా వేసిన అంచనా ఎంత? అందులో కార్పోరేషన్ పేరు మీద మంజూరైన లోన్లు

ఎంత? మంజూరైన లోన్ల నుంచి ఇప్పటివరకు వినియోగించుకున్న నిధులెన్ని? అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం తన బడ్జెట్ నుంచి ఖర్చుపెట్టిన నిధులెన్ని? వీటన్నింటి వివరాలను మళ్లీ అక్కడ చెబుతాము. ఇప్పుడు నేను ఏమి చెప్పదలచుకున్నానంటే వారు మాట్లాడుతున్నది లోపభూయిష్టమైన అసత్యం. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు 80వేల కోట్ల రూపాయలు కాదు, 97,449కోట్ల రూపాయలు ఆల్‌రెడీ లోన్లు మంజూరు తెచ్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టింది. మొత్తానికి నీళ్ల వేసే అంచనాలు లెక్కలేస్తే అది ఎక్కడికో వెళుతుంది అది ఒకటి. రెండవది ఇంతకు ముందు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుగారు మాట్లాడబోతుంటే పాపం వారిని దబాయించే ప్రయత్నం చేస్తున్నారు. నేను రెండు విషయాలు ఇక్కడ చెప్పదలచుకున్నాను. మాజీ ఆర్థికమంత్రిగారే కాళేశ్వరం మీద పెట్టిన నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికలలో..... వాళ్లు చెప్పింది కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం ద్వారా ఆ నీళ్లు రైతులకు అమ్ముతాము, ఆ నీళ్లు ఇండస్ట్రీస్‌కు అమ్ముకుంటాము, ఇట్లా ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అన్ని పైసలకే అమ్ముతాము వ్యవసాయంతో సహా ఉచితంగా ఎవ్వరికి ఇవ్వము. ఒక్క సంవత్సరానికి ఆదాయం 5199 కోట్లరూపాయల ఆదాయం వస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి వ్యవసాయానికి,పరిశ్రమలకు, తాగడానికి నీళ్లు అమ్ముతాము. మొత్తం వ్యాపారమే చేస్తాము. మా ప్రభుత్వం ఉన్నదే వ్యాపారం చేయడానికి మా ప్రభుత్వం సేవ చేయదు, మా ప్రభుత్వం ప్రజలకు సహాయం చేయదు వ్యాపారం చేస్తాము ఆ వ్యాపారం ద్వారా 5199కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని చూపించి గత ప్రభుత్వం వాళ్లు ఈ అప్పులు చేశారు.

2.00 మ. ఈ సంతకాలు పెట్టింది ఎవరు? ఈ రోజు అక్కడ కూర్చున్న మాజీ ఆర్థిక మంత్రి గారు. ఇది మొదటి విషయం. రెండవది మిషన్ భగీరథ. ఈరోజు ఇంటింటికి మేము నల్లాలు ఇచ్చామంటున్నారు, ఇక్కడ ఉన్న వాళ్లందరినీ, వారిని కూడా అడుగుతున్నాను, 2014 సంవత్సరం కంటే ముందు మనం మంచి నీళ్లు తాగలేదా అధ్యక్షా? మన గ్రామాలలో నల్లాలు లేవా? మన గ్రామాలలో నీళ్ల ట్యాంకులు లేవా? నీరు వచ్చిన తర్వాతనే శివుడి తల మీద ఉన్న గంగను భూమి మీదకు తెచ్చి, భూమి మీద ఉన్న గంగను కాళేశ్వరంలోకి పారించి, కాళేశ్వరంలో ఉన్న గోదావరి జలాలను మా ఇండ్లల్లో నల్లా ద్వారా ఇచ్చి, మా జీవితాలు ధన్యమైనట్లు, అదేదో నీళ్ల అద్భుతాలు చేసినట్లు, ఉచితంగా ఇస్తున్నట్లు, ఉచితంగా ఇవ్వడం ద్వారానే తెలంగాణ రాష్ట్రం దేశానికే నెంబర్‌వన్‌గా, ఆదర్శంగా ఉన్నట్లు ఈ సభలో నిల్చొని మాట్లాడుతున్నారు. బయట రాజకీయ ఉపన్యాసాలు ఏమి ఇచ్చుకున్న మాకేమి అభ్యంతరం లేదు. కాని సభను మిస్‌లీడ్ చేసే విధంగా, గతంలో శాసనసభ వ్యవహారాల మంత్రిగా పని చేసి, ఆ అనుభవాన్నంతా ఉపయోగించి సత్యదూరమైన వార్తలు ఇక్కడ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మిషన్ భగీరథ మీద కూడా నేను చెప్పదలచుకున్నాను. 2019–2020 సంవత్సరంలో నీళ్లు రూరల్ హౌస్‌హోల్డ్‌కి అమ్మడం ద్వారా రూ.1030కోట్లు సంపాదిస్తామని, మున్సిపల్ కార్పోరేషన్‌లో ఉండే ప్రజలకు నీళ్లు అమ్మడం ద్వారా రూ.169కోట్లు సంపాదిస్తామని, అదేవిధంగా మున్సిపల్ రిక్వైర్‌మెంట్ ఇతర అవసరాలకు రూ.360కోట్లు సంపాదిస్తామని, పరిశ్రమల అవసరాలకు అమ్మి రూ.4,140కోట్లు సంపాదిస్తామని ఇలా మొత్తం కలిపి రూ.5,706కోట్లు ప్రతి సంవత్సరం మిషన్ భగీరథ మీద మాకు ఆదాయం వస్తుంది, మేము ఈ ఆదాయం ద్వారా మీకు అప్పులు తిరిగి చెల్లిస్తామన్నారు. ఈరోజు బ్యాంకులను మభ్యపెట్టి, తప్పుడు నివేదికలు ఇచ్చి లోన్‌లు తెచ్చారా అని మాజీ ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను. లేదూ, నిజంగానే ప్రజల దగ్గర వసూలు చేసి తాగునీళ్లను, సాగు నీళ్లను వ్యాపార ఆట వస్తువుగా మార్చి ప్రజల సెంటిమెంటు అయిన తెలంగాణ ఉద్యమంలో వాళ్ల పార్టీ చెప్పింది నీళ్లు, నిధులు, నియామకాలు. నీళ్లే మొదటి సింహభాగమని ఆనాడు వాళ్ల పార్టీ చెప్పుకున్నది. ఆ నీళ్ల ద్వారా వ్యాపారం చేసి దాదాపు ఒక్క కాళేశ్వరం ద్వారానే రూ.5,199కోట్లు, మిషన్ భగీరథ ద్వారా రూ.5,706కోట్లు అంటే మొత్తం రూ.10,800కోట్లు రైతులను, పేద ప్రజలను ముక్కుపిండి వసూలు చేస్తామని

ఈ నివేదికలు ఇచ్చి అడ్డగోలుగా వేల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి, ఇప్పుడు ఈ అప్పులను బయట పెట్టేటప్పుడు, అవును, మా చేతగానితనం వల్ల, మా నిస్సహాయత, లేకపోతే అవగాహన లోపం వల్ల ఈరోజు ఇట్లా తప్పు జరిగింది కాబట్టి దీనిని సరిదిద్దుకోవడానికి ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సహకరిస్తామని, ముందుకు వస్తామని మాట్లాడవలసిన విషయాలను పక్కన పెట్టి ఈరోజు దబాయిస్తున్నారు.

ఇంకొకటి అధ్యక్షా, ఇంతకుముందే వాళ్లు మాట్లాడుతూ, తెలంగాణ TSIIC ద్వారా ఇచ్చిన లోన్‌లను వాళ్లే కట్టుకుంటారు, మాకేమి సంబంధం లేదని, అసలు మేము కట్టాల్సిన పనే లేదని మాజీ ఆర్థిక మంత్రి గారు ఇదే సభలో అక్కడ నిల్చోని చెప్పారు. వారు ప్రవేశపెట్టిన నివేదిక ఇది అధ్యక్షా, నేను ఎక్కడి నుంచో తీసుకురాలేదు. 31 జనవరి, 2023 TSIIC, HUDCO లోన్‌లకు వీటన్నింటికి గ్యారంటీ ఇచ్చి, మేము కడతామని వాళ్లు ఇచ్చిన నివేదిక. అంటే ఈరోజు ఏ కార్పోరేషన్‌ల ద్వారా లోన్‌లు తెచ్చినా పర్టిక్యులర్‌గా వారు TSIICకి సంబంధించిన నిధులను చెల్లించాల్సిన అవసరం లేదు, ప్రభుత్వానికి సంబంధం లేదు, వాళ్లే చెల్లిస్తారని ఇక్కడ సత్యదూరమైన అంశాలను ప్రస్తావించారు. కాబట్టి ఈరోజు వారు ఇచ్చిన నివేదికనే ఇతరులు ఎవరో ప్రవేశపెట్టారు, వారికి సంబంధం లేదు, వారు చూడలేదు, వారికి అవగాహన లేదంటే మాకెవరికీ అభ్యంతరం లేదు. కాని వారు ఇచ్చిన నివేదికనే తప్పుదోవ పట్టించి, ఈరోజు వారు.. లేదు, లేదు నేను మాట్లాడినదంతా గతంలో చెప్పింది ఒక రకము, ఇప్పుడు చెబుతున్నది ఇంకొక రకమని చెప్పి వారు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు.

అదేవిధంగా చాలా అద్భుతమైన బడ్జెటును ప్రవేశపెట్టాం, మా అద్భుతమంతా చూసి దేశమంతా మమ్మల్ని అనుకరించాలని అన్నారు. 2015-2016 సంవత్సరంలో కాగ్ నివేదిక ఏమన్నది అధ్యక్షా, వారు ఆర్థిక మంత్రిగా పని చేశారు, వారి దగ్గర వివరాలు లేవా? దాంట్లో ఆఫ్ బడ్జెట్ అంటే, బడ్జెట్‌లో రాని అప్పులను తీసుకువచ్చి, ఆదాయంగా చూపిస్తూ, మొత్తం బ్యాంకులను, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ తప్పు పట్టింది. ఈ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఆర్థిక సంస్థలన్నింటినీ కూడా తప్పుదోవ పట్టించి అత్యధిక వడ్డీతో రుణాలు తీసుకువచ్చి ఈ రాష్ట్రాన్ని అప్పుల కూపంగా తయారు చేసిందని కాగ్ నివేదిక 2015-2016 సంవత్సరంలో ఇచ్చిన లేఖ అధ్యక్షా ఇది.

అదేవిధంగా 2018-2019 సంవత్సరంలో అసలు మీరు తయారు చేస్తున్న బడ్జెట్ లోపభూయిష్టంగా ఉన్నది, మీ విధానాన్ని మార్చుకోండి, మీ విధానాన్ని మార్చుకోవడం ద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుందని స్పష్టంగా ఆనాటి ప్రభుత్వాన్ని కాగ్ మొట్టికాయలేసింది. ఇన్ని రకాల వాస్తవాలు ఉన్నా, వారికి ఉన్న అనుభవాన్నంతా వినియోగించి, అబద్దాలు చెప్పి, ఈ సభను, ఈ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఇది శాసనసభ వ్యవహారాలు నిర్వహించే మా శ్రీధర్‌బాబు గారికి సూచన చేస్తున్నాను. సభను తప్పుదోవ పట్టించే విధంగా సభ్యులెవరైనా గనుక మాట్లాడితే, ఆధారాలు లేని వివరాలన్నింటినీ ఆధారాలు ఉన్నట్లుగా చిత్రీకరించి సభలో తప్పుడు సమాచారాన్ని ఒకవేళ ప్రవేశపెడితే, శాసనసభ వ్యవహారాలలో ఏ రకమైన చర్యలు తీసుకుంటారో, వాటిని ఒకసారి పరిశీలించవలసిందిగా తమరి ద్వారా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI K.MADAN MOHAN RAO:- Hon'ble Speaker Sir, you have given enough time for him. He (Sri T.Harish Rao) had already spoken 45 minutes Sir.

(అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావు :- ఒక్క నిమిషం సార్, first of all నేను కంక్లూడ్ చేయలేదు మధ్యలో ముఖ్యమంత్రి గారు లేచి మాట్లాడారు. I want to set right the record. సిఎం గారు నిజానికి నేను సభను తప్పుదోవ పట్టించలేదు గౌరవ సభా నాయకుడు గారే తప్పుదోవ పట్టించారు. I want to clarify. ఏందంటే అధ్యక్షా, ఇవ్వాళ ముఖ్యమంత్రి గారు కూడా వినాలి. ఆఫ్‌కోర్స్ వారిని నేను తప్పు అనను, కొత్తగా ముఖ్యమంత్రి అయ్యారు, విషయాలు తెలుసుకోవడానికి టైం

పడుతుంది. నేను తప్పు అనట్లేదు. మీ ద్వారా గౌరవ సభా నాయకుడి దృష్టికి తీసుకుపోతున్నది ఏమిటంటే, కాళేశ్వరం కార్పోరేషన్‌లో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకే రుణాలు తీసుకోలేదు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు కూడా కాళేశ్వరం కార్పోరేషన్ ద్వారా తీసుకున్న రుణాలను ఖర్చు పెట్టాము. It's not that, కాళేశ్వరం కార్పోరేషన్‌లో తీసుకున్న అప్పు అంతా కాళేశ్వరానికే ఖర్చు పెట్టారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇది సత్యదూరమైనది నెంబర్‌వన్. నెంబర్ టూ.. నేను అంచనాలు అనలేదు. ఖర్చు పెట్టిందే 80 వేల కోట్ల రూపాయలు/83 వేల కోట్ల రూపాయలు దాటకపోతే లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని మా మీద బురద జల్లారు అని నేను చెప్పాను. ఖర్చు పెట్టింది అన్నారు. దానికి ముఖ్యమంత్రి గారు అంచనాలు అన్నారు. So, నీళ్ల విషయంలో మా పాలసీ ఏందో మూడేండ్లు ప్రజలు చూశారు. గత మూడున్నర, నాలుగు సంవత్సరాలుగా మిషన్ భగీరథ పూర్తి చేసిన తర్వాత మేము ఈ రాష్ట్ర ప్రజలకు ఉచితంగా త్రాగునీరు ఇచ్చాము. గత ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద, SRSP క్రింద నీటి తీరువ వసూలు చేస్తే, ఒక రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా సాగు నీళ్లను అందించిన మా విధానం రాష్ట్ర ప్రజలకు తెలుసు.

ఇకపోతే TSIIC విషయంలో ఇవ్వాళ రాష్ట్రప్రభుత్వమే కడుతుందని ముఖ్యమంత్రి గారు అన్నారు. Yes అధ్యక్షా, టెంపరరీగా మనం కట్టినా... ఉదాహరణకు మేము ఆ డబ్బులు ఏమి చేశాం, నిమ్జ్ మరియు ఫార్మాసిటీలో ల్యాండ్ అక్విజిషన్‌కు ఆ డబ్బులు ఖర్చు పెట్టాం. ఒకసారి పారిశ్రామిక వేత్తలకు ఫార్మాసిటీ మరియు నిమ్జ్‌లో భూములు కేటాయించిన తర్వాత TSIIC కి డబ్బులు వస్తాయి. Then they will give it back to the Government. ఇది ఒక పాలసీ అధ్యక్షా. So, ముఖ్యమంత్రి గారు ఇలా మమ్మల్ని దబాయించాలని చూడటం కరెక్టు కాదు. నాకు ఇంకా టైమిస్తే చాలా డీటెయిల్డ్‌గా చెప్పగలుగుతాను, క్లారిఫై చేసే ప్రయత్నం చేస్తాను. I am going to conclude Sir.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడే సమయం అయిపోయింది, మళ్లీ మళ్లీ క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు.

శ్రీ టి. హరీష్ రావు :- నేను ఎక్కువ చెప్పను సార్, just in five minutes I will conclude.

2.10 మ. అధ్యక్షా, రాష్ట్రం అప్పుల కుప్పయితే అంతర్జాతీయ సంస్థలు రావు అధ్యక్షా, ఎక్కడైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటుందో, ఎక్కడైతే పీపుల్ పర్‌చేజ్ పవర్ ఉంటుందో, ఎక్కడైతే స్టేబుల్ గవర్నమెంటు ఉంటుందో, ఎక్కడైతే ఏబుల్ లీడర్‌షిప్ ఉంటుందో అక్కడికే అంతర్జాతీయ కంపెనీలు వస్తాయి. మనం చిన్నప్పుడు కూడా సుమతి శతకంలో చదువుకున్నాము "ఎప్పుడు సంపద కలగిన అప్పుడే బంధువులు వత్తురది ఎట్లన్నన్.. దెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు కదరా సుమతీ". సంపద, వసతులు ఉన్న దగ్గరకే కంపెనీలు వస్తాయి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. I want to conclude. నేను ప్రభుత్వానికి చివరగా చేసే అప్పీలు ఏమిటంటే ఈ రోజు ప్రజల నిర్ణయం శిరోధార్యం వహించాలి, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు, మమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు, we accept that, ప్రజలు సంపూర్ణమైన మెజారిటీతో మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీ తెలివితేటలను, మీ విజ్ఞతను ప్రదర్శించుకొని నిధులు సమకూర్చుకోండి, రాష్ట్రాన్ని ముందుకు నడిపించండి అంతేగాని మమ్మల్ని బదనాం చేయాలని గానీ, మమ్మల్ని తిట్టుకుంటు బతికే ప్రయత్నం చేయకండి. మేమంటే మీకు అంత భయమా, మమ్మల్ని అప్రతిష్టపాలు చేస్తేనే మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటదని అన్నట్లుగా మీరు భావిస్తున్నట్లుగా ఇవ్వాళ ప్రజలు అనుకుంటున్నారు. మేం మంచినీటి సమస్యను తీర్చాం, ప్రతి గ్రామానికి, ప్రతి బస్తీకి మంచినీళ్లు ఇచ్చి మంచి నీళ్ల సమస్య తీర్చాము. 24గంటలు మంచి నీళ్లు ఇచ్చి మీరు మాకంటే మంచి పేరు తెచ్చుకోండి. శభాష్‌అనిపించుకోండి మేము వద్దంటామా? We appreciate. మేము నాణ్యమైన కరెంటును సరఫరా చేశాము. మీరు 90 లక్షల తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారు కాబట్టి కోతలు లేని కరెంటును సరఫరా చేసి ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోండి. గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు, ప్రతి తెల్లరేషన్ కార్డుదారుడికి సంవత్సరానికి

పన్నెండు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చినట్లుగా ఇచ్చి ప్రజలను మెప్పించే ప్రయత్నం చేయండి. వ్యక్తులుగా మనం ఉంటాం, పోతాం కానీ ప్రజల ప్రయోజనాలు ముఖ్యం రాష్ట్ర భవిష్యత్తును దెబ్బ తీసే పద్ధతులు వద్దు, రాష్ట్రపరపతిని దిగజార్చే దుష్పలితాలను మానుకోండి, ఒక చిన్న పుకారుతో స్టాక్ మార్కెట్ కుప్పకూలిన సంఘటనలను మనం చూశాము. మీరు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద అధికారికంగా పుకార్లు సృష్టించి రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయకండి. ఈ శ్వేతపత్రాలు రాష్ట్రఆర్థిక ప్రగతికి కోత పత్రాలవుతాయి. దేశానికి దిక్సూచిగా ఉన్న తెలంగాణను దివాళ రాష్ట్రంగా ముద్ర వేయకండి, దెబ్బ తీయకండి, సంపద ఉన్నది, సమృద్ధి ఉన్నది, వనరులున్నవి వృద్ధి రేటును పెంచండి, మరింత పకడ్బందీగా రెవెన్యూ లీకేజీలను అరికట్టండి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి కానీ ఈ దుర్మార్గపు దుష్ప్రచారాలతో మామీద బురద జల్లే ప్రయత్నం చేయవద్దు. This is my sincere and honest appeal to the Government.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, హరీష్‌రావు గారికి గంట సమయం ఇచ్చినా గానీ సమయం సరిపోలేదని అంటున్నారు, వారు తృప్తిగా లేరు. ఎందుకంటే మన ఊర్లలో మేనమామ సాలు వచ్చిందని అంటారు. హరీష్‌రావు గారికి మాటలు చెప్పడంలో, అబద్దాలను నిజాలుగా చెప్పడంలో కేసిఆర్‌గారి శిక్షణతో వారి పోలికలు మేనల్లుడికి మాత్రం బాగా వచ్చాయి. హరీష్‌రావు గారికి ఇంత సమయం ఇచ్చాక కూడా సమయం ఇవ్వలేదని గవర్నమెంటును ఈవిధంగా అంటున్నారు. నేను ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే మొన్న సభలో వ్యక్తిగతంగా నా పేరు తీసుకున్నారు, నేను ప్రసంగానికి అడ్డుపడినప్పుడు వారు నన్ను ఏమన్నరంటే "నీవు ఎంత మొత్తుకున్నా నీకు మంత్రి పదవి రాదన్నారు, సభాసాక్షిగా నేను లేచి నిలబడి మాట్లాడుతుంటే నీకు మంత్రి పదవి రాదు కూర్చో అన్నారు". నేను కూడా వారికి ఏం చెబుతున్నానంటే నువ్వు ఆ పార్టీలో ఎంత కష్టపడినా కేసిఆర్ గారి తరువాత కేటిఆర్ ముఖ్యమంత్రి అవుతారు గానీ మీరు ఏం కార్రు. మీకు మోసమే జరుగుతుంది తప్ప వారేం నీకు చెయ్యరు. మీరు ఆ పార్టీ కోసం ఎంత కష్టపడినా నిన్ను ఆ తండ్రీ, కొడుకులు వాడుకుంటారు కానీ మీకు అక్కడ న్యాయం జరగదు, అన్యాయమే జరుగుతుంది. నాకు మంత్రి పదవి ఇవ్వాలా వద్దా అని మా సీఎం గారు, మా అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకుంటది. కానీ, మిమ్మల్ని మాత్రం ఆ తండ్రీ, కొడుకులు వాడుకుంటారు తప్ప మీకు అక్కడ న్యాయం జరుగదు.

SRI K. MADAN MOHAN RAO :- Hon'ble Speaker Sir, I want to thank my leader Smt. Sonia Gandhi Ji, Mallikarjun Kharge Ji, and Chief Minster garu and all Cabinet Ministers. Sir, Please stop them.

(Members belonging to B.R.S. Party swooped into the Well of the House.)

ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ వారికి ఇంకా మత్తు దిగలేదు. Mr. Harish Rao garu has forgotten that his party has lost power. He is not any more Finance Minister. Today the mandate has been given to the Congress Party. వారు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- నేను హరీష్ రావు గారికి అవకాశమిస్తాను. దయచేసి వెల్‌లోకి రావద్దు. ఇది మంచి ప్రాక్టీస్ కాదు.

శ్రీ కె.మదన్ మోహన్ రావు:- 2014 సంవత్సరంలో... Sir please stop them. They spoke for 45 minutes. This is unfair. The people have given mandate to the Congress Party under the able leadership of Hon'ble Chief Minister. కొత్తగా వచ్చిన వాళ్లకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. బిఆర్ఎస్ సభ్యులు చాలా తప్పుగా వ్యవహరిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:-దయచేసి కూర్చోండి హరీష్ రావు గారూ, మీకు సమయం ఇస్తాను. మీరు మీ సీట్లలోకి పోతే మీకు అవకాశం ఇస్తాను, సభా మర్యాదలు కాపాడండి, నేను మీకు అవకాశం ఇస్తాను. దయచేసి మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

SRI D. SRIDHARBABU:- Sir let the House be in order. అనేక సందర్భాలలో వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ సభ్యుల పేర్లను తీసుకున్నారు. తీసుకున్నప్పుడు, వీలున్నప్పుడు అధ్యక్ష స్థానంలో ఉన్న పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి గారు అవకాశం ఇచ్చేవారు, అనేక సందర్భాలలో కాంగ్రెస్ సభ్యుల పేర్లు తీసుకున్నప్పుడు ఒకసారో, రెండోసారో అవకాశం ఇచ్చే వాళ్లు. ప్రభుత్వం ఏర్పాటై రెండు రోజులయ్యింది. ఈరోజు మా ప్రభుత్వంపై ఈ విధంగా ఎదురుదాడి చేయడం, స్పీకర్‌గారిపై aspersions క్రియేట్ చేయడం, స్పీకర్‌గారి ఛైర్ దగ్గరికి వచ్చి స్పీకర్‌గారిని ఇబ్బంది పెట్టడం, కొత్తగా ఎంపికైన శాసనసభ్యులు కూడా వచ్చి బెదిరించడం సరికాదు. This is against the Legislative Assembly Rules and Procedures. క్లారిఫికేషన్స్‌లో హరీష్‌రావు గారికి అవకాశం ఇవ్వండి. ఎలాగైనా వారు మాట్లాడతారు కదా? క్లారిఫేషన్స్‌లో వారు మాట్లాడతారు. Let him speak, రికార్డు చూడండి, వారు గంటా 50 నిమిషాలు మాట్లాడారు. నేను దయచేసి చెబుతున్నాను, పెద్దలు హరీష్‌రావు గారిని కూడా కోరుతున్నాను, క్లారిఫికేషన్ సందర్భంలో వారికి మాట్లాడే అవకాశం ఇవ్వండి వారు చెప్పదల్చుకున్న విషయాలు చెప్పమనండి కానీ, మా సభ్యులు మాట్లాడుతున్నప్పుడు బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సభ్యులు ఛైర్‌లో ఉన్న మిమ్మల్ని బెదిరించడం సరికాదు.

2.20 మ. **మిస్టర్ స్పీకర్**:- హరీష్ రావు గారు మీరు చాలా సీనియర్ శాసన సభ్యులు. కొత్తగా వచ్చిన సభ్యులను స్పీకర్ ఛైర్ దగ్గరికి పంపించడం మంచి పద్ధతి కాదు. సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా దయచేసి ఈ విధంగా చేయకండి.

శ్రీ టి.హరీష్ రావు :- శాసన సభ వ్యవహారాల మంత్రి గారు కూడా చెప్పాలి. నేను మాట్లాడినప్పుడు ఎనిమిది మంది మంత్రులు లేచి....

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- మేము పదేళ్లు అక్కడ కూర్చున్నాము, ఒక్క రోజు కాదు రెండు రోజులు కాదు. పట్టుమని రెండు రోజులు కూడా ఓపిక పట్టకపోతే ఎట్లా, పాలోమని వెల్‌లోకి రావడం ఏంటి? ఇదెక్కడి న్యాయం, ఏమైనా తప్పు మాట్లాడారా? మీరు మాట్లాడిన దానిమీద ఆయన ఏదో మాట్లాడారు. మీరు మొన్న మాట్లాడారు కదా, రాజగోపాల్ గారి పేరు తీసుకొని మాట్లాడారు, మైక్ అడిగారు మీరు ఇచ్చారా? మేము మైక్ ఇవ్వలేదు కదా మొన్న. ఆయనకు మొన్న మైక్ ఇవ్వలేదు, పేరు తీసుకున్నారు మైక్ ఇవ్వండి అంటే పదేండ్లు కొన్ని వందలసార్లు మా పేర్లు తీసుకొని ఉంటారు. అప్పుడు మాకు మైక్ ఏం ఇవ్వలేదు. ఇది బుల్డోజ్ చేసే విధానం, ఇది కరెక్ట్ కాదు. పట్టుమని మూడు రోజులు కూడా మీకు ఓపిక లేకుండా వెల్‌లోకి వచ్చి సభాపతిగారిని బెదిరిస్తూ అడ్డగోలుగా మాట్లాడడం పద్ధతి కాదు. We are not yielding ఈ pressure tacticsకి మేము yield కావడానికి సిద్ధంగా లేము. గౌరవ సభ్యులు మాట్లాడేది ఉంది, మాట్లాడనివ్వండి. వారు ఏమైనా సమాధానం చెప్పాలంటే క్లారిఫికేషన్‌లో చెప్పమనండి.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

శ్రీ కె. మదన్‌మోహన్ రావు:- సార్, బిఆర్ఎస్ సభ్యులకు ఓపిక కూడా లేదు, ఒక్క పది నిమిషాలు శాసన సభ్యులకు అవకాశం ఇస్తుంటే అడ్డుపడుతున్నారు, గంటా 54 నిమిషాలు బిఆర్ఎస్ సభ్యులు మాట్లాడారు. This is unfair Sir. ఇదేంది సార్, పది సంవత్సరాలు పాలించి కదా ఈ రోజు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు.

శ్రీ కడియం శ్రీహరి :- అదే చెబుతున్నాను, Point of order వినరా? ఓపిక లేదా? I am coming to that point. Speaker has every right to regulate the business. That is my point of order. నేను ఏమంటున్నాను అంటే శాసన సభ వ్యవహారాల మంత్రిగారు

మాట్లాడుతూ, వారు చాలా స్పష్టంగా ఒక సూచన చేశారు, హరీష్‌రావుగారికి సమయం ఇవ్వాలని చెప్పారు, మీరు హరీష్ రావు గారికి సమయం ఇచ్చారు, మళ్లీ డెప్యూటీ సీఎం గారు లేచి మిమ్మల్ని డిక్టేట్ చేస్తూ మీరు సమయం ఇవ్వద్దు అంటే ఇదెక్కడి సభా సాంప్రదాయం? శాసన సభ వ్యవహారాల మంత్రిగారు ఒకటి మాట్లాడతారు..

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- మీరు సభను మిస్ గైడ్ చేస్తున్నారు, నేనేమీ డిక్టేట్ చేయలేదు, నేను ఏం చెబుతున్నానంటే.. No sir, that is not correct. మంత్రిగారు చెప్పారు కాబట్టే హరీష్‌రావుగారికి మైక్ ఇచ్చారు. That's not correct. మీరు సీనియర్ గౌరవ సభ్యులు, అట్లా మిస్ గైడ్ చేయకూడదు. నేను చెప్పింది ఒకటి, మీరు మాట్లాడింది ఒకటి.

SRI K. MADAN MOHAN RAO :- What is this sir, అసలు వాళ్లు సీనియర్ సభ్యులలాగా వ్యవహరిస్తున్నారా? They are not even allowing me to talk. ఒక పది నిమిషాలు ఓపిక పట్టలేరా మీరు? Can't you wait for 10 minutes. మీరు గంటా 54 నిమిషాలు మాట్లాడారు కదా. 10 years you have been ruling. గౌరవ శాసన సభ్యులుగా ఉండి ఐదుసార్లు శాసన సభకు ఎన్నికై ఒక పది నిమాషాలు ఓపిక లేకపోతే ఎట్లా? అంటే కాంప్రహెండ్ చేసుకోలేకపోతున్నారు. They are not able to digest. They lost the election. They want to rule for ever. It will never happen. You will stay for ever. ఆ పొజిషన్‌లో అక్కడే ఉంటారు మీరు, ప్రజలు చూస్తున్నారు, They are watching the house. ఇది ఎంత అన్యాయం అంటే ఒక గౌరవ సభ్యుడికి, తొలిసారి ఎన్నికైన సభ్యునికి ప్రభుత్వంలోని సభ్యునికి ఐదు నిమిషాలు కూడా మాట్లాడనివ్వలేకపోతున్నారు. ఈ రోజు కాంట్రవర్షియల్ స్టేట్‌మెంట్ చేస్తున్నారు. హరీష్‌రావు గారు దయచేసి కూర్చోండి. కూర్చోండయ్యా కూర్చోండి. ఐదు నిమిషాలు కూర్చోండి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

2014వ సంవత్సరంలో తెలంగాణ వచ్చినప్పుడు బిఆర్ఎస్ నేతలు ఏమన్నారు, ధనిక రాష్ట్రమని మాజీ సీఎం గారు చెప్పడం జరిగింది. దానికి విరుద్ధంగా ఈ రోజు హరీష్ రావుగారు సభలో ఏం చెబుతున్నారు? దయనీయ పరిస్థితులలో ఆ రోజు తెలంగాణ వచ్చిందని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- (బీఆర్ఎస్ సభ్యులనుద్దేశించి) నేను అవకాశం ఇస్తా, మీరు సీట్లల్లో కూర్చోండి అవకాశం ఇస్తాను.

SRI K. MADAN MOHAN RAO :- I am very surprised Sir. I am astonished. వారు పదేండ్లు ఎట్లా పరిపాలించారు? అప్పుల కుప్పను చేశారు. పది నిమిషాలు ఓపిక లేదు వాళ్లకి, పది నిమిషాలు They can't even wait for 10 minutes. ఒక గౌరవ సభ్యునిగా మొదటిసారి ఎన్నికై...

మిస్టర్ స్పీకర్ :- మదన్ మోహన్ రావు ఒక్కనిమిషం..

శ్రీ టి. హరీష్ రావు:- మీరు దయతలచి నాకు మైక్ ఇచ్చారు, అటునుంచి దబాయించగానే మైక్ కట్ చేస్తే ఎట్లా? మా హక్కులు కాపాడండి.

మిస్టర్ స్పీకర్ :- ఎవ్వరూ దబాయించలేదు హరీష్ రావుగారు.

శ్రీ టి. హరీష్ రావు:- మైక్ ఇచ్చి కట్ చేశారు. వన్ మినిట్ సార్. మీరు గౌరవనీయులు రాజగోపాల్ రెడ్డి గారికి మైక్ ఇచ్చారు, నేను ఆయన పేరు తీసుకోలేదు, సందర్భం లేకుండా మీరు ఆయనకు మైక్ ఇచ్చారు. సరే ఆయనకు మైక్ ఇచ్చినప్పుడు He took my name. He made derogative comments. నేను దానికి క్లారిఫై చేసుకోవాలని కదా ప్రయత్నం చేస్తున్నాను. మీరు మా సైడ్ కూడా చూడకుండా మైక్ ఇవ్వకపోతే అన్యాయం అవుతుంది. గౌరవనీయులు రాజగోపాల్ రెడ్డిగారు నా పేరు తీసుకొని నామీద కామెంట్ చేశారు. రాజగోపాల్ రెడ్డి గారికి, కాంగ్రెస్ పార్టీకి నేను ఒక విషయం చెప్పదలచుకున్నా. 1***

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

1*** "Expunged as Ordered by the Chir"

ఇది ఎవరు చెప్పారు.. నేను కాదు, స్వయంగా కోమటిరెడ్డి .....

SRI D. SRIDHAR BABU:- He has to take back his words. గౌరవ సీనియర్ శాసన సభ్యులు హరీష్ రావుగారికి మాట్లాడడానికి మీరు అవకాశం ఇచ్చారు. నేను వారిని కోరుతున్నాను, కొత్తగా వచ్చిన శాసన సభ్యులకు ఒక డైరెక్షన్ ఇచ్చే విధంగా వారి ఆచరణ ఉండాలి. కానీ వారు మాట్లాడిన తీరు, వారు మాట్లాడిన మాటలు వెంటనే Withdraw చేసుకోవాలని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. ఎందుకంటే సభా మర్యాదలను గౌరవించి కొత్తగా వచ్చిన శాసన సభ్యులకు మనం ఆదర్శంగా ఉండాలి. ఈ రోజు నేను కోరుతున్నది ఒక్కటే, మీరు అవకాశం ఇస్తామన్నారు, అది మీ prerogative, మీరు ఇచ్చారు, సరైన విధానంలో వారు ఉపయోగించుకోవాలి. ఈ రోజు వారు తిరిగి మళ్లీ మా కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ సభ్యులపై, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులపై అలా మాట్లాడడం సరికాదు. ఖచ్చితంగా దీనిని మేము ఖండిస్తున్నాము. ఖచ్చితంగా వారు Withdraw చేసుకోవాల్సిందే, లేకుంటే మీరు ఆ వ్యాఖ్యలను expunge చేయండి. ఇవన్నీ కూడా సరికాదు. Now let us stand as an example Sir.

మిస్టర్ స్పీకర్ :- విత్‌డ్రా చేసుకోండి హరీష్‌రావుగారు. దయచేసి విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, శ్రీధర్ బాబుగారు మాకు సలహా ఇచ్చారు సంతోషం. వారి సభ్యులు కూడా మా మీద నోటికి వచ్చినట్లు మాట్లాడారు, వారిని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి I am ready to withdraw. ఇంకోటి ఈ కామెంట్స్ నేను చేసినవి కావు. వాళ్ల కోమటిరెడ్డి బ్రదర్స్‌కి సంబంధించి వీడియో ఫుటేజ్ ఉంది. వారే వారి నాయకుడి మీద కామెంట్ చేశారు. [2]*** I am ready to withdraw my words, provided గౌరవనీయులు రాజగోపాల్ రెడ్డిగారు కూడా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే నేను ఉపసంహరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ :- మీకు గంటన్నర సమయం ఇచ్చాను, మీరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోండి. అలా చేస్తే శాసన సభకు మంచి పరిణామం అది. సభా నాయకుని మీద ఈ విధంగా వ్యాఖ్యానాలు చేయడం మంచిది కాదు. విత్‌డ్రా చేసుకోండి ప్లీజ్.

2.30 మ. **శ్రీ టి. హరీష్ రావు**:- స్పీకర్ సార్, నేను కామెంట్ చేయలేదు. సభా నాయకుడి పేరు చెప్పలేదు, ఏమీ చెప్పలేదు. కామెంట్స్ ఎప్పుడు వచ్చాయి అధ్యక్షా! వాళ్ల వైపు నుంచి ఇష్టారీతిగా మామీద కామెంట్ చేసినపుడు తప్పనిసరి పరిస్థితులలో వారు బయట చేసిన వ్యాఖ్యలను నేను గుర్తు చేశాను తప్ప ఇది నా సొంత కామెంట్స్ కాదు, నేను నా నోటి నుంచి చెప్పినది కాదు. వారు బయట చెప్పిన మాటలను మాత్రమే గుర్తు చేశాను. రాజగోపాల్‌రెడ్డి గారు నా మీద, మా పార్టీ మీద చేసిన వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటే I am ready to withdraw. I have no objection. నేను కూడా ఈ సభ హుందాగా నడవాలని కోరుకుంటున్నాను. నేను ఇంకా చాలా విషయాలు చెప్పాల్సి ఉన్నప్పటికీ నేను గౌరవ ప్రదంగా ....

మిస్టర్ స్పీకర్:-హరీష్‌రావు గారూ, వారు మీ మీద ఏమైనా అభియోగం చేస్తే మీరు వారి మీద తిరిగి కామెంట్ చెయ్యండి కానీ..

శ్రీ టి. హరీష్ రావు:- దాని మీదే చెప్పాను సార్. రాజగోపాల్‌రెడ్డి గారు బయట ఏమి మాట్లాడారో అదే గుర్తు చేశాను. రాజగోపాల్‌రెడ్డి గారు చెప్పిందే చెప్పాను తప్ప నేను సొంతంగా చెప్పలేదు. నేను కొత్తగా ఆరోపణలు చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :- బయట మాట్లాడిన మాటలను సభలో తిరిగి చెప్పే ప్రయత్నం చెయ్యకండి. మీరు చేసిన కామెంట్స్‌ని వెంటనే విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ టి. హరీష్ రావు:- ఇది నా అభిప్రాయం కాదు సార్, రాజగోపాల్‌రెడ్డి గారు చెప్పారు. ఒక పని చేయండి సార్. ఇద్దరి వ్యాఖ్యలను కూడా మీరు రికార్డుల నుండి ఎక్స్‌పంజ్ చెయ్యండి, I have no objection. You take

---

2*** "Expunged as Ordered by the Chir"

a call, You take a decision. మా పార్టీ మీద గౌరవ సభ్యులు ఆ విధమైన కామెంట్స్ చెయ్యకూడదు కదా? మేము ఒక మాట మీద ఉంటాం, మా నాయకుడు ఏం చెబితే అది గీత దాటకుండా ఉండే పార్టీ మాది. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా సీల్డ్ కవర్లు, వాళ్లలాగ ఆరోపణలు చేసుకోవడం..

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించడమైనది.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కేటీఆర్ గారు మొన్న నా గురించి సభలో మాట్లాడారు, నేను ఆరోజు హాస్పిటల్‌లో ఉండి సభకు రాలేకపోయాను. మా పార్టీలో ఇంటర్నల్‌గా జరిగిన విషయాలలో మాట్లాడిన మాటలను పట్టుకొని ఇక్కడ మాట్లాడటం కరెక్టు కాదు. మా కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ కాబట్టి దానికొక సిద్ధాంతం ఉంటుంది, దాని ప్రకారం ముఖ్యమంత్రి గారిని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్రముఖ్యమంత్రిగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి గారు ఉన్నారు. వారి నాయకత్వంలో గవర్నమెంటు ఏర్పడింది, మంత్రివర్గం కూడా ఏర్పడింది. మీకేమీ పని లేదా? ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలలో ఏం చేసింది, ఏం వెలగబెట్టింది, ఎలా దోచుకున్నారనేది ఇవ్వాళ ప్రజల ముందు బయట పెడుతుంటే ఈ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు. గడచిన పది సంవత్సరాల కాలంలో ఈ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చిందా, పేదలకు ఒక్క ఇళ్లు అయినా కట్టించారా అనేది చెప్పకుండా ఇతరుల గురించి మాట్లాడతారు. మీ బావ, బామ్మర్దులు ఎలా కొట్లాడుకుంటారనేది నేను చెప్పాలా? నేను బయట మాట్లాడిన మాటలు అది క్లోజ్ అయిన సబ్జెక్టు. దానిని పట్టుకొని ప్రతిరోజు సభలో లేవనెత్తడం కరెక్టు కాదు. దీని గురించి నేను వారికి సీరియస్‌గా వార్నింగ్ ఇస్తున్నాను.

శ్రీ కె. మదన్‌మోహన్ రావు(ఎల్లారెడ్డి):- అధ్యక్షా, ముందుగా గౌరవ సోనియాగాంధీ గారికి, సభా నాయకులు రేవంత్‌రెడ్డి గారికి, ఖర్గే గారికి, కేబినెట్ మంత్రులకు ముందుగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ శాసనసభకు నేను ప్రజా ప్రతినిధిగా ఎన్నికై రావడమనేది చాలా సంతోషంగా ఉన్నది. హరీష్‌రావు గారు శాసనసభ సభ్యునిగా అయిదుసార్లు ఎన్నికై ఈ విధంగా మాట్లాడతారని నేను ఎప్పుడూ అనుకోలేదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ దయనీయ పరిస్థితులలో 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని చెప్పారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు అరవై నాలుగు వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉండేది. ఇప్పుడు మనం 2023లో ఉన్నాము, ఇప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రానికి సుమారు నాలుగు లక్షల కోట్ల రూపాయలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల గురించి చెబితే ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రానికి పరపతి పోతుందని చెబుతున్నారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖ మంత్రిగారు they are finding the needs of the Telangana today. వైట్ పేపర్ అనేది నీడ్ ఆఫ్ ది అవర్. I am also coming from the Corporate background. నేను కూడా సిఇఓగా పనిచేశాను. ఈరోజు మనం ప్రజలకు బ్యాలెన్స్‌షీట్ గురించి చెప్పాలి. ఎక్కడ స్టార్ట్ అయ్యామనేది చెప్పాలి. ఒకసారి ఆర్థిక శాఖ మంత్రిగారు మాట్లాడుతూ నంబర్స్ చెప్పారు, నంబర్స్ అనేవి అబద్ధాలు ఉండవు. బ్యాలెన్స్ షీటును ఎన్ని విధాలుగా చేసినా వచ్చేది నెగటివిటే.

అసలు తెలంగాణ రాష్ట్రంలో గడచిన పది సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖునాడు ఎన్నిసార్లు జీతాలు ఇచ్చారని అడుగుతున్నాను. That is the only indication of the performance of the previous Government. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో నా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రెవ్యూ మీటింగు ఏర్పాటు చేసిన సందర్భంలో one employee is crying, he was saying that మాకు టైంకు జీతాలు రావడం లేదు, మేం చిన్న ఉద్యోగులం, మా పిల్లలను ఉన్నత చదువుల కోసం అమెరికాకు పంపించడానికి రుణం తీసుకుందామంటే ఇబ్బందిగా మారిదని చెప్పారు. సిబిల్ అనేది ఒకటి ఉంటుంది. క్రెడిట్ స్కోర్ అనేది ఒకటి ఉంటుంది. గతంలో వాళ్లు ఇఎమ్ఐలు కట్టలేక వాళ్ల సిబిల్ స్కోరు దెబ్బతినింది. ఇదే today's situation of the Telangana. They

are talking about the best of Telangana, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ మోడల్ అని ప్రధాన ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. పేద ప్రజలకు ఉండటానికి ఇండ్లు కావాలి, తాగడానికి నీళ్లు కావాలి, తినడానికి మూడు పూటలా తిండి కావాలి. రాష్ట్రానికి నాలుగు కార్పోరేట్ కంపెనీలను తీసుకొచ్చినంత మాత్రాన అభివృద్ధి కాదు. కావాలంటే మా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి రండి, మా నియోజకవర్గంలోని పేద ప్రజలకు తినడానికి తిండి లేదు, ఉండటానికి ఇళ్లు లేని పరిస్థితి ఉన్నది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు మిషన్ భగీరథ గురించి మాట్లాడుతున్నారు. How many loans they have taken sir? ఈరోజు మా జూపల్లి కృష్ణారావు గారు ఒక మంచి పాయింట్ చెప్పారు. When you are in a responsible position, when you are in Government కార్పోరేషన్‌లు కూడా వారి బాధ్యతనే. ప్రతిపక్ష సభ్యులు కార్పోరేషన్‌ల బాధ్యత వారిది కాదని చెబుతున్నారు. ఇవ్వాళ విడుదల చేసిన ఈ శ్వేత పత్రం తప్పుల తడక అని అంటున్నారు. ఈ శ్వేతపత్రాన్ని ప్రీవియస్ రెవెన్యూ శాఖ మంత్రిగారు అదే ఐఏఎస్ అధికారితో చేశారు. ఈరోజు వారు ఏమంటున్నారంటే ఆ అధికారులే తప్పు చెబుతున్నారని అంటున్నారు. టోటల్ రెవెన్యూ రిసీట్స్‌లో స్టేట్ ట్యాక్స్ రిటర్న్స్, షేర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్సెస్, నాన్ ట్యాక్స్ రెవెన్యూకు సంబంధించి గ్రాఫ్ చూస్తే 2014 నుంచి 2023 వరకు తీసుకుంటే 15.3 శాతంగా ఉన్నది. అప్పులకు సంబంధించి చూస్తే ఇన్‌కమ్ వర్సెస్ ఎక్స్‌పెండీచర్. When the income is going down expenditure is going up. How can you sustain in the party, how can you sustain in a family, how can you sustain in the Government? Outstanding debt trends within budget borrowings, this is within budget borrowings. Being a previous Finance Minister ఒక గంటా 15 నిమిషాలు సభలో మాట్లాడారు. కాని he has to understand the basic fundamentals of mathematics. 27.8 శాతం this is the outstanding debt trend.

2.40 మ. అధ్యక్షా, మమ్మల్ని బద్నామ్ చేస్తున్నారని వారు అంటున్నారు. అది తప్పు సార్, బద్నామ్ చేయడం లేదు. ఏదైనా కంపెనీ తీసుకున్నప్పుడు గానీ, కుటుంబ బాధ్యతలు తీసుకున్నప్పుడు గానీ, ఒక ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్నప్పుడు ఇది జరగాల్సిందే. ఈరోజుకు చూసుకుంటే దాదాపు రూ.40కోట్ల పెండింగ్ బిల్స్ ఉన్నాయి. Ways and means and advances చూసుకున్నప్పుడు మనం overdraft కి వెళ్లిపోయాం. Telangana went into overdraft. డబ్ల్యూఎంఏ ఎప్పుడైతే ఓవర్ డ్రాఫ్ట్‌కు పోయిందో అది నెగెటీవ్‌లోకి పోయినట్లు. అప్పుడు it is dangerous for the corporation, company and for the Government. నేను ఒక ఉపాధ్యాయుడి కొడుకును. దానిద్వారా నేను చదువుకున్నాను కాబట్టే ఈరోజు ప్రజాస్వామ్యంలో మీముందు ఉండి మాట్లాడగలుగుతున్నాను.

విద్య మీద మనం ఖర్చు చేసిన నిధులు కేవలం 7.6 శాతం. Education system is totally collapsed. It went into devastation. ఇంకా ఇంగ్లీష్ బుక్‌లో ఏదైనా పదం ఉంటే, మనం ఆ పదాన్ని వాడవచ్చు. ఎందుకంటే మనం ఇప్పటికే లోటు బడ్జెట్‌లో ఉన్నాం. We do not have money. 5,000 schools have gone.

అధ్యక్షా, మనం జీవించి ఉండాలంటే, మనం ఆరోగ్యంగా ఉండాలి. వైద్యం మీద పెట్టింది కేవలం 6.2 శాతం నిధులు మాత్రమే. గత 57 సంవత్సరాల్లో ఇంత తక్కువ నిధులు ఎప్పుడూ ఖర్చు చేయలేదు. అధ్యక్షా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేర్పించింది ఏమిటంటే, ఎంత తొందరగా అప్పులు చేయవచ్చో నేర్పించారు. ఎందుకంటే, తక్కువ జనాభాతో అత్యధిక వనరులున్న రాష్ట్రం మన రాష్ట్రం. భగవంతుడు ఇచ్చిన గొప్ప సహజ వనరులున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. హైదరాబాద్‌లో 2014 కంటే ముందే మౌలిక వసతులు కల్పించబడ్డాయి.

మిషన్ భగీరథ గురించి మాట్లాడుకుంటే, నా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో త్రాగడానికి నీళ్లు లేవు. అలాగే వారు ధనిక రాష్ట్రం అని మాట్లాడుతున్నారు. ధనిక రాష్ట్రమని ఎప్పుడు

అంటాం సార్? Below Poverty Line లేనప్పుడు ధనిక రాష్ట్రమని పిలవబడుతుంది. గత ప్రభుత్వంలో వారి ముఖ్యమంత్రి గారు ఒకటి మాట్లాడితే, వారి మంత్రి గారు మరోటి మాట్లాడుతారు. వారి ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ అని అన్నారు. కానీ, ఈరోజు కోటీ పదిహేను లక్షల కుటుంబాలు బిపిఎల్ కింద ఉన్నాయి. అందులో 75లక్షల మంది రేషన్ కార్డ్స్ కలిగి ఉన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా చాలా మంది రేషన్ కార్డులు లేకుండా బాధపడుతున్నారు. మాజీ ఆర్థిక శాఖామాత్యులు డెట్ రేషియో గురించి ప్రస్తావించడం జరిగింది. డెట్ రేషియో చూస్తే, ఇప్పుడు జరుగుతున్న పనుల్లో చూసుకున్నా గానీ, రాష్ట్రం యొక్క బర్డెన్ 2014-15 నుండి చూస్తే రూ.6,900 కోట్ల నుండి ప్రస్తుతానికి రూ.32,000 కోట్లకు చేరింది.

కానీ, మా ముఖ్యమంత్రి గారు పేద ప్రజల గురించి ఆరు గ్యారంటీలు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను ప్రజలకు అందించడం జరిగింది. ఆరు గ్యారంటీల్లో మిగతా నాలుగు గ్యారంటీలు అందజేయాలనే ఈరోజు ఈ శ్వేతపత్రం విడుదల చేయడం జరిగింది. వారి నాయకుడు మూడు నెలలు వేచి చూద్దాం అన్నట్లుగా నేను ఎక్కడో మీడియాలో చూశాను. కానీ, వారికి మూడు రోజులు కూడా ఓపిక లేనట్లుగా ఉంది. ప్రజాస్వామ్యంలో అందరికీ హక్కు ఉంటుంది. అంటే వారు మాట్లాడితే మంచిది, మేము మాట్లాడితే మంచిది కాదు. మేము మాట్లాడితే తెలంగాణ ద్రోహులం అంటున్నారు. ధనిక రాష్ట్రమని ఒక కల్పన కల్పించారు. వజ్రాలు వారి కుటుంబానికి వచ్చాయి, మా కుటుంబానికి రాలేదు. సామాన్యుడు సామాన్యుడిగానే మిగిలిపోయాడు. This is very unbalanced situation. Today, Telangana is in a very pathetic situation. నాలుగు భవనాలు చూసి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ చూసి తెలంగాణ నెంబర్ వన్ అని చెప్పుకుంటే మాత్రం, it is absolutely ruthless and absolutely wrong. ఎందుకంటే, ఈరోజు సామాన్యుడు నీళ్లు త్రాగలేకపోతున్నాడు. రోడ్లు లేవు, ఉండడానికి ఇండ్లు లేవు.

Today, per capita అని మాట్లాడుతున్నారు. What is the GST and GSDP? ఇవన్నీ పేపర్‌మీద నెంబర్స్ మాత్రమే. సామాన్యుడికి రియల్ జిడిపి రానప్పుడు ఎలా సార్? Per capita అన్నప్పుడు తెలంంగాణ నెంబర్ వన్ అని మాట్లాడుతున్నాం. ఈరోజు గ్రామాల్లోని సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. ఇది వాస్తవం కాదా. ఒక సర్పంచ్ ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నాడంటే, పంచాయతీల్లోని బిల్లులు చెల్లించలేకపోవడమే కారణం. రాష్ట్రంలోని సాగునీటి శాఖ గానీ, ఇతరత్రా శాఖలు గానీ లోటులో ఉండి ఆర్థికంగా interest rates burden అయిపోయాయి. పది సంవత్సరాల తరువాత మా ప్రభుత్వం ఏర్పడినా, మమ్మల్ని మాట్లాడనీయకుండా చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందనేది ప్రజలు చూడాలి, ప్రజలకు అర్థం కావాలి, తప్పేమి లేదు. వారి ప్రసంగంలో మాట్లాడుతూ, కావాలని బురద జల్లుతున్నారని అంటున్నారు. మీకు చాలా ఇబ్బంది, కార్పొరేట్ కంపెనీలు రావు, ఐటి ఎగుమతులు రావని మాట్లాడుతున్నారు.

నేను కూడా ఐటి బ్యాక్‌గ్రౌండ్ నుండి వచ్చాను. నాకు ఐటిలో 25 సంవత్సరాల అనుభవం ఉంది. రూ.54,000 కోట్ల నుండి రూ.2,50,000 కోట్ల వరకు ఎగుమతులు పెరిగాయని అంటున్నారు. Not only Hyderabad, but overall world has increased their exports. Hyderabad definitely has done. వారు చెబుతున్నటువంటి 2.5 లక్షల కోట్లు అనేది పేదవాడికి అందడం లేదు. 75 నుండి 80శాతం వరకు ప్రజలు గ్రామాల్లో జీవిస్తున్నారు. రూ.32,000కోట్ల లోటు నిధులతో ఎలా మనగలుగుతాము. How can you survive with Rs.32,000.00 crores? The principal income Vs expenditure is beyond the expansion. ఈరోజు మేము పేద ప్రజల గురించి ఆరు గ్యారంటీలు తీసుకువచ్చాం.

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆలోచించి కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ తీసుకువచ్చింది.

2.50 మ. ఈరోజు గ్రామాలలో రెవెన్యూ సిస్టమే లేదు. పంటలు పండటానికి నీళ్లిచ్చాము, ఇరిగేషన్ ఇచ్చాము అంటే, మా ఎల్లారెడ్డిలో పోయిన సిఎం గారు లక్ష ఎకరాలకు నీళ్లిస్తానన్నాడు. కాని ఇంతవరకు ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదు. అక్కడ రెవెన్యూ సిస్టమేలేదు. ఊర్లలో మహిళలకు దిక్కూ దివాణం లేదు. ఎక్కడ అభివృద్ధి చెందాం అధ్యక్షా? ఎక్కడ అభివృద్ధి జరిగింది? ఎక్కడ నెం.1 తెలంగాణ అయింది? మనిషి ఉండటానికి, తినడానికి ఒక రెవెన్యూ సిస్టం క్రియేట్ కాలేదు. మీరు నీళ్ళు ఇచ్చామని చెపుతున్నారు. ఎక్కడ నీళ్ళు వచ్చాయి? మిషన్ భగీరథ.. వారి అగ్రిమెంటు నేను చూశాను సార్. బ్యాంకు అగ్రిమెంట్లు నేను నెట్‌లో చూశాను. They have clearly mentioned them as commercial projects. It is absolutely wrong. ఈరోజు సభలో ఆన్ రికార్డులో చెపుతున్నాను. మేము డబ్బులు తీసుకొచ్చి పెడతామని ఇంట్రెస్టు పే చేస్తామని బ్యాంకులకు ప్రూవ్ చేశారు. మరి మిషన్ భరీరథ నుంచి ఎన్ని డబ్బులు ఈరోజు వాళ్ళు కలెక్టు చేశారు? In the year 2021-22, shortfall in the state's revenue in comparison with its expenditure was nearly five times. Due to five times shortfall, today's Budget is in very dangerous condition.

వాళ్ళు జిఎస్‌డిపి గురించి మాట్లాడుతున్నారు. నెంబర్స్‌ని ఏ విధంగా వేసినా కానీ కుడి ప్రక్క వేసినా, ఎడం ప్రక్కవేసినా, జిఎస్‌డిపి వేసినా it is clear that the shortfall is five times. It is very dangerous. అకౌంటింగ్ ఇర్రెగ్యులారిటీస్‌లో from the year 2015-21, the State fiscal deficits are Rs.7,636.00 crores. మరి ఈరోజు ఏ పర్సెంటేజ్‌లో ఇన్‌క్రీజ్ చేశామో ఈ వైట్ పేపర్లో .. గవర్నమెంటు గ్యారెంటీ లోన్లు తీసుకున్నది. 14 ఎస్‌పివిలను తయారు చేశారు. ఈ 14 ఎస్‌పివిలలో they have raised around Rs.1,18,567.00 crores. ఇది కూడా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్ సార్. As of today, total outstanding debt in this category is Rs.95,000.00 crores. These are non-guarantee loans which are raised and serviced by SPVs Corporation Institutions. ఇంతకు ముందు మా మంత్రిగారు దీని గురించే మాట్లాడుతున్నప్పుడు వారు ప్రశ్నించారు. In these 17 SPVs, they have raised Rs.1,85,000.00 crores. Coming to ountstanding debt trend, rise in expenditure in Telangana not matched by proportionate increase in revenues have led to increase in fiscal deficit. సార్ ఇంతకంటే ఎంత ఆర్స్యూ చేసినా మీకు రెవెన్యూ కంటే ఫిస్కల్ డెఫిసిట్ ఇక్కడ మీకు కనిపిస్తుంది. As far as debt to GSDP ratio is concerned, the state was one of the lowest in the country, in the year 2015, then our debt to GSDP ratio was 15.7% today it is around 27%. ఇది ఈరోజు పరిస్థితి. ఈరోజు కాంగ్రెసు పార్టీ గౌరవనీయ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ప్రతి శాఖలో కూడా ఏం జరిగిందనేది మేము ఒక శ్వేతపత్రంగా పెట్టి రాబోయే ఈ మూడు నెలల్లో పేద ప్రజలకి ... ఇంకోటి సార్, ఎన్ని సార్లు ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్లను విడుదల చేశారు. నోటిఫికేషన్లు పోయాయి సార్. ఎన్నిసార్లు కోర్టులకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. పిల్లల జీవితాలమీద స్టే ఇచ్చారు వీళ్లు. 10 సంవత్సరాలు పిల్లల జీవితాల మీద స్టే ఇచ్చారు. ఈరోజు కాంగ్రెసు పార్టీ ఈ స్టేను రిలీజ్ చేయబోతున్నది. అన్‌ఎంప్లాయిమెంట్ రిలీజ్ చేయబోతున్నాము. 16 సార్లు క్వశ్చన్ పేపర్లు లీక్ అయ్యాయి. ఈరోజు గ్రామాల్లో ఈ తెలంగాణ ఎందుకొచ్చిందిరా బాబూ అనే పరిస్థితికి వచ్చింది. మేమెందుకు తెచ్చుకున్నాం, నిధులు అని చెప్పారు, నియామకాలు అని చెప్పారు., మరి నిధులెక్కడకు పోయాయి, నియామకాలు ఎక్కడకు పోయాయి, నీళ్ళెక్కడికి పోయాయి. ఎప్పుడు మాట్లాడినా సస్యశ్యామలం అని చెపుతున్నారు. మరి పిల్లల ఉద్యోగాలు ఎక్కడకి పోయాయి? నాతోని మీరు ఉస్మానియా యూనివర్సిటీకి వస్తారా అని నేను కేటీఆర్‌గారిని, హరీష్‌రావు గారిని అడుగుతున్నాను. మేమందరం

తీసుకెళ్తాం మీరు వస్తారా అని అడుగుతున్నాను. మనం అప్పుడు మాట్లాడిన ఆరు గ్యారంటీలలో హెల్త్ గురించి మాట్లాడితే.., ప్రైమరీ హెల్త్ సెంటర్లలో నా నియోజకవర్గంలో అయితే it is completely dysfunctional. అక్కడ సిబ్బంది లేరు, నర్సులు లేరు, మరి నాకైతే తెలవదు, నేను కొత్త ఎం.ఎల్.ఎ ని. ఇంతకు ముందు మాజీమంత్రిగారు మాట్లాడుతూ పి.హెచ్.సి సెంటర్లని, బస్తీ దవాఖానలని చెపుతున్నారు. మా ఎల్లారెడ్డిలో మాత్రం పి.హెచ్.సిలు పూర్తిగా కొలాప్స్ అయ్యాయి. డెలివరీలు కూడా సరిగా చేయడం లేదు. మేము ఒకటే కోరుతున్నాము, కాంగ్రెస్ పార్టీ వచ్చింది, మాకు సమయం ఇవ్వండి, మా ముఖ్యమంత్రిగారు అన్నీ నెరవేరుస్తారని నాకు ఇంత సమయం ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి(నిర్మల్):- అధ్యక్షా, మేము గతంలోనే చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రం పూర్తిగా అప్పుల కుప్పగా మారి, పూర్తిగా దివాళా తీస్తున్న దశలో ఉంది. అలవికాని హామీలు ఇవ్వద్దని, ఉన్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు నడపడం కష్టంగా ఉందనే బిజెపి ఇచ్చిన మానిఫెస్టోలో అలవికాని హామీలు ఇవ్వడం లేదు. కానీ ఏదో ఒక రకంగా ప్రజలను మభ్య పెట్టాలని కొంతమంది హామీలు ఇచ్చారు. ఇపుడు ఏ రకంగా వాటిని ముందుకు తీసుకువెళతారో కాలమే చెప్తది.

ఇప్పుడే గౌరవ సభ్యులు హరీష్‌రావుగారు మాట్లాడితే కేంద్రం మీద నెపం వేస్తున్నారు. వారు చేయలేక పూర్తిగా వైఫల్యం చెందితే ఎవరో ఒకరిమీద నెపం వేయాలి కాబట్టి కేంద్రప్రభుత్వం మీద వేస్తున్నారు. పది సంవత్సరాలు వారికి అవకాశం ఇచ్చారు. పది సంవత్సరాలు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అప్పులు తేవడం, ఏ రాష్ట్రాలలో లేని విధంగా కమర్షియల్ రేట్ల మీద అప్పులు తేవడం, కమర్షియల్ రేట్ల మీద అప్పులు తీసుకువచ్చి .. మరి నిజంగానే మీ ప్రాజెక్టులన్నీ అంత మంచిగా, అందంగా ఉంటే వరల్డ్ బ్యాంకుకో, ఏషియన్ బ్యాంకుకో లోన్లకు వెళ్ళకుండా 9%, 10% వడ్డీలకు ఎందుకు తీసుకువచ్చి ఆ భారాన్నంతా ప్రజలమీద వేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. ఆరోజు రాష్ట్రం వేరుపడ్డప్పుడు మన రాష్ట్రంలో ఉన్న అప్పు రూ.78,608 కోట్లు, అదే 2015-16 సంవత్సరానికి వచ్చే సరికి రూ.90,000 కోట్లు, 2016-17 సంవత్సరానికి రూ.81,000 కోట్లు, 2017-18 సంవత్సరంలో రూ.1,60,000 కోట్లు, 2018-19 సంవత్సరంలో రూ.1,90,000 కోట్లు. ఈ రకంగా అప్పులు పెంచుకుంటూ రూ.3,89,673 కోట్లు ఈరోజు అప్పు ఉన్నట్లు చెపుతున్నారు. ఇవి కేవలం ఎఫ్.ఆర్.బి.ఎం రేట్లు. అవి కాకుండా గవర్నమెంటు గ్యారెంటీ లోన్లని, ఎస్.పి.వి ద్వారా వాటిని కూడా గవర్నమెంటే తిరిగి చెల్లించే విధంగా రూ.1,27,208 కోట్లు, గవర్నమెంటు గ్యారెంటీ ఇచ్చినటువంటి లోన్లు రూ.95,465 కోట్లు, నాన్ గ్యారెంటీ లోన్లు రూ.59, 414 కోట్లు మొత్తం కలిపితే రూ.6,71,757 కోట్లు అప్పు తెచ్చి అది కూడా ఇష్టానుసారంగా 9%, 10% వడ్డీకి కమర్షియల్ లోన్లు తీసుకువచ్చి ఈ రాష్ట్రం మీద ఒక పెద్ద భారాన్ని మోపి ఈరోజు కేంద్రప్రభుత్వం అని మాట్లాడుతున్నారు.

3.00 మ. అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో మొన్నటివరకు ఆర్థిక మంత్రిగా ఉన్న వారికి తెలియదా? కేంద్రం ఇప్పటివరకు ఎన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకున్నదో వారికి తెలిసినా కూడా, ఏదో ఒక నెపంతో మా మీద అభాండం వేసే ప్రయత్నం చేస్తున్నారు. నేను వారికి ఒకసారి గుర్తుచేయాలనుకుంటున్నాను. కేంద్రం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు అందించిన సహకారం .. పన్నుల వాటా పంపిణీలో తెలంగాణ వాటా 1 లక్ష, 78 వేల కోట్ల రూపాయలు. అదే మాదిరిగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం నిధులు ఇచ్చింది 4 లక్షల 99 వేల కోట్ల రూపాయలు. వివిధ వర్గాల ప్రజల కొరకు అందించిన వ్యక్తిగత రుణాలు రూ.9 లక్షల 80 వేల 904 కోట్లు. ఎం. పి. ల్యాడ్స్ ద్వారా తెలంగాణ ఎంపిలకు కేటాయించిన నిధులు రూ.983 కోట్లు. 2014 రాష్ట్రపునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రూ.2,250 కోట్ల ఆర్థిక సహాయం మన రాష్ట్రానికి కేంద్రం ఇవ్వడం జరిగింది. రామగుండంలో కొత్త పవర్ ప్లాంట్ నిర్మాణం కొరకు అందించిన సహాయం రూ.10,998 కోట్లు. మన రాష్ట్రంలో ప్రధానమైన వ్యవసాయ రంగం కొరకు రూ.1.58 లక్షల కోట్లు.

పదకొండు సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2302 కోట్లు ఇచ్చారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా, ఎరువుల సబ్సిడీ క్రింద రూ.33 వేల కోట్లు ఇచ్చారు. అదే విధంగా మోదీగారి ప్రభుత్వం ప్రతి యూరియా బస్తాకు రూ.2,236 చొప్పున, డిఏపి బస్తాకు రూ.2,428 చొప్పున సబ్సిడీ కూడా ఇస్తున్నది.

అధ్యక్షా. ఈ విధంగా ప్రతి ఏటా రైతుకు ఒక పంట పండించడానికి సబ్సిడీ రూపంలో బస్తాకి రూ.9316 రూపాయలు అందిస్తున్నది. ఒక ఏడాదిలో రెండు పంటలకు కలిపి మొత్తం రూ.18,632, కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా నగదు బదిలీ క్రింద ఆరు వేల రూపాయలు. ఈ రకంగా మొత్తం ఆర్థిక సహాయం ఒక్కొక్క రైతుకు ఒక ఎకరానికి ఎంత అంటే రూ.24,632. ఈ రకంగా రాష్ట్రంలో 39 లక్షల 50 వేల మంది రైతులు లబ్ధి పొందిన సంగతి నేను తెలియజేస్తున్నాను. అలాగే వరి సేకరణ గతంలో కన్నా ఆరు రెట్లు పెంచి రూ.1.24 లక్షల కోట్లు ఖర్చు పెట్టి, 2014 నుండి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా తెలంగాణకు రూ.23,948 కోట్లు పంపిణీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకున్న గొర్రెల పంపిణీ పథకం కొరకు కావలసిన రూ.4533 కోట్లు కూడా కేంద్రం నుండి వచ్చిన సంగతి వారికి నేను గుర్తుచేస్తున్నాను. కేంద్రం నుండి మనకు వచ్చిన లోన్లు, నిధులు, సహకారం గురించి నేను వివరిస్తున్నాను అధ్యక్షా. ఆత్మనిర్భర్ భారత్ పథకంలో భాగంగా రామగుండంలో రూ.5333 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించింది కూడా కేంద్ర ప్రభుత్వమే అధ్యక్షా. కరోనా మహమ్మారి నుండి తెలంగాణ ప్రజలను కాపాడ్డం కొరకు 7.8 కోట్ల కరోనా డోసు టీకాలు మనకు ఉచితంగా ఇవ్వడం కోసం రూ.1800 కోట్లు కేంద్రం సాయం చేసిన సంగతి గుర్తు చేస్తున్నాను. రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ప్లాంటు ముందే మంజూరు చేసి, రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, ఆరోజు కేంద్రం శ్రద్ధ తీసుకుని గాంధీ ఆసుపత్రిలో యుద్ధ ప్రాతిపదిక మీద 50కి పైగా ప్లాంట్లు ఏర్పాటుచేసిన విషయం కూడా గుర్తు చేస్తున్నాను.

ఆయుష్మాన్ భారత్ పేరుతో ఒక కుటుంబానికి ఐదు లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందిస్తున్నది. 5.88 లక్షల మంది ప్రజలు దీని వలన ప్రయోజనం పొందారు. దాదాపు రూ.342 కోట్ల విలువైన వైద్య సేవలను అందించడం జరిగింది. ఈ రకంగా ఇన్ని విధాలుగా సహాయం పొంది కూడా వారికి ఏమీ తోచక, చివరికి కేంద్రం మీద అపవాదు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం ఎప్పుడూ కూడా తెలంగాణ మీద ప్రేమతో, అభిమానంతో అత్యధిక నిధులు ఇచ్చిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. ఎన్ని రకాలుగా నిధులిచ్చినా, లోన్లకు ఎన్ని రకాలుగా అవకాశం కల్పించినా కూడా, ఎప్పుడూ వాటిని ప్రాపర్‌గా యుటిలైజ్ చేయకుండా, ప్రాపర్‌గా ఇన్వెస్ట్ చేయలేక ఈరోజు ఏదో ఒక రకంగా కేంద్రాన్ని నిందించే ప్రయత్నం చేస్తున్నందుకు వారికి నేను ఇవన్నీ చెప్పవలసి వస్తున్నది. ఇంకా ఇలాంటివి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చెబుతూ పోతే స్వచ్ఛ భారత్‌గాని, నిరుపేదలకు పి.ఎం. గరీబ్ కళ్యాణ్ క్రింద ఇచ్చినటువంటి రూ.18.52 లక్షల కోట్ల ఆహార సబ్సిడీగాని ఈరకంగా కొన్ని లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సహాయం అందించినప్పటికి కూడా వారు మరిచిపోవడం అనేది చాలా బాధాకరంగా ఉంది.

అలాగే రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం దాదాపు మూడువేల మందికి ఉపాధి కలిగే విధంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్న సంగతిగాని, గ్రామీణ అభివృద్ధిలో భాగంగా 12,769 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం సిఫారసు ప్రకారం 5,380 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేసిన సంగతి నేను గుర్తుచేస్తున్నాను. ఇంకా చాలా ఉంది కాని, నాకు ఇచ్చిన సమయంలో ముఖ్యమైన విషయాలు ప్రస్తావించ దలచుకున్నాను. అందులో పవర్ సెక్టార్ మరొక అంశం. ఇప్పుడే గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడుతూ బోర్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. ఎంత శుద్ధ అబద్ధం అధ్యక్షా? ఒక సీనియర్ లెజిస్లేటర్, ఐదుసార్లు గెలిచిన శాసన సభ్యుడు సభలో అబద్ధాలు చెప్పడం ఎంతవరకు సమంజసం అధ్యక్షా? ఈ రకంగా కేంద్రం ఎక్కడన్నా మీటర్లు పెట్టమంటే ఎక్కడన్నా అలాంటి నోట్‌గాని, సర్క్యులర్‌గాని ఇచ్చినట్లయితే దానిని ఒకసారి చూపించమనండి. కేవలం బూటకపు మాటలు, అబద్ధపు మాటలతో ఇంతకాలం పది సంవత్సరాలు పబ్బం

గడిపినటువంటి వీళ్లు మళ్లీ ఈరోజు సభను కూడా మిస్‌లీడ్ చేయడం చాలా బాధాకరంగా ఉంది అధ్యక్షా. సెప్టెంబర్ 15వ తారీఖున కేంద్ర మంత్రివర్యులు ఆర్.పి. సింగ్‌గారు హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. అందులో కేంద్రమంత్రి శ్రీ కిషన్‌రెడ్డి గారితో పాటు, నేను కూడా పాల్గొన్నాను. ఆ ప్రెస్‌మీట్‌లో వారు ఏమి చెప్పారంటే కేంద్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటర్లకి మీటర్లు పెడుతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. విద్యుత్తును ప్రైవేట్‌పరం చేస్తున్నారని బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నది. కాని, ఆర్.పి. సింగ్‌గారు ఆరోజు చెప్పిన మాట– రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నాము. చాలా విషయాల్లో ఈ ప్రభుత్వం అబద్ధపు ఆరోపణలు చేస్తున్నది. పవర్ ప్రాజెక్టులకి లక్షల కోట్ల లోన్లు ఇచ్చాము. అంతేకాకుండా ఈరోజు మా మీద అబద్ధం చెబుతున్నది. మేము మీటర్లు పెట్టమని ఆదేశాలు ఇవ్వలేదు. ఎలాంటి సర్క్యులర్‌గాని, లెటర్‌గాని పంపలేదు. బీజేపి అధికారంలోకి వస్తే వ్యవసాయానికి మోటర్లకి మీటర్లు పెడతారు అని చెప్పి వీళ్లు ఏదైతే అబద్ధపు ప్రచారం చేస్తున్నారో, అది శుద్ధ అబద్ధం అని చెప్పి ఆరోజు వారు చెప్పడం జరిగింది.

అంతేకాదు అధ్యక్షా, తెలంగాణ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా గత తెలంగాణ ప్రభుత్వానికి 1.57 లక్షల కోట్లు మంజూరు చేశాము. దాంట్లో కేవలం రూ.19,700 కోట్లు మినహా దాదాపు 1.47 లక్షల కోట్లు వాళ్లు ఆల్‌రెడీ వాడుకున్నారని సెప్టెంబర్ 15వ తారీఖునాడు కేంద్ర మంత్రిగారు ఇచ్చిన నివేదిక అధ్యక్షా. అంతే కాకుండా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 1.08 లక్షల కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేశాము. అందులో రూ.91 వేల కోట్లు ఇప్పటికే వాడుకున్నారు. మరి ఇన్ని లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా సహాయం పొంది కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఈ రకంగా నెపం పెట్టడం, కేంద్ర ప్రభుత్వం మీద అబద్ధాలు చెప్పడం ఇది ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా మీటర్ల విషయం చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా మీటర్లు బిగిస్తామని చెప్పలేదు. కాని కేంద్ర ప్రభుత్వం మీద, భారతీయ జనతా పార్టీ మీద ఈ రకమైనటువంటి అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవలసిందిగా మీ ద్వారా వారికి సూచిస్తున్నాను. అంతేకాకుండా కేసీఆర్‌గారి మిత్రులు, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డిగారు మాత్రం అక్కడ మీటర్లు పెట్టుకున్నారు అధ్యక్షా.

3.10 మ. మీటర్లు పెట్టుకొని ఆ మీటర్లకు కూడా ఒక సంజాయిషీ ఇచ్చుకున్నారు. ఆయన ఇచ్చిన స్టేట్‌మెంటే చెబుతున్నాను. వారు జి.ఓ.ఎం.ఎస్ నెం.22, తేదీ.01.09.2020 రోజు ఇచ్చారు. ఆ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెబుతున్నదేమంటే మీటర్లు ఏర్పాటు.. రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. రైతులు ఎన్ని యూనిట్లు వినియోగిస్తారో దానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. రైతులకు ప్రత్యేక ఖాతాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా జమ అయిపోతుంది కాబట్టి డబ్బులు నేరుగా రైతుల ద్వారా డిస్కమ్‌లకు బదులు ఇవ్వడం వల్ల డిస్కంలను ప్రశ్నించే అధికారం ఉంటుంది, లీకేజీలుండవు, అందులో ఏవైనా లీకేజీలున్నా అది మనం సేకరించవచ్చని చెప్పి వారు చెప్పిన స్టేట్‌మెంట్‌ను బహుశా వారు మా మీద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇచ్చిన జీఓ, ఎక్కడ కూడా కేంద్రప్రభుత్వం కానీ, భారతీయ జనతాపార్టీ కానీ ఎక్కడా చెప్పిన దాఖలాలు లేవు. తెలంగాణ రాష్ట్రం 6,71,757కోట్ల రూపాయల అప్పు చేసి దాదాపు మనకు వచ్చే రెవెన్యూలో 35శాతం జీతాలకు ఖర్చువుతున్నది. రికరింగ్ ఎక్స్‌పెండీచర్ 34శాతం రీపేమెంటు, ఇంట్రెస్ట్‌లకు వెళుతున్నది. 69శాతం ఈ రకంగా ఖర్చవుతుంటే కేవలం మనకు మిగిలింది 31శాతం మాత్రమే. 31శాతం రెవెన్యూతో ఈ ప్రభుత్వం ఇవ్వాల్సిన సంక్షేమ కార్యక్రమాలకు ఏ రకంగా ఇస్తుంది? ఎగ్జిస్టింగ్‌గా ఉన్న సంక్షేమ కార్యక్రమాలతోబాటు ప్రభుత్వం కొత్తగా ఇస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ రకంగా ముందుకు తీసుకెళుతారనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. ఏ రాష్ట్రంలోనైనా దాదాపు 69శాతం ఈ రకంగా ఖర్చు అయితే మనకు మిగిలే 31శాతం రెవెన్యూతో డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ దాంట్లోనే, సంక్షేమ కార్యక్రమాలు వాటిలోనే ఏ రకంగా ముందుకు తీసుకెళతారో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను.

ఆరు గ్యారెంటీ స్కీమ్‌లకు దాదాపు 70వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. 412 హామీల సంగతి మీరు మరచిపోయారు. రుణమాఫీ ఉన్నది. నిరుద్యోగ భృతి ఉన్నది. ఇన్ని రకాలుగా ఖర్చులున్నా ప్రభుత్వం దగ్గర ఉన్న రెవెన్యూ మాత్రం అయ్యగారి ఆదాయం అంతా భార్య పసుపు కుంకుమలకే సరిపోయినట్టు ఈ రోజు మనకున్న ఆర్థిక పరిస్థితి కేవలం కొన్నింటికే సరిపోని పక్షంలో కొత్తగా ప్రభుత్వం తీసుకొచ్చే సంక్షేమ కార్యక్రమాలను ఏ రకంగా ముందుకు తీసుకెళుతారు? కేవలం మీరు అధికారంలోకి రావడం కోసం ఈ రకమైన హామీలు ఇచ్చారా లేక నిజంగా ఎప్పుడైనా మన ఆర్థిక పరిస్థితులు స్టడీ చేసి ఆలోచించి చేశారా అనేది ఒకసారి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉన్నది. కేవలం అధికారంలోకి రావాలని ఏదో రకంగా అధికారంలోకి వస్తే మేము కుర్చీలో కూర్చున్న తరువాత ఆలోచిస్తామన్న ఆలోచనతో మాత్రమే ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే అన్నట్లు మీరు ఇచ్చిన హామీలు కనపడుతున్నాయి. ఈ రకంగా మన దగ్గర ఉన్న వనరుల్లో 35శాతం శాలరీలకు పోవడంతోపాటు, ఇప్పటివరకు ఇంకా మూడు డి.ఏలు ఇవ్వలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా మూడు డి.ఏలు పెండింగులో ఉన్నాయి. కొత్త పిఆర్‌సి కూడా ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. కొత్త పిఆర్‌సి, డి.ఏలు ఇస్తే ప్రభుత్వం దగ్గర ఉన్న రెవెన్యూలో మరికొంత శాతం కూడా తగ్గుతుంది. 30శాతం మిగులు బడ్జెట్‌తో ఏ రకంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉన్నది. 6,71,757కోట్ల రూపాయల అప్పుతోబాటు పెండింగ్ బిల్లుల గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. పెండింగ్ బిల్లులు కాంట్రాక్టర్లకు గానీ, ఇతర ఏజెన్సీలకు గానీ ఎంత పెండింగ్ ఉందనే విషయాన్ని ఇందులో నమోదు చేయలేదు. అది కూడా ఒక గుదిబండగానే మారబోతున్నాయి. దాదాపు 20వేల కోట్ల రూపాయలని కొందరు అంటున్నారు. మరి ఎంత పెండింగ్‌లు ఉన్నాయో ఒకసారి దాని మీద కూడా చర్చ చేస్తే బాగుంటుందని నేను అడుగుతున్నాను.

హరీష్‌రావుగారు కాళేశ్వరం ప్రాజెక్టు మీద గొప్పగా చెప్పారు. కాళేశ్వరం విషయంలో మేము ఒక్క విషయాన్ని అడుగుతున్నాము. కాళేశ్వరం మీద ఎస్‌పివి ద్వారా తీసుకున్న అప్పులు 9.69శాతం కమర్షియల్ వడ్డీ తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. ఏ రెవెన్యూ అందులో వస్తుందని దాని నుంచి రీపేమెంట్ చేస్తారు, ఈ ఎస్‌పివి అనేది ఒక బోగస్ ఎస్‌పివినా లేక నిజంగా గత ప్రభుత్వం దేని కోసం ఎస్‌పివిని క్రియేట్ చేసింది, ఆ ఎస్‌పివి క్రియేట్ చేస్తే 9.69శాతం కమర్షియల్ వడ్డీతో ఏ రకంగా మీరు రీపేమెంట్ చేయబోతున్నారనే విషయాలు ఏమి చెప్పకుండా కేవలం బ్రహ్మాండంగా చేశామని అంటున్నారు. బ్రహ్మాండంగా ఏమి చేశారు. ఈ రాష్ట్రాన్ని కేవలం అప్పుల పాలు చేశారు. ఈ రాష్ట్రాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు తప్ప ఈ రాష్ట్రాన్ని ఎటువంటి అభివృద్ధి పథంలో నడిపించారనే విషయాన్ని చెప్పాలి. ఇది ఇంత గొప్ప ప్రాజెక్టు అయి ఉంటే నిజంగా కమర్షియల్ లోన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండె. వరల్డ్ బ్యాంక్ నుంచి తీసుకొచ్చేవారు కదా. దానికంటూ ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయరు. అప్పటికప్పుడు రాత్రి వాళ్లకు ఆలోచన వస్తుందో, కల వస్తుందో తెల్లారే సరికి ఒక కొత్త ప్రాజెక్టు తయారు చేయాల్సిందే. ఇవన్నీ కాకుండా వాస్తవంగా ఒక ఆలోచనతో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని భావిస్తున్నాము. ఎస్‌పివికి క్రెడిట్ రేటింగ్ ఎంత ఉందో ఒకసారి మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని తెలియజేయమని అడుగుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పెద్దఎత్తున లోన్ తీసుకున్నప్పుడు ఒక క్రెడిట్ రేటింగ్ ఇస్తారు కదా, ఏ క్రెడిట్ రేటింగ్ ఇచ్చారో కూడా ఒకసారి సభకు చెబితే బాగుంటుంది. వారు బ్రహ్మాండమని చెబుతున్న ఈ రాష్ట్రంలో దయనీయమైన పరిస్థితి ఏమంటే పూర్తిగా ప్రజలకు సంబంధించిన విద్య, వైద్యాన్ని విస్మరించారు. వీటిని ఏ రకంగా విస్మరించారంటే, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో చివరి స్థానంలో ఎడ్యుకేషన్ ఉందంటే ఇంతకన్నా సిగ్గుచేటు లేదని తెలియజేస్తున్నాను. యావత్ భారతదేశంలో చిట్టచివరి స్థానంలో 7శాతం అలకేషన్‌తో ఎడ్యుకేషన్ ఉందంటే ఇంత కంటే ఘోరం మరొకటి లేదు.

హెల్త్ విషయంలో కూడా 29వ స్థానంలో, చివరి నుంచి నాల్గవ స్థానంలో ఉన్నది. ఈ రకంగా ప్రజలకు సంబంధించిన విద్య, వైద్యాన్ని పూర్తిగా విస్మరించిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. వాళ్లు గొప్పగా కాగ్ గురించి చెప్పారు. అదే కాగ్ చెప్పిన విషయాన్ని మీకు తెలియజేస్తాను. **CAG expressed concern over Telangana Government utilizing borrowed amount for repayment of public debts.** ఎంత ఘోరమంటే అప్పులు కట్టడానికి అప్పు తెచ్చి, అప్పుచేసిన డబ్బుతో అప్పులు కట్టే దుర్భరమైన స్థితిలో గత ప్రభుత్వం నడిపించిందంటే ఇంతకన్నా ఘోరం మరొకటి లేదు. గొప్పగా బ్రహ్మాండంగా చేశాము, బ్రహ్మాండంగా నిర్మాణం చేశామని వాళ్లు చెబుతున్నారు. ఏమి నిర్మాణం చేశారు?. బ్రహ్మాండంగా ధ్వంసం చేశామంటే బాగుండేది. పూర్తిగా ఒక పథకం ప్రకారం ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి వాళ్ల కాంట్రాక్టర్ల జేబులు నింపుకున్నట్లు కనపడుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కోసం ఏ మాత్రం ఉపయోగపడే కార్యక్రమాలే చేయలేదు. పూర్తిగా పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ధ్వంసం చేసి ఒక నియంత పాలనలో ఈ రాష్ట్రం నలిగిపోయిందనే సంగతిని తెలియజేస్తున్నాను. ఒక నియంత పాలనలో ఈ రాష్ట్రం పూర్తిగా అప్పులపాలయింది. ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం కానీ అట్టడుగు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి ఏ ఒక్క ఉపాధిని గత ప్రభుత్వం కల్పించలేదు. గత ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పింది. ఇప్పుడు ఆ నిరుద్యోగ భృతిని పెంచి నాలుగు వేల రూపాయలు ఇస్తామని కొత్త ప్రభుత్వం చెబుతున్నది. గత ప్రభుత్వం పూర్తిగా ఇవ్వలేదు కాబట్టి మేము కూడా ఎగ్గొడితే బాగుంటుందని అనుకుంటే మాత్రం భారతీయ జనతాపార్టీ ఊరుకునే సమస్యే లేదు. భారతీయ జనతాపార్టీ తరపున మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా నేను విన్నవిస్తున్నాను. ఖచ్చితంగా ప్రభుత్వం కేవలం ఆరు గ్యారెంటీ స్కీములే కాదు, 412 హామీలను కూడా నెరవేర్చవల్సిందే. యావత్ రెవెన్యూలో మీకున్న నిధులు కేవలం 31శాతం మాత్రమే. 35శాతం జీతాలు చెల్లించగా, 34శాతం రీపేమెంట్స్, ఇంట్రెస్ట్‌లకు వెళ్లిన తర్వాత మిగిలిన 31శాతంలో ఏ రకంగా ప్రభుత్వం కొత్త సంక్షేమ కార్యక్రమాలు నడిపిస్తుంది. పాత సంక్షేమ కార్యక్రమాలను కంటిన్యూ చేసుకుంటూనే కొత్తగా మీరు ఇచ్చిన హామీలు సంక్షేమ కార్యక్రమాలు ఎలా నెరవేరుస్తారనే విషయాన్ని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఈ రకంగా కేవలం అధికార దాహంతో మాత్రమే కాంగ్రెస్ వాళ్లు కూడా ఇలాంటి హామీలు ఇచ్చినట్లుగా మేము భావిస్తున్నాము.

3.20 మ. వారు వంద రోజుల సమయమివ్వాలని ముందే చెప్పారు. వంద రోజుల సమయమిస్తాం, మీరు వంద రోజుల తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకపోయినా, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు నడిపించక పోయినా ఖచ్చితంగా ప్రజల గొంతుకగా భారతీయ జనతా పార్టీ నిలబడుతుందని నేను తెలియజేస్తున్నాను. చేయాలని మేము కోరుకుంటున్నాం. వీటితోపాటు గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల్లో ప్రచారానికి వెళ్లి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం మరి ఏ రకంగా ముందుకు వెళుతుందో, ఏ విధంగా నిధులు సమకూర్చుకుని, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తుందో అనే సంగతి ఇప్పటి వరకు వారు చెప్పలేక పోయారు. ఇప్పుడు వారి చేతుల్లో స్వల్పంగా నిధులున్నాయి, కావలసింది బారెడు ఉంది. ఉన్నది మూరెడు, కావలసింది బారెడు అన్నట్లు కేవలం వారి దగ్గర ఉన్నది తక్కువ నిధులు, ఇవ్వాల్సిన సంక్షేమ కార్యక్రమాలు గాని, ప్రజలకు ఇచ్చిన హామీలు గాని అవన్నీ ఏ విధంగా నెరవేర్చి చేయగలుగుతారో సభతోపాటు ప్రజలకు కూడా చెప్పవలసిన అవసరముంది.

ఎంతసేపూ గతంలో చేసిన అప్పులు గురించి చెప్పాలని అడుగుతూనే ఉన్నాం. ఈరోజు ఓపెన్‌గా సభ ద్వారా శ్వేతపత్రాన్ని ఇచ్చారు కదా, మరి కొత్త అప్పులు ఎట్లా పుడతాయి అధ్యక్షా? కొత్త అప్పుల కోసం రీపేమెంట్ షెడ్యూల్డ్ ఎట్లా చూపిస్తారు? మన దగ్గర రెవెన్యూ సర్‌ప్లస్ ఉంటేనే ఎదుటి వాళ్లు మనకు నిధులిస్తారు, లోన్‌లు ఇస్తారు. కాని మనమే పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయి కట్టలేని పరిస్థితుల్లో, జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఈ రాష్ట్రముందని చెప్పినప్పుడు కొత్తగా ఏ రకంగా నిధులు సమకూర్చుకోగలుగుతారో కూడా

చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద ఉన్నది. ఈ విధంగా శ్వేత పత్రాన్ని ఇచ్చేసి ఈ రాష్ట్ర ప్రజానీకానికే కాదు యావత్ దేశానికి మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూపించేసి, ఈరోజు ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత ఘోరంగా ఉన్నదని చెప్పిన తర్వాత కొత్తగా మీరు నిధులు ఏ విధంగా సమకూర్చుకుంటారో అని ఒక పెద్ద ప్రశ్నార్థకంగా మారపోతోంది. నేను ఒకటే తెలియజేస్తున్నాను అధ్యక్షా, కేవలం అధికారం కోసమే మాట్లాడాం, అధికారం కోసమే వచ్చాం, ఎట్లయితే అట్లా చూసుకుందామన్నట్లుగా వీళ్ల విర్రవీగిపోతే, ప్రజలు గమనిస్తుంటారు, ప్రజలు ఊరుకోబోయేది లేదు. ప్రజలు ఖచ్చితంగా వీరి వెంట పడతారు. గ్రామాలలో తిరిగినప్పుడు వీళ్లకు అన్నీ అర్థమయితాయి. ఖచ్చితంగా తెలియజేస్తున్నాం, ఈ రకంగా కేవలం గత పార్టీని టార్గెట్ చేయడానికి చేసిన ఈ చర్య వల్ల ఎంత వరకు లబ్ధిజరుగుతుందో నాకు తెలియదు గాని నష్టం మాత్రం చాలా పెద్ద ఎత్తున జరగబోతోంది.

అంతేగాకుండా మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు రిటైర్డ్ RBI గవర్నర్ రఘురామ్ రాజన్ గారిని కలిసినట్లు మేము పేపర్లో చూశాం. రఘురామ్ రాజన్ గారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల వల్ల మళ్లీ కొత్తగా అప్పులు చేసినట్లయితే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించి పోతుందని చెప్పినట్లుగా పేపర్లో చూశాం. అడ్వైస్ తీసుకోవడానికి పిలిచినటువంటి వారే ఈ రకంగా మాట్లాడారంటే.... ఎక్కడా కూడా మీ మేనిఫెస్టోలో కొత్తగా అప్పులు తీసుకొస్తామని చెప్పలేదు. ఏ రకంగా సమకూర్చుకుంటారో చెప్పలేదు. కాని ఈ సంక్షేమ కార్యక్రమాలను పూర్తిగా నెరవేరుస్తామని మాత్రం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో కొత్తగా అప్పులు తీసుకురావడానికి వీలులేదు. అన్నింటికన్నా ముఖ్యం ఈ రాష్ట్ర ప్రజల మీద భారం మోపడానికి అసలే మేము ఒప్పుకోమని తెలియజేస్తున్నాను. ఏదో ఒక విధంగా ప్రజల మీద భారం మోపుతాం, ట్యాక్సులు పెంచుతాం, ప్రజల నడ్డి విరుస్తామంటే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ ఊరుకునే సమస్యే లేదు, ప్రజల గొంతుకగా మేము నిలదీస్తామని నేను తెలియజేస్తున్నాను. అంతేకాదు, ఎక్కడా కూడా మేనిఫెస్టోలో పెట్టకపోయినా అన్ని రకాలుగా వారు హామీలిచ్చారు. వారికి ధైర్యముంది, కాని చేయాలి కదా. ధైర్యం అందరికీ ఉంటుంది. చేస్తే అందరికీ సంతోషమే కదా. ఎన్ని ప్రదర్శనలు ఇచ్చినా, ఎన్ని చర్చలు చేసినా లాభం లేదు, ఏ రకంగా దీన్ని అధిగమిస్తారు, ఏ రకంగా ముందుకెళుతారనేది సభకు చెప్పాలి. అలా చెప్పకుండా కేవలం ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకోవడం కాదు... అధ్యక్షా, మధ్యలో మేము కూడా ఉన్నాం మీరు అటు వైపు మాత్రమే చూడకుండా మా వైపు కూడా చూడండి. మధ్యలో లేచి నేను క్లారిఫికేషన్స్ అడుదామనుకుంటే అప్పుడు నాకు అవకాశం రాలేదు. వాళ్ల రెండు పార్టీల కోసం సభ లేదు అధ్యక్షా, వాళ్ల ఇగోస్ కోసం సభ లేదు. మూడున్నర కోట్ల ప్రజలు సభలో జరిగే చర్చలను చూస్తున్నారు. ఇక్కడ జరిగే చర్చ అందరికీ ఉపయోగపడే విధంగా మారాలి, అందుకు కావలసిన ఏ అంశమైనా కూడా పారదర్శకతతో, ఏ రకంగా ఈ సమస్యను పరిష్కారం చేస్తారో, పరిష్కారానికి మీ దగ్గర ఉన్న ప్రణాళిక ఏందో చెప్పకుండా కేవలం చేస్తాం, చూస్తామంటే కుదరదు, ఖచ్చితంగా సభకు తెలియజేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ 5 సంవత్సరాలైనా చేయలేక పోయింది. ఇంకా బ్యాలెన్స్ ఉన్నాయి. ఏడాది లోపల చేస్తామన్నారు ఐదేండ్లయినా చేయలేక పోయారు, ఇంకా బ్యాలెన్స్ ఉన్నాయి, అందుకే చెబుతున్నాను. వారు 9వ తారీఖు వరకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పారు. మరి ఇక్కడ సభలో ముఖ్యమంత్రి గారు లేరు, ఫైనాన్స్ మినిస్టర్ గారు లేరు, ఇద్దరూ అదృష్టవంతులే. ఇద్దరిలో ఏ ఒక్కరున్నా సమాధానం చెప్పేవారేమో, పాపం లేరు. ముఖ్యమంత్రి కాకపోయినా ముఖ్యమంత్రి భవనం వచ్చింది కదా, అందుకే అదృష్టవంతుడని అంటున్నాను. ఏదో ఒకటైతే వచ్చింది. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కూడా నేను ఒకటే అడుగుతున్నాను. ఈ సభ ఇంకా ఎన్ని రోజులు నడుస్తుందో తెలియదు గాని, నడిచే ఈ సభలో

మీరు సమకూర్చుకునే సోర్సెస్ ఏమున్నాయి? ఏ రకంగా సమకూర్చుకుని ఈ డెట్స్‌ని మీరు కంట్రోల్ చేయగలుగుతారు?

(బెల్)

నేను మాట్లాడింది ఎంతసేపు అధ్యక్షా, అక్కడ గంటన్నర ఇస్తారు, మీరు మీరు మాట్లాడుకుంటారు, సభ అంతా మీ కోసమే అయితే ఎట్లా అధ్యక్షా, మేము కూడా ఇక్కడ 8 మంది ఉన్నాం. This is third largest party అధ్యక్షా. రేపు మేము కూడా అక్కడ వచ్చి కూర్చునే వాళ్లమే, don't worry. మా పార్టీ వచ్చి రేపు అక్కడ కూర్చుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- మహేశ్వర్‌రెడ్డి గారూ, తొందరగా పూర్తి చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి :- మీరు ఇచ్చిన హామీలన్నీ కూడా ఖచ్చితంగా నెరవేర్చే వరకు ప్రజా గొంతుకగా నిలబడుతామని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను. అంతేకాదు వీటితోపాటు ఇంకా చాలా ప్రజా సమస్యలు కూడా ఉన్నాయి. ప్రజా సమస్యలను విస్మరించి, ఒక వైపు రైతుల సమస్యలున్నాయి, రైతుల ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ జరుగుతున్న వాటిలో రూ.500/-లు బోనస్‌గా ఇస్తామని చెప్పి, మీరు మరచిపోయారు. మరి గెలిచిన వెంటనే రూ.500/-లు బోనస్ ఇస్తామని చెప్పారు. అయ్యా! మంత్రిగారు, డైరెక్షన్స్ ఇవ్వండి. నేను 5 నిమిషాల కంటే ఎక్కువగా మాట్లాడను, నాకు సమయమివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మహేశ్వర్‌రెడ్డి గారూ, తొందరగా కానివ్వండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి :- నేను ఒకటే అడుగుతున్నాను. రూ.500/-ల బోనస్ గెలిచిన వెంటనే ఇస్తామన్నారు కదా. డిశంబర్ 3వ తారీఖే మీరు గెలిచారు. ఈరోజుకి 3 వారాలవుతున్నది. రూ.500/-లు బోనస్ ఎప్పటిలోపు ఇస్తారు? దాని గురించి ఇప్పటికీ క్లారిటీ లేదని మీద్వారా తెలియజేస్తున్నాను. రైతు భరోసా క్రింద రూ.15,000/-లు ఇస్తామని కేవలం రూ.10,000/-లు మాత్రమే ఇచ్చారు. మిగిలిన రూ.5,000/-లు......

(మైక్ కట్)

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారు రూ.500/-ల బోనస్ గురించి మాట్లాడుతున్నారు. వారు కూడా వాణిజ్య వ్యాపారం చేసే వ్యక్తి. వారికి తెలుసు, బిజినెస్ పెట్టిన తర్వాత కొద్దిగా సమయం పడుతుంది. మేము వంద రోజుల లోపల అమలు చేస్తామని చెప్పాము. కానీ మేము అడుగుతున్నాము అధ్యక్షా, ఈ భారతదేశంలో ఉన్న ప్రతి వ్యక్తి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామన్న ఈ బిజెపి పార్టీ ప్రభుత్వం కనీసం ఒక్క పైసా అయినా వేసిందా? దాని గురించి మాట్లాడమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :- మహేశ్వర్ రెడ్డి గారూ, టైమ్ అయిపోతుంది, కంప్లీట్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి :- మంత్రిగారు, ఈ సభను ఒక బిజినెస్‌తో పోలుస్తున్నారు. ఈ సభను ఒక కార్పోరేట్ క్లబ్‌తో పోలుస్తున్నారు ముందు ఆయన మీద చర్య తీసుకోండి అధ్యక్షా. ఇలాంటి వాళ్లు మంత్రిగా పని చేస్తే ఎట్లా సార్? నిండు సభలో బిజినెస్‌తో పోల్చి ఈ సభను అపహాస్యం చేస్తున్నారు. దయచేసి ఇంకొకసారి ఇలాంటి మాటలు మాట్లాడటం మంచిది కాదు. రైతు భరోసా క్రింద రూ.15 లక్షలు ఇస్తామని చెప్పారు. మా జిడిపి పెంచడానికి అందరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని కాదు, ప్రతి వ్యక్తికి రూ.15 లక్షల వర్త్ మనిషిగా మారాలంటే రేపు జిడిపి పెరగాలి. రేపు జిడిపి పెరగడం కోసం ఆరోజు వెయ్యి రూపాయల నోట్లను పూర్తిగా రద్దు చేసి, నల్ల ధనాన్ని బయటకు తీసుకు రావడం జరిగింది. ఈరోజు యావత్ ప్రపంచంలోనే 5వ రిచెస్ట్ కంట్రీగా, బలమైన ఎకనామికల్ కంట్రీగా మేము ఎదిగామంటే అది కేవలం నరేంద్ర మోదీ గారి ద్వారానే జరిగిందని నేను తెలియజేస్తున్నాను.

3.30 మ. అధ్యక్షా, ముందు జార్ఖండ్ ఎమ్‌పి దగ్గర ఉన్న మూడొందల కోట్ల రూపాయలు తీయండి, దేని కోసం పెట్టారు అవి? తెలంగాణకు పంపడానికి ఆగిపోయినట్లు ఉన్నవి లేకపోతే వీరికి సర్‌ప్లస్ ఉన్నవి కాబట్టి ఆగిపోయినవి.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి :- మీరెందుకు సార్ మా మీద పడుతారు? మేము ఎనిమిది మంది సభ్యులం ఉన్నాము, థర్డ్ బిగ్గెస్ట్ పార్టీ ఇన్ ది హౌజ్ . నిన్న కూడా మాకు క్లారిఫికేషన్‌కు టైమ్ ఇవ్వలేదు, ఈ రోజు కూడా ఈ రకంగా మా గొంతులు నొక్కుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి: కన్‌క్లూడ్ చేయండి అంటే ఎలా సార్ ? మాకు మాట్లాడడానికి చాలా సబ్జెక్ట్‌లు ఉన్నాయి. హరీష్‌రావు గారు మాట్లాడిన హెల్త్ గురించి మాట్లాడాలి, ఎడ్యుకేషన్ గురించి మాట్లాడాలి, గతంలో నేను ఇచ్చిన చార్జ్‌షీట్‌లు అన్నీ ఉన్నవి, మరి వీటన్నింటికి క్లారిఫికేషన్ ఇవ్వాలి కదా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

టీ బ్రేక్ ఇచ్చాక మాట్లాడుదామంటే మాట్లాడుదాం, మీకు ఆకలి అవుతుందంటే తిని వచ్చాక మాట్లాడుదాం, మాకు ఏం పని లేదు, రాత్రి పన్నెండు గంటల వరకు కూర్చుందామంటే కూర్చుందాం, బీఆర్ఎస్ వారికి గంట గంటన్నర సమయం ఇస్తారు, మాకు ఎందుకు ఇవ్వరు అధ్యక్షా? రుణమాఫీ తొమ్మిదవ తారీఖు ఇస్తామని మేనిఫెస్టోలో రాశారు. కానీ ఇప్పుడు వందరోజుల సమయం కావాలని అంటున్నారు అధికార పార్టీ వారు ఈ విధంగా సభకు అసత్యాలు చెప్పవద్దు కదా?

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పూర్తి స్థాయిలో పక్కదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పింది. కానీ బిజెపి పార్టీకి చెందిన సభ్యులు, వారి మిత్ర పక్షమైన బీఆర్ఎస్ పార్టీవారు.. మేము తొమ్మిదవ తారీఖు ఇస్తామని చెప్పామని పదే పదే అంటున్నారు. ఈ రోజు మా కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది, మా ఆరు గ్యారంటీలను వంద రోజులలోగా అమలు చేయడం జరుగుతుంది. దయచేసి రెండు, మూడు నిమిషాలు మాట్లాడి ముగించాల్సిందిగా నేను గౌరవ శాసనసభ్యులు మహేశ్వర్‌రెడ్డి గారిని కోరుతున్నాను. ఎందుకంటే స్పీకరుగారు చాలా సమయం ఇచ్చారు. ఇంకా ఇతర సభ్యులు కూడా మాట్లాడాల్సి ఉన్నది. వారికి కూడా అవకాశం ఇవ్వాలి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం కాబట్టి వారికి సమయం ఎక్కువ ఇచ్చారు. వారంత సమయం రావాలంటే మీరు కూడా ప్రధాన ప్రతిపక్షంగా అయ్యే ప్రయత్నం చేయండి, కూర్చోండి. అప్పుడు వారు మీ స్థానానికి వస్తారు, కన్‌క్లూడ్ చేయాలని దయచేసి శాసనసభాపతి గారిని కోరుతున్నాను. ఎందుకంటే ఇంకా MIM పార్టీ వారు , CPI పార్టీ వారు, మాట్లాడాల్సి ఉంది. మా మంత్రి గారు రిప్లై ఇవ్వాల్సి ఉంది. I would like to request the Hon'ble Member to conclude.

మిస్టర్ స్పీకర్ :- మహేశ్వర్ రెడ్డి గారు ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ఎందుకు అధ్యక్షా, మంత్రిగారు ఉలిక్కిపడుతున్నరు, నేను మాట్లాడితేనే లేస్తున్నరు, వారు గంట మాట్లాడితే ఏమి అనరు, నేను మాట్లాడితేనే అంటున్నారు. నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తున్నారు. నాకు సమయం ఇవ్వవద్దని చూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వారు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ గురించి మాట్లాడలేరు. ఎందుకంటే వారు కూడా హామీ ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీని పూర్తిగా అమలుచేయలేక పోయారు. నిరుద్యోగ భృతి గురించి కూడా వారు మాట్లాడలేరు. ఎందుకంటే వారు కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు కాబట్టి ఈ విషయాల గురించి మాట్లాడాలంటే మేమే మాట్లాడాలి. మేము అక్కడ కూర్చోనే అవసరం లేదు మేము ఒక సభ్యుడి నుండి ఎనిమిది మంది సభ్యులము వచ్చాము, ఎనిమిది నుండి ఎనభై వస్తాము నేరుగా అక్కడికే వచ్చి కూర్చుంటాము మా బీజేపి పార్టీ సభ్యులం. మేము ఎవరికి మిత్రపక్షం కాదు, మిత్రపక్షం ఏదైనా ఉంటే .. గతంలో మీకు పాత స్నేహాలు ఉంటే మీ మధ్య ఉండవచ్చును. మీ బంధుత్వం గానీ, పాత స్నేహం కానీ ఇంకా పోనట్టుంది. నన్ను మాట్లాడనీయడం లేదు, నన్ను డీవియేట్ చేస్తున్నారు. మేము ఎనిమిది మంది సభ్యులము ఉన్నాము. దాన్ని బట్టి సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మహేశ్వర్ రెడ్డి గారు ప్లీజ్ ఒక్క నిమిషంలో కంప్లీట్ చేయండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- క్యాలిక్యులేషన్ కూడా రెడీ ఉంది చెప్పమంటే చెబుతాము, మీరు బీజేపి పార్టీ సభ్యులకు ఈ రోజు అరవై నిమిషాలు కేటాయించడం జరిగింది. ఎనిమిది మందికి కేవలం ఒక్కొక్కరికి నాలుగు నిమిషాలు మాత్రమే ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- మహేశ్వర్ రెడ్డి గారు ఒక్క నిమిషంలో కంప్లీట్ చేయండి. చాలా సమయం ఇచ్చాము .

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- వారికి ఎంత సమయం ఇచ్చారు సార్? మాకు క్లారిఫికేషన్‌కు కూడా ఇవ్వలేదు, మీరు, మీరు మాట్లాడుకొని బయట పడ్డారు. నేను ఒక్కటే తెలియజేస్తున్నాను అధ్యక్షా, తొమ్మిదవ తారీఖు గురించి మంత్రి గారు మిస్‌గైడ్ చేశారా లేదా మీరు మేనిఫెస్టోలో పెట్టారా లేదా ? నా దగ్గర కాపీ ఉంది, అంతేకాకుండా గెలిచిన వెంటనే ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పారు, ఐదు వందల రూపాయల బోనస్ ఎప్పుడు ఇస్తారనే విషయాన్ని చెప్పాల్సిందిగా అడుగుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, బిజేపి పార్టీ వారిని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు విమర్శించినపుడు మా పార్టీ వారు కనీసం మీ రెస్క్యూకు వచ్చారు. ఎందుకంటే గవర్నమెంటు మైండ్‌సెట్ మారింది. మేము మీ ద్వారా వారికి, సభ్యులకు తెలియజేస్తున్నాను బీఆర్ఎస్ పార్టీ వారు కేంద్రప్రభుత్వం నుండి నిధులు తీసుకోవద్దు, కేంద్రప్రభుత్వ స్కీములు ఇంప్లిమెంట్ చేసుకోవద్దనే ఆలోచనలో ఉన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కేంద్రప్రభుత్వ ఫెడరల్ సిస్టమ్‌ను దృష్టిలో పెట్టుకొని కేంద్రం నుండి నిధులు తేవడానికి సానుకూలంగా ఉన్నాము. మీరు కూడా రాష్ట్రప్రజల ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం నుంచి నిధులు తీసుకోవడానికి ప్రయత్నం చేయండి కానీ మీరేం చేశారు మేమేం చేశాం అని ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారు. పది రోజులు కాలేదు మేము ప్రభుత్వంలోకి వచ్చి, ఓపిక పట్టడం లేదు. పది సంవత్సరాలు పదిహేను వేలు ఇస్తామని కాదు, అనేక రకాలుగా దేశాన్ని అమ్మేస్తుంటే మాట్లాడకుండా మేము ఊరుకున్న కొద్ది ఈ విధంగా మాట్లాడుకుంటూ పోతే ఎలా ? ఇవాళ మొత్తం దేశానికి మొత్తం మేమిద్దరం, మాకు ఇద్దరు అన్నట్లు అమ్మేస్తున్నట్లు చేస్తున్నరు మీరు. ఈ విధంగా మాట్లాడితే ఎలా మేము అడుగుతున్నాము, దేశం మొత్తం వ్యవస్థలో పార్లమెంటులో దాడి జరిగితే కూడా పట్టించుకోలేదు, చట్ట సభలో అంత మంది ఎమ్.పి.లను సస్పెండ్ చేసిన చరిత్ర ఎప్పుడైనా ఉందా, అలాంటిది మీరు మాట్లాడితే ఎలా? ప్రజాస్వామ్యం గురించి, హామీల గురించి కొంచెం ఓపికగా ఉండండి. బిజేపి పార్టీ వారికి, బీఆర్ఎస్ పార్టీ వారికి కూడా చెబుతున్నాను మా ప్రభుత్వం ఇప్పుడిప్పుడే అధికారంలోకి వచ్చింది. మేము ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాం. గత పది సంవత్సరాల ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. పరువతి గురించి మాట్లాడే సభ్యులకు చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీకి ఉన్న పరపతి ఈ దేశంలో వేరే ఏ పార్టీకి లేదు. ప్రభుత్వాన్ని నడపడం, ఈ రాష్ట్రగౌరవాన్ని కాపాడడం ఈ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి యొక్క సభ్యునికి వెన్నతో పెట్టిన విద్య. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేదు ఈ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ఐదేండ్ల పాటు పరిపాలించి భవిష్యత్తులో కూడా మళ్లీ ప్రజలు మాకే పట్టం కట్టే విధంగా పరిపాలన కొనసాగుతుంది. ఎవరూ కూడా పరేషాన్ కాకండి, ఆలోచన చేయకండి.ఆందోళన చెందకండి. ఆరోగ్యం కాపాడుకోండి, కొద్ది రోజులు ఓపిక పట్టండి. పది రోజులలో ఎలాంటివి జరుగవు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ వారిని గానీ , బీజేపి ప్రభుత్వం వారికి కూడా చెబుతున్నాను, కొంచెం ఓపికగా ఉండాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

3.40 మ. **మిస్టర్ స్పీకర్** :- మహేశ్వర్ రెడ్డిగారూ, మీకిచ్చిన సమయం కంటే చాలా ఎక్కువ సమయం అయ్యింది. ఒక్క సెకన్‌లో ముగించకపోతే గౌరవ మంత్రిగారికి మైక్ ఇస్తాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు నన్ను మాట్లాడనిస్తలేరు. ఆ మంత్రిగారికి సంబంధం ఉన్న సబ్జెక్టే మాట్లాడుతున్నాను. మంత్రిగారు కాబట్టి వారు ఏది మాట్లాడినా మైక్ ఇస్తారు, మంత్రిగారు ఏం మాట్లాడినా నడుస్తుందా? ఇప్పుడు వారు మాట్లాడింది ఏంటి ?

సంబంధం ఉన్న అంశమా? దానిమీద చర్చ పెట్టమనండి, మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. దానికి ఒక టైం ఇవ్వమనండి, అలకేట్ చేయమనండి మేము సిద్ధంగా ఉన్నాము, ఇష్టానుసారంగా వారు మాట్లాడితే ఎట్లా? సబ్జెక్ట్ ఏంటి, మంత్రిగారు ఏం మాట్లాడుతున్నారు.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- నేను సంబంధం లేని అంశం ఏదీ మాట్లాడలేదు. నేనేమంటున్నానంటే ప్రభుత్వ మైండ్ సెట్ మారింది, ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడానికి సానుకూలంగా ఉంది, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందుకు మేము సహకరిస్తామంటే నేను తప్పు మాట్లాడాను అంటారేంటి? నేను ఏం తప్పు మాట్లాడాను. మీరు తెలంగాణ ప్రజలకు సహకరించరా? సహకరించమని అడిగితే కూడా ఇట్ల మాట్లాడితే ఎట్లా? మీరు చెప్పండి సహకరించమని, మా ప్రభుత్వాన్ని విమర్శ చేయడమే వారి పని అని చెప్పమనండి. మేము ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కేంద్రం ఏం సహాయం చేస్తుందో చేయించు. గ్యాస్ సబ్సిడీ రూ.500/– మీరు ఇచ్చే అవసరం లేదు, కేంద్రమే ఆ భారాన్ని మోస్తామని చెప్పమనండి, అట్లా చేతనైతదా... కేంద్ర ప్రభుత్వాన్ని మీరు ఒప్పించగలరా? అసలు మీ దగ్గర మీకు సంబంధించిన మాటనే లేదు. బిజెపి సభ్యులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నిండు పార్లమెంటులో తెలంగాణ తెచ్చుకున్న విధానాన్ని అవమానపరిచిన వీళ్లు ఇంకా బిజెపిలో ఉన్నారంటేనే అది తెలంగాణ ప్రజలకు అవమానకరం, దేశానికే అవమానం, తెలంగాణను కించపరిచారు, తెలంగాణ అమర వీరులను కించపరిచారు, అలాంటి వీళ్లు మాట్లాడితే ఎట్లా? బిజెపి గురించి మాట్లాడుతున్నాము, రాజ్యసభలో బ్రతిమిలాడి తెచ్చుకొని ఇవ్వాళ మాట్లాడుతున్నారు.

(బిజెపి సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మీకు చాలాసార్లు సమయం ఇచ్చాను, మీరు కంక్లూడ్ చేయడం లేదు. మీరు ఛైర్ వైపు చూస్తూ మాట్లాడకుండా అటువైపు చూసి మాట్లాడి సమయాన్ని వృథా చేశారు. మీరు ఒక్క నిమిషంలో ముగించండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అందరికీ ఇచ్చినట్లు నాకు సమయం ఇవ్వండి, చాలా అంశాల గురించి మాట్లాడాలి, ఒక్క నిమిషంలో మాట్లాడమంటే ఎట్లా మాట్లాడతాము?

మిస్టర్ స్పీకర్ :- మీ సంఖ్యా బలం కంటే 40 నిమిషాలు ఎక్కువ సమయం ఇచ్చాను, మీరు ఒక్క నిమిషంలో ముగించకపోతే గౌరవ మంత్రిగారు మాట్లాడతారు. సబ్జెక్టు మాట్లాడితే మైక్ ఇస్తాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్‌గారు, పదే పదే పార్లమెంటు దాడి గురించి, ఇంకోదాని గురించి మాట్లాడితే దానిపై చర్చ పెట్టమనండి మేము సిద్ధంగా ఉన్నాము. అంతే కాకుండా వారు సబ్జెక్ట్ చెప్పినప్పుడు మంత్రిగారు లేరు, మీకు నిధులు కావాలంటే కేంద్ర ప్రభుత్వం గతంలో లక్షల కోట్ల నిధులు ఇచ్చింది, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి కూడా కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. కాకపోతే ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చేసిన చారిత్రాత్మకమైన తప్పిదం ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం పేరు మీద రూ.6,50,000 కోట్ల అప్పు ఉందని ప్రజానీకానికే కాదు, యావత్ భారత దేశానికి చెప్పడం వల్ల 70 శాతం మన వనరులు salaries, recurring expenditure, interest, repayment లకే పోతే 30 శాతం నిధులతో ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను నడుపగలుగుతుందా? రేపు కొత్త లోన్లు తీసుకువస్తే వాటికి రీపేమెంటు చేయగలిగే శక్తి ఈ రాష్ట్రానికి ఉన్నదా లేదా అని అడుగుతారా లేదా అని ఒకసారి మీరు ఆలోచన చేయండి. మీ ఆర్థిక నిపుణులతో మాట్లాడండి, ఆర్థిక నిపుణులు దీనిని ఒప్పుకుంటారా చెప్పండి, మీరు ఒక చిన్న బ్యాంకుకు వెళ్లి లక్ష రూపాయల లోను అడిగితే వంద పేపర్లు అడిగేటప్పుడు, లక్షల కోట్లు రుణాలు తీసుకొని రావాలంటే ఏ రకంగా రీపేమెంట్ చేస్తారో రాష్ట్రాన్ని అడుగుతారు కదా.. ఈ రకంగా యావత్ రాష్ట్రానికి సంబంధించిన పూర్తి అంశాన్ని రూ.6,50,000 కోట్ల అప్పులు ఈ రకంగా సభలో పెట్టి యావత్ దేశానికి మీరు చెప్పారంటే ఏ రకంగా మనం ముందుకు వెళతాము? ఏ రకంగా భవిష్యత్తులో రుణాలు వస్తాయి? మేము మీతో రావడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రాష్ట్రానికి లోన్లు వచ్చినా, నిధులు వచ్చినా సంతోషమే కానీ లోన్లు తీసుకురావడానికి కనీసం ఉన్న ఆశను కూడా పోగొట్టి కేంద్రాన్ని నిలదీస్తామంటే ఊరుకునేది లేదు.

కేంద్ర ప్రభుత్వం గతంలో లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిన చరిత్ర ఉన్నది. గత పది సంవత్సరాలలో కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ఆదుకున్న చరిత్ర ఉన్నది. రేపు మీకు కావాలంటే కూడా ఖచ్చితంగా నిధులు ఇస్తారు, సమకూరుస్తారు కానీ, మీరు ఇచ్చే ఈ రకమైన నివేదిక వల్ల ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వమే కాదు ఏ ఒక్క financial institution కూడా ముందుకు వచ్చే సమస్య ఉండదు, ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఎవరి మీదనో దాడి చేయబోయి... ఎలుకల బాధకు ఇల్లు కాలపెట్టుకున్నట్లు ఎవరి మీదో దాడి చేయబోయి చేసిన తప్పిదం వల్ల రాష్ట్రమే నష్టపోయే ప్రమాదం ఉన్నది. నేను చెప్పేది దానిని దయచేసి మంచిగా ఆలోచన చేసి స్వీకరించాల్సిందిగా కోరుతున్నాను. నేను తప్పుగా చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర్‌రెడ్డి గారూ, మీకు 45 నిమిషాల కంటే ఎక్కువ సమయం ఇచ్చాను, వారి సంఖ్యా బలాన్ని బట్టి వారికి అవకాశం ఇచ్చాము, మీకు ఉన్న ఎనిమిది మంది సభ్యుల సంఖ్యను బట్టి సమయాన్ని మీకు ఇచ్చాము.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, నేను ఇంటర్‌వీన్ ఎందుకు అవుతున్నానంటే ఈ రోజు సీనియర్ శాసన సభ్యులు హరీష్ రావుగారు మాట్లాడుతూ, మొన్న తారక రామారావుగారు మాట్లాడుతూ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటుకి సంబంధించి ఆన్ రికార్డుగా వారు చెప్పిన విషయాలు సరి కాదనే విషయాన్ని సభలో ఉన్న సభ్యులందరికీ క్లారిఫికేషన్ ఇస్తున్నాను. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ బేసిక్‌గా రేషన్ బియ్యం ఇవ్వడానికి తోడు గత కాంగ్రెస్ హయాంలో చాలా నిత్యావసర సరుకులను కూడా ఇచ్చేవాళ్లం. కానీ బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం బియ్యానికే పరిమితమైంది. అదేవిధంగా paddy procurement, ఇది వరకు కొంత ఎక్కువ క్వాంటిటీ ఇస్తుండేవారు, గత రెండు, మూడేండ్ల నుంచి కేవలం కిలో బియ్యానికే బిఆర్‌ఎస్ ప్రభుత్వం పరిమితమైంది. గత ప్రభుత్వం పదేండ్లుగా రేషన్ బియ్యం కింద సబ్సిడీ ఇవ్వనందుకు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డెట్ టిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు రూ.3,300 కోట్లు ఉంటే ఈ రోజు రూ.56,000 కోట్లకు పెరిగింది. The debt of Civil Supplies Corporation has grown from Rs.3,361.00 crores to Rs.56,000.00 crores కేవలం బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ ఇవ్వనందుకే....

(బిజెపి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

The Telangana State initiated reform measures to augment the tax and non tax revenues, to meet the ever rising expenditure of State Government on developmental and non developmental activities including salaries and pensions of Government employees, subsidies on power, RTC and other sectors and the interests on State debt. According to RBI report 2023-24, page 181 Appendix-1, Telangana State's Own Tax Revenue (SOTR) accounts to Rs.285.92% of the State's total revenue in the current financial year. As per the CAG report, the total actual receipts of Telangana Government have increased from Rs.63,323.29 crore in the year 2014-15 to Rs. 1,92,097.68 crore in 2022-23 i.e., a net increase of Rs.1,28,774.39 crore, a growth rate of 203.36% in 8 financial years. The actual expenditure of the State Government rose from Rs.61,860.48 crore in 2014-15 to Rs. 1,70,849.27 crore in 2022-23 i.e., a net increase of Rs.1,09,879 crore, a growth of 176.27% in 8 financial years. The actual borrowings of State have increased from Rs.13,467.46 crore in the year 2014-15 to Rs.32,119.05 crore in 2022-23 and this figure excludes the guarantees given by the State Government on the borrowings of the State run Corporations and Co-operative bodies. The State debt burden outstanding has consequently increased from Rs.61,710 crore inherited by the Telangana Government from undivided Andhra Pradesh at the time of bifurcation in June, 2014 to Revised Estimates of Rs.3,22,993 crore at the end of 2022-23 financial year i.e., a net increase of Rs.2,61,283 crore in a period of 8 financial years.

We hope and trust that the Congress Government would take effective steps to implement all its guarantees, declarations and promises in the short duration before the announcement of Schedule of Enforcement of Model Code of Conduct for the Lok Sabha elections.

میں امید کرتا ہوں کہ لوک سبھا الیکشن سے پہلے آپ اپنے پورے وعدوں پر عمل کریں گے۔ آپ نے کہا کہ آپ نے دو وعدوں پر عمل کیا، لیکن ایک وعدہ میں A,B and C تھا، اس میں سے آپ نے صرف ایک پر عمل کیا، اور دوسرے وعدہ میں A and B بھی تھا، اس میں سے صرف A پر عمل کیا اور B پر عمل کرنا باقی ہے۔ میں امید کرتا ہوں کہ آپ ان سارے وعدوں پر عمل کریں گے اور ان وعدوں پر عمل کرنے کے لئے جو بھی تعاون اور جو بھی support ہم کو دینا ہے، ہم ضرور آپ کو دیں گے، کیونکہ ہم چاہتے ہیں کہ عوام سے کئے گئے وعدے پورے ہوں۔ ہم چاہتے ہیں کہ عوام نے آپ کو جس امید اور توقع کے ساتھ ووٹ دیا ہے، وہ امید اور توقع پوری ہو۔ ہم نہیں چاہتے کہ ان کے خواب چکنا چور ہوں۔

Sir, at the same time I would like to...

میں کانگریس کی حکومت کو آگاہ کرنا چاہتا ہوں کہ آپ کی ناکامی ایسا نہ ہو کہ وہ بی جے پی کی کامیابی کا سبب بن جائے۔ آپ ہوشیار رہئے اور باریک نظر کے ساتھ، دور اندیشی کے ساتھ اور صبر و استقلال کے ساتھ کام کیجئے ورنہ بی جے پی آگے بڑھ کر اقتدار پر آجائے گی۔ آپ نے دیکھا ہے کہ مدھیا پردیش، راجستھان وغیرہ ریاستوں کے کیا نتائج ہیں۔ تو ہم کو ان نتائج سے بھی سبق سیکھنا ہے اور بی جے پی کے قدم کو روکنا ہے۔ آپ کی غلطی سے ان کا فائدہ نہ ہو جائے۔ ہم امید کرتے ہیں کہ پارلیمنٹ کے الیکشن میں سیکولر طاقتیں چاہے وہ بی آر ایس ہو، کانگریس ہو یا مجلس ہو، یہ کامیاب ہوں گی اور ملک کو آج بے روزگاری کی طرف لے جانے والی طاقتوں، ملک کو نفرت کی بنیاد پر بانٹنے والی طاقتوں اور ملک کو کمزور کرنے والی طاقتوں کو شکست ہوگی اور سیکولر طاقتیں کامیاب ہوں گی۔

میں اس کے ساتھ ہی ساتھ یہ بھی ضرور کہوں گا کہ ریاست کا جیسا بھی financial status تھا، لیکن وائٹ پیپر میں تو کہا گیا کہ کچھ بھی نہیں تھا، بہت ہی تباہی ہے، لیکن میں یہ بات ضرور کہوں گا کہ ان ساڑھے نو برس میں post matric scholarship پر جو خرچ ہوا ہے، وہ 474 کروڑ روپے ہوا ہے اور جو Muslim beneficiaries تھے، وہ 14,27,714 تھے۔ Reimbursement of Tuition Fees میں ساڑھے نو سالوں میں جو خرچ ہوا، وہ 1,748 کروڑ روپے تھے۔ اس میں 10,01,561 beneficiaries تھے۔ Pre matric scholarship پر جو خرچ ہوا، اس میں 21 کروڑ روپے خرچ ہوئے۔ اس میں جو Muslim beneficiaries تھے، وہ 87,225 تھے۔ CM Overseas Scholarships پر ساڑھے نو سالوں میں جو خرچ ہوا، وہ 492 کروڑ روپے ہوا اور total beneficiaries 3,224 تھے۔ ٹمریز اسکولس میں 97,000 طلبہ فی الحال پڑھ رہے ہیں، میں امید کرتا ہوں کہ ان 97,000 طلبہ کے مستقبل کو سجانے اور سنوارنے کا کام آپ بی آر ایس کے زیادہ اچھا کریں گے، ہم سب مل کر اس سے اچھا کریں گے۔ ٹمریز میں 32,640 طلبہ جونیئر کالجس میں پڑھ رہے ہیں، میں امید کرتا ہوں کہ ہم ان کے مستقبل کو بھی سنواریں گے۔ ٹمریز سے 80,000 طلبہ پاس ہو چکے ہیں، ساڑھے نو سالوں میں 3,068 کروڑ روپے خرچ ہوئے ہیں۔ Centre for Educational Development of Minorities (CEDM) کے تحت مسلمانوں پر 14 کروڑ روپے خرچ کئے گئے۔ اس میں 49,310 beneficiaries تھے۔ Minorities Study Circle پر 17 کروڑ روپے خرچ کئے گئے، اس میں 9,319 and 700 beneficiaries تھے۔ تو میں آپ سے کہنا چاہتا ہوں کہ ان ساڑھے نو سالوں میں جتنوں کا بھی میں نے ابھی ذکر کیا ہے، ان سب پر 5,834 کروڑ روپے خرچ ہوئے ہیں اور Muslim benefited students کی تعداد 27,08,693 ہے۔

اس کے ساتھ شادی مبارک اسکیم کے تحت ان ساڑھے نو سالوں میں مسلمانوں پر جو خرچ ہوا، وہ 2,338 کروڑ روپے خرچ ہوئے ہیں اور اس کے 2,76,225 beneficiaries ہیں۔ اماموں اور موذنوں پر جو خرچ ہوا ہے، وہ 316 کروڑ روپے خرچ ہوئے ہیں اور 17,000 ائمہ و موذنین کو ماہانہ مشاہرہ دیا جا رہا ہے۔ حکومت نے اعلان کیا ہے کہ وہ ان کے ماہانہ مشاہرہ کی رقم کو بڑھائے گی۔ ایک لاکھ روپے کی مالی امداد کے سلسلہ میں 278 کروڑ روپے خرچ ہوئے ہیں۔ یہ رقم 33,545 افراد کو ملی ہے۔ وقف گرانٹ ان ایڈ میں 531 کروڑ روپے خرچ ہوئے ہیں۔ ایسے ہی دعوت افطار پر بھی خرچ ہوا ہے۔ تو جملہ Muslim beneficiaries ان ساڑھے نو سالوں میں 31,50,000 تھے۔ یہاں 40,000 کسان ہیں۔ اس میں رعیتو بندھو نہیں ہے، رعیتو بیما نہیں ہے اور پنشن نہیں ہے۔ اگر ہم ان سب کو لے لیتے ہیں تو ریاست تلنگانہ میں مسلمانوں پر سالانہ تقریباً 6,000 کروڑ روپے خرچ ہو رہے ہیں۔ کانگریس کی حکومت بھی ریونت ریڈی صاحب کی قیادت میں اور یہ جو سارے کیبنٹ منسٹرس ہیں، ان کی رہنمائی میں میں امید کرتا ہوں کہ 6,000 کروڑ روپے سے بڑھاتے ہوئے سالانہ 10,000 کروڑ روپے مسلمانوں پر خرچ ہوں گے۔ مسلمان پسماندہ ہے، کمزور ہے اور پچھڑا ہوا ہے۔ اگر میں یہاں کھڑے ہو کر مسلمان کی بات کر رہا ہوں تو اس لئے کر رہا ہوں کہ ہم چاہتے ہیں کہ مسلمان جو پیچھے ہے، اس کو آگے لائیں اور مسلمان جو پچھڑا ہوا ہے، اس کے پچھڑے پن کو دور کریں۔ ہم چاہتے ہیں کہ پرانے شہر میں ترقی آئے۔ SRDP ہو یا SNDP ہو، جو بھی منظوریاں ہیں، میں سی ایم صاحب سے درخواست کروں گا کہ برائے مہربانی آپ ان رقموں کو جاری کر دیجئے۔

اسپیکر صاحب! آپ نے اس دن ایوان میں اپوزیشن پارٹیوں کو clarification کا موقع نہیں دیا۔ میں پرزور الفاظ میں ایک بات کہنا چاہتا ہوں کہ اسمبلی کے ہر سیشن میں اگر کسی ممبر نے ڈرگس کے خلاف آواز اٹھائی ہے، چاہے وہ ڈرگس ہوں، چاہے وہ وائٹنر س ہوں، چاہے وہ سیلیوشنس وغیرہ ہوں تو وہ ایم آئی ایم تھی اور میں تھا اور بار بار اس مسئلہ کو اٹھاتا تھا۔ میں خیر مقدم کرتا ہوں کہ ریاستی حکومت نے جو فیصلہ لیا ہے اور ڈرگس کی لعنت کو ختم کرنے کے لئے جو اقدامات کئے جا رہے ہیں، اس کے لئے ہم ہمارا مکمل تعاون آپ کو دیں گے۔ ہم چاہتے ہیں کہ ہماری آنے والی نسل اس لعنت سے دور رہے۔ ہم چاہتے ہیں کہ ہمارا آنے والے future generation کو تباہ و برباد کرنے کی جو سازش ہے، اس کو ہم روکیں۔ اس کے لئے ہماری طرف سے جو بھی تعاون ہوتا ہے، ہم تعاون کریں گے۔ میں اس دن clarification میں یہ بھی پوچھنا چاہتا تھا کہ دھرنی پورٹل کا کیا ہوگا۔ میں امید کرتا ہوں کہ آپ نے دھرنی پورٹل کے تعلق سے جو وعدہ کیا، اس پر جلد از جلد عمل آوری کریں گے۔ میں یہ بھی کہنا چاہوں گا کہ بہت سے لوگوں کے پاس راشن کارڈس نہیں ہیں۔ ان کے ناموں کو شامل نہیں کیا جا رہا ہے۔ تو آپ موقع دیجئے تا کہ ان کے نام اس میں شامل ہو سکیں۔ مجلس کی نمائندگی پر ہم نے پنشن کی عمر کو کم کروایا تھا۔ اس کی درخواستیں بھی زیر التواء ہیں، بالخصوص single mother کی درخواستیں زیر التواء ہیں۔ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی غور کریں گے۔

محترم اسپیکر صاحب! میں آخر میں یہ کہتے ہوئے رخصت ہوتا ہوں کہ بار بار ہم چیختے اور چلاتے رہے اور یہ مطالبہ کرتے رہے کہ آپ اوقافی جائیدادوں کا تحفظ کیجئے۔ آج بھی ساری اوقافی جائیدادیں تباہ ہو رہی ہیں۔ اگر مسلمانوں کی اوقافی جائیدادوں کو بچا لیا جائے اور جس مقصد کے لئے ان کو وقف کیا گیا ہے، اگر وہ مقصد پورا ہو جائے تو مسلمانوں کو کسی کی مدد کی ضرورت نہیں ہے اور ان کو کسی کے پیسے کی ضرورت نہیں ہے، وقف بورڈ کے پیسوں سے ہی ہم مسلمانوں کی تعلیم کا کام کر سکتے ہیں، ہم بے روزگاری کو دور کر سکتے ہیں، ہم بیواؤں

اور یتیموں کی مدد کر سکتے ہیں۔ تو میں آپ سے کہوں گا کہ آپ وقف بورڈ پر توجہ دیجئے۔ ہمارے مطالبہ پر سی بی سی آئی ڈی کی انکوائری کا اعلان کیا گیا تھا۔ تو آپ اس انکوائری کو مکمل کیجئے۔

اسپیکر صاحب! میں پھر سے بڑے درد کے ساتھ اور بڑی تڑپ کے ساتھ کہوں گا کہ آلیر میں مسلم نوجوانوں کا encounter کر دیا گیا تھا۔ آج تک بھی وہ رپورٹ مکمل نہیں ہوئی۔ میں امید کروں گا کہ آپ اس رپورٹ کو مکمل کریں گے، ان کے افراد خاندان کو انصاف دلائیں گے اور ان قاتلوں کو سزا دیتے ہوئے انہیں جیل میں بھیجیں گے۔ میں امید کرتا ہوں کہ آپ پرانے شہر کو بھی نئے شہر کی طرح، ایل بی نگر کی طرح، ہائی ٹیک سٹی کی طرح اور سکندرآباد کی طرح ترقی دیں گے۔ میں ایک بات کہتے ہوئے رخصت ہو جاؤں گا کہ شہر میں traffic jams ہیں، آلودگی کا مسئلہ ہے، sound and vehicular pollution بھی ہے، آپ اس پر بھی ایک میٹنگ طلب کیجئے۔ ایسے ہی sewerage کا مسئلہ ہے، آپ اس پر بھی ایک میٹنگ بلائیے۔ آپ موسیٰ ندی کے پراجیکٹ کو لے رہے ہیں۔ میں میٹرو ریل کے تعلق سے بھی کہوں گا کہ آپ پرانے شہر کو آئیے، میٹنگ کیجئے، آپ اور ہم جاتے ہیں اور پرانے شہر میں میٹرو ریل کا سنگ بنیاد رکھتے ہیں اور دوسرے کاموں کا آغاز کرتے ہیں۔ میں نے اتنی دیر اپنی باتوں کو آپ کے سامنے رکھا اور یہی سوچ کر رکھا کہ میرے لئے میرے سیاسی مقاصد سے زیادہ میری ریاست عزیز ہے۔ تو میں پھر سے کہوں گا کہ آپ ریاست کو نیک نام دیجئے اور ریاست کو بدنام نہ کیجئے۔ آج ریاست ترقی کر رہی ہے، چلئے اس ترقی کو آپ اور ہم مل کر اور آگے لے جاتے ہیں اور ریاست تلنگانہ کو ہندوستان کا No.1 State بنائیں گے۔ Irregularities ہوئے ہیں۔ اگر کوئی کام غلط ہوا ہے تو آپ ضرور انکوائری کیجئے، کمیشن ضرور بٹھائیے، چاہے وہ سٹنگ جج کے ذریعہ ہو یا کسی اور کے ذریعہ ہو، اگر کسی نے غلطی کی ہے تو اس کو سزا دی جانی چاہئے۔ قانون جو بھی کہتا ہے، اس قانون کے تحت کارروائی ہونی چاہئے۔ ہمارے اتم کمار ریڈی صاحب نے سیول سپلائز ڈپارٹمنٹ کے تعلق سے بتایا اور پھر آبپاشی کے تعلق سے بھی کہا۔ آپ نے انکوائری بٹھانے کا وعدہ کیا ہے۔ میں میری پارٹی کی جانب سے اس کا استقبال کرتا ہوں۔ انکوائری کرنا ہو تو آپ برابر کیجئے۔ صحیح کیا ہے اور غلط کیا ہے، یہ دنیا کے سامنے آ جائے گا۔ کوئی بھی کسی کو زبردستی سزا نہیں دے سکتا اور کوئی بھی کسی کو ایک ہیرو نہیں بنا سکتا۔ مجھے امید ہے کہ ہر ایک کے ساتھ انصاف ہوگا، مسلمان کے ساتھ انصاف ہوگا، ایس سی کے ساتھ انصاف ہوگا، ایس ٹی کے ساتھ انصاف ہوگا، بی سی کے ساتھ انصاف ہوگا، ہمارے ہندو بھائیوں کے ساتھ انصاف ہوگا، سکھ کے ساتھ انصاف ہوگا، عیسائی کے ساتھ انصاف ہوگا اور پارسی کے ساتھ انصاف ہوگا، اور ہم سب مل کر اس ریاست کو آگے بڑھائیں گے۔ I thank you very much for giving me this opportunity. بہت بہت شکریہ اسپیکر صاحب۔

5.10 సా. **శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్)**:- అధ్యక్షా, ఎంఐఎం సభా నాయకుడు ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శ్వేత పత్రానికి సంబంధించి ఆర్థిక శాఖ తయారు చేసిన నివేదిక మీద మాట్లాడుతూ కొన్ని చోట్ల మీరు బడ్జెట్ నుంచి అంకెలు తీసుకున్నారు, కొన్ని చోట్ల కాగ్ నుంచి అంకెలు తీసుకున్నారు, ఇంకొన్ని చోట్ల ఆర్‌బిఐకి సంబంధించిన సమాచారాన్ని పొందుపర్చారని చెబుతూ దేనిని పరిగణనలోనికి తీసుకోవాలని వారు అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు పెట్టేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందున్న పరిస్థితులను తెలంగాణ ఏర్పాటైన తరువాత గడచిన పది సంవత్సరాలలో ప్రజలు ఎన్నుకొన్న గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ఆ నిర్ణయాల వల్ల వచ్చిన ఫలితాలు, దుష్ఫలితాలను ప్రజల ముందు పెట్టి ప్రజాస్వామిక పద్ధతిలో ఈ చట్ట సభలో చర్చించి వాస్తవాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకోవాలనే ఆలోచనతోనే సమర్థవంతమైన ప్రతిపక్షంగా వారి సలహాలు, సూచనలు తీసుకొన్న తర్వాతనే ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే కాకుండా నిజమైన అర్హులకు మాత్రమే సంక్షేమాన్ని అందించి అర్హులైన వారికి అవకాశాలు కల్పించి ఈ రాష్ట్రాన్ని బలమైన రాష్ట్రంగా నిర్మించాలన్న ఆలోచనతో ఈ దేశంలో ఉండే మిగతా రాష్ట్రాలతోనే కాదు ప్రపంచంతోనే పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించాలనేదే మా ప్రభుత్వం యొక్క లక్ష్యం, ఉద్దేశం.

రెండవది - వారు అడిగిన అనుమానాలన్నింటిని కూడా సభా నాయకుడిగా నివృత్తి చేయాల్సిన బాధ్యత నాపై ఉన్నది. బడ్జెట్ ఎస్టిమేట్స్, యాక్చువల్ ఎక్స్‌పెండీచర్ గురించి మనం చర్చించాల్సి వచ్చినప్పుడు వివిధ బడ్జెట్లను మేం కొలబద్ధగా తీసుకొని అక్కడి నుంచి సమాచారాన్ని సేకరించాము. మేము రెవెన్యూ రిసీట్స్ అండ్ ఎక్స్‌పెండీచర్‌ను మెన్షన్ చేయాల్సి వచ్చినప్పుడు కాగ్ నివేదికలను తీసుకున్నాము. అదే విధంగా ఆర్‌బిఐ ఫిగర్స్‌ను మేం ఎక్కడైతే పరిగణనలోని తీసుకున్నామో లోన్స్ అండ్ అడ్వాన్సెస్‌కు

సంబంధించి ఎక్కడైనా లోన్స్ తీసుకున్నా, అడ్వాన్సులు తీసుకున్నా ఏది తీసుకున్నా కొలబద్ధ రిజర్వ్ బ్యాంకు. కాబట్టి ఆ సమాచారాన్ని రిజర్వ్ బ్యాంకు పొందుపర్చిన నివేదికల నుంచి తీసుకున్నాము.

అదే విధంగా శాలరీస్ అండ్ పెన్షన్స్ టేబుల్స్‌ను వాడినప్పుడు రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే కాగ్ నుంచి తీసుకున్నాము. కాబట్టి ఇక్కడ మీరు బడ్జెట్ ఎస్టిమేట్లు యాక్చువల్ ఎక్స్‌పెండీచర్‌ను చర్చించుకున్నప్పుడు గత బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సంవత్సరం పూర్తయినప్పుడు ఖర్చు పెట్టిన వివరాలను అక్కడి నుంచి తీసుకున్నాం, వీటి మీద నివేదికలు అవి సరైన విధంగా ఖర్చయ్యాయా, ప్రభుత్వం సరైన ఉద్దేశంతోనే ఖర్చు పెట్టిందా లేదంటే ప్రభుత్వ అంచనాలు ప్రభుత్వం పెట్టిన ఖర్చు సహేతుకంగా ఉన్నదా లేదా ఒకవేళ లోపభూయిష్టంగా ప్రభుత్వం తప్పిదాలు ఏమిటనేది కాగ్ నివేదికను ఇస్తుంది. అలాంటి నివేదికలను మనం కాగ్ నుంచి తీసుకున్నాము.

ఉదాహరణకు రిజర్వ్ బ్యాంకు నుంచి ప్రతిరోజు ఒక నివేదిక ప్రభుత్వానికి వస్తుంది. ఆ నివేదిక ప్రకారం ప్రతి రోజు మనం ఎంత ఖర్చు చేస్తున్నాము, మన దగ్గర ఎంత ఉన్నది, లేదంటే మన అవసరాలు ఏమున్నాయనేది రిజర్వ్ బ్యాంకు మనకు ఒక నివేదిక రూపంలో ఇస్తుంది. దాని ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు నేను బుక్కులో పొందుపర్చిన పేజి నంబర్లను, ఆ వివరాలను తెలియజేస్తాను, వాటిని చూసుకోవాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం యొక్క ఆదాయం, అవసరాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంకు ప్రతిరోజు ప్రభుత్వానికి లేదంటే ఫైనాన్స్ సెక్రటరీకి సమాచారమిస్తుంది. ఇందులో 2014లో రాష్ట్రం ఏర్పాటైన రోజు నుంచి ప్రతిరోజు మనం ఏ రకంగా వాడుకున్నామనేది సంవత్సరం పూర్తయిన తరువాత చెబుతారు.

2014-15 ఫైనాన్షియల్ ఇయర్‌లో రిజర్వ్ బ్యాంకు దగ్గర మనకు మిగులు నిధులున్నది 303 రోజులు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక శాఖ మంత్రిగా హరీశ్‌రావు గారు ప్రస్తావన చేస్తూ వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఈ శ్వేత పత్రం ఎవరినో కించపర్చడానికో, ఎవరినో తక్కువ చేసి చూపించడానికో లేదంటే మేమేదో రాజకీయంగా ప్రయోజనం పొందడానికో, లేదంటే మేం ప్రజలకిచ్చిన గ్యారంటీలను ఎగవేయడానికో ఈ శ్వేతపత్రాన్ని సభలో పెట్టలేదు. ఇప్పటివరకు అవాస్తవాలతో అభూత కల్పనలతో ఆర్భాటపు ప్రచారాలతో ఈ రాష్ట్రమంతా బాగుందని, అద్భుతాలను ఆవిష్కరించామని చెప్పుకుంటున్నప్పుడు వాస్తవ పరిస్థితులను ఈ సభలో పెట్టడం జరిగింది. ఈ వాస్తవ పరిస్థితులు కొంత మందికి చేదుగా ఉండొచ్చు, కొంత మంది కళ్లు తెరిపించే విధంగా ఉండొచ్చు, ఉన్న పరిస్థితులను అర్థం చేసుకొని పకడ్బందీ భవిష్యత్తు ప్రణాళికలను మనం నిర్ణయించుకొని ముందుకెళ్లడానికి ఉపయోగపడుతుందని ఇంకొంత మందికి ఉండొచ్చు. ప్రజలు అన్ని గుర్తించారు కాబట్టే పది సంవత్సరాల తరువాత ఈ బీఆర్ఎస్ పార్టీని అధికార పక్షం నుంచి ప్రతిపక్షానికి పంపించి మా కాంగ్రెస్ పార్టీకి అధికారాన్నిచ్చారు. అధికారం ఇచ్చిన పదవ రోజే ఎందుకు మేం ప్రజల ముందు ఈ వాస్తవాలను పెడుతున్నామంటే ప్రజలకు నిజాలు చెప్పి, మనకున్న పరిస్థితి వివరించి కష్టమైనా ఈ ప్రభుత్వం నిస్సహాయకులకు సహాయాన్ని అందిస్తుంది. అర్హులైన వారికి అవకాశాలనిస్తుంది. పేదలకు అండగా నిలబడుతుందని మా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడానికే ఈ ప్రయత్నం చేస్తున్నది. ఇందులో ఎవరూ వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఈ మొత్తం 42 పేజీల నివేదికలో ఎవరినైనా నిందించినట్లు గాని, ఎవరినైనా వ్యక్తిగతంగా దూషించినట్లు గాని ఉన్నాయా అని అడుగుతున్నాను. మాజీ మంత్రిగారు మాట్లాడుతూ పక్క రాష్ట్రాలలో పనిచేసిన అధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారని చెప్పారు. పది సంవత్సరాల నుంచి తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేసిన మన రాష్ట్ర అధికారులను ఈ రకంగా అవమానించడం కరెక్టా అని అడుగుతున్నాను. ప్రతి శాఖ యొక్క నివేదిక ఆ శాఖ యొక్క ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రాపర్ ఫార్మాట్‌లో ఫిలప్ చేసి సంతకాలు పెట్టి ఆర్థిక శాఖకు పంపిన తరువాత ఆర్థిక శాఖ కార్యదర్శిగారు.. మాజీ ఆర్థిక శాఖ మంత్రిగారితో పనిచేసిన వారే, వారేం మారలేదు, వారు సంతకం పెట్టి ఈ ప్రభుత్వానికి

ఇచ్చిన నివేదికనే ఈ నివేదిక. కాబట్టి వారికేమైనా అనుమానాలుండి వారి మాదిరిగానే మిగతా వారు కూడా వ్యవహరిస్తారని ఏమైనా అపోహలుంటే వాటిని తొలగించుకోండి.

5.20 సా. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు వేలాదిమంది మమ్మల్ని వచ్చి కలుస్తుంటారు. మేము వారిలాగా కక్షాపూరితంగా కలవడానికి వచ్చిన వారిని అగౌరవపరిచే విధంగా, వారిని తక్కువ చేసి చూపించే విధంగా మేము చేయం. ఒకవేళ అట్లనే అనుకుంటే ఒక మాట అడగదలచుకున్నాను. వారు వివరాలు బయటపెడతామని అంటున్నారు. నేను ఒక ఫోటో చూపించాలని అనుకుంటున్నాను. ఈ ఫోటో చూడండి (ఫోటో చూపిస్తూ..) పక్కన ఉన్నది కీర్తి శేషులు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, ఈ పక్కన ఉన్నది ఎవరో మీకు తెలుసు. వీరు ఆరోజు స్వయంగా వెళ్లి, ఆనాటి ముఖ్యమంత్రి గారిని స్వయంగా కలవడం జరిగింది. వారి మధ్య ఏమి చర్చ జరిగిందనే వివరాల్లోకి నేను వెళ్లదలచుకోలేదు. నేను ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్న తరువాత ఎన్నో రకాల సంస్థలు, వ్యవస్థలు, వ్యక్తులు మమ్మల్ని వచ్చి కలుస్తుంటారు. మర్యాదపూర్వకంగా వారు కలుస్తుంటారు. మేము కూడా ప్రధానమంత్రి గారిని కలవాలని, ఈ దేశ ప్రధానమంత్రిని కలవడం ముఖ్యమంత్రిగా, నా సహచర మంత్రివర్యుల బాధ్యతా, అని చెప్పి, ఈ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రివర్యులైన శ్రీ కిషన్ రెడ్డి గారికి స్వయంగా ఫోన్ చేయడం జరిగింది. సిద్ధాంతపరంగా భారతీయ జనతా పార్టీతో మేము విభేదిస్తాం. కానీ, నా రాష్ట్రానికి కావాల్సిన నిధులను తెచ్చుకోవాలన్నప్పుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా కర్తవ్యం. రాష్ట్రం, కేంద్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని నేనే ఒక అడుగు ముందుకు వేసి కేంద్ర మంత్రివర్యులైన కిషన్‌రెడ్డి గారికి నేనే స్వయంగా ఫోన్ చేయడం జరిగింది. మీరు ఒకసారి ప్రధానమంత్రి గారితో మాట్లాడండి, మనం వెళ్లి కలుద్దాం, మన రాష్ట్రానికి సంబంధించిన నిధులేమైన తెచ్చుకోవాలంటే మాట్లాడుకుందామని వారికి ఫోన్ చేయడం జరిగింది. ఎందుకంటే, మేము భేషజాలకు వెళ్లదలచుకోలేదు. స్వార్థపరమైన రాజకీయ ప్రయోజనాలను ఈ ప్రభుత్వం ఆశించడం లేదు. తాత్కాలికమైన లాభాల కోసం ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడదలచుకోలేదు.

అందుకే ఈరోజు ఈ సభలో విద్యుత్ శాఖపై, సాగునీటి శాఖపై శ్వేత పత్రాలు విడుదల చేయదలచుకున్నాం. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరైనా కొత్తగా బాధ్యతలు చేపట్టినప్పుడు మనకున్న పరిస్థితులను ప్రజలకు వివరించడం ద్వారా, వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొనడం ద్వారా, ప్రతిపక్షం నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం ద్వారా బలమైన రాష్ట్రంగా నిర్మించాలనేదే మా ఉద్దేశ్యం.

కాబట్టి, ఇప్పటికైనా గతంలో చేసిన తప్పులనే, మళ్లీ వితండ వాదంతో మీమీద దాడులు చేస్తామనే విధానాన్ని ప్రతిపక్షపార్టీ వదులుకోవాలి. వారికి ఏదైనా బాధ ఉండవచ్చు. ఇక్కడినుండి అక్కడికి వెళ్లినప్పుడు సహజంగానే బాధ ఉంటుంది, దుఃఖం కూడా ఉంటుంది. కొంతమందికి జీవితంలో నెరవేరని కోరికలు ఉంటాయి. తండ్రిని కూడా అడ్డు తొలగించుకొని కుర్చీలో కూర్చోవాలని అనేటోళ్లు కూడా ఉంటారు. ఔరంగజేబు స్టోరీలు ఇవన్నీ మనం చూసాం కదా చరిత్రలో. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, వాళ్ల కుటుంబంలో ఉండే తగాదాలను తీసుకువచ్చి సభలో ప్రస్తావించడం ద్వారా సభ యొక్క ఔన్నత్యాన్ని, గౌరవాన్ని తగ్గించే విధంగా వ్యవహరించవద్దు. ఈ ప్రభుత్వం జిమ్మేదారితో ఇక్కడ ఉన్నది. ఈ ప్రభుత్వం జిమ్మేదారితో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుంది. ఈ ప్రభుత్వం సహేతుకమైన సలహాలని, సూచనలని ప్రతిపక్షాలు ఇచ్చినప్పుడు తప్పకుండా స్వీకరిస్తుంది.

మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసి గారు చాలా విషయాలను లేవనెత్తారు. వాటన్నింటినీ మా అధికారులు నోట్ చేసుకున్నారు. తప్పకుండా ఆ అంశాలన్నింటినీ మేము పరిగణనలోకి తీసుకుంటాం, పరిష్కరిస్తాం. మేము బాజాప్తా రాష్ట్ర సచివాలయాన్ని తెరిచి ఉంచాం. ఈ రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది సచివాలయం నుండి ప్రజలకు సుపరిపాలన అందించడానికి. అందుకే ప్రజలు వచ్చి మంత్రులను కలిసేందుకు, ప్రజా సంఘాలు వారి నివేదికలు

ఇచ్చేందుకు, వారి పెండింగ్ సమస్యల్ని చర్చించడానికి మంత్రులను అక్కడ కూర్చోబెట్టాం. ప్రగతి భవన్‌ను ఈరోజు ప్రజా భవన్‌గా మార్చాం. సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం.

మేము బాధ్యత తీసకున్న వెంబడే హైదరాబాద్ మీద రెవ్యూ చేయాలని అనుకున్నప్పుడు ....

ہم لوگ ذمہ داری سے کام کریں گے۔ یہاں حلقہ حیدرآباد سے اسمبلی میں ایم آئی ایم کے سات ممبرس ہیں، ہم لوگوں نے سکریٹریٹ میں انہیں بلایا۔ Our political differences may be there, لیکن جب ہمیں ترقی کرنا ہے، آگے شہر حیدرآباد کو ہندوستان میں سب سے اچھا شہر بنانے کے لئے ہمارے دوستوں سے ہم نے گزارش کی کہ وہ ہمارے ساتھ آجائیں۔ حیدرآباد کی ترقی کے لئے جو کچھ کرنا ہے، ہم آپ کو ساتھ لے کر اس کی ذمہ داری اٹھائیں گے۔ ہم حکومت چلانے کے لئے آج ذمہ داری سے ہمارے ایم آئی ایم والوں سے کہنا چاہتے ہیں کہ الیکشن میں آپ کی مرضی آپ کی ہے، ہماری مرضی ہماری ہے، ہم دونوں اپنے اپنے طریقہ سے الیکشن لڑیں گے، مگر جو شہر حیدرآباد ہے وہ ہمارے ملک کا نشان ہے۔ اس شہر کا نام پوری دنیا میں روشن کرنے کے لئے ہم لوگ کوشش کریں گے اور اس میں آپ کی مدد ضرور لیں گے۔ اس میں کوئی شک نہیں ہے۔ آپ نے ڈرگس کے بارے میں دو قدم آگے بڑھ کر ہماری مدد کی۔ ہم اس کے لئے آپ کا شکریہ ادا کرتے ہیں کیونکہ ہمیں ڈرگس کو eradicate کرنا ہے، یہ ہماری ذمہ داری ہے۔ وہ ہمارے بچے ہیں اور وہ ہمارے خاندان ہیں۔ اگر پنجاب کو دیکھنے کے بعد بھی ہم نہ سدھریں تو دنیا میں کوئی بھی ہمیں معاف نہیں کرے گا۔ اسی لئے میں یہاں سے مکمل یقین اور ذمہ داری سے یہ وعدہ کر رہا ہوں۔ اس حکومت کو اچھے طریقہ سے چلانے کے لئے، تلنگانہ کی ساری عوام کی بھلائی کے لئے، ان کے welfare اور development کے لئے خاص کر اقلیتیں، چاہے وہ کرسچن ہوں، مسلم ہوں، سکھ ہوں اور دیگر اقلیتیں ہوں، اقلیت اور اکثریت میں کوئی فرق نہیں ہے، اقلیتوں کے جو fundamental rights ہیں ہم ان کو بچائیں گے۔ اس secular fabric کو بچانے کے لئے اس ملک میں گاندھی جی نے قربانی دی، اس ملک کے لئے شہید ہوئیں اندرا گاندھی، اس ملک کے لئے شہید ہوئے راجیو گاندھی، اس ملک میں سونیا گاندھی اور راہول گاندھی نے اپنے عہدوں کی قربانی دی، صدر جمہوریہ اور وزیر اعظم بننے کا موقع ملنے کے باوجود دیگر ذمہ دار لوگوں کو اس کرسی پر بٹھایا۔ اسی لئے میں یقین سے کہتا ہوں کہ ملکارجن کھرگے صاحب کی قیادت میں دلت، آدی واسی، گریجن، او بی سی اور اقلیتی خواتین کی بھلائی کے لئے کانگریس پارٹی آگے حکومت چلائے گی۔ آپ کو ہمیں کچھ بھی مشورہ دینا ہو تو ہم چوبیس گھنٹے اس کے لئے تیار ہیں۔ شکریہ اسپیکر صاحب!

ఖచ్చితంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే ఎమ్మెల్యేలతో తప్పకుండా ఒక సమావేశం ఏర్పాటు చేస్తాం. కొన్ని విషయాలల్లో అఖిలపక్షాన్ని పిలుస్తాం. దానికి సంబంధించి అఖిలపక్ష సమావేశంలో వారందరి సలహాలను, సూచనలను తీసుకుంటాం. కొన్నిసార్లు ఈ సభలోకి రాలేక ప్రజల్లో ఉండి పోరాటం చేసే పార్టీలు ఉన్నాయి. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల వల్ల సభలోకి వారు రాలేకపోయి ఉండవచ్చు. ఉదాహరణగా చూసుకుంటే సిపిఎం. ఎర్రజెండా అంటేనే ప్రజల కోసం, ప్రజల తరఫున కొట్లాడుతారనే పేరుంది. సిపిఐ తరఫున ఒక ఎమ్మెల్యే గారు ఎలాగూ ఉన్నారు. సిపిఎం లాంటివి, న్యూ డెమోక్రసీ లాంటివి, ప్రజల తరఫున కొట్లాడే సంఘాలు, పార్టీలు ఉన్నాయి. వారందరినీ ఈ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలకు పిలిచి, మేము ఏమి చేయదలచుకున్నా మొదటగా మా ఆలోచనా విధానాన్ని డాక్యుమెంట్ రూపంలో ఈ సభలో పెడతాము. సభలో సభ్యులిచ్చే సలహాలు, సూచనలు తీసుకున్న తరువాతనే చట్టాలుగా, శాసనాలుగా మారుస్తాం. మేము చర్చకే పెట్టకుండా మా ఇంట్లో కూర్చోని మా ఇష్టా రాజ్యంగా ఏకవ్యక్తి నిర్ణయాలతోని ముందుకు వెళ్లదలచుకోలేదు. 119 మంది శాసనసభ్యులు కలిసినప్పుడే, 17 మంది పార్లమెంట్ సభ్యులు కలిసినప్పుడే, 40 మంది శాసన పరిషత్తు సభ్యులు కలిసినప్పుడే, 7 మంది మన రాజ్యసభ సభ్యులు మనతోని వచ్చినప్పుడే ఈ చట్టాలకు, శాసనాలకు కొంత గౌరవం ఉంటుంది. ఆ అంశంలో అందరినీ పరిగణనలోకి తీసుకొని తప్పకుండా ముందుకు వెళ్తామని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):- ధన్యవాదాలు అధ్యక్షా, 1956 నుండి 2014 వరకు దాదాపు 58 సంవత్సరాలు మొత్తం ఉమ్మడి రాష్ట్రంలో అప్పు

రూ.72,658కోట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుండి ఈ పదేళ్ల కాలంలో గౌరవ శాసనసభ్యులు అక్బర్ గారు చెప్పినట్లుగా ఒక ఫిగర్ ఉంది. 13వ పేజీలో రూ.6,12,343కోట్లు ఉంది. చివరి పేజీలో రూ.6,71,757కోట్లుగా ఉంది. ఏది ఏమైనా ఆ అప్పు రూ.72,658కోట్ల నుండి ఈ పదేళ్ల కాలంలో దాదాపు ఆరు లక్షల కోట్లకు పెరిగింది.

5.30 సా. ఈ శ్వేతపత్రం రిలీజ్ పై అక్బరుద్దీన్ గారు ఇంకా కొంత మంది వారి వారి అభిప్రాయాలను చెప్పారు. నా అభిప్రాయం ఏంటంటే, ముందుగా చాలా ఎనామలీస్ జరిగాయి. లెక్కలకు సంబంధించి అది ఆర్‌బిఐనా, సిఏజినా లేకపోతే ఇతర ఏజెన్సీ .. దేన్నించి తీసుకున్నా సరే కొన్ని లెక్కలు తేడా ఉన్నాయి. భవిష్యత్తులో ఇటువంటి ఇంపార్టెంటు వైట్ పేపర్‌ని ఈ ఆగస్టు సభ ముందు పెట్టేప్పుడు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. మనం ఎంత దాన్ని సెల్ఫ్ సపోర్టివ్‌గా చెప్పుకున్నప్పటికీ కూడా ఇటువంటి తప్పులు చేయడం వల్ల శ్వేత పత్రం యొక్క ప్రాముఖ్యతను కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందువల్ల దయచేసి భవిష్యత్తులో ఆ జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను.

రెండవ అభిప్రాయం ఏంటంటే .. ఈ శ్వేతపత్రం ప్రవేశ పెట్టడం వల్ల మన రాష్ట్ర గౌరవం దెబ్బతింటుందని, రాష్ట్రంలో ఉన్నటువంటి లోపాలు లేకపోతే ఆర్థిక బలహీనతలు బయటకి వస్తాయని, తద్వార దేశంలో ఇతర రాష్ట్రాల ముందు పలుచన అవుతామని లేకపోతే రిజర్వు బ్యాంకు దగ్గర నుంచో ఇతర మార్గాల ద్వారా వచ్చే రుణాలు తగ్గిపోతాయని లేదా పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టరేమో అని ఇతరత్రా అభిప్రాయాలు, అపోహలు వ్యక్తం చేశారు. శ్వేతపత్రం అనేది ఈ ప్రభుత్వమే కాదు.. మన రాష్ట్రంలో ఏమి జరుగుతోందనేది స్పష్టంగా తెలవడం మంచిది. గత ప్రభుత్వం తప్పులేదు అనుకోండి వాళ్ళు కూడా సపోర్టివ్‌గా మాది తప్పులేదని రుజువు చేసుకోవచ్చు. ఒకవేళ తప్పు ఉన్నా సరే భవిష్యత్తులో నిర్వహణలో లోపాలు లేకుండా చేసుకోవచ్చు. అది శ్వేతపత్రం ప్రవేశపెట్టడంలో పొరపాటు అనే అభిప్రాయాన్ని నేనైతే అంగీకరించను. ఆ విధంగా చూస్తే మరలా రేపు బడ్జెట్ పెడతాం, బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు ఈ లెక్కలన్నీ చూపించాల్సిందే కదా? మొత్తం చేసిన అప్పులెంతో చూపించాలి కదా! అప్పులతోపాటూ మనం గ్యారెంటీ ఉన్న అప్పులు చూపించాలి కదా, అప్పుడు దాయలేం కదా, ఇప్పుడు ఉన్న ఈ కంప్యూటర్ యుగంలో ఎవరికీ తెలియకుండా దాస్తాం అనే ఆలోచనలు ఉండాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం.

శ్వేతపత్రానికి సంబంధించి లెక్కలు, డొక్కలు చాలా విన్నాం. దానిలో అసలు అంశం డైవర్టు అయిందని నా అభిప్రాయం. అది తప్పు ఇది కరెక్టు, ఆ పేజీలో ఇది ఉంది, ఆ పేజీలో అది ఉంది ఇవన్నీ జరిగాయి. దీని వల్ల it has lost its importance and it has lost its human touch. అసలు అప్పులు చేయడం తప్పు కాదు. ఎంత పరిమాణంలో చేశారు, కేంద్రంలో దాదాపు వంద లక్షల కోట్లలో అప్పు చేయడం జరిగింది, అంతకు ముందు 50 లక్షల కోట్లో ఎంతో అప్పు ఉండేది. వాళ్ళు చేయలేదా? మేమే చేశామా అంటే నేను దాని గురించి అడగడం లేదు. చేసిన అప్పు దేనికి ఖర్చు పెట్టారు, చేసిన అప్పులు ఏ ప్రయోజనాలను సాధించడానికి ఉపయోగించారు?

మన రాష్ట్రాలలో ఉన్నటువంటి పరిపాలనా వ్యవస్థ ఎలా అయిందంటే.. ఒక మూసపోసిన పద్ధతుల్లో ఇప్పుడు బిఆర్ఎస్ చేసిందని కాదు, రేపు కాంగ్రెస్ కూడా చేస్తది. కాకపోతే మేము ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నామని చెప్పుకోవచ్చేమో. కానీ నా అభిప్రాయమేంటంటే this system itself is wrong. So always any budget, any expenditure must be human centric. Human touch must be involved in any expenditure. ఈరోజు లెక్కలు చూస్తే, చాలా ఖర్చు పెట్టాం చాలా ప్రాజెక్టులు కట్టాం, దేశం లెక్కల్లో అవి వేరే ఉన్నాయి. కానీ ఈ రాష్ట్రంలో మన హ్యూమన్ ఇండెక్స్‌లో ఆకలి సూచికలో ఎక్కడున్నాం? దేశంలో చూస్తే 101వ స్థానంలో ఉన్నాం, part of our country, we too may be stood at that level. తిండిలేనివాళ్ళు, పౌష్టికాహారం లేనివాళ్ళు ఎంత మంది ఉన్నారు, చాలీచాలని జీతాలతో

బ్రతుకుతున్నవాళ్ళు, ఉద్యోగాలు లేనివాళ్ళు ఎంతమంది ఉన్నారు, ఇవన్నీ చూడాలి కదా సార్. ఇవేమీ లేకుండా ఆ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టాం లేకపోతే చార్మినార్ నిర్మించాం, తాజ్‌మహల్ కట్టాం, ఇంకేదో కట్టాం., తాజ్‌మహల్ నిర్మిస్తే దాని నిర్మాణం కోసం రాళ్ళెత్తిన కూలీలెవరని శ్రీశ్రీ అడిగాడు. మనం ఏమి చేసినా అది జనాలకు అందుతుందా లేదా, జనాల బ్రతుకుల్లో బాగు జరిగిందా లేదా చూడాలి. ఆకలి బాధలతో అర్థాకలితో కూలినాలి చేస్తున్నటువంటి వాళ్ళు, వాళ్ళు సంపద సృష్టిస్తుంటే ఆ సంపదను అప్పుల పేరుతో వాడుకుంటున్నాం. ఆ అప్పులు తిరిగి క్రిందకు వెళుతున్నాయా? ఏ ప్రభుత్వమైనా సరే ఆ ప్రభుత్వం ఈ ప్రభుత్వమనికాదు. చూసే ఆలోచనా విధానం మారాలనేది నా అభిప్రాయం. ఆ విధంగా ఆలోచన చేయకపోతే ఎన్నేళ్ళు ఇటువంటి అప్పులు చేస్తున్నా సరే పైకి అభివృద్ధి కనిపిస్తూ ఉంటుంది కానీ క్రిందకు వెళితే మళ్ళీ ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంటుంది.

ఆకలి సూచీ చూడండి, మానవ జీవన విధానం చూడండి, జీవన పరిణామాలు చూడండి, ఎక్కడ చూసినా మన పరిస్థితులు ఇలాగే ఉంటున్నాయి. ఈరోజు రాష్ట్రంలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి అపుడు కేసీఆర్‌గారు ఓమాట చెప్పారు. మేనిఫెస్టోలో పెట్టారో లేదో నేను దాని జోలికి వెళ్ళలేదు. He repeatedly said that when we achieve our Telangana, there won't be any outsourcing system and there won't be any contract workers system అని చెప్పారు. ఈ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతి వల్ల శ్రమను దోపిడీ చేస్తున్నారు. It is situated not only in Telangana. It is present elsewhere in India. The system itself became wrong. ఇలా ఎంత కాలం. శ్రమ వాళ్ళది, సంపద ఇంకొకళ్ళది. కష్టం ఒకరిది, ఫలితం ఇంకొకరిది. ఒకరికి ఇచ్చే జీతంతో ముగ్గురికి, నలుగురికి జీతాలు ఇస్తున్నారు. దాన్ని ఎలా మార్చాలి? అది ఆలోచన చేయమని నేనుకోరుతున్నాను. ఆ క్రమంలోనే చాలా లక్షల మంది ఆ విధంగా ఉన్నారు.

అలాగే పిల్లలు పౌష్టికాహార లోపంతో ఇప్పటికీ అనేక మంది మరణిస్తున్నారు. అనేకమంది అర్థాకలితో ఉండటమే కాదు .. నేను నిన్న మా కొత్తగూడెంలో చూశాను. బస్టాండు సెంటరులో చలిలో పేవ్‌మెంట్ల మీద దాదాపు 15-20 మంది దుప్పట్లు కూడా సరిగా లేకుండా పడుకున్న వాళ్ళను చూశాను. ఇలా తిండి లేక గూడు లేక, వర్షంలో తడుస్తూ, చలిలో వణుకుతూ ఎంతమంది ఉన్నారు ఒకసారి లెక్కతీయాలి. అదేవిధంగా గ్రామాలలోకి వెళితే సొంత ఇళ్ళు లేని వాళ్ళు ఎంతమంది ఉన్నారో లెక్క తీయాలి. గ్రామాలలోకి వెళితే చేసిన పనికి తగిన జీతం లేక కూలీ లేక, చేయడానికి పని దొరకక ఎంతమంది ఉన్నారో చూడాలి. ప్రాజెక్టులు కట్టాం. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, మా సీతారామ ప్రాజెక్టు కావచ్చు. కానీ ఇన్ని ప్రాజెక్టులు కడితే డబ్బులన్నీ ఒక చోటకే ఫోకస్ అవుతుంటే మిగిలిన వారికి ఎప్పుడు వస్తది? మొత్తంగా చూస్తే డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో పెరగొచ్చు, పర్ క్యాపిటా ఇన్‌కం పెరగొచ్చు, ఎస్.జి.డి.పిలో రేటింగ్ పెరగొచ్చు. కానీ అల్టిమేట్‌గా గ్రాఫ్ క్రిందకి ఎక్కడ పోతుంది. Trickle down theory... A famous Economist proposed that Trickle-Down Theory and it has been a total failure. That means...

5.40 సా. అధ్యక్షా, పరిశ్రమలు పెట్టినా, దాని ఫలితం క్రింది స్థాయి ప్రజలకు బొట్టుబొట్టుగా మాత్రమే అందుతోంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నది. ఇంకా ఇన్ని అప్పులు అవుతున్నాయి. ఇన్ని లక్షల కోట్లు అప్పులవుతున్నాయి. ఈ లక్షల కోట్లు ఎటుపోతున్నాయనేది నా పాయింట్. ఈ డబ్బంతా ఎటు పోతున్నది? అంటే ఒకరు కష్టపడితే, ఇంకొకరు సుఖంగా ఉంటాడా? ఇవ్వాళ చాలా లెక్కలు చెప్పారు. వాటి గురించి నేను తరువాత మాట్లాడతాను. అప్పులంటే ప్రభుత్వ అప్పు మాత్రమే కాదు. అసలు అప్పు లేని వ్యవస్థ ఏముంది మన తెలంగాణలో? సింగరేణి తీసుకోండి. సింగరేణి ఒకనాడు చాలా గొప్ప సంపన్నమైనటువంటి సంస్థ. అది ప్రభుత్వానికి సంబంధం లేదని అనొచ్చు. కార్పొరేషన్ కాబట్టి వాళ్ల అప్పులు వారివి అనొచ్చు. కాని సింగరేణిలో ఆదాయం అంతా

ప్రభుత్వానికే వస్తున్నది. సింగరేణిలో సంపాదించిన డబ్బులన్నీ ఈ పదేళ్ల కాలంలో అది CSR Policy గా, లేదా DMFT పేరుతోనో ప్రభుత్వమే తీసుకుంటోంది. కనకదుర్గమ్మ ముక్కుపుడకకి కూడా మా సింగరేణి డబ్బులే పోయినాయి. అలా అనేక చోట్ల. చేప పిల్లలు వేయాలన్నా, చెరువుల కట్టాలన్నా, లేక ఇంకొకటి, ఇంకొకటి CSR పేరుతో సింగరేణి మొత్తం ఇవ్వాళ దివాళ తీసింది.

అది మామూలు దివాళా కూడా కాదు. జీతాలకు కూడా సింగరేణి వాళ్లు బ్యాంకుల్లో అప్పులు తీసుకునే దుస్థితి ఎప్పుడూ లేదు. మొన్న మంత్రిగారు అక్కడ రెవ్యూ పెట్టారు. ఆరోజుల్లో సింగరేణిలో మొత్తం లక్షా ఇరవై వేల మంది వరకు కార్మికులు ఉండేవారు. తెలంగాణ వచ్చేనాటికి వారి సంఖ్య అరవై వేల వరకు దిగింది. పెద్దలు కేసీఆర్‌గారు ఆనాడు చెప్పారు– లక్షమంది కార్మికులతో సింగరేణి కళకళలాడుతోంది, కొత్త మైన్స్ తీసుకువస్తామన్నారు. కొత్త మైన్స్ మీద ఎంత ఖర్చు పెట్టారు? ఒక్క మైన్ కూడా ఎందుకు రాలేదు? అరవై వేల మంది కార్మికులు ఉంటే, ఇవ్వాళ 39 వేల మందికి ఎందుకు తగ్గిపోయారు? నేను అనేది ఒక్క కేసీఆర్‌గారు, లేక పాత ప్రభుత్వం అని కాదు. మొత్తం వ్యవస్థలో, మన ప్రయారిటీస్‌లో తేడా రావడం వల్ల అది ఉపయోగకరంగా ఉండడం లేదు అన్నది నా పాయింట్. ఇవ్వాళ పర్మనెంట్ కార్మికులు ఎంతమంది ఉన్నారు, టెంపరరీ వాళ్లు ఎంతమంది ఉన్నారు? జీతాల కొరకు బ్యాంకుల నుండి అప్పులు తెస్తున్నారు. పేపర్ మీద మాత్రం డిపాజిట్స్ ఉన్నాయి, ఆస్తులు ఇన్ని ఉన్నాయి అని లెక్కలు మాత్రం ఉన్నాయి. మరి జీతాల కొరకు ఎందుకు అప్పులు తీసుకుంటున్నారు? ఈ విధంగా సింగరేణి ఔట్, ఆర్‌టిసి ఔట్, పవర్ సెక్టార్ ఔట్. ఇట్లా ఇందాక ఉత్తమ్‌గారు చెప్పారు సివిల్ సప్లైస్ గురించి. అదీ ఔట్. అన్ని కార్పొరేషన్లకి అప్పులే. అది గవర్నమెంటుకి సంబంధం ఉందా, లేదా అన్నది నా పాయింట్ కాదు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను మాట్లాడితే మీకూ మంచిదే. మాలాంటి వాళ్లని మాట్లాడనిస్తే అందరికీ మంచిదే. మీరు విడిగా మాట్లాడుకోండి. నేను మాట్లాడేటప్పుడు ప్రతిసారీ అడ్డుపడకండి.

మిస్టర్ స్పీకర్ :- సాంబశివరావు గారూ, దయచేసి త్వరగా ముగించండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు వాళ్లకి అభ్యంతరం దేనికి? నేను ఏమన్నాను? I am in the interest of the State. ఈరోజు మనం చూస్తే సింగరేణి, జెన్‌కో, హోం గార్డులు అతి తక్కువ జీతాలు పొందుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- త్వరగా ముగించండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, నేను ముందే నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. నేను ఒక్కడినే ఉన్నాను. మా వాళ్లందరి తరఫున మాట్లాడాలి. పేదవాళ్లు, కార్మిక వర్గం తరఫున ఎక్కువ మాట్లాడేది నేను ఒక్కడినే సార్. అందుకని నాకు కాస్త టైం ఇవ్వండి, దయచేసి. నేను స్పెసిఫిక్‌గా మాట్లాడుతున్నా. అలాగే నేడు పేద జర్నలిస్టులు చాలా మంది ఉన్నారు. వాళ్లకి సంబంధించి ఒక పాలసీ లేదు. ఇక్కడ మన అసెంబ్లీలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేసే వాళ్లు కొన్ని వందలమంది ఉన్నారు. వాళ్లని పట్టించుకునే వాళ్లు లేరు. వ్యవసాయ కార్మికులు వేలాది మంది ఉన్నారు. హమాలీలు, ఆటో, క్యాబ్, భవన నిర్మాణం, పాఠశాలల్లో తాత్కాలిక ఉపాధ్యాయులు, అలాగే ఆర్‌టిసి, హోంగార్డులు, వీళ్లందరినీ లెక్క తీసి, ఒక శ్వేత పత్రం తయారుచేయాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హమాలీలుగాని, అసంఘటిత రంగంగాని, వాళ్ల బతుకులు ఎలా? వారిని బాగుచేయగలిగితే తెలంగాణ బాగవుతుందనేది నా అభిప్రాయం. ఈ అప్పుల్లో కొంత వాళ్లకి కంట్రిబ్యూట్ చేస్తే వాళ్ల బతుకులు బాగవుతాయని నా భావన. అలా జరగాలని నేను కోరుకుంటున్నాను. అలాగే ఆశావర్కర్లు, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడి, మున్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకి నెలకి వెయ్యి రూపాయల జీతమా? మిగిలిన వారికి కూడా ఆరు వేల నుండి తొమ్మిదివేల రూపాయల నెల జీతమా? కొంతమందికి 13 వేల రూపాయల నెల జీతమా? మరి కొంతమందికి రూ.7,800 నెల జీతమా? వాళ్లందరూ

కష్టపడుతున్నప్పుడు అందుకు తగ్గ ప్రతిఫలం వారికి చెల్లించాలి కదా? చదువుని బట్టి, టెక్నికాలిటీస్‌ని బట్టి జీతాల్లో కొద్దిగా వేరియేషన్ ఉండొచ్చు. కాని కార్మికులకి అంతంత తక్కువ వేతనాలు ఇవ్వడం వలన, ఈ డబ్బులన్నీ కొద్దిమంది చేతుల్లోనే ఫోకస్ అవుతున్నాయనేది మా పాయింట్. శ్రమంతా ఒకరు చేసి, డబ్బుని సృష్టిస్తుంటే, డబ్బులు ఇంకొక చోట ఫోకస్ అవుతున్నాయి. ఇది ఎక్కడో ఆగిపోవాలన్నది నా అభిప్రాయం. దీన్ని నిరోధించడం ఎలా? అసలు ఈ ఆస్తులు కొద్దిమంది చేతుల్లో ఎంతెంత పెరిగినాయి? పేదవాడు పేదవాడిగానే ఉండగా, ఒక్కొక్కళ్లు తెల్లవారేసరికి, overnight, లక్షల కోట్లు లేకపోతే వేల కోట్లు, వందల కోట్లు ఎలా సంపాదిస్తున్నారు? అందులో ప్రధానంగా రాజకీయ రంగంలో ఉన్నటువంటి వాళ్లు ఇటువంటి అపవాదుల్ని ఎదుర్కోవడం మనం చూస్తున్నాం.

రాజకీయ నాయకులు వందల కోట్లు సంపాదిస్తున్నారు. ఇంకా కొద్దిగా అటు,ఇటుగా పెద్దపెద్ద ఆఫీసర్స్ సంపాదిస్తునారు. కార్పొరేట్ సంస్థలు కట్టేదేమో ట్యాక్స్ తక్కువ, లాభాలేమో వేలవేల కోట్లు. ఈ విధంగా అసమానతలు, అంతరాలు పెరుగుతా ఉంటే దీనిని ఎక్కడ కంట్రోల్ చేయాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలోనే నేను మీకు Oxford నివేదిక గురించి చెబుతాను. ఇండియాలో ఒక శాతం ప్రజల చేతుల్లో దాదాపు 50 శాతం సంపద ఉంది. మిగిలిన పదిశాతం ప్రజల చేతుల్లో 80 శాతం సంపద ఉంది. అంటే సంపద మొత్తం కేవలం కొద్దిమంది చేతుల్లోనే పేరుకుపోయి, అసమానతలు పెరిగిపోతున్నాయి అధ్యక్షా. మిగిలిన చోట నాకు తెలవదు గాని, మన తెలంగాణలో ఎక్కడో ఒక చోట ఆపాలి. Let us start from our Telangana. Let us start thinking about how to eradicate such inequalities and how to bring some qualitative change to all those people. . ఆ విధంగా తీసుకురావడానికి మనం ఎలా ప్రయత్నం చేయాలో ఆలోచన చేయమని ఈ ఆగస్ట్ సభలో నేను కోరుతున్నాను అధ్యక్షా.

అదే విధంగా నేను ఇంకొక మాట చెబుతాను అధ్యక్షా. ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త Thomas Pickett. ఆయన ఒక పుస్తకం రాశారు. That is "From a British Raj to Billionaire Raj". బ్రిటిష్‌రాజ్ కాలం నుండి ఇప్పటివరకు ఎలా పరిణామం జరుగుతా ఉంది, ఆస్తులు ఎలా పేరుకుపోతున్నాయి. 1930 ప్రాంతంలో ఒక్క శాతం ప్రజల చేతుల్లో కేవలం 21 శాతం సంపద ఉంటే, నేటికి, ఇంతకుముందు నేను చెప్పినట్లుగా 1 శాతం ప్రజల చేతుల్లో 50 శాతం సంపద వచ్చేసింది. అంటే అప్పటికి, ఇప్పటికీ, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, స్వతంత్రం రాకముందు కొద్దిగా సమానత్వం ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అధికార పెద్దలో, లేక ప్రతిపక్షాల పెద్దలో, టోటల్‌గా రాజకీయ వ్యవస్థలో కరప్షన్ హై లెవల్‌కి, హై పీక్‌కి వెళ్లిపోయింది. దానితో కొలాబొరేట్ అయిన కార్పొరేట్ సంస్థలు, కొలాబొరేట్ అయినటువంటి industrial personalities, industrial houses వాళ్ల దగ్గర కూడా సంపద పెరిగిపోతా ఉంది. దీన్ని కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆఖరిగా ఒక పాయింట్ చెప్పి నేను సెలవు తీసుకుంటాను అధ్యక్షా. జిఎస్టీలో మనం టోటల్‌గా రూ.18 లక్షల కోట్లు కడుతున్నాము. అందులో 3 శాతం మాత్రమే సంపన్న వర్గం ఈ జిఎస్టీ కడుతున్నది. మిగిలిందంతా కట్టేది ఎవరు?

5.50 సా. ఇందాక మనం అనుకున్నట్లుగా పేదవాడు, రిక్షా తొక్కేవాడు, ఆటో నడిపేవాడు, మూటలు మోసేవాడు ఇటువంటివాళ్లు కట్టే డబ్బులే అక్కడ జిఎస్‌టిగా పోగవుతున్నాయి. ఆ జిఎస్‌టి నుంచి మరలా మనం వచ్చే సరికి ఎప్పుడైనా పొరపాటుగా సబ్సిడీ ఇస్తే కొంత మేధావులు సబ్సిడీలు ఇచ్చి సమాజాన్ని, పేదవారిని సోమరిపోతుల్లా తయారు చేస్తున్నారంటారు. కార్పోరేట్ సంస్థలకు మాత్రం అన్ని రాయితీలు ఇస్తున్నారు. ఆ విధంగా లక్షల కోట్ల రూపాయలు వాళ్లకు బెనిఫిట్స్ ఇస్తున్నారు. అందుకే at least, let us start from our Telangana. నా

అభిప్రాయం ఏమంటే దీనికి ఎక్కడో చోట చెక్ పెట్టాలి. కనీసం బాగా corrupted buggers ఎక్కడెక్కడ ఉన్నారో దానిపైన వేటాడండని, ఒక భారతీయుడిలాగా వేటాడితే మంచిది. ఎవరెవరు ఎక్కడెక్కడ బాగా ఓవర్‌నైట్ ఎలా తయారయిపోయారో వాళ్లపైన మనం నిఘా సంస్థలు కానీ లేకపోతే Anti Corruption Bureau కానీ ఇవన్నీ కూడా ఆ విధంగా ఆ నిధులు కేంద్రీకరణ అవ్వకుండా పోగుపడకుండా ఆస్తులు ఆ విధంగా పెరగకుండా ఉంటే మీరు ఎన్ని లక్షల కోట్లు రూపాయలు అప్పు చేసినా ప్రజల కోసం చేస్తే తప్పేమి కాదు. అప్పు చేయాలి, మనిషివాటికి పని కల్పించాలి. అందుకే చాలామంది ఎకానమిస్ట్‌లు చెబుతారు. The direct pumping of the money into the hands of the poor people.. డైరెక్ట్‌గా ప్రతి మనిషి చేతుల్లో డబ్బులు పెడితే, వాడు తిరిగి మళ్లీ దానిని ఖర్చు చేస్తారు, మళ్లీ పని చేస్తారు వారికి ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం సమాజానికి వస్తుంది. అందువల్ల ఆ విధంగా మంచి ఆలోచన చేయాలి. తెలంగాణలో అసంఘటిత రంగం, ఈ పేదవర్గాలు వీళ్లందరికి సంబంధించి వాళ్ల బ్రతుకులు ఎలా బాగు చేయాలో ఒక ఆలోచన చేసే విధంగా ఒక శ్వేతపత్రం విడుదల చేస్తే బాగుంటుందనే నా అభిప్రాయంతో నేను సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ రేపూరి ప్రకాష్‌రెడ్డిగారూ,

శ్రీ టి.హరీష్‌రావు :- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు ఇందాక రెండు విషయాలు నా పేరు ఉచ్చరించి మాట్లాడారు. Just I would like to clarify. మేము కామెంట్ చేయదల్చుకోలేదు. ఆరోపణలు చేయను. Just I would like to rectify the records. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం కేవలం ఒక్క కిలో బియ్యం మాత్రమే ఇచ్చిందనే ఒక సత్యదూరమైన విషయాన్ని చెప్పారు. రాష్ట్రంలో ఉండే ఎనభై తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల కార్డులల్లో కేంద్రప్రభుత్వం యాభై ఆరు లక్షల కార్డులకు మాత్రమే ఇస్తుంది. మిగతా ముప్పైనాలుగు లక్షల కార్డులకు మొత్తం ఆరు కిలోలు కూడా రాష్ట్రప్రభుత్వ ఖజానా నుంచి మనమే అచ్చంగా ఆ ఆరు కేజీల బియ్యాన్ని ఇచ్చామన్న విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఉత్తమ్‌గారు ఏమి చేశారంటే మొత్తం కేంద్రప్రభుత్వమే ఇస్తున్నది, ఒక్క కిలో బియ్యం మాత్రమే రాష్ట్రప్రభుత్వం ఇచ్చిందని చెప్పే ప్రయత్నం చేశారు. ఇది పూర్తిగా సత్యదూరమైనది. యాభై నాలుగు లక్షల కార్డులకు ఒక్క కిలో బియ్యం ఇచ్చాము. మిగతా ముప్పై నాలుగు లక్షల కార్డులకు మొత్తం ఆరు కిలోల బియ్యం రాష్ట్ర ప్రభుత్వ నిధుల చేతనే ఇచ్చాము. ఇక కరోనా సమయంలో రెండు సంవత్సరాల పాటు ఉచితంగా పది కిలోల బియ్యం ఇచ్చిన విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఒకరు మొత్తం మనుషుల గురించి చెప్పమంటున్నారు. మొత్తం రెండు కోట్ల తొంభై లక్షల మంది మనుషులకు రాష్ట్రప్రభుత్వం బియ్యం ఇస్తే ఇందులో కోటీ ఎనభై అయిదు లక్షల మందికి కేంద్రప్రభుత్వం అయిదు కిలోలు ఇచ్చింది. మిగతా కిలో మనం ఇచ్చాము. ఆ అయిదు కిలోలు కూడా వారు మూడు రూపాయలకు ఇస్తే మనం రూపాయికే ఇచ్చాము. ఒక కోటీ అయిదు లక్షల మందికి మొత్తం రాష్ట్ర ప్రభుత్వ నిధులచేత ఆరుకిలోల బియ్యం రూపాయికి ఇచ్చామన్న విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

రెండవ విషయం.. ఇన్ని కోట్లు ఖర్చుపెడితే కాళేశ్వరంలో పారింది తక్కువ అని వారు అన్నారు. ఇరిగేషన్ అంశం వచ్చినప్పుడు నేను వివరంగా చెబుతాను. I would like to rectify the record. వారు మరొక్కమాట అన్నారు, నేను మంత్రిగారి దృష్టికి తెచ్చేదేమంటే కల్వకుర్తి ప్రాజెక్టు మీ హయాంలో నిర్మించారు. ఆయకట్టు ఏమి ఇవ్వలేదు. సుమారు 80శాతం నిధులు ఖర్చు పెట్టినా ఆయకట్టు రాలేదు. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులు పూర్తి చేసి మూడు లక్షల యాభై వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చాము. ఆ విధంగానే పాలమూరు ఎత్తిపోతల్లో నేడు ట్రంకు పూర్తయింది, పంపులు పూర్తయ్యాయి, రిజర్వాయర్లు పూర్తయ్యాయి, మీరు కెనాల్స్ తవ్వితే మీకు కూడా ఆయకట్టు వచ్చే అవకాశం ఉంటుంది. మీరు ఈ

రకంగా స్వీపింగ్ రిమార్క్స్ చేయవద్దు. మీరు చర్చ పెట్టిన నాడు మొత్తం సవివరంగా మేము చెబుతాము.

గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఒక విషయాన్ని ఇప్పుడు సభలో మాట్లాడారు. I would like to set right the record. నేనేమి ఆరోపణలు చేయడానికి, ప్రత్యేకంగా కొత్త విషయాలు చెప్పడానికి మాట్లాడడం లేదు. Only to rectify the record. పేజీ నెం.32లో గౌరవ ముఖ్యమంత్రిగారు అందులో నుంచేవారు నా పేరు తీసుకుని విషయం చెప్పారు. ఏమన్నారంటే, మనం 2014–15 రాష్ట్రం వచ్చిన నాడు 303రోజులు మన రాష్ట్రం సర్ప్లస్ ఉండేది. కానీ హరీష్‌రావుగారు ఫైనాన్స్ మినిస్టర్ అయిన తరువాత పూర్తిగా సర్ప్లస్ దినాలు తగ్గాయని చెప్పారు. కానీ ముఖ్యమంత్రిగారు కానీ అందరూ కూడా ఏమి చేస్తారంటే కన్వీనియంట్ అంశాలు తీసుకుంటున్నారు. ఎక్కడైతే మేము పాజిటివ్‌గా ఉన్నామో దానిని విస్మరిస్తున్నారు. 2014–15లో 303రోజులుంటే మా ప్రభుత్వం వచ్చిన 2015–16లో 364రోజులు సర్ప్లస్ ఉన్నాము. మరి ఆ విషయాన్ని ఎందుకు చెప్పరు. 2016–17లో 304రోజులు సర్ప్లస్ ఉన్నాము. 2017–18లో 245రోజులు ఉన్నాము. 2018–19లో 250రోజులు ఉన్నాము. ఎక్కడైతే తగ్గిందో అది కరోనా వచ్చిన తర్వాత ,కరోనా వచ్చిన రెండు సంవత్సరాలు, కరోనా వల్ల ఏర్పడిన ఆర్థిక మాంద్యం. ఒకవైపు పెద్దనోట్ల రద్దు. రెండువైపు కరోనా లాంటి ఒక మహమ్మారి వచ్చిన తర్వాత ఈ దేశం, ఈ ప్రపంచం అన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన తరువాత మాత్రమే తగ్గిందనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అయితే ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంతో కలువద్దా అన్నారు. మీరు కేంద్రప్రభుత్వంతో కలవండి. కేంద్రంతో మాట్లాడండి. అవసరమైతే అఖిలపక్షాన్ని తీసుకొనిపోండి. మేము కూడా మీ వెంట వస్తాము. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన ప్రతి పైసా కోసం మీకు మేము సహకరిస్తాం. మీ వెంట మేము ఉంటాము. మీరు కేంద్ర ప్రధానమంత్రిని, కేంద్రమంత్రులను కలవండి. ఆ ప్రక్రియలో మేము ఏదైనా సహకారం పార్లమెంటులో మా పార్లమెంటు సభ్యులు చేయాలన్నా, మేము చేయాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి (పరకాల) :- అధ్యక్షా, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రమనేదే నిధులు, నియామకాలు, వనరులపై ఏర్పడింది. ఈ రాష్ట్రం ఏర్పాటు కావడానికి తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల యొక్క కృషి , 1400మంది యువకుల యొక్క బలిదానంతో తెలంగాణ వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి, పది సంవత్సరాల తరువాత ఈ రోజు ఏ పరిస్థితి ఉన్నదనేది ప్రజలకు వాస్తవాలు వివరించాలి. రాబోయే రోజులల్లో ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రివర్యులు చెప్పినట్లుగా ప్రతిపక్షాల సూచనలు, మేధావుల సూచనలు తీసుకుని ఈ దేశంలోనే రాష్ట్రంను ఒక ఉన్నతమైన స్థానంలో నిలపాలనే ఒక ప్రయత్నంలో భాగమేననే విషయాన్ని మనమందరం గుర్తించవలసిన అవసరం ఉన్నది. పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారు ఉద్యమ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని విషయాలు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఒకటి మనది మిగులు రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం వల్ల ఒక బంగారు భవిష్యత్తును ప్రజలకు అందించగలుగుతామని చెప్పడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి, మరి మాట తప్పను మడమ తిప్పను అన్న పెద్దమనిషి ఏ విధంగా గతంలో తను ఎన్నికల సందర్భంలో కానీ, ఉద్యమం సందర్భంలో మాట్లాడిన మాటను, ఇచ్చిన వాగ్దానాలకు విరుద్ధమైన పరిపాలన అందించడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా ప్రజల భవిష్యత్తుకు ఉపయోగపడ్డదా, కొందరి వ్యక్తుల యొక్క ఆర్థిక పరిస్థితులు బాగుపడడానికి దోహదపడ్డదా అనే విషయాన్ని పరిశీలించవలసిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

6.00 సా. అప్పు చేయడం తప్పని నేను అనడం లేదు. ఏ వ్యక్తి కూడా అప్పు చేయడం తప్పని అనరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాని చేసిన అప్పు, ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందడానికే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి చెందడానికే, మరీ ముఖ్యంగా ఉత్పత్తి వ్యయాన్ని పెంపొందించడానికే, అదేకాకుండా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి దోహద పడితే ఎవరూ దీనిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు, దానిని మనం ఆమోదించవలసిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇవ్వాళ మనం చూస్తున్నాం, పేరు, ప్రతిష్టల గురించో లేకుంటే, వాళ్ల యొక్క వ్యక్తిగతమైన స్వార్థం గురించో చేసిన అప్పును ఖర్చు పెట్టినప్పుడే ఈ సమస్య ఉత్పన్నమవుతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకసారి మనం చూస్తే, ఆంధ్రా, తెలంగాణ విడిపోయినప్పుడు రూ.72,658కోట్లు మన రాష్ట్ర అప్పు ఉంటే, ఈరోజు వివిధ రకాల అప్పులను మనం పరిగణనలోకి తీసుకున్నప్పుడు రూ.6,12,343కోట్ల అప్పు ఉందనేది శ్వేత పత్రం ద్వారా మనకు వివరంగా తెలియజేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈరోజు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తి మీద, అదేవిధంగా పుట్టబోయే బిడ్డ మీద కూడా లక్షా 58 వేల అప్పు ఎత్తిన ఘనత గత ప్రభుత్వానిదని చెప్పక తప్పదు.

పెద్దలు, గౌరవనీయులు హరీష్‌రావు గారు మాట్లాడుతూ, రాష్ట్రపరిస్థితిని అన్ని విధాల అభివృద్ధి చేశాం, రాష్ట్రంలో పరిపుష్టిగా సంపద సృష్టించామని ఘనంగా చెప్పారు. కాని ఇవ్వాళ మన రాష్ట్ర రెవెన్యూ యొక్క అభివృద్ధిని చూస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఏదైతే ప్రతీ సంవత్సరం యావరేజ్‌గా 14.9 శాతం పెరుగుదల ఉంటే, మరి ఈ పది సంవత్సరాలలో కూడా రాష్ట్ర రెవెన్యూ పెరిగిన శాతాన్ని చూస్తే, అదే 14.9 శాతంలో ఉన్న మాట వాస్తవం అవునా, కాదా అనేది ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరమున్నది. ఆరోజు రూ.72,658కోట్ల అప్పుతో ఉన్నది, ఈరోజు రూ.6.12 కోట్ల అప్పులతో ఉన్నదంటే, ఆరోజు 2014–2015 సంవత్సరంకన్నా ముందు రాష్ట్రంలో వడ్డీల రూపేణ గాని, అసలు రూపేణ గాని చెల్లించింది రూ.6,954కోట్లు. కాని ఈరోజు పరిస్థితి ఏందంటే, ప్రతి సంవత్సరం రూ.37,939కోట్లు వడ్డీగాని, అప్పు గాని చెల్లించే పరిస్థితి ఉన్నది. అంటే మన రాష్ట్ర రెవెన్యూలో 34 శాతం వరకు దాని భాగస్వామ్యం ఉన్నదంటే మన ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉన్నదో ఒకసారి అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అంతకుముందు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రతి సందర్భంలో చాలా గొప్పగా చెప్పే వారు. పత్రికా సమావేశంలో ఒక సందర్భంలో పత్రికా సోదరుడు కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరుగుతున్నది, నాణ్యత లోపం జరుగుతుందని ప్రతిపక్ష పార్టీలు మాట్లాడుతున్నాయని కేసీఆర్ గారికి చెప్పినప్పుడు ఒక అసభ్య పదజాలంతో ప్రతిపక్ష పార్టీని దూషించడమే కాకుండా వారికి తలకాయ లేదు, మెదడు లేదనే పద్ధతిలో మాట్లాడటమే కాకుండా తన ప్రతి రక్తపు బొట్టుతో ఆలోచనలు ఉపయోగించి ప్రాజెక్టులను రూపకల్పన చేయడం జరిగిందని చాలా స్పష్టంగా చెప్పిన విషయాన్ని మనం ఇక్కడ గుర్తు చేసుకోవలసిన అవసరముంది. ఇవ్వాళ ప్రజా ధనం ఎంత దుర్వినియోగమైంది? లక్షల్లో అయిందా, లక్షల కోట్లు అయిందా అనేది కాదు ప్రజా సొమ్ము ఒక రూపాయి దుర్వినియోగమైన, మనం ప్రజలకు ద్రోహం చేసిన వాళ్లమవుతాం. వారు చాలా గొప్పగా చెప్పిన ప్రాజెక్టులు చూస్తే, ఇవ్వాళ మేడిగడ్డ ప్రాజెక్టు పరిస్థితి ఏంది అధ్యక్షా? క్రుంగిపోతున్నది. ఇంజనీరింగ్ నిపుణులు వచ్చి ఆ ప్రాజెక్టులను పరిశీలించినప్పుడు ఒక మేడిగడ్డ ప్రాజెక్టే కాదు సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను కూడా demolition చేయవలసిన పరిస్థితుల్లో ఉన్నట్లు రిపోర్టు రూపంలో ఇచ్చిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవలసిన అవసరముంది. గౌరవ చంద్రశేఖర రావు గారు ఆరోజు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ DPR ప్రాజెక్టులకు కర్త, కర్మ, క్రియ తానే అని చెప్పి ఒప్పుకున్న విషయాన్ని మనం గుర్తుంచుకోవలసిన అవసరముంది. నిన్న ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు రెవ్యూ చేసినప్పుడు అధికారులు ఇచ్చిన సమాచారం

మేరకు దానికి DPR అని గాని లేదా టెక్నికల్ నిపుణులు డిజైన్ చేసిన నివేదికలు గాని లేవు, ముఖ్యమంత్రి గారు చెప్పారు, మేము చేశామని అంటే ఇది ఎంతమటుకు సబబో ప్రతి ఒక్కరూ కూడా ఆలోచించవలసిన అవసరముంది.

ఇవ్వాళ కొన్ని వేల కోట్ల ప్రజా ధనం గోదావరిలో పోసిన పరిస్థితి ఈ రాష్ట్రానికి వచ్చింది. ఈ భారమంతా ప్రజలు మోయవలసిన అవసరం ఉందా, లేదా మనం గుర్తించాలి. ఒక విషయాన్ని మనం గ్రహించాలి. పాత సెక్రటేరియెట్ మనందరికీ తెలుసు. నేను గతంలో కూడా శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు సెక్రటేరియెట్‌లో భవనాలన్ని చూశాను. వాటికి ఒక లైఫ్ అనేది ఉంటుంది. వంద సంవత్సరాల వరకు భవనాలు ఉంటాయి. నిజాం ప్రభుత్వంలో నిర్మించిన భవనాలన్నీ ఇవ్వాళ బ్రహ్మాండంగా ఉన్నాయి. అలాంటి వాటిని తన స్వార్థ పూరితమైన ఆలోచనతో వాస్తు ప్రకారం లేదని, ఎల్లకాలం తన ప్రభుత్వమే ఉండాలి, తనే ముఖ్యమంత్రిగా ఉండాలని, దానిని కూలగొట్టి టెండర్ పిలిచి, దాదాపు సంవత్సరానికి రూ.400కోట్లు ఉంటే ఆ పనిని పూర్తి చేసే వరకు రమారమి రూ.1,300కోట్ల నుండి రూ.1,400కోట్ల వరకు వెచ్చించడం జరిగిందంటే, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమా, కాదా అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేకాకుండా ప్రగతి భవన్ విషయం గురించి మాట్లాడితే, ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు ఉన్నప్పుడు ముఖ్యమంత్రికి ఒక భవనం ఉండాలని అక్కడ నిర్మాణం చేసిన సందర్భంలో దాని పక్కకు మళ్లా ప్రగతి భవన్ అని చెప్పి ప్రజాధనంతో నిర్మాణం చేసుకున్న మాట వాస్తవం అవునా, కాదా అని నేను అడుగుతున్నాను. ఇలాంటివి ఎన్నో జరిగాయి.

హరీష్‌రావు గారు మాట్లాడుతూ, కొన్ని విషయాలు చాలా స్పష్టంగా చెప్పారు. అగ్రికల్చర్ విషయం కావచ్చు, లేకుంటే టెంపుల్స్ డెవలప్‌మెంట్ కావచ్చు, ఎడ్యుకేషన్ విషయం కావచ్చు. హెల్త్ విషయంలో దేశంలోనే అత్యధికంగా అభివృద్ధి చెందిందని వారు చెప్పడం జరిగింది. అంతేందుకు అధ్యక్షా, యాదగిరిగుట్ట విషయంలో చూస్తే అక్కడ నిర్మాణ పనులు చేపట్టారు. దానిని మేము వ్యతిరేకించడం లేదు. కాని ఆరోజు మొదటి వర్షానికే అక్కడ సర్క్యులేటింగ్ ఏరియా మొత్తం కుంగిపోవడం, రిటైనింగ్‌వాల్స్ వాలిపోవడం జరిగింది. ఆ విధంగా నాణ్యతా లోపంతో ప్రజాధనం దుర్వినియోగమైంది. చివరికి దేవుడి యొక్క ప్రాంతాలను కూడా వదిలిపెట్టలేదని చెప్పడానికి అది ఒక నిదర్శనమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడారు. ఒక్క మాటలో చెప్పాలంటే హరీష్‌రావు గారి కన్నా అక్బరుద్దీన్ ఓవైసీ గారు గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చాలా గొప్పగా పొగడటం జరిగింది. అందుకు మాకేమి అభ్యంతరం లేదు. వారు ఇంకొక విషయం కూడా అడిగితే బాగుండేది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ఎంత వరకు నెరవేర్చిందని సోదరుడు అడిగి ఉంటే సంతోషించే వాళ్లమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. డబుల్ బెడ్రూమ్‌ల ఇళ్ల పరిస్థితి ఏమైంది అధ్యక్షా? ఎక్కడిచ్చారు, గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల, హైదరాబాద్ చుట్టు పక్కల తప్పితే గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చిన పరిస్థితి ఉన్నదా అని నేను అడుగుతున్నాను. 2014 సంవత్సరం కన్నా ముందు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పారు, 2018 సంవత్సరం ఎన్నికలు వచ్చేవరకు మీ స్థలంలో కట్టుకుంటే రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారు. 2023 ఎన్నికలు వచ్చే వరకు మీ స్థలంలో కట్టుకుంటే రూ.3 లక్షలు ఇస్తామని చెప్పిన విషయాన్ని మరచిపోయారా అని నేను అడుగుతున్నాను.

తెలంగాణ వస్తే మనకు ఉద్యోగాలొస్తాయని ఎంతోమంది నిరుద్యోగులు ఆరోజు ఉద్యమంలో పాల్గొంటే, ఈరోజు ఎంతమందికి ఉద్యోగాలిచ్చారని నేను అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఈ పది సంవత్సరాలలో చూస్తే చాలా మంది ఉద్యోగులు రిటైర్ అయిపోయారు. 2 లక్షల పైన ఖాళీలున్నాయి. ఏ ఒక్క ఉద్యోగం కూడా సక్రమంగా నిర్వహించిన పాపాన పోలేదు. గత ప్రభుత్వం పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న మాట వాస్తవమా, కాదా అని నేను అడుగుతున్నాను. పరీక్షలు రాసినా కూడా పేపర్ లీకేజ్ వలన

క్యాన్సిల్ చేయడంతో ఉద్యోగాలు రాలేదని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న మాట వాస్తవమా, కాదా? అంతెందుకు అధ్యక్షా, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పి, రైతులకు బేడీలు వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి నాయకుడైన చంద్రశేఖర్ రావు గారికే దక్కుతుందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎన్ని వేల కోట్లైనా ఖర్చు పెడతామని చెప్పిన ఈ పెద్ద మనుషులు ఖమ్మంలో రైతులు మాకు గిట్టుబాటు ధర రావడం లేదని నిరసన తెలియజేస్తే బేడీలు వేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అదేవిధంగా వడ్ల కుప్పల మీద వీళ్లు సక్రమంగా కొనుగోలు కార్యక్రమాలు చేయకపోవడం వల్ల నెలల కొద్దీ వరి కుప్పలు ఉండటం వలన గుండెపోటుతో ఎంతోమంది రైతులు చనిపోయారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అలాగే భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో జరిగిన రైతు ఆత్మహత్యల వివరాలను తీస్తే, మన తెలంగాణ రాష్ట్రంలోనే దాదాపు 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈరోజు ఈ రాష్ట్రంలో బాగుపడింది ఎవరంటే, బీఆర్ఎస్ కార్యకర్తలే తప్ప ప్రజలకు ఒరిగింది ఏదీ లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడి ప్రభుత్వానికి సరైన సూచనలు అందిస్తారని ఆశిస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

6.10 సా. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క** :- అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన శ్వేత పత్రాన్ని ఈ సభకు ప్రభుత్వం తరఫున చర్చకు పెట్టాము. ఈ పత్రం ఎందుకు ఏమిటి అని అనేక సందేహాలు, అపోహలు కుడా చాలా మంది వ్యక్తపరిచారు, దీని వలన రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందేమోనని, రాష్ట్రానికి సంబంధించిన సమాచారం తప్పుడుగా పోతుందని చాలా మంది ఆవేదన వ్యక్తపరిచారు. చాలా సుదీర్ఘకాలం తరువాత ఒక దశాబ్ద కాలం తరువాత కొన్ని దశాబ్దాల కాలంపాటు మా రాష్ట్రం మాకు కావాలని, తెలంగాణ రాష్ట్రం వస్తే ఇక్కడున్న వనరుల మూలంగా మాకు అద్భుతమైన అభివృద్ధి వచ్చి అందరి జీవితాలలో వెలుగు వస్తుందని, మార్పు వస్తుందని, అందరికి ఉద్యోగాలు వస్తాయని, అందరికి ఇళ్లు వస్తాయని, భూములు పంచబడుతాయని, భూములకు నీళ్లు వస్తాయని, అంతిమంగా అందరం తలెత్తుకుని బతికే పరిస్థితి వస్తుందని మాకు ప్రత్యేక రాష్ట్రం కావాలని దశాబ్ద కాలం ఈ ప్రాంత ప్రజలు పోరాడితే ఈ అంశాలన్నింటిని అర్థం చేసుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆనాడు సభలో తెలంగాణ ఏర్పాటు బిల్లును పాస్ చేయడానికి కావలసిన సంఖ్యా బలం సరిగా లేకున్నా గానీ ప్రభుత్వంలో ఉన్న భాగస్వాములందరిని యుపిఏ భాగస్వాములందరిని మెప్పించి, ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం సోనియాగాంధీ గారి ఆరోగ్యం సరిగా సహకరించకపోయినా కూడా ఆనాడు సభలో కూర్చొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లును పాస్ చేయించి ఈ తెలంగాణ ప్రజల కోరికలు, ఆకాంక్షలను, ఆశలను నేరవేర్చినటువంటి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని, శ్రీమతి సోనియాగాంధీ గారిని తప్పకుండా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

అనేక కలలు, అనేక ఆశలు, ఈ కలలు, ఆశల మధ్య వచ్చిన ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పదేళ్ల పాటు ఇక్కడున్న వనరులతో, వారి జీవితాలలో మార్పు వస్తుందని చూసి, చూసి అలసిపోయి, అంతిమంగా పదేళ్ల తరువాత మొన్న జరిగిన సాధారణ ఎన్నికలలో ఒక మార్పు కోసం, వారి జీవితాలలో మార్పు కోసం ఈ రాష్ట్ర ఆర్థిక వనరులన్ని అందరికి పంచబడాలనే ఆలోచనతో చారిత్రాత్మకమైనటువంటి తీర్పునిచ్చి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని వచ్చినందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసం, రాష్ట్రంలో ఉన్న వనరులు ఏ రకంగా ఉపయోగపడ్డాయి, ఏరకంగా దారి మళ్లించబడ్డాయనే అంశాలు నిజంగా ఈరాష్ట్ర ప్రజలకు, స్టేక్‌హోల్డర్స్‌కు తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఈసభలో ఈ శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టడం జరిగింది తప్ప ఈ రాష్ట్ర ఇమేజ్‌ను దిగజార్చడానికో లేక దేశం దృష్టిలో అద్భుతంగా అభివృద్ధి జరుగుతున్న తెలంగాణ రాష్ట్రం అలా లేదు ఇలా ఉందని చెప్పే ఉద్దేశ్యంతో చేసినది కాదు. వాస్తవం వాస్తవంలా ఉండాలి , సత్యం సత్యంలా ఉండాలి. ఏదో ఒక రోజు ఈ

రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పరిస్థితి, ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరునికి తెలియాల్సిన అవసరం ఉంది .

మరీ ముఖ్యంగా వచ్చినటువంటి ఈ చారిత్రాత్మక తీర్పులో ఈ రాష్ట్ర ఆర్థిక వనరులు ప్రజలకు సంపూర్ణంగా అర్థమైతే మనం ఎక్కడ ఉన్నాము, ఎంత లోతులో ఉన్నాము, ఆ లోతులోంచి రాబోయే రోజులలో మన రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మనం ఎటువంటి పునాదులు వేసుకోవాలి, ఎటువంటి ప్రణాళికలు రచించుకోవాలి, ఏరకంగా భారతదేశంలో పోటీ పడే రాష్ట్రంగా అభ్యుదయ భావాలతో, ప్రగతి భావాలతో, ముందుకు పోవడానికి రూపకల్పన చేసుకోవడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనతో శ్వేతపత్రాన్ని ఈ సభలో ప్రవేశపెట్టడం జరిగింది.

శ్వేత పత్రాన్ని ప్రవేశపెట్టడానికి ముందు ప్రతిపక్ష సభ్యులకే కాదు, ఈ సభలో ఉన్న శాసనసభ్యులందికి విజ్ఞప్తి చేశాము, వాస్తవ పరిస్థితులను మీముందు ఉంచుతున్నాము వీటిని ఆధారంగా చేసుకొని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం మీరందరు ఒక పాజిటివ్ అప్రోచ్‌తో సంపూర్ణ సహకారంతో మీ సలహాలు, సూచనలు ఇస్తే వాటిని తీసుకొని ముందుకు పోవడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని, మీ అందరిని చర్చలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశాము. అందులో భాగంగానే ఈ రోజు మాట్లాడిన పెద్దలందరూ హరీష్‌రావు గారు, అక్బరుద్దీన్ ఓవైసిగారు, వందన్‌మోహన్‌రావు గారు, ఏలేటి మహేశ్వర్‌రెడ్డిగారు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి గారు, కూనంనేని సాంబశివరావు గారు అనేక విషయాలను గురించి ఈ శ్వేతపత్రం గురించి చర్చించారు, వారందరు కూడా వారి వారి ఆలోచనల మేరకు కావలసిన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు వారందరికి ముందుగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మనందరి ముందు ఒక పెద్ద సవాలు ఉంది. అది రాష్ట్ర ఆర్థిక పర్థిసితి ఒక వైపు, రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మరొకవైపు. అభివృద్ధి ఏరకంగా ముందుకు తీసుకొని పోవాలి, అభివృద్ధి ద్వారా సృష్టించడబడేటటువంటి ఆస్తులతో ఆ ఆస్తులు సృష్టించే వనరులతో, సంపదతో ప్రజలకు కావలసిన సంక్షేమ కార్యక్రమాలు ఏరకంగా అందించాలనే అంశాలపై మనందరం ఒక ప్రణాళికాద్ధంగా ముందుకు పోవాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. అందుకే చాలా స్పష్టంగా కొంతమంది పెద్దలు చెప్పిన మాటలు మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. If you fail to plan, plan will fail. Jawaharlal Nehru emphasized on perspective of planning, investigating and investing in human development. Perspective planning is the essence of planning process. Ultimately it is the development of human being and human personality that counts. Although planning involves material investment even more important is investment in man. The Fiscal Management policy appears to have deviated from the fundamental principles.

స్పష్టంగా అర్థమవుతుంది. అలాగే ఈ భారత రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని, మనమందరం ఆదర్శంగా తీసుకొని పవిత్రమైనటువంటి చట్ట సభలు రావడానికి చట్టబద్ధంగా సంపూర్ణంగా చర్చించుకోవడానికి దేవాలయాలుగా భావించేటటువంటి వ్యవస్థలను అందించినటువంటి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కూడా ఒక విషయం స్పష్టంగా చెప్పారు. Advocacy for a planned economy becomes evident that the economic structure should align with democratic principles promoting equality and permanence. అధ్యక్షా, ఇటువంటి ప్రిన్సిపుల్స్‌ని ఆధారంగా చేసుకొని రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు నిర్మించుకోకపోతే పేదవాళ్లు, పేదవారిగా, ధనవంతులు ధనవంతులుగానే ఉండి అంతిమంగా సమాజంలో విపరీతమైన వ్యత్యాసాలు పెరిగి పెడ ధోరణులతో మనం నిర్మించాలనుకున్న రాష్ట్రం గానీ, సమాజం గానీ, మన కళ్ల ముందు ఉండదని చెబుతూ కొన్ని విషయాలు స్పష్టంగా మీ ముందు ఉంచదలచాను. కొంతమందికి ఇది కష్టమైనప్పటికి, వాస్తవం కాబట్టి చేదుగా ఉన్నప్పటికి మనందరం జీర్ణించుకోవాల్సిన అవసరం ఉంది.

6.20 సా. ఎందుకంటే దీన్నుంచే మనం పునాదులు వేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. మేము 2014వ సంవత్సరం నుంచి చెబుతూనే ఉన్నాము, గతంలో టిఆర్ఎస్ పార్టీ వారు అధికారంలో ఉంటే మేము ప్రతిపక్షంలో ఉన్నాము. 2014వ సంవత్సరం నుంచి శాసన సభ్యులుగా ప్రతిపక్షంలో ఉన్న మేమందరం మొదటి నుంచి చెబుతూనే వచ్చాము. వాస్తవాలకు చాలా దూరంగా మీరు బడ్జెట్ తయారు చేస్తున్నారు, ప్రజల అంచనాలకు బడ్జెట్ అందకుండా ఉండేటట్లుగా మీరు బడ్జెట్ తయారు చేశారు. వనరులు పూర్తి స్థాయిలో ఎంత ఉన్నాయో కూడా అంచనా వేయకుండా, కేవలం ప్రామిస్ చేశాము కాబట్టి, కొన్ని హామీలు ఇచ్చాము కాబట్టి, ఆ హామీలన్నిటికీ ఎంత అవుతుందో లెక్క కట్టి, ఆ లెక్కలు సరిపోయేటట్లు ఆదాయం వస్తున్నట్లు లెక్కలు కట్టి ప్రజన్ని మభ్యపెడుతున్నారు, ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు భ్రమలు కల్పిస్తున్నారు, ఇది కరెక్ట్ కాదని మేము చెప్పాము. అనేక సందర్భాలలో ఉదాహరణలతో సహా చెప్పాము, మరొకసారి మీ ద్వారా సభకు, రాష్ట్రప్రజల దృష్టికి తీసుకొని రావాలనుకున్నాను.

ఉదాహరణకు బడ్జెట్ ప్రిపరేషన్‌లో లేదా బడ్జెట్ సభముందు ఉంచేటప్పుడు కానీ ఏ బడ్జెట్ తీసుకున్నా బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి, బడ్జెట్ ఖర్చుకి ఐదు, పది శాతం తేడాతో ముందుకు పోవడం ఒక నిర్మాణాత్మమైన ఆలోచనతో కూడిన ప్రభుత్వాలు చేసే పని. కానీ దురదృష్టం, ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్న తరువాత మొట్టమొదట పరిపాలించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ, ఆది నుంచి మొన్నటి వరకు కూడా ఎప్పుడూ 20 శాతం తేడా లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టలేదు, ఒక సందర్భంలో అయితే ఆ 20 శాతం కూడా దాటింది. ఇంత పెద్ద మొత్తం 20 శాతం తేడా.. వారు చెబుతుండవచ్చు చాలా రాష్ట్రాలలో ఇది కూడా ఉంది, మనం రాష్ట్రంలో కూడా ఉంది, ఆ రాష్ట్రంతో పోల్చుకొని మనం బ్రహ్మాండంగా ఉన్నాము. కానీ, ఈ రాష్ట్రం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మనం రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాము. ఇక్కడ వనరులు బాగున్నాయి, ఇక్కడ మిగతా వ్యవస్థలు, ఆస్తులు బాగున్నాయి, వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే, వనరులు లేని రాష్ట్రాలతో పోల్చుకోవాల్సిన అవసరం లేదు. పోల్చుకుంటే కూడా ఇంత పెద్ద ఎత్తున వ్యత్యాసం ఉన్న రాష్ట్రాలు ఏవీ లేవు. ఉదాహరణకు 2014-15వ సంవత్సరంలో బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.1,00,638 కోట్లు, ఖర్చు రూ.62,000 కోట్లు మాత్రమే, అంటే ఎంత వ్యత్యాసం ఉంది, మైనస్ 38.1 శాతం ఉంది. ఇంత వ్యత్యాసమా? అట్లాగే 2015-16లో రూ.1,15,689 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ అయితే, ఖర్చు రూ.97,811 కోట్లు, వ్యత్యాసం మైనస్ 15.5 శాతం, 2016-17లో రూ.1,30,416 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ అయితే, రూ.1,21,735 కోట్లు ఖర్చు పెట్టి 93.3 శాతానికి ఒకటే ఒక సంవత్సరం వచ్చారు, 2017-18లో మళ్లీ రూ.1,49,646 కోట్ల ఎస్టిమేషన్స్‌తో బడ్జెట్ పెట్టి, రూ.1,20,211 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు 80 శాతం మాత్రమే చేరారు, వ్యత్యాసం మైనస్ 19.7 శాతం అంటే దాదాపు 20 శాతం. 2018-19లో కూడా రూ.1,74,454 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ అయితే, ఖర్చు 1,35,328 కోట్లు బడ్జెట్‌లో ఎక్స్‌పెండీచర్ శాతం 77.6, అంటే మైనస్ 22.4 శాతం, 2019-20లో రూ.1,46,492 కోట్ల బడ్జెట్ ఎస్టిమేషన్, ఖర్చు రూ.1,42,857 కోట్లు, ఈ సంవత్సరం మాత్రం 97.5 శాతం ఖర్చు చేశారు. 2020-21లో రూ.1,82,914 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ అయితే, ఖర్చు రూ.1,57,547 కోట్లు, 86.1 శాతం మైనస్ 13.9 శాతం, 2021-22లో రూ.2,30,726 కోట్ల బడ్జెట్ ఎస్టిమేషన్ ఖర్చు రూ.1,82,998 కోట్లు, 79.3 శాతం అంటే మైనస్ 20.7 శాతం బడ్జెట్‌లో ఖర్చు పెట్టలేదు. 2022-23 ప్రొవిజనల్ బడ్జెట్ రూ.2,56,859 కోట్లు, ఖర్చు రూ.2,04,085 కోట్లు, కేవలం 79.5 శాతం ఖర్చు చేశారు. అంటే 20.5 శాతం ఈ సంవత్సరం కూడా ఖర్చు పెట్టలేదు. ఇట్లా చేస్తూ మొత్తంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన అన్ని సందర్భాలలో మొత్తం రూ.14,87,834 కోట్ల బడ్జెట్ వీళ్లు ప్రవేశపెడితే, రూ.12,24,877 కోట్లు ఖర్చు చేశారు, శాతం లెక్కన చూసుకుంటే 82.3 శాతం మాత్రమే. ఈ సంవత్సరం 2023-24 బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.2,90,396 కోట్లు, ఇప్పటివరకు ఖర్చు చేసింది రూ.1,48,053 కోట్లు ఇప్పుడు

ఇంకా మార్చి వరకు సమయం ఉంది, కేవలం 51 శాతం మాత్రమే ఖర్చు చేశారు, ఇది మైనస్ 25 శాతం ఉంది.

అధ్యక్షా, ఇది నేను ఎందుకు చెబుతున్నానంటే మొదటి నుంచి ఈనాటి వరకు ఎప్పుడూ వాస్తవానికి దగ్గరలో బడ్జెట్ ప్రిపరేషన్ లేదు, అంకెల గారడీ, ప్రజలను మాయ చేయడం, మసి పూయడం. మేము అది చేశాము, ఇది చేశాము లేకపోతే మేము ఆ పథకం ప్రవేశ పెడుతున్నాము, ఈ పథకం తెస్తున్నాము వీటన్నిటికి... అంటే డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి రకరకాల పథకాలు, ఇవన్నీ మీరు చెప్పినవే కదా... మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, మండలానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ కేజి టు పీజి వరకు ఉచిత నిర్బంధ విద్య, ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌లో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా స్విమ్మింగ్ పూల్స్, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అదనంగా ఆయకట్టు ఇవన్నీ మీరు చెప్పినవే కదా, మేము చెప్పినవి కావు. ఇన్ని చెప్పారు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను చెప్పినవన్నీ మీరు ఇచ్చిన బడ్జెట్ పుస్తకాల నుంచి తీసుకున్న అంకెలే తప్ప నా సొంత అంకెలు కాదు. మిగతా రాష్ట్రాలతో పోల్చుతూ ఆ రాష్ట్రంలో అట్లా ఉంది, ఈ రాష్ట్రంలో ఇట్లా ఉంది అని చెబుతారు. నేను మిగతా రాష్ట్రాలకు సంబంధించి కూడా కొంత సమాచారాన్ని ఇవ్వదలచుకున్నాను. ఉదాహరణకు రాజస్థాన్, బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి ఎక్స్‌పెండీచర్‌కి ప్లస్16.4 శాతం, ఎస్టిమేట్స్ కంటే ప్లస్ 16 శాతం ఎక్కువ ఖర్చు పెట్టారు. ఉదాహరణకు రూ.2,50,247 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ ఉంటే రూ.2,91,191 కోట్లు ఖర్చు చేశారు. As of Budget estimates 116.4% అంటే మీరు అనొచ్చు చాలా రాష్ట్రాలలో మన రాష్ట్రంలోనే 20 శాతం తేడా, అంతకంటే ఎక్కువ ఉంటదని చెబితే దానికి సమాధానం ఈ అంశాన్ని చెప్పదలచుకున్నాను. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, గోవా, ఛత్తీస్‌ఘడ్, బీహార్ కొన్ని రాష్ట్రాలు 100 శాతం, కొన్ని రాష్ట్రాలు 110 శాతం, కొన్ని రాష్ట్రాలు 113 శాతం, కొన్ని రాష్ట్రాలు 93 శాతం, 90 శాతం కొన్ని రాష్ట్రాలు ఈ రకంగా మిగతా రాష్ట్రాలు బడ్జెట్ అంచనాలకు ఖర్చుకి దాదాపు దగ్గరగా ఖర్చు పెట్టిన ఆలోచనలు, ప్రణాళికలు స్పష్టంగా మనం చూశాము. అదే స్థాయిలో హర్యాన, జార్ఖండ్ వంటి మిగతా రాష్ట్రాలలో కూడా 86 శాతం, 85 శాతం, 83 శాతం కొన్ని రాష్ట్రాలు ఉంటే ఈ రాష్ట్రాలతో పోల్చుకొని తెలంగాణ రాష్ట్రంలో మేము బ్రహ్మాండంగా చేస్తున్నామని అంటున్నారు, ఈ రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రానికి సంబంధమే లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న వనరులు, ఆస్తులు, సంపద అద్భుతంగా అందివచ్చిన అవకాశాన్ని ఈ రకంగా ఆర్థిక ప్రణాళిక లేకుండా నష్టపరిచిన విషయాన్ని శ్వేతపత్రం ద్వారా ఈ సభకు తెలియాలనే ఆలోచనతోనే ఈ రోజు సభలో శ్వేత పత్రాన్ని ప్రవేశ పెట్టాము.

6.30 సా. ఇందాక మిత్రుడు హరీష్‌రావు గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడ్జెట్‌కు సంబంధించి 41శాతమా, అంత ఖర్చు పెట్టలేదన్నారు. ఎవరు చెప్పారు? 41 శాతం ఖర్చు పెట్టారని మేమేం చెప్పడం లేదు. లెక్కలు కూడా కరెక్టు అని నేనేం చెప్పడం లేదు. 1956 నుంచి 2013-14 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించిన అంశాలన్నింటిని కూడా ఈ సభ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఎందుకు తీసుకొస్తున్నాననేది కంపారిటివ్‌గా చెబుతాను. నేను చెప్పిన సోర్స్ కరెక్టు కాకపోతే ప్రధాన ప్రతిపక్షం చెప్పిందే కరెక్టు సోర్సుగా మార్చి చెబుతాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారమో లేదంటే ఏరియా ప్రకారమో అంచనాలు 41శాతం అని వేశాము. ఈ 41శాతం ఖర్చు పెడితేనే మొత్తం బడ్జెట్‌లో ఇన్ని సంవత్సరాలు అంటే 1956 నుంచి 2013-14 వరకు మొత్తం ఖర్చు పెట్టింది 4లక్షల98వేల 53 కోట్ల రూపాయలు. ఇది చూస్తే 41 శాతం వచ్చింది. కాదంటే వారు చెప్పినట్లుగా 31శాతమే తీసుకుందాం, లేదంటే 21శాతమే తీసుకుందాం, అంటే ఇంకా తగ్గుతుంది. నాలుగైదు లక్షల నుంచి అని రెండు లక్షలు లేదంటే లక్షకే వస్తుంది. అంటే 1956 నుంచి 2013-14 వరకు అతి తక్కువ డబ్బులతో ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ ప్రాంతంలో ఎన్ని ఆస్తులు సృష్టించారండీ? ఒక బహుళార్థ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చిందా, ఒక శ్రీశైలం ప్రాజెక్టు వచ్చిందా, ఒక జూరాల ప్రాజెక్టు వచ్చిందా, ఒక ఎస్సారెస్పీ వచ్చిందా, ఒక దేవాదుల ప్రాజెక్టు వచ్చిందా, ఒక కడెం ప్రాజెక్టు వచ్చిందా లేదంటే హైదరాబాదు నగరం చుట్టూ ఉన్న అవుటర్ రింగురోడ్డు వచ్చిందా, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చిందా, ఐఐటి వచ్చిందా, ట్రిపుల్ ఐటి వచ్చిందా, హైదరాబాదులో ఉన్న ఇసిఐఎల్ వచ్చిందా, ఐడిపిఎల్ వచ్చిందా, బిహెచ్ఇఎల్ వచ్చిందా, హైదరాబాదుకు కృష్ణానది జలాలు ఫేజ్-I, ఫేజ్-II, ఫేజ్-III వచ్చాయా, గోదావరి నుంచి మంచినీళ్లు వచ్చాయా , ఇవ్వాళ హైదరాబాదులో వస్తున్న కృష్ణానది నీళ్లు తాగుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వచ్చినవే. మంజీరా నీళ్లు వచ్చాయా, ఇవన్నీ అతి తక్కువ బడ్జెట్‌తో కంటికి కనబడే ఇన్ని ఆస్తులు కాంగ్రెస్ హయంలోనే సృష్టించబడ్డాయి.

ఒక బిహెచ్ఇఎల్ ఇక్కడికి రావాలంటే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించాలి, దానికి కావలసిన వ్యవస్థలు ఏర్పాటు చేయాలి, కేంద్రంతో మాట్లాడుకోవాలి, తెచ్చుకోవాలి, ఎంతో కొంత మాట్లాడుకొని నీళ్లకు కూడా ధనం సమకూర్చాలి. గడచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ బిహెచ్ఇఎల్‌ను, ఏ ఇసిఐఎల్‌ను, ఏ బిడిఎల్‌ను తీసుకొచ్చారని అడుగుతున్నాను. రాష్ట్రానికి వచ్చిన ఐటిఐఆర్‌నే పోగొట్టారు. మా ముఖ్యమంత్రిగారు చెబుతున్నట్లుగా రెండు ఫార్మ్ హౌస్‌లు తెచ్చారు తప్ప ఈ రాష్ట్రానికి ఏమీ తేలేదని చెబుతున్నాను. నేను ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి బడ్జెట్ డబ్బులు వాళ్లు ఎక్కువ మన కోసం ఖర్చు పెట్టారు, మన మీద చాలా ప్రేమ చూపించారని లేదంటే ఆస్తులు సృష్టించారని చెప్పడం లేదు. అతి తక్కువ డబ్బులతోనే వాళ్లేదో మనకు చెయ్యకపోయినా ఆ ఉన్న దాంట్లోనే మనకు ఇన్ని ఆస్తులు వచ్చాయి.

ఇంకా మిగిలిన వాటి గురించి కూడా చెప్పాలంటే ఆలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, కడెం రిజర్వాయర్, అప్పర్ మానేరు డ్యాం, మిడ్ మానేరు డ్యాం, లోయర్ మానేరు డ్యాం, ఎల్లంపల్లి ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టు, సింగూర్ డ్యాం, నాగార్జునసాగర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, నల్సార్ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాదు, ఇంగ్లీష్ అండ్ ఫారెన్ ల్యాంగ్వేజెస్ యూనివర్సిటీ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇక్రిశాట్, మౌలానా అబుల్‌కలాం ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, నేషనల్ పోలీస్ అకాడమీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ ఫర్ జెనెటిక్ డిసీజెస్, ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, డా.మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, అడ్వాన్స్‌డ్ న్యూమరికల్ అండ్ అడ్వాన్స్డ్ గ్రూపు, అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లేబరేటరీ, డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, రైస్ రీసర్చ్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసిన్ అండ్ అరోమేటిక్ ప్లాంట్స్, సెంట్రల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్, సెంట్రల్ పవర్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, సెంటర్ ఫర్ ఎకనామిక్ రిసోర్సెస్, సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ డయాగ్నొస్టిక్, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అడ్వాన్స్డ్ ప్లానింగ్, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయలాజీ, భారత్ డైనమిక్స్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా.. ఇంకా చెప్పమంటే మిగతావి కూడా చెబుతాను. ఇన్ని సంస్థలు ఆనాడు అతి కొద్దిగా ఉన్న సంపదతో కాంగ్రెస్ హయాంలోనే సృష్టించబడ్డాయి.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- కడియం శ్రీహరి గారూ, తరువాత మీకు అవకాశమిచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ సిటీ, మెట్రో రైలు వంటివన్నీ మా హయాంలోనే వచ్చాయి. ఇంత తక్కువ డబ్బుతో, ఇంత తక్కువ ఆదాయంతో ఇన్ని ఆస్తులు సృష్టించగలిగినప్పుడు ....

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ, కూర్చోండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ఇందాక వాళ్లు ఏమనుకున్నారంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 41శాతం వాటా తీసి అయిదు లక్షలు, నాలుగు లక్షల చిల్లర చూపించారు, ఇది కావాలని ఎవరో రాసిచ్చిన దానిని సభలో చదువుతున్నారని అనుకున్నారు. నేను ఎందుకు చూపించానంటే ఇంత తక్కువ ఖర్చుతోనే ఇన్ని ఆస్తులు సృష్టించబడటానికి అవకాశమున్నప్పుడు 2014 నుంచి 2023-24వరకు మనది ఎన్ని లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అని అడుగుతున్నాను. అవన్నీ ఎటు పోయాయి? ఒక్కటైనా చూడటానికి కనబడుతున్నదా? సాగర్ దగ్గరికి వెళ్లి చూస్తే ఆ డ్యాం కనిపిస్తుంది, అందులో నుంచి పారే నీళ్లు కనిపిస్తాయి, లెఫ్ట్ కెనాల్ కనిపిస్తుంది, రైట్ కెనాల్ కనిపిస్తుంది, దాని కింద లక్షల ఎకరాలు పారే భూములు కనిపిస్తాయి, ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో అలాంటి ఆస్తులేమైనా సృష్టించిందా? మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క పరిశ్రమను తీసుకొచ్చారా, మీరేమైనా కోల్ ఇండస్ట్రీ పెట్టారా అంటే అలాంటివేమీ లేవు. మీరేమైనా బహుళార్థక సాధక ప్రాజెక్టునేమైనా తీసుకొచ్చారా? మీరు అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమిటి, పాలమూరు - రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు, ఇంకొకటి కాళేశ్వరం . పాలమూరు - రంగారెడ్డికి ఇంతవరకు పంపులే పెట్టలేదు. ఎక్కడివక్కడే ఉన్నాయి. ఇంతవరకు సీతారామ బ్యారేజీనే లేదు. హరీష్‌రావు గారు అప్పుడు వారే ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నారు, ఆర్థిక శాఖ మంత్రిగా కూడా పనిచేశారు.

6.40 సా. అధ్యక్షా, వారు ఆర్థిక శాఖా మాత్యులుగా, సాగునీటి పారుదల శాఖా మాత్యులుగా కూడా పని చేశారు. వారు రోజువారీ కాళేశ్వరం ప్రాజెక్టుపై రెవ్యూ కూడా చేసేవారు. కాళేశ్వరం, కాళేశ్వరం అని దేశంలో ఉండేటువంటి ప్రజలందరినీ తీసుకువెళ్లి చూపించారు. మా పార్టీ నుండి ఉన్న ఐదుగురం సభ్యులం కూడా కాళేశ్వరం ప్రాజెక్టును చూద్దామని భద్రాచలం నుండి బయలుదేరాం. భద్రాచలం దాటామో, లేదో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి పంపించారు. ఏందయ్యా అని అంటే, మీరు చూడటానికి వీలు లేదని అన్నారు. ఇక్కడ ఏదో ఉందని మేము అప్పుడే అనుకున్నాం. చూస్తే కొద్దిగా ఎన్నికలకంటే ముందు మేడిగడ్డ దగ్గర 15 నుండి 25 పిల్లర్స్ మధ్యలో మొత్తం కుంగిపోయింది. వారు మొత్తం పది సంవత్సరాల్లో దృష్టిపెట్టి కట్టింది కాళేశ్వరం ప్రాజెక్ట్. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో అన్నీ ఇసుకలోకి పోయాయి. దాంతో National Dam Safety Authority అధికారులు ఢిల్లీనుండి వచ్చారు. వారు ఢిల్లీ నుండి వచ్చి ఇది పనికిరాదని వాళ్లే చెప్పారు. లోపలికి కుంగిపోయింది, ఇందులో నీళ్లు నిలబెట్టలేము, దీనిని రిపేరు చేయలేము, మొత్తం తీసి కట్టాలని చెప్పారు. దీని లాగానే పైన అన్నారం సుందిళ్ల కూడా ఉంది. అవి కూడా ఇదే స్థాయిలో కట్టి ఉంటారు, వాటిని కూడా తీయాలని వాళ్లు చెప్పినట్లుగా వార్తా కథనాల్లో వచ్చాయి. వాటిలో నేను చదివినవి సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అంటే, ఈ పది సంవత్సరాల మన సంపద, ఈ పది సంవత్సరాల బడ్జెట్‌లో, ప్రభుత్వం మొత్తం సృష్టించిన ఆస్తుల్లో వారు చూపించేది కాళేశ్వరం ఒక్కటే. ఆ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిస్థితి కూడా ఇది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మేము కట్టిందే. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రాజెక్టుల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు ఎన్ని నీళ్లు వదులుతున్నారు? ఎల్లంపల్లి నుండి కిందకు ఎన్ని నీళ్లు వదులుతున్నారని అడిగితే చెప్పడం లేదు. ఎన్నిసార్లు ఫోన్లు చేసినా ఎవరిదగ్గరా లెక్కాలేదు.

అంటే, అక్కడికి నీళ్లు పంప్ చేసిందీ లేదు, కింద పొలాల్లోకి నీళ్లు పారింది లేదు. కానీ, కరెంట్ బిల్లులు మాత్రం విపరీతంగా వచ్చాయి. ఇది ఈ రాష్ట్రంలో వచ్చినటువంటి బడ్జెట్, ఆ బడ్జెట్‌లో వాళ్లు తీసుకువచ్చిన అప్పులు.

ఇందాక గౌరవ సభ్యులు హరీష్ రావు గారు మాట్లాడుతూ బడ్జెట్ అప్పులు, బడ్జేతర అప్పులు, కార్పొరేషన్ కొరకు తీసుకువచ్చిన అప్పులు అన్నారు. కొన్ని కార్పొరేషన్స్ వారే కట్టుకోవడానికి అవకాశం ఉంటే రాష్ట్రప్రభుత్వ అప్పులుగా ఎలా చూపిస్తారని అడిగారు. అధ్యక్షా, ఒక చిన్న విషయం అడుగుతాను. అలాగే బ్యాంకులకి డిపిఆర్‌లు ఇచ్చారు. అవి ఏమిటీ అంటే, కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద 2020-21 ఖరీఫ్‌లో వాటర్ ట్యాక్స్ రూ.18కోట్లు వసూలు చేస్తామని, 2021-22లో రూ.18కోట్లు వసూలు చేస్తామని, 2022-23లో రూ.18కోట్లు వసూలు చేస్తామని, రబీకి వాటర్ ట్యాక్స్ 2020కి రెండు కోట్లు, 2021కి రెండు కోట్లు, 2022కి రెండు కోట్లు, 2023 మూడు కోట్లు, 2024కి మూడు కోట్లు, ఇట్లా ఎక్స్‌పోజర్ ఇస్తూ, ఇస్తూ 2030 వరకు ఇచ్చారు. ఇది కాళేశ్వరం గురించి రుణాలు తెచ్చుకోవడం కోసం వాళ్లు బ్యాంకులకు ఇచ్చినవి.

అట్లాగే, మిషన్ భగీరథకు కూడా అదే చెప్పారు. 2019-20, 2020-21, 2021-22, 2022-23 ఇలా Rural households, Municipal Corporations, Municipal requirements, industrial purpose కోసం బ్యాంకులు ఇచ్చే అప్పులు వాడుకొని వాటిద్వారా ఎంతెంత వసూలు చేస్తామనేది దీనికి కూడా ఇచ్చారు. గౌరవ సభ్యులు హరీష్ రావు గారు మాట్లాడుతూ, మేము ఎక్కడా కూడా చుక్కనీళ్లకు ప్రజలనుండి బిల్లులు వసూలు చేయలేదన్నారు. మేము చెప్పేది కూడా అదే అధ్యక్షా. ఏమి చెబుతున్నామంటే, వారు కార్పొరేషన్స్ పేరుమీద లోన్స్ తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా గ్యారంటి ఇప్పిస్తున్నారు. కానీ, చివరికీ కార్పొరేషన్స్ చెల్లించవు. అంతిమంగా చెల్లించేది ప్రభుత్వమే. కాబట్టి, ఈ అప్పు కూడా ప్రభుత్వ లెక్కల్లోకే రావాలని మేము చెబుతున్నాం. ఆ రకంగా లెక్కేస్తే ఎన్ని లక్షల కోట్లకు వచ్చిందో నేను లెక్క చెప్పాను. మేము చెప్పింది అదే, ఆయన చెప్పింది అదే. వారు చెప్పిన దానిని మేము కాదనడం లేదు. చివరికి చెల్లించేది ఎవరు, ప్రభుత్వమే కదా. ప్రభుత్వమే చెల్లిస్తున్నప్పుడు ఇది కూడా ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్‌లోకే వస్తుంది.

వారు మాట్లాడుతూ రెవెన్యూ, జిఎస్‌డిపికి కూడా నిష్పత్తి చెప్పలేదని చెప్పారు, నేను అది కూడా చెబుతాను. ఈ అంశాలు కేంద్ర ప్రభుత్వం కూడా బహుశా రెండు, మూడు సంవత్సరాల క్రితం చెప్పినట్లు ఉంది. వారు బడ్జెట్ కింద తీసుకున్న రుణాలు, కార్పొరేషన్స్ పేరు కింద బడ్జెటేతర కింద తీసుకున్న రుణాలు. ఈ రెండు కూడా విపరీతమైన పెడధోరణిలో ఉన్నాయి. ఈ రెండింటిని కూడా ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్‌లోనే చూస్తాం. ఇప్పటికే లిమిట్ దాటిపోయింది, మీకు అప్పులు లేవని కూడా చెప్పారు. అలా చెప్పగా మళ్లీ వీరు అడుగుతూ, ఒక్కసారే అన్ని ఆపేస్తే మాకు ఇబ్బంది అవుతుంది, కొద్ది కొద్దిగానైనా తీసుకునేందుకు మాకు వెసులుబాటు ఇవ్వండని అడిగారు. అంటే, ఎఫ్ఆర్‌బిఎం లిమిట్ దాటారని వారికి కూడా తెలుసు. ఆరోగ్యకరమైన బడ్జెట్ అంటే ఏమిటీ? ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్ దాటకుండా, లిమిట్స్‌లో ఉండి ఈ రాష్ట్రప్రగతి కోసం ప్రణాళికలు తయారు చేసుకొంటూ ముందుకు పోవటమనేదే ఆరోగ్యకరమైన బడ్జెట్.

ఇంతమంచి ఆర్థిక వనరులున్న రాష్ట్రాన్ని, అప్పులపాలు చేయడం ఏమిటీ వారు. అధ్యక్షా, ఇవాళ్ల ఏ పరిస్థితికి వచ్చిందంటే, debt service కోసం రూ.53,000కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. అంటే, ఈ రాష్ట్రంలో అప్పు చెల్లించడానికి మళ్లీ అప్పు తీసుకోవాల్సిన పరిస్థితి. ఇంతకంటే దౌర్భాగ్యం ఏముంటుంది అధ్యక్షా. Is it not a debt trap? ఆర్థికపరంగా ఆలోచన చేస్తే, సభలో ఉన్న పెద్దలందరినీ నేను అడుగుతున్నాను, సీనియర్ శాసన సభ్యులందరూ ఆలోచన చేయాలని కోరుతున్నాను. అప్పు కట్టడానికి అప్పు తీసుకోవడం ఏమిటీ అధ్యక్షా? ఊర్లల్లో గిరిగిరి వడ్డీలు తీసుకొని ఇల్లు తాకట్టు పెట్టి, పొలం తాకట్టు పెట్టి అప్పు తీసుకువచ్చి వడ్డీ పెరిగిపోయి, వడ్డీ పెరిగిపోయి కట్టలేక మళ్లీ అప్పు తీసుకొని, దాని కొరకు మళ్లీ ఇంకోయన దగ్గర అప్పు తీసుకొని, ఆ అప్పు కట్టలేక మరో ఆయన దగ్గర

అప్పు తీసుకొని మొత్తం బడ్జెట్ ట్రాఫ్‌లో పడి అయిపోతుంది. అట్లా తీసుకువచ్చారు ఈ రాష్ట్రాన్ని. మన తెలంగాణ మంచి రాష్ట్రం అధ్యక్షా. ప్రాపర్‌గా ప్లాన్ చేసుకొంటే అద్భుతమైన ఆస్తులు, సంస్థలు, వ్యవస్థలు సృష్టించుకోవడానికి అవకాశమున్న రాష్ట్రాన్ని వారు ఈ రకంగా తయారు చేసి మళ్లీ బయటకు చెప్పద్దు అంటున్నారు. ఎవరికీ తెలియనీయకండి, ఇది మన దగ్గరనే ఉంచండి. చెబితే తదుపరి ఇబ్బందులొస్తాయి అంటున్నారు. చెప్పకపోతే ప్రజలకు ఎలా తెలిసేది?

రాష్ట్రం మీద వారికంటే ఎక్కువ మాకే ప్రేమ ఉంది. రాష్ట్రం ఇచ్చిందే మేము. ఈ రాష్ట్రం బాగుపడాలనే మేము కోరుకొని చాలా కసరత్తు చేసి, ఈ రాష్ట్రాన్ని ఎట్లా బయటపడేయాలని శాసన సభ్యులమందరం ఆలోచన చేస్తున్నాం. మాతోపాటు వారు కూడా ఆలోచన చేయాలని చెప్పడం కోసమే ఈ శ్వేత పత్రం ప్రవేశపెడుతున్నాం. అంతే తప్ప, వారు అనుకున్నట్లుగా మాకు ఎలాంటి దురుద్దేశాలు లేవు. వారిని ఏదో తప్పు పట్టడం కోసం ఇవి పెడుతున్నామని అనుకుంటే అది పొరపాటు.

అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే, ఒకసారి Ways & Means క్రింద ఈ ODs పరిశీలించండి. అధ్యక్షా, ఆర్‌బిఐ దగ్గర మనం ఎంతో కొంత డబ్బు దాచుకుంటాం, సరే మన రాబడి కూడా అక్కడికే వస్తుంది. అవసరాల కోసం ఎప్పుడైనా డబ్బు అవసరముంటే, డబ్బు ఇస్తారు. Treasury bill holding positive cash balances చూడండి అధ్యక్షా. 2014-15, 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21, 2021-22, 2022-23 వరకు నేను చెప్పదలచుకున్నాను. 2014-15లో special drawings limits - negative cash balance ఏమీ ఇబ్బంది లేదు. 2015-16 రెండు శాతం, 2016-17లో 27 రోజులు అప్పులు తెచ్చుకున్నాం. 2017-18లో 43 రోజులు తెచ్చుకున్నాం. 2018-19లో 24 రోజులు. 2019-20లో 114 రోజులు. 2020-21లో 43 రోజులు, 2021-22లో 39 రోజులు. 2022-23లో 36రోజులు, 2023-24లో నవంబర్ 23 వరకు 21రోజులు తీసుకోవడం జరిగింది. దీనిని కొంతవరకు అర్థం చేసుకోవచ్చు. కానీ, దీనిని మించి కూడా పోయారు. Ways and Means లోకి పోయారు. Ways and Means లోకి పోవడం అంటే, పూర్తిగా ఇబ్బందుల్లో పడ్డట్టు అని వడ్డీ కూడా పెంచే ఇస్తారు. Ways and Means లోకి పోయి ఆర్‌బిఐ నుండి రుణాలు తెచ్చుకోవడం అనేది that is not at all a healthy budget. ఏ రాష్ట్రానికి కూడా మంచిది కాదు. ఒకసారి Ways and Means చూసుకుంటే 2016-17లో 34రోజులు ఉన్నారు. 2017-18లో 72 రోజులు ఉన్నారు. 2018-19లో 70 రోజులు. 2019-20లో 36 రోజులు. 2020-21లో 97 రోజులు, 2021-22లో 106 రోజులు. 2022-23లో 171రోజులు, 2023-24లో 116 రోజులు ఇది నెగెటివ్ క్యాష్ బ్యాలన్స్. అధ్యక్షా, ఇది ఈ రాష్ట్ర పరిస్థితి.

6.50 సా. వేస్ అండ్ మీన్స్‌లోకి వెళ్ళి ఆర్‌బిఐ నుంచి రుణాల తెచ్చుకోవడం అనేది హెల్తీ బడ్జెట్ కానేకాదు. ఏ రాష్ట్రానికీ కూడా మంచిది కాదు. మీరు ఎన్ని రోజులున్నారో కూడా నేను చెపుతున్నాను. వేస్ అండ్ మీన్స్ 2016-17 సంవత్సరంలో 34 రోజులు, 2017-18 సంవత్సరంలో 72 రోజులు, 2018-19 సంవత్సరంలో 70 రోజులు ఉన్నారు, 2019-20 సంవత్సరంలో 36 రోజులు, 2020-21వ సంవత్సరంలో 97 రోజులు, 2021-22 సంవత్సరంలో 164 రోజులు వేస్ అండ్ మీన్స్ నుంచి నెగిటివ్ క్యాష్ బ్యాలెన్సు, 2022-23వ సంవత్సరంలో 171 రోజులు, 2023-24 సంవత్సరంలో 116 రోజులు. అధ్యక్షా ఇదీ ఈ రాష్ట్రపరిస్థితి.

ఓవర్ డ్రాఫ్ట్ – అన్నీ అయిపోయిన తరువాత ఓవర్ డ్రాఫ్ట్‌కి పోతాం. ఓవర్ డ్రాఫ్ట్‌కి పోవడం అంటే ఇక మీ దగ్గర ఏమీ లేదు, మీకేదో ఇస్తామన్నాము, పాలన నడవాలి కాబట్టి ఇస్తున్నాం అని. సంవత్సరాల వారీగా ఓవర్ డ్రాఫ్ట్ చూస్తే అధ్యక్షా, 2015-16వ సంవత్సరంలో రెండురోజులు అంటే మొదటి సంవత్సరం రెండు రోజులు, 2016-17 సంవత్సరంలో 61 రోజులకు వెళ్ళిపోయింది. 2017-18 సంవత్సరం 120 రోజులు, 2018-19 సంవత్సరం 115

రోజులు, 2019-20 సంవత్సరం 160 రోజులు, 2020-21 సంవత్సరంలో 243 రోజులు, 2021-22 సంవత్సరంలో 308 రోజులు, 2022-23 సంవత్సరంలో 328 రోజులు ఓవర్ డ్రాఫ్ట్‌లో ఉన్నారు. 2023-24 సంవత్సరానికి ఇంకా కొన్ని రోజులు ఉంది, ఇది కూడా 214 రోజులు ఓవర్ డ్రాఫ్ట్‌లోనే ఉంది. ఈ రకంగా ఉంటే మొత్తం క్యాలెండర్ డేస్‌ని చూస్తే 2014-15 సంవత్సరంలో 303 రోజులు, 2016-17 సంవత్సరంలో 365 రోజులు, 2017-18 సంవత్సరంలో 365 రోజులు, 2018-19 సంవత్సరంలో 365 రోజులు, 2020-21 సంవత్సరంలో 365 రోజులు., ఈ 365 రోజులకు గానూ ఈ పైన చెప్పిన సంఖ్య 2023-24 సంవత్సరానికి ఇప్పటికే 214 రోజులకు వెళ్ళిపోయాము. ఈ సంవత్సరం పూర్తయ్యే రోజుకి ఇది 335 రోజులకు కూడా వెళ్ళే అవకాశం ఉంది. అంటే రోజువారీ ఖర్చులకి, వ్యాపారానికీ, జీతాలకీ, భత్యాలకీ, పెన్షన్లకి కూడా., అధ్యక్షా, బయట మనం చాలా చూస్తా ఉంటాము. గ్రామాల్లోగానీ, మార్కెట్లో గానీ రోజువారీ వ్యాపారం చూసుకుంటే, తోపుడు బండ్ల వాళ్ళు, తట్ట నెత్తిన పెట్టుకుని పోయేవాళ్ళు ఏరోజుకారోజు అప్పు తెచ్చుకుని ఆరోజు కార్యక్రమాలు చేసుకుని, సాయంత్రం మళ్ళీ ఆ అప్పు కట్టేస్తారు. ఓవర్ డ్రాఫ్ట్ అంటే అటువంటిది. రోజువారీ కార్యకలాపాలకు, జీతభత్యాలకు, పెన్షన్లకు, డీజిల్ పెట్రోల్‌లకు కూడా బ్యాంకునుంచి ఓవర్ డ్రాఫ్ట్ తీసుకువచ్చి రాష్ట్రాన్ని నడుపుతున్నారు. ఇన్ని లక్షల కోట్లు ఆదాయం, అప్పు తెచ్చుకుని చివరికి ఏమైపోయాం మనం, ఎటుపోతున్నాం? ఇవి మేం కావాలని తప్పుడు లెక్కలు చెప్పేవి కాదు కదా? ఇవి ఆర్‌బిఐ నుంచి తీసుకున్న లెక్కలు. ఇదీ వాస్తవ పరిస్థితి అధ్యక్షా. పోనీ ఈ డబ్బులన్నీ ఏమన్నా ఆస్తులు సృష్టించడానికి, పెద్దపెద్ద పరిశ్రమలు పెట్టడానికి, బహుళార్ధ సాధక ప్రాజెక్టులు కట్టడానికి ఖర్చు పెట్టారు, రోజువారీ ఖర్చులు లేవు, ఓవర్ డ్రాఫ్ట్ తెచ్చుకోలేదు అంటే అర్థం వుంది. అదీ లేదు, ఇదీ లేదు. మరి ఎటుపోయాయి ఈ డబ్బులన్నీ, ఈ డబ్బులన్నీ ఎక్కడపోయాయి, ఏమైపోయాయి? ఇది కదా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకోవాల్సింది! ఈ విషయాలు చెప్పాలనే ఈరోజు శ్వేతపత్రాన్ని ప్రవేశ పెట్టాము తప్ప ఎవరి మీదో మాకు ఎటువంటి ఇబ్బంది లేదు, బాధ లేదు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో నేనింకో విషయం కూడా చెపుతాను. 2013-14 సంవత్సరం నుంచి ఇప్పటివరకు చాలా పనులు శాంక్షను చేశారు. ఎన్ని చేశారంటే ఇప్పటి వరకు వాళ్ళు చేసిన అగ్రిమెంట్లు 39,175 అగ్రిమెంట్లు చేశారు. దీనికి టెక్నికల్ శాంక్షను అమౌంట్ 3,49,843 కోట్ల రూపాయలు. ఖర్చు పెట్టింది 1,89,903 కోట్లు. శాంక్షను చేసిన పనులకు రూ.1,59,940 కోట్లు బ్యాలెన్సు ఉంది. అంటే ఇన్ని పనులు పేపర్లమీద అగ్రిమెంట్లు చేశారు అక్కడ పడేశారు, బిల్లులకు డబ్బులు మాత్రం ఇవ్వలేదు. పరిశ్రమలు పెట్టలేదు, ప్రాజెక్టులు తీసుకురాలేదు, పోనీ చిన్న చిన్న పనులకైనా ఏమైనా డబ్బులు ఇచ్చారా అంటే అదీ లేదు. ఇవి కూడా కోట్ల రూపాయలలో బ్యాలెన్సు పెట్టారు. దాదాపు 10,000 కోట్ల రూపాయలు డైరెక్టర్ ఆఫ్ వర్క్స్‌లో బ్యాలెన్సు పెట్టారు. పోనీ ఏమైనా క్లియర్ చేసి వెళ్ళారా అంటే అదీ లేదు. మరి 10 సంవత్సరాల బడ్జెట్‌లో దేని కోసంఖర్చు పెట్టారు డబ్బులు., ఏమీ కనిపించడం లేదుగా? ఇది రాష్ట్ర పరిస్థితి.

ఈరోజు రుణభారం 34% పెరిగింది, it is not a small amount. 2014-15 సంవత్సరంలో ఈ రాష్ట్రం ఏర్పడినపుడు ఆనాటి రుణభారం కేవలం 14% మాత్రమే ఉండేది. ఈరోజుకి అంటే కేవలం 10 సంవత్సరాలలో 2023-24 సంవత్సరం నాటికి 34శాతానికి పెరిగింది. ఇది ఎవరు తీర్చాలి? పోనీ మీరు ఆస్తులు సృష్టించి అందులో నుంచి ఆదాయం వస్తూ ఉంటే ఆ సంపదను మేము అప్పులు కట్టడానికి వాడుకునేవాళ్లం. మరి ఎక్కడా ఆస్తులు సృష్టించబడలేదే? ఆదాయం రావడం లేదు. మరి ఈ అప్పులు ఏడ నుంచి కట్టాలో తెలియాలి కదా! అందుకే ఈ శ్వేతపత్రం అధ్యక్షా.

అధ్యక్షా ఈ రుణభారం ఇంత పెరగడానికి కారణం, ఇంత విపరీతంగా పెరగడానికి కారణం .. ప్రభుత్వం నుంచి

అప్పులు తీసుకుంటే, ఎంతోకొంత ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్‌లో ఉన్నప్పుడు వడ్డీ కొంత తక్కువలోనే ఆరు పర్సెంటో ఏడు పర్సెంటో ఇచ్చే పరిస్థితి ఉంటుంది. మీరు కార్పోరేషన్లు పెట్టి గ్యారంటీలు పెట్టి అప్పులు తీసుకోబట్టి వడ్డీ రేటు విపరీతంగా పెరిగింది. అంటే ఎవరైనా నిజంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచన ఉన్నట్టి వాళ్ళు వడ్డీ రేటు ఎక్కడ తక్కువగా దొరుకుతుందో అక్కడ నుంచి తీసుకువచ్చి పనులు పూర్తి చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారు తప్ప ఎంత దొరికినా పరవాలేదు అప్పు నడిపించేద్దాం అనే పరిస్థితిలో మీరు తీసుకువచ్చారు కాబట్టి 90% రుణాలు పొందిన మొదటి ఐదు కార్పోరేషన్లు సగటు వడ్డీ రేటు 8.93% నుండి 10.49% ఉంది. ఇది బహిరంగ మార్కెట్ రుణాల సగటు వడ్డీ రేటు 7.63 శాతంతో పోల్చినపుడు ఇది చాలా ఎక్కువ. ఇంత ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం ఏముంది?

శ్రీ టి. హరీష్‌రావు :- అవసరమేముందో మీకు తెలుస్తది ఇప్పుడు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సరే. మీరు చేసిన ఈ దురాగతాలని కనుక్కుని బాగుచేయడానికి నిజంగానే మాకు రేపు తెలుస్తది. మీరు చేసినటువంటి ఈ కార్యక్రమాలని కనుక్కోవలాంటే నిజంగా మాకు ఇబ్బందే. మేమేమీ కాదనడంలేదు. మామూలుగా రాష్ట్రం ఉండుంటే 2014 సంవత్సరంలో ఈ రాష్ట్రం మా చేతుల్లో పడివుంటే అద్భుతంగా భూతల స్వర్గంగా మారేది. అప్పుల కుప్పగా రుణ ఊబిలోకి కూరుకుని పోయి డెట్ ట్రాప్‌లోకి ఈ రాష్ట్రాన్ని తీసుకుపోయి ఇటు ఉద్యోగాలు లేక, అటు పరిశ్రమలు రాక, నీటిపారుదల లేక ఏమీ లేక జనం అల్లాడిపోతూ ఈ రకమైన బాధల్లో ఉండేవారు కాదు అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు:- కాంగ్రెస్ వచ్చింది కదా, ఇప్పుడు అన్నీ వచ్చేస్తాయి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అన్నీ వస్తాయి. మేము అన్నీ బాధలు, కష్టాలు తెలిసినటువంటి వ్యక్తులు గానే ముందు ప్రజలందరికీ ఈ వాస్తవ పరిస్థితులు తెలియ చెప్పి ..

శ్రీ టి. హరీష్ రావు:- ఫ్రీడం వచ్చింది. కడియం శ్రీహరి గారికి ఫ్రీడం వచ్చింది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- ఒక్క కడియం శ్రీహరి గారికేం ఖర్మ, ఈ రాష్ట్రంలోని నాలుగు కోట్ల మందికి ఫ్రీడం వచ్చింది.

7.00 సా.

అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలకు ఇవ్వాళ స్వేచ్ఛ లభించింది. నేను అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు పాదయాత్ర చేశాను. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడికి వెళ్లినా, ప్రజలు నాకు ముందుగా చెప్పిన విషయం ఏమిటంటే ఎన్ని సమస్యలున్నా పర్లేదు సార్, మాకు మాట్లాడదామంటే భయమవుతున్నది. ఏందంటే, స్వేచ్ఛ లేదు సార్ అన్నారు వాళ్లు. ఉద్యోగం రాలేదని అడుగుదామంటే ఏ కేసు పెడతారోనని భయం, నా భూమి రెవెన్యూ రికార్డుల్లోకి సరిగా ఎక్కట్లేదు అంటే ధరణిలో కటింగ్ పెడతారని భయం, ఇంకా ఏదన్నా చెబుదామంటే పెన్షన్ కటింగ్ పెడతారని భయం. ఇంకా ఏదన్నా చెబుదామంటే పోలీసు కేసు పెట్టి, పరిక్షకు పనికిరాకుండా చేస్తారని భయం. అంతా భయం, భయం, భయంగా రాష్ట్రవ్యాప్తంగా ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు నడిచిన పరిస్థితి ఉందని, వాళ్లు నాతో ఒకటే చెప్పారు. మేము ఎన్ని సమస్యలైనా భరించడానికైనా సిద్ధమే, కాని తెలంగాణ ప్రజలుగా మేము కోరుకునేది ఏమిటంటే మాకు నచ్చినట్లుగా మేము మాట్లాడతాము. నిర్భయంగా, స్వేచ్ఛగా మా భావ ప్రకటన చేసుకుంటాం. అది మా తెలంగాణాకు ఉన్న సాంప్రదాయం, సంస్కృతి. ఈరోజు దాన్ని కోల్పోయాం, దాన్ని తిరిగి పొందటం కోసం ఏ స్థాయికైనా పోరాడదాం సార్, మిగతా సమస్యల పరిష్కారం తరవాత చూసుకుందాం, రాష్ట్రం వస్తే అన్నీ వస్తాయి, ముందు స్వతంత్రం రావాలని చెప్పి ప్రతి ఒక్కళ్లూ చెప్పారు. చెప్పినట్లుగానే మొన్న సాధారణ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు ఈ రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారు. స్వతంత్రాన్ని కోరుకున్నారు. స్వతంత్రం తెచ్చుకున్నారు.

అందుకే ఈరోజు మాజీ ఉపముఖ్యమంత్రి పెద్దలు కడియం శ్రీహరిగారితో పాటు రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మందికి ఇవ్వాళ స్వాతంత్రం వచ్చింది. చివరికి బిఆర్ఎస్ పార్టీలో ఉన్న శాసన సభ్యులకి, మాజీ మంత్రులకి కూడా పూర్తి స్వేచ్ఛ వచ్చింది. గత పదేళ్లలో మనం ఎప్పుడైనా ఇట్లా నవ్వుకుంటూ, ఈ సభలో సహేతుకంగ, నిర్భయంగా చర్చించుకున్నామా? ఉన్నామా అధ్యక్షా? ఎప్పుడూ లేదు కదా? (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీరు హ్యాపీగా ఉండండి సార్, మీకేం ఇబ్బంది లేదు. మీకు స్వేచ్ఛను ప్రసాదించాము. మీరు స్వేచ్ఛగా, బ్రహ్మాండంగా ఈ ఇందిరమ్మ రాజ్యంలో స్వేచ్ఛగా, హాయిగా బతకొచ్చు. ఎవరు ఏది కావాలంటే అది మాట్లాడొచ్చు. మొన్ననే మా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కు కూడా ఉండాలి. ఒకవేళ ఆ ప్రశ్నించే హక్కు ఈ సభలో దొరక్కపోతే, నిరసన తెలిపే హక్కు కూడా ప్రతిపక్షాలకి ఉండాలి. ఆ నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా మీరు చేశారు. కాని మేము మాత్రం అన్నీ తెరిచిపెడుతున్నాం, ప్రతిపక్షాల వాళ్లు స్వతంత్రంగా చెప్పుకోవచ్చు, అవసరమైతే నిరసన తెలియజేయడం కోసం మీరు బంద్ చేసినటువంటి ప్రదేశాన్ని ఓపెన్ చేసి, ప్రశాంతంగా నిరసన తెలియజేసే అవకాశం కూడా కల్పించాము. అందుకే మీరు స్వేచ్ఛగా పొద్దున పోడియం దాకా రాగలిగారు. అంటే మీకు స్వేచ్ఛని ప్రసాదించామనే కదా?

శ్రీ కడియం శ్రీహరి(మైకు లేకుండా) :- ముందుంది ముసళ్ల పండగ..

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- మేము ఇది పండగ అనుకోవడం లేదు అధ్యక్షా. ఇదొక బాధ్యతగా భావిస్తున్నాము. చాలా బాధ్యత ఉందని భావిస్తున్నాము. మా వెన్నులో భయం పెట్టుకుని మాట్లాడుతున్నాము. మేము అందించే పాలన కూడా మా వెన్నులో భయం పెట్టుకొని, ప్రజలకు జవాబుదారితనంగా ఉంటూ, వాళ్లు కోరుకుంటున్నట్లు ఇందిరమ్మ రాజ్యం అందించడం కోసమే ఉన్నాం తప్ప, మేము ఇదేదో పండగనో, ఉత్సవాలనో, మాకు అధికారం వచ్చిందనో, కిరీటాలు వచ్చాయనో అనుకోవట్లేదు, మాకిది కొత్త కూడా కాదు. ఇక్కడున్న వాళ్లు చాలామంది సీనియర్ శాసన సభ్యులే. మేము ఇచ్చిన శ్వేత పత్రాన్ని పూర్తిగా అధ్యయనం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ప్రతి పేజీ విలువైందే. సరే, సభ్యులు శ్రీ హరీష్‌రావు గారు మాట్లాడుతూ దీనిలో తప్పుల తడకలున్నాయని చెప్పారు. తప్పుల తడకలేం లేవు హరీష్‌రావు గారూ, కాకపోతే మీకెవరో తప్పుడు ఇన్ఫర్మేషన్ ఇచ్చినట్లుంది. దాన్ని సరిచేసుకోవలసిందిగా కోరుతూ, ఉదాహరణకి మీరు కర్నాటక బడ్జెట్‌కి సంబంధించి మాట్లాడుతూ ఎస్టిమేటెడ్ బడ్జెట్‌కి, యాక్చువల్ బడ్జెట్‌కి చాలా తేడా ఉంది, నేను కాగ్ రిపోర్ట్‌లోనో, ఎక్కడో చూశాను అని చెప్పారు.

2021–22 సంవత్సరానికి సంబంధించి కర్నాటక రాష్ట్ర బడ్జెట్‌కి సంబంధించిన కాపీనే నేను తెప్పించాను. మన శ్వేత పత్రంలో మేము అందులో ఉన్న వివరాలే చూపించాము. కన్నడ భాషలో కూడా ఉంది. 2021–22 సంవత్సరానికి గాను రూ. 2,31,642.14 కోట్లు అని చాలా స్పష్టంగా బడ్జెట్ ఎస్టిమేట్స్ రాసి ఉంది. కావాలంటే వారికి ఈ కాపీని నేను పంపిస్తాను. (సంబంధిత పేపర్‌ను కార్యదర్శిగారి ద్వారా పంపించడం జరిగింది) అలాగే గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు మరికొన్ని విషయాలు చెప్పారు. వారు కాగ్ రిపోర్టు గురించి చెప్పారు, నేను బడ్జెట్ పుస్తకం చూసి, యాక్చువల్స్ చెప్పాను. మరొక విషయం వారు చెబుతూ, మీరు రెవెన్యూ రిసీట్స్‌తోనే పోల్చారు, జిఎస్‌డిపితో పోల్చలేదు, ఇది తప్పు కదా అన్నారు. టేబుల్ నెంబర్ 8. అధ్యక్షా, FRBM లిమిట్ దాటుతున్నారని చెబుతూ, వారు ఇందులో అన్నీ తప్పుల తడకలు ఉన్నాయని కర్నాటక బడ్జెట్‌కి సంబంధించి ఒకటి ఉదహరించారు. రెండవది టేబుల్ నెంబర్ 8 గురించి చెప్పారు. రెవెన్యూతో పాటు, జిఎస్‌డిపికి సంబంధించిన నిష్పత్తి టేబుల్ నెంబర్ 8లో ఉంది. దయచేసి వారు శ్వేత పత్రంలోని టేబుల్ నెంబర్ 8 చూసినట్లయితే అర్థమవుతుంది.

అధ్యక్షా, 2022-23 revised estimatesలో 26.8, 2023-24 బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో FRBM లిమిట్ ఎంత దాటిందంటే రూ. 3,89,673 కోట్లు ఇది డైరెక్టుగా రాష్ట్రప్రభుత్వం తీసుకున్న అప్పు. ఆ అప్పుల్లోనే 27.8 శాతం. అలాగే 2021-22 రూ.3,14,853 కోట్లు, దాంట్లో 27.9 శాతం. అంటే 25 శాతం FRBM లిమిట్ దాటారు. అట్లాగే 2020-21లో రూ. 2,71,259 కోట్ల outstading debt ఉంది. అందులో 28.3 శాతం. ఇది కేవలం బడ్జెట్ ద్వారా వాళ్లు తీసుకున్న అప్పులు అధ్యక్షా.

7.10 రా. బడ్జెట్ కాకుండా వారు కార్పోరేషన్లు పెట్టి, ఆ కార్పోరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు కూడా లెక్కవేసుకోవాలసిందేనని చెప్పి ఇప్పుడే నేను మీకు చెప్పాను. కాళేశ్వరం కానీ, మిషన్ భగీరథ కానీ, ఇతర సీతారామాకు సంబంధించి కానీ మిగతా ప్రాజెక్టులకు కార్పోరేషన్లు ఏవేవి పెట్టి లోన్లు తీసుకొచ్చారో ఆ లోన్లు కట్టడానికి వాటి దగ్గర అంతిమంగా కట్టాల్సింది ప్రభుత్వమే కాబట్టి తప్పకుండా ప్రభుత్వం క్రింద వచ్చిన అప్పులగానే పరిగణించాలని మేము చెప్పాము, కేంద్రప్రభుత్వం కూడా వారికి చెప్పింది. ఇప్పుడు కూడా మళ్లీ చెబుతున్నాము. బడ్జెట్ ద్వారా తీసుకున్న వాటితోనే 27శాతం దాటింది. ఇక అవి కూడా కలిపితే రాష్ట్రంలో 17ఎస్‌పివిలు మరియు సంస్థలు బడ్జెటేతర రుణాల ద్వారా ఒక లక్షా ఎనభై అయిదు వేల ఇరవై తొమ్మిది కోట్ల రూపాయల మొత్తాన్ని సేకరించాయి. ఇది రాష్ట్రంతోనే చెల్లించబడుతున్నాయి. కావున ఇది రాష్ట్రం యొక్క రుణభారంగానే భావించబడుతుంది. ఒక లక్షా ఇరవై ఏడు వేల ఇరవై ఎనిమిది కోట్ల రూపాయల కేటగిరిలో బకాయిలు, తీసుకున్న ఒక లక్షా ఎనభై అయిదు వేల ఇరవై తొమ్మిది కోట్ల రూపాయలు వీటన్నింటిని కూడా మనం వాటితోనే కలిపి లెక్కలుగానే చూస్తే ఇంకా మిగతా కార్పోరేషన్లు కూడా కలిపి చూస్తే టేబుల్ నెం.9లో వారు ఇందాక మాట్లాడారని, ఆ సమాచారం కూడా వారికి ఇచ్చాము. కానీ దానికంటే ముందే శ్వేతపత్రంలో ఉంది. మీరు అది బహుశా చూసి ఉండరు. టేబుల్ నెం.9లో ఎఫ్ఆర్‌బిఎమ్ లోన్స్ అంటే బడ్జెట్ ద్వారా తీసుకున్న లిమిట్స్‌లో తీసుకున్న లోన్‌లు వారు చెప్పేవి, 2023-24బడ్జెట్ ఎస్టిమేషన్స్ ప్రకారం మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై మూడు కోట్ల రూపాయలు. Government guaranteed loans raised by SPVs అంటే కార్పోరేషన్లు but are serviced by Government. అంటే ప్రభుత్వం ద్వారా కట్టేవి ఒక లక్షా ఇరవై ఏడు వేల రెండు వందల ఎనిమిది కోట్ల రూపాయలు. మిగతా ఎస్‌పివి తొంబై అయిదు వేల నాలుగు వందల అరవై రెండు కోట్ల రూపాయలు అవి కొన్ని కార్పోరేషన్లు, అలాగే non-guaranteed కాని కార్పోరేషన్లు తీసుకున్నా అవి కూడా ఆ కార్పోరేషన్లు కూడా ప్రభుత్వానివే. కాబట్టి అవి కూడా వాళ్లు కడుతున్నప్పటికీ అవి ప్రభుత్వానివే. Ownership is of the Government. వాళ్లవి యాభై తొమ్మిది వేల నాలుగు వందల పద్నాలుగు కోట్ల రూపాయలు. అంటే ఇవన్నీ కలిపితే ఈ రాష్ట్రం 2014 నుంచి 2015 వరకు మొత్తం 70 సంవత్సరాలలో 70వేల కోట్ల రూపాయల అప్పు ఉంటే ఈ పది సంవత్సరాలలో వీళ్లు చేసిన అప్పు రూ.6,71,757కోట్లు ఈ రాష్ట్రం మీద రుణభారంగా ఉన్నది. ఇది ఎక్కడి అన్యాయం. దీన్ని కరెక్ట్‌గా లెక్కవేస్తే ఇది దాదాపు రమారమి ఏడు లక్షల కోట్ల రూపాయలు. చాలా మంది ఐదు లక్షల కోట్ల రూపాయలనుకుంటున్నారు. కాదు, దాదాపు ఏడు లక్షల కోట్ల రూపాయల వరకు అప్పు ఈ రోజు రాష్ట్రం మీద ఉన్నది. ఈ ఏడు లక్షల కోట్ల రూపాయల సరిగ్గా మనం లెక్కవేస్తే ఒక కుటుంబానికి ప్రతి కుటుంబంపైన ఏడు లక్షల అప్పు పడుతుంది. వీళ్లేదో మొన్న తలసరి ఆదాయం బాగా పెరిగిందని చెప్పారు. ఆ విషయం కూడా చెబుతాను. ప్రతి కుటుంబంపైన ఈరోజు ఉన్న ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును ఈ రాష్ట్రంలో ఉన్న కుటుంబాలపైన లెక్కిస్తే ఒక్క కుటుంబంపైన ఏడు లక్షల కోట్లను లెక్కవేస్తే.....

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇది చాలా బాధాకరమైనది. ఈ అప్పుల సంగతి రాష్ట్ర ప్రజలకు తెలియకుండా ఆ కార్పోరేషన్ పేరు మీద, ఈ కార్పోరేషన్ పేరు మీద ముసుగు వేసి ఇది ఎవరికి

తెలియకుండా దాచిపెడితే దాగదు కదా. ఆర్‌బిఐ ఊరుకోదు కదా. వాళ్లు డైరెక్ట్ చేసుకుంటూ పోతుంటారు కదా. అలా డైరెక్ట్ చేసుకుంటూ పోతున్నారు కాబట్టే నేడు తప్పనిసరి పరిస్థితుల్లో డీజిల్‌కు, పెట్రోల్‌కు కూడా ఓ.డి. తెచ్చుకోవాల్సి వచ్చింది. డీజిల్‌కు, పెట్రోల్‌కు, జీతాలకు కూడా ఓ.డి తెచ్చుకునే పరిస్థితి రావటం నిజంగా బాధాకరం. ఇటువంటి ఈ రాష్ట్రాన్ని .....

(బిఆర్‌ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు తరువాత మాట్లాడండి. నేను శ్వేతపత్రం మీద అన్ని మాట్లాడిన తర్వాత తప్పకుండా మీకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాను. హరీష్‌రావుగారు శ్వేతపత్రంను సభలో ప్రవేశపెట్టినప్పుడు ఇప్పుడిస్తే ఎలా, ఎప్పుడు చదువుకోవాలి, ఎప్పుడు చెప్పాలన్నారు. అలాగే అక్బర్‌గారు, కూనంనేని సాంబశివరావుగారు కూడా అన్నారు. వాళ్లకు తెలియదు కాబట్టి వాళ్లిద్దరు అంటే అర్థమున్నది. గత పది సంవత్సరాల నుంచి మొత్తం లెక్కలు అప్పులు ఇవన్నీ చేసింది వారే కదా. వారికి ఇందులో తెలియనిదేముంది? వారు చేసిందే నేను ఈ రోజు పుస్తకం రూపంలో పెట్టాను. ఇక ఆయన చదువుకోవాల్సిన అవసరం లేదు, వారికి అన్నీ సంపూర్ణంగా తెలుసు. ఇందులో ఏ ఒక్కటి తెలియకుండా లేదు. కాకపోతే ఇన్నిరోజులు వారికి స్వతంత్ర్యం లేదు కాబట్టి చెప్పలేదు. ఈరోజు స్వతంత్ర్యం వచ్చింది కాబట్టి నాతో అంగీకరిస్తారని నేను భావిస్తున్నాను. వారు మరో విషయం కూడా చెప్పారు. అందుకే నేను ఏమంటున్నానంటే సరే ఇన్ని లక్షల కోట్ల రూపాయల అప్పు, ఓ.డి.లు, రుణభారం.. మన ముందు ఎన్నో కలలు కంటున్న యువత, ఇండ్లు లేని పేదవాళ్లు, ఉద్యోగాలు రానివాళ్లు, పంటలు బాగా పండించుకోవాలి, నీళ్లు బాగా రావాలని కోరుకునే రైతాంగ సోదరులు, వారి జీవితాలల్లో ఇండిపెండెంట్‌గా ఎదిగి ఆత్మగౌరవంతో బ్రతకాలనుకుంటున్న మహిళాసోదరీమణులు ఇలా అనేక రకాలైన వర్గాలు దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు అనేక మంది ఈరోజు మా రాష్ట్రం మాకు వచ్చింది. ఈ సంపదంతా మాకే పంచబడుతుంది, మా జీవితాలల్లో మార్పు వస్తుంది, వెలుగు నిండుతుందని అందరూ పదేళ్ల నుంచి ఎదురుచూస్తూ వచ్చి అలసిపోయి ఈరోజు నీడను తీసుకొని మాకు అప్పజెప్పారు. ఈ అప్పజెప్పిన క్రమంలో రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితిని ఈ సభలో ఉన్నవారికి మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు వాస్తవ పరిస్థితులన్నీ తెలియజెప్పుతాము. మనం ఎన్నో కలలు, కోరికలతో ఈ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. మీ కలలు కోరికలు నెరవేర్చడానికి మాకు ఒక బాధ్యత అప్పజెప్పారు. ఆ బాధ్యతను ఇన్ని ఇబ్బందులున్నప్పటికీ, ఇంత రుణభారం ఉన్నప్పటికీ, మోయలేని ఓ.డి. భారం ఉన్నప్పటికీ ఈ రాష్ట్రప్రజల కలలు, ఆశలు, కోరికలు నెరవేర్చడం కోసం మేము అంకితభావంతో వారి ఆశలు నెరవేర్చడం కోసం ప్రయత్నం చేస్తాము. గతంలో మేము ఏ రకంగా సంక్షేమంతోపాటు అభివృద్ధి కూడా కావాలి. అభివృద్ధితో వచ్చే సంపదను పంచే కార్యక్రమంలో సంక్షేమ కార్యక్రమాలు వీటన్నింటిని మేలవించి, ఈ ప్రజల ఆంకాక్షలను నెరవేర్చడం కోసం పాలన అందించాలనే అంకిత భావంతో ముందుకు పోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీ ద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాము. ఈ తెలియజేసే క్రమంలో మాకు కొన్ని వాస్తవాలు చెప్పేటప్పుడు కొంత బాధగా కూడా ఉన్నది. అయినప్పటికీ తప్పనిసరి పరిస్థితులల్లో చెప్పాల్సిన అవసరం వచ్చింది.

కాళేశ్వరంతోపాటు మరొక్కటి మనకు అక్కడక్కడ బాగా చెప్పే పథకం మిషన్‌భగీరథ. అసలు ఈ రాష్ట్రంలో అంతకు ముందు ఎవ్వరూ మంచినీళ్లు తాగనట్టు, ఎక్కడా ఆర్‌డబ్ల్యుఎస్ పథకాలు లేనట్టు మొత్తం వాళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో ప్రజలు మంచి నీళ్లు తాగుతున్నట్లుగా, దానికి రూ.50వేల కోట్లు ఉందని, ఆ తర్వాత రూ.42వేల కోట్లని రకరకాలుగా చెప్పి పెద్దమొత్తంలో ఖర్చు పెట్టి కాళేశ్వరం తర్వాత బాగా చూపించిన పథకం. నేను ప్రత్యక్షంగా చూశాను. కాళేశ్వరం ఏ రకంగా అయితే కుంగిపోయిందో పనికిరాకుండా పోతున్నదో, అది ఒక పెద్దభారంగా మారబోతున్నదో, మిషన్ భగీరథ కూడా ఎక్కడో అడవుల్లో ఉన్న గోండు గూడాలల్లో కూడా చూశాను. పైపులు వేశారు, ట్యాంకులు కట్టారు కానీ నీళ్లు మాత్రం పోవడం లేదు.

లక్షా ఇరవై ఎనిమిది వేల కిలోమీటర్లు పైబడి పైపులైన్లు వేశారు కానీ నీళ్లు మాత్రం వెళ్లవు. నేను ఉదాహరణకు మీకు ఒక ఫోటోను చూపిస్తాను. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) నేను చాలా ఊర్లు చూసినవి ఉన్నాయి కానీ, ఒకటే ఉదాహరణ చెబుతాను. ఖానాపూర్ నియోజకవర్గం అక్కడ మా శాసనసభ్యుడు బొజ్జుగారిని అక్కడున్న గోండు స్నేహితులు, గిరిజనులందరూ కలిసి పెద్దఎత్తున మంచి భారీ మెజారిటీతో గెలిపించి పంపించారు. ఖానాపూర్ నియోజకవర్గం, ఇంద్రవెల్లి మండలం, దస్నాపూర్ గూడె గ్రామంలో వారు మిషన్‌భగీరథ 42వేల కోట్ల రూపాయలతో కట్టించామన్నారు కదా, ఆ ఊరిలో దూరంగా ఉన్న ట్యాంక్‌ను చూపించారు. కానీ నీళ్లు రావు. ఎంతో దూరం ఊరి బయట ఒక కిలోమీటర్లు దాక నడిచివచ్చి ఇక్కడ చూపిస్తున్న బావిలో నీళ్లు చేదుకొని ఈ నీళ్లను తీసుకొనిపోతున్నామని చూపించారు. This is what Mission Bhagiratha.

7.20 రా. ఇది ఒక ఊరు సమస్య కాదు అన్ని గ్రామాలలో ఉన్నది. ఈ బావులు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ITDAల ద్వారా త్రవ్వించినవి. ఇలా చూసుకుంటే వస్తే చాలా ఉన్నాయి. బహుశా బెల్లంపల్లి అనుకుంటా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పెద్ద ట్యాంకు కట్టారు, దానికైనా నీళ్ల కనెక్షన్ ఇచ్చారా అంటే అదీ ఇవ్వలేదు అధ్యక్షా. గ్రామాలలోనే కాదు బెల్లంపల్లి హెడ్‌క్వార్టర్‌లో కూడా. ఇట్లా మిషన్ భగీరథ పరిస్థితి ఉంది. అందుకే మిషన్ భగీరథ మీద సమగ్రమైన విచారణ జరిపించాలని మీ ద్వారా నేను కోరుతున్నాను. ఇంతకుముందు హరీశ్‌రావు గారు మాట్లాడుతూ, శ్వేతపత్రం తప్పుల తడక, కర్ణాటకకు సంబంధమే లేదని చెప్పారు. దానికి సంబంధించిన వాస్తవ గణంకాల కాగితాన్ని వారికి పంపించాను. వారు ఇంకొక మాట అన్నారు. చాలా బాధ అనిపించింది. సరే, నేను ఫస్ట్ టైమ్ మంత్రి అయ్యాను. కాంగ్రెస్ పార్టీ నన్ను డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గా నియమించింది. ఆర్థిక శాఖను కూడా నాకు అప్పగించారు. సరే, ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పజెప్పారు కదా అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంబంధించి సమగ్రమైన సమాచారాన్ని బాగా కసరత్తు చేసి వాస్తవ విషయాలు మాత్రమే సభకు, ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని అనుకున్నాను. ఎంత కసరత్తు చేసినా గాని ఆర్థిక శాఖకు సంబంధించిన అధికారులతో కూర్చోక పోతే, అంత తొందరగా సమాచారం బయటకు వచ్చేటట్లు లేదు. తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా వాళ్లతో పని చేసిన అధికారులతో కూర్చొని మేము శ్వేతపత్రాన్ని తయారు చేయడం జరిగింది. హరీశ్‌రావు గారు ఒక మాట అన్నారు. తెలంగాణ అధికారుల మీద నమ్మకం లేక ఎక్కడో ఆంధ్రాకు సంబంధించిన అధికారులతో మాట్లాడి శ్వేతపత్రాన్ని తయారు చేసినట్లుగా ఉందని అన్నారు. వారి పేర్లు కూడా చెబుతామన్నారు కాని నేను అడగదలచుకోలేదు. ఎందుకంటే, వారి మీద నాకు గౌరవముంది.

అధ్యక్షా, నేను ఒక క్వశ్చన్ అడగదలచుకున్నాను. మాకు తెలంగాణ ప్రజల మీద, అధికారుల మీద సంపూర్ణమైన నమ్మకముంది. సరే, ప్రభుత్వ విధుల నిర్వహణలో బాధ్యతగా మీ దగ్గర పని చేసి ఉండవచ్చు. కాని వాళ్ల పాత్ర పోషించేటప్పుడు ఎవరు అధికారంలో ఉంటే వారి దగ్గర నిబద్ధతతో పని చేసే అధికారులుగానే మేము చూస్తాం తప్ప వేరే రకంగా, మీలాగా చూడము, లేదా వాళ్లని కాదని ఇంకొకరిని తీసుకురాం. తెలంగాణలో ఎవరూ దొరకనట్లు ఆంధ్రా క్యాడర్‌కి సంబంధించిన ఐఏఎస్ అధికారులను తీసుకువచ్చి, చాలా సంవత్సరాలు అత్యున్నతమైన సి.ఎస్., డి.జి.పి. పోస్టులలో కూర్చో పెట్టుకుని మీరు పాలన చేశారు. తెలంగాణ అధికారుల మీద మీకు నమ్మకం లేదు.

(షేమ్.. షేమ్.. అంటూ అధికార పార్టీ సభ్యులు నినదించారు.)

మీరు చేసినట్లే మేము చేస్తామని అనుకుంటే తప్పు కదా. ఎవరో రిటైర్డ్ అధికారులను తీసుకువచ్చి ఈ శ్వేతపత్రాన్ని వ్రాయించారన్నారు. కావాలంటే వారి పేర్లతో సహా చెబుతామన్నారు. రిటైర్డ్ అధికారుల దాకా పోవలసిన అవసరం లేదు మాకు. ఇక్కడ సర్వీసులో ఉన్న అధికారులు

నిష్ణాతులే. వాళ్లే తయారు చేసి ఇచ్చారు. మీకు ఆ అవసరముంది. మీరు దశాబ్దకాలం పైబడి దాటిపోయిన రిటైర్డ్ అధికారులను హెచ్‌ఓడిలుగా పెట్టుకొని మీ పాలనలో వాళ్లను ముందు పెట్టి, సర్వీసులో పని చేసే అధికారులను పక్కన పెట్టారు. మీలాగ చేస్తామని మీరు ఊహించుకుంటే ఎట్లా? కరెక్టు కాదు కదా. తప్పు అది. మీరు మమ్మల్ని ఏమైనా అనాలనుకుంటే అనండి గాని తెలంగాణ అధికారులను అవమానపరిచే విధంగా ఇటువంటి blatant statements ఇవ్వొద్దని, సీనియర్ సభ్యులైన మాజీ ఆర్థిక శాఖ మాత్యులు హరీష్‌రావు గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక మాట కూడా వారు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 41 శాతం ఎట్లా లెక్క తీశారని అంటే, మీరు చెప్పిందే కరెక్టు 41 శాతం కాదు, 31 శాతమని చెప్పాను. ఇంకొక మాట చెప్పారు, అది కూడా కొద్దిగా బాధ అనిపించింది. మీరు వాస్తవాలు చెప్పకుండా మమ్మల్ని బ్లేమ్ చేయడం కోసమే శ్వేత పత్రాన్ని పెట్టారు, ఇది కరెక్టు కాదు కదా అన్నారు. మేము శ్వేత పత్రంలో చూపించిన ఏ ఒక్క లెక్క ఇక్కడ కూర్చున్న వాళ్లెవ్వరూ రాసింది కాదు, మా సహచర మంత్రులు గాని, మా సభ్యులు గాని ఎవరూ రాసింది కాదు, పదేళ్లుగా మీరు ప్రవేశపెట్టిన బడ్జెటు పుస్తకాల రికార్డుల నుంచి తీసినటువంటి అంకెలు, వాస్తవాలే ఈరోజు మేము ఇక్కడ మాట్లాడుతున్నాం. మీరు ప్రవేశపెట్టిన బడ్జెటులో estimates, actuals, revised debts కు సంబంధించిన సమాచారాన్ని ఆర్‌బిఐ దగ్గర తీసుకున్నాం, కాగ్ దగ్గర సమాచారాన్ని తీసుకున్నాం అంతే తప్ప, మాకు మేము సొంతంగా ఒక్క పదం గాని, ఒక్క అంకె గాని ఇందులో రాసింది లేదు. దయచేసి మేము మిమ్మల్ని బ్లేమ్ చేయడానికో, లేకపోతే తప్పు పట్టడానికో చెప్పినటువంటి సంఖ్య కాదు, అంకెలు కాదు. కేవలం ఈరోజు రాష్ట్రంలో ఉన్న వాస్తవ పరిస్థితులేంటి, మనం ఎక్కడున్నాం, ఎక్కడి నుంచి మన ప్రయాణాన్ని మళ్లీ మొదలు పెట్టాం, ఈ ప్రయాణాన్ని మొదలు పెట్టే క్రమంలో ఈ రాష్ట్ర ప్రజలు ఆకాంక్షలేంటి, వాళ్ల ఆలోచనలేంటి, వాటిని ఏ విధంగా మనం ప్లాన్ చేసుకొని ముందుకు పోవాలి, దానికి సంబంధించి మాతో పాటు మిమ్మల్ని కూడా సహకరించవలసిందిగా కోరడం కోసం శ్వేత పత్రాన్ని పెట్టాం తప్ప, మిమ్మల్ని ఏదో తప్పు పట్టడానికి పెట్టామని మీరు అనుకుంటే తప్పు. మీరు చేసిన ఆర్థిక అరాచకత్వం ఈ బడ్జెటులో అంత, ఇంతగా లేదు. ఇది మామూలుగా లేదు అధ్యక్షా. ఎంత ఆర్థిక అరాచకత్వం లేకపోతే ఇవ్వాళ అప్పు కట్టడానికి కూడా అప్పు తీసుకువచ్చే పరిస్థితికి ఈ రాష్ట్రం ఎట్లా భరిస్తుందో దీని ద్వారా మనకు అర్థమవుతుంది.

మిత్రులు అక్బరుద్దీన్ గారు కూడా కొన్ని అంశాలు లేవనెత్తారు. కాగ్ రిపోర్టుకి, మిగతా అకౌంట్స్‌కి, శాలరీస్, పెన్షన్స్‌కి సంబంధించి కూడా కొంత తేడా ఉందన్నారు. దానికి సంబంధించి కూడా కొంత సమాచారం కాగితాలతో సహా తీసుకువచ్చాం. మేము ఇందులో మెన్షన్ చేసింది కరెక్టుగా ఇందులో ఉన్న సమాచారమే. ఇది మేము సొంతంగా తయారు చేసింది వాస్తవమే అధ్యక్షా. కాగ్ రిపోర్టులో 010 head of account లో ఉన్న వాళ్లకు మాత్రమే జీతాలిస్తారు. అంటే ప్రభుత్వం నేరుగా అందులో పని చేసే ఉద్యోగస్తులకు మాత్రమే జీతాలిస్తుంది. వాళ్లని మాత్రమే లెక్కవేసుకుని ఇంతే ఉంది కదా శాలరీస్, మీరు ఎక్కువగా చూపిస్తున్నారని అంటున్నారు. కాని 3 level heads of account లో యూనివర్శిటీస్, ఎయిడెడ్ స్కూళ్లకు సంబంధించి, అట్లాగే కాంట్రాక్టు లెక్చరర్స్, అవుట్ సోర్సింగ్, ఆనరోరియం ఇలా అందరికీ సంబంధించి ఈ 3 level heads of account లో ఉంటుంది. వాటిని కూడా కలుపుకొని శాలరీస్ దాంట్లో చూపించాం. దీనిని గమనించాల్సిందిగా వారిని కోరుతున్నాను. Debt balancing కి సంబంధించి మీరు ఆర్‌బిఐ దగ్గర సమాచారం తీసుకున్నారు, మేము కాగ్‌లో చూసి చెప్పాము అందులో అంత లేదని చెబుతున్నారు. ఈ దేశంలో జనరల్‌గా మిగతా వ్యవస్థలు, సంస్థలు ఉన్నప్పటికీ కూడా RBI is our debt manager. మన అప్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎవరి దగ్గర ఎంత ఉంది, ఏ రాష్ట్రానికి ఎంత ఉంది, ఎంత వరకు OD ఇవ్వొచ్చు, ఎంత

వరకు ways and means ఇవ్వొచ్చు, ఎంత వరకు ఏమి చేయవచ్చు, దీన్ని ఎట్లా బ్యాలెన్స్ చేయాలని మ్యానేజ్ చేసేదే ఆర్‌బిఐ. ఆర్‌బిఐ దగ్గర ఉన్నదే మనం అంతిమంగా లెక్కలుగా తీసుకుంటాం కాబట్టి దీనికి సంబంధించి ఆర్‌బిఐ సోర్స్‌నే తీసుకొని చెప్పాం.

7.30 రా. అధ్యక్షా, ఇవన్నీ కూడా వాస్తవ విషయాలు, వీటిలో ఏదైనా తప్పుడు సమాచారం గానీ, కావాలని చెప్పిన సమాచారం గానీ, గత పాలకులను బ్లేమ్ చేయాలనే ఆలోచన కానీ కాదు. మాకు ఎవ్వరి మీద ఏ కోపం, ద్వేషం గానీ లేవు. రాగద్వేషాలకు అతీతంగా ఇక్కడున్న శాసనసభ్యులందరూ, పెద్దలందరూ, విశాలమైన హృదయంతో రాష్ట్ర ప్రజలందరు మన వాళ్లే వారందరి కోసం మన ఆలోచనతో మనం పని చేయాలనే దృక్పథంతో ముందుకు పోతున్నాము తప్ప వేరే ఏమి లేదు. ప్రతిపక్షాలు మాకు ఉండాలని కోరుకుంటాము, ప్రతిపక్షాలు మాకేమి శత్రువులు కారు, వారిని శత్రువులుగా చూడము. ప్రత్యర్థులుగా మాత్రమే చూస్తాం, ప్రత్యర్థులు వేరు శత్రువులు వేరు. శత్రువులంటే ఏం మాట్లాడినా తప్పుగానే చూస్తారు. ప్రత్యర్థులంటే మీ భావజాలం మీది, మా భావజాలం మాది. మా ఆలోచన విధానం మాది, మీ ఆలోచన విధానం మీది. అంతిమంగా ప్రజలకు మా ఆలోచన విధానం ఇది. మా ఆలోచన.. అందరికీ ఇందిరమ్మ గృహాలు ఇవ్వడం, అందరికి ఉద్యోగాలివ్వడం, రైతులందరికి నీళ్లు ఇవ్వడం, భూములు లేని వారికి భూములివ్వడం, రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ మా ఆరు గ్యారంటీలతో మహాలక్ష్మీ అనే పథకంతో ముందుకు తీసుకుపోవడం, ఈ రాష్ట్రంలో ఉన్నవారందరిని సమగ్ర అభివృద్ధితో ముందుకు నడపడం మాకున్నటువంటి ఆలోచన. ఇన్‌క్లూజివ్ గ్రోత్‌తో అంటే డిస్పారిటీ లేకుండా సమ సమానత్వం కోసం ఒక సామాజిక న్యాయంతో ముందుకు పోయేదే మా ఆలోచన. మా ఆలోచనకు విరుద్ధంగా ఉంటారు కాబట్టే మిమ్మల్ని వ్యతిరేకిస్తాము కానీ వేరే చూడము, ప్రత్యర్థులుగా చూస్తాము తప్ప శత్రువులుగా చూడము. మీరలా అనుకుంటే పొరపాటు, దాన్ని నుంచి మీరు విరమించుకోవాలని కోరుతూ ఈ సభలో ఉన్న వారందరూ ఈ శ్వేతపత్రాన్ని లోతుగా అధ్యయనం చేయాలని, ఇక్కడ నుండి మన రాష్ట్ర ప్రయాణం రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలని ప్రతినబూని ముందుకు నడవాలని మీ ద్వారా ఈ సభలో ఉన్న పెద్దలందరికీ, రాష్ట్ర ప్రజలందరికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర విషయాలు తెలిసిన వారి నుండి మనం నిర్మాణం చేసుకుంటూ ముందుకు పోదామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను జైహింద్!

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు దయచేసి మా క్లారిఫికేషన్ విని సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. ఎందుకంటే మీరు పూర్తిగా సత్యదూరమైన విషయాలు చెప్పి సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. నేను ఏమి నా సొంత కవిత్వం చెప్పడం లేదు, ఫిగర్స్ చెప్పడం లేదు మీరు చెప్పిన బుక్‌లో ఇచ్చిన విషయాలు మాత్రమే చెబుతాను. పేజ్ నెంబర్. 20 టేబుల్ నెంబర్.9లో మీరు ఏమి చెప్పారంటే.. కన్వీనియంట్ గా ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అప్పుగా చెప్పే ప్రయత్నం చేశారు, ఇది పూర్తిగా ఒక సత్యదూరమైన విషయం అధ్యక్షా. మీరు చదవండి, వారు చెప్పిందే చదువుతున్నాను. సీరియల్ నెంబర్ వన్ ఎఫ్‌ఆర్‌బిమ్ లోన్ ఫర్ 2020-22-23 కి మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బైమూడు కోట్ల రూపాయలని చెప్పారు. ఇది ఎప్పటికి మార్చి 2024 నాటికి, వచ్చే మూడు నెలల్లో చేసే అప్పు కూడా ఇందులో కలిపి మొత్తం చెప్పే ప్రయత్నం చేశారు. అదేవిధంగా పాయింట్ నెంబర్ మూడు Government guarantee loans which are raised by SPVs and serviced by them. వాళ్లే కట్టుకుంటారు అది ఎంతంటే 95,462 కోట్ల రూపాయలు. నెంబర్ 4 Non guarantee loans which are raised and serviced by the SPV Corporate Institutions ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వలేదు. అవి వారే కలిపి కట్టుకుంటారని మీరే చెప్పారు, అవి రెండు కలిపితే లక్షా యాభైనాలుగు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు కోట్ల రూపాయలు. అంటే ఈ లక్షా యాభై నాలుగు వేల

ఎనిమిది వంద డెబ్బైఆరు కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వం కట్టదు వారే కట్టుకుంటారని మీరే మీ బుక్‌లో చెప్పారు. అంటే ఈ ఆరు లక్షల డెబ్బై ఒక్క వెయ్యి ఏడు వందల యాభై ఏడులో అది తీసేస్తే నెట్‌గా ఉండేది ఐదు లక్షల పదహారు వేల ఎనిమిది వందల ఎనభై ఒకటి. ఈ ఐదు లక్షల పదహారు వేల ఎనిమిది వందల ఎనభై ఒకటిలో వచ్చే మూడు నెలలది కలిపి కూడా ఎఫ్‌ఆర్‌బిమ్‌లో మీరు లోన్‌లు పెట్టారు, అది కూడా తీసేస్తే రమారమి ఉండేది కేవలం ఐదు లక్షల కోట్ల రూపాయలు. కానీ మీరు ఏడు లక్షలని, రెండు లక్షల కోట్ల రూపాయలను పెంచి ఈ సభను సభ ద్వారా రాష్ట్రప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. దీని మీద గౌరవనీయులు భట్టిగారు క్లారిఫికేషన్ ఇవ్వాలి.

భట్టి గారు ఎంతసేపటికి మీరు ఏం చేశారని ప్రశ్నించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు మీ ప్రజెంటేషన్‌లో మీరు పెట్టాల్సినవి పెట్టారు సంతోషం. కానీ మన రాష్ట్ర సొంత ఆదాయం ఎట్లా వృద్ధి చెందింది, 2014 వ సంవత్సరంలో ఎంత ఉంది, 2023 సంవత్సరంలో ఎంత ఉంది, దేశంలో మనం ఎక్కడ ఉన్నామని చెప్పి ఉంటే మేము సంతోషించే వాళ్లం. ఇవాళ దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రం అత్యధికంగా సొంత ఆదాయ వనరులలో వృద్ధి రేటు సాధించిన రాష్ట్రంగా నిలిచింది. పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌లో దేశంలో చిన్న రాష్ట్రాలు మినహాయిస్తే మనం నెంబర్‌వన్ స్థానంలో ఉన్నాము పెరిగిన ఆస్తుల గురించి చెప్పే ప్రయత్నం చేయలేదు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎంత పెద్దఎత్తున చేశాం చెప్పలేదు, సృష్టించిన ఆస్తుల విలువ చెప్పే ప్రయత్నం చేయలేదు. పెరిగిన జిఎస్‌డిపి గానీ, డెట్ టు జిఎస్‌డిపి చూపించారు కానీ ఇతర రాష్ట్రాలతో కలిపి చూపించినప్పుడు దేశంలో 22 రాష్ట్రాలు మన కంటే అప్పులు ఎక్కువగా తీసుకున్న విషయాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేశారు. పెరిగిన పంటల ఉత్పత్తి గానీ, ప్రజలకు కల్పించిన వసతులు గానీ మీరు ఎక్కడా కూడాచెప్పే ప్రయత్నం చేయలేదు. మీరేం చేశారని పదే పదే మాట్లాడుతున్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న 47 లక్షల మంది వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతినెల రెండు వేల రూపాయలు ఆసరా పింఛన్లు ఇచ్చి వారిని మేము కాపాడే ప్రయత్నం చేశాం. 69 లక్షల మంది రైతులకు 72 వేల కోట్ల రూపాయల రైతుబంధును ఇచ్చాము. 13 లక్షల యాభై వేల మంది పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా సహాయం అందించావు. రాష్ట్రంలో ఆసుపత్రులు కట్టించాము. 50వేల కోట్లు ఖర్చు పెట్టి రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చే ప్రయత్నం చేశాము. ఇలా చెప్పాలంటే చాలా విషయాలున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- హరీష్‌రావుగారూ, స్పీచ్‌లు వద్దు. క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. గౌరవనీయులు భట్టి గారు బడ్జెటు విషయంలో గ్యాప్‌ఇన్ బడ్జెట్ విషయం చెప్పే ప్రయత్నం చేశారు. మొదటి సంవత్సరం 2014-15లో మన రాష్ట్రం కొత్తగా ఏర్పడింది, అసలు కొత్త రాష్ట్రానికి ఎంత ఆదాయం వస్తుంది, ఎంత వనరులు వస్తాయనే ఒక అంచనా ఉంటుంది కదా? మొదటి సంవత్సరం గ్యాప్ ఉండడం అనేది అత్యంత సహజమైన విషయం. 2016-17 సంవత్సరంలో 93శాతం , 2018-19లో 97శాతం రీచ్ అయ్యాము. తరువాత కరోనా వచ్చి పెద్ద నోట్ల మార్పిడి వచ్చి ఆర్థిక మాంద్యం ఏర్పడి, కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయ నిరాకరణ వల్ల తదుపరి కాలంలో కొంత గ్యాప్ ఉండవచ్చు గానీ అదేదో మొత్తం తప్పుగా సూచించే ప్రయత్నం చేశారు. అదేవిధంగా వారన్నారు కేంద్ర ప్రభుత్వ సంస్థల గురించి. అవి రాష్ట్రానికేమి సంబంధం ? కేంద్రప్రభుత్వం నిధులు పెట్టి కేంద్ర ప్రభుత్వం కట్టిన వాటిని కూడా మేమేదో ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వ రాష్ట్ర నిధులతో చేశామని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు which is totally incorrect. అధ్యక్షా వారు ఇంకొకటి అన్నారు. మీరు సగంలో వదిలి పెట్టిన మిడ్ మానేరు, నెట్టెంపాడు, కల్వకుర్తి, భక్తరామదాసు, ఎల్లంపల్లి, తుమ్మిళ్ల, దేవాదులు ఇవన్నీ మేము పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇచ్చిన విషయం మీరుదాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా ఓవర్ డ్రాఫ్ట్ విషయం గురించి కూడా గౌరవ ఉపముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఓ.డి. అనేది ఏమైనా నేరమా? It is a facility given by the RBI. రాష్ట్రాలకు తవంతవం అవసరాలకు

ఉపయోగించుకోవడానికి ఆర్‌బిఐ ఇచ్చిన ఫెసిలిటీని మనం ఉపయోగించుకున్నాము. నేను భట్టిగారిని ఒక విషయం అడుగుతున్నాను. ఈ సభకు మీరు హామీ ఇస్తారా? మేము భవిష్యత్తులో ఓ.డి.వాడము, ఈ సౌకర్యం మేము ఉపయోగించుకోము, Ways and meansకి మేము డబ్బులు వాడము, ఓ.డి.లోకి రాష్ట్రం వెళ్లదని మాకు ఈ సభ ద్వారా మీరు హామీ ఇస్తారా? అని గౌరవనీయులు భట్టివిక్రమార్కగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, వారు ఇన్ని విషయాలు చెబుతున్నారు కదా, నేను తెలంగాణ రాష్ట్ర బలహీన వర్గాల శాఖ మంత్రిగా మాట్లాడుతున్నాను. గతంలో 2014 వరకు కాంగ్రెస్ ఉమ్మడి ప్రభుత్వంలో స్కాలర్‌షిప్‌ల పేమెంటుకు గ్రీన్ ఛానల్ పేమెంటు అవుతుండేది. అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్ చార్జీలను పేమెంటు ఇచ్చే పరిస్థితి లేదు. మెస్ చార్జీలను పేమెంటు ఇవ్వకపోగా ఇప్పటివరకు పద్దెనిమిది నెలల అద్దె చెల్లించలేదు. అద్దె చెల్లించనందున ఆ బిల్డింగులు ఖాళీ చేసే పరిస్థితి వచ్చింది. హుస్నాబాద్ నియోజకవర్గం గౌరవెల్లి ప్రాజెక్టు గురించి వారు మాట్లాడుతున్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఫౌండేషన్ వేసి 2014 సంవత్సరం వరకు టన్నెల్‌తోపాటుగా బండ్ పూర్తి చేశాము. ఈరోజు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లేదు. ఆనాడు కేసిఆర్ గారు కుర్చీ వేసుకొని కడుతానన్న ప్రాజెక్టు, పది సంవత్సరాల తర్వాత కూడా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లేదు. ఇటీవల గౌరవ మంత్రిగారు రివ్యూ చేశారు కాబట్టి వారికి తెలుసు. పైన పటారం లోన లొటారం అని చెప్పినట్లుగా, నేతి బీరకాయలో నెయ్యి ఎట్లనో ప్రాజెక్టుల విషయంలో వీళ్లు చెబుతున్న మాటలు ఆ విధంగా ఉన్నాయి. ప్రచారం మాత్రం ఆర్భాటంగా దేశమంతా దాటుదది, అడ్వర్టయిజ్‌మెంట్‌లు వేరే రాష్ట్రాలకు పోతవి, కానీ ఇక్కడ జరుగుతున్నది ఇది. బలహీన వర్గాల స్కాలర్‌షిప్‌లకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ వారు ఇవ్వలేదు కాబట్టి దయచేసి నేను మా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, బలహీన వర్గాల విద్యార్థులందరికి గ్రీన్ ఛానెల్‌ను ఓపెన్ చేసి మెస్‌చార్జీల బిల్లు పేమెంటు ఆపకుండా ఉండాలని అందరి తరపున కోరుతున్నాను. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదనే విషయాన్ని మరొక్కసారి చెబుతున్నాను.

7.40 రా. **శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి** :- స్పీకర్ సార్, మా మంత్రిగారు పదే పదే తాను ఇంకా మంత్రే అనుకొని సమర్థించుకున్నట్లు ఇంకా అబద్ధాలతోనే సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఈ సభలో జరిగే చర్చలను తప్పుడు అంశాలను రికార్డులలోకి పంపించిన విషయాన్ని, ఆ రికార్డులన్నింటినీ సరిదిద్దాల్సిన బాధ్యత సభా నాయకుడిగా నా మీద ఉన్నది. వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. అందుకే ఈ రోజు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన గత ప్రభుత్వం టెక్నికల్ శాంక్షన్ ఎంత ఇచ్చారు, పనులు ఎంత పూర్తి చేశారు, పేమెంట్లు ఎంత చెల్లించారనే పూర్తి వివరాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అగ్రిమెంట్ వ్యాల్యూ రూ.1,27,872 కోట్లు, ఇన్ని టెండర్లు పిలిచి ఇప్పటివరకు ఒప్పందాలు చేసుకున్నారు. ఇందులో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.96,876 కోట్ల పనులు పూర్తయ్యాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇందులో రూ.32,076 కోట్లు బడ్జెట్ నుంచి పేమెంట్ చేశారు, రూ.61,616 కోట్లు కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకొచ్చి ఖర్చు పెట్టారు, రెండూ కలిపితే రూ.90,425 కోట్లు ఇప్పటి వరకు పేమెంట్లు జరిగాయి, ఇంకా రూ.3,184 కోట్లు కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డది.

ఇప్పుడు మీ ద్వారా గత ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులను నేను అడగదలచుకున్నాను, మాజీ ముఖ్యమంత్రిగారు, సాగునీటి పారుదల శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయిన వాళ్లు, అసలు కాళేశ్వరం అంచనానే రూ.80,000 కోట్లు అందులో లక్ష కోట్ల రూపాయలు ఎట్లా అవినీతి జరిగిందని అంటారు. లక్ష కోట్ల అవినీతి, లక్ష కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఎందుకు చెప్తామంటే.. లక్షకోట్లు ఖర్చు పెట్టినా లక్ష ఎకరాలకు కూడా కాళేశ్వరం నుంచి నీళ్లు అందలేని వాస్తవాలు మాకు తెలుసు, కాగ్ నివేదిక ఇచ్చింది కాబట్టే, ఆ

ప్రాతిపదికన ప్రజలకు మేము వివరించే ప్రయత్నం చేస్తే అబద్ధాలతో ఈ వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేశారు. ఇప్పుడు నేను సూటిగా అడగుతున్నదేమంటే గతంలో సాగునీటి పారుదల శాఖ, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన వారిని ప్రశ్నిస్తున్నాను, ఇంతసేపు ఉపన్యాసం చెప్పారు కదా.. సత్యహరిశ్చంద్రుడే మరో జన్మ ఎత్తి సభలోకి వచ్చి మాట్లాడుతున్నంత గొప్పగా ప్రవచనాలు చెప్పారు, ఈ లెక్కలు వారి దగ్గర లేవా? ఈ లెక్కలను ఒప్పుకొని, అవును మాజీ ముఖ్యమంత్రిగారు ప్రజలను తప్పుదోవ పట్టించారు, వాస్తవాలు ఇట్లా ఉన్నాయి, కాబట్టి సభ్యులు తెలంగాణ ప్రజలు మమ్మల్ని క్షమిస్తే బాగుంటుందని హుందాగా వారు ముందుకొచ్చి మాట్లాడితే వారి గౌరవం ఎంత పెరిగి ఉండేది.

రెండవది – గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన సంపదను బిఆర్ఎస్ ప్రభుత్వం తనఖా పెట్టి అప్పులు తీసుకువచ్చారు. ఉదాహరణకు ఎక్కువ విషయాలు చెప్పను, ఎక్కువ లోతుకు కూడా వెళ్లను, ఎక్కువ విషయాలను నేను చెప్పదలచుకోలేదు. ఆర్టీసికి సంబంధించి మేము నిర్మించిన జూబ్లీ బస్ స్టాండ్, మేడ్చల్, రాణిగంజ్‌తో సహా ఇతర బస్ డిపోలు, వీటన్నింటినీ కుదువ పెట్టి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు మేము కూడబెట్టి, సంపాదించి వీళ్లకు ఆస్తులను అప్పచెబితే రూ.2,886.95 కోట్ల ఆర్టీసిని గతంలో ఉన్న ఆస్తులను తనఖా పెట్టి అప్పులు తీసుకువచ్చారు.

విద్యుత్ సంస్థలు –2014 కంటే ముందు మేము తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా గత ప్రభుత్వానికి అప్పచెప్పిన ఆస్తులను కుదువపెట్టి TS GENCO రూ.2,100 కోట్లు, NPDCL రూ.2,872 కోట్లు అప్పులు తెచ్చిపెట్టింది. అంటే మేము కష్టపడి సంపాదించి, కూడబెట్టి, మేము కడుపు కట్టుకొని తరతరాలుగా సంపద సృష్టిస్తే విద్యుత్ శాఖలో రూ.4,972 కోట్ల ఆస్తులను ఈ రోజు వాళ్లు తనఖా పెట్టి అప్పులు తెచ్చి ఇంకా మా మీద ఆరోపణలు చేసి, గత పాలకులు గత పాలకులు అని ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ రకమైన చర్చతో ప్రజలను మభ్యపెడతారు.

మూడవది – బిఆర్ఎస్ పార్టీ లెక్కల ప్రకారం కానీ, ప్రభుత్వ అధికారులు ఇచ్చిన లెక్కల ప్రకారం ఇప్పటివరకు తొమ్మిది బడ్జెట్‌లు లెక్కేస్తే బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.14,87,834 కోట్లు, ఖర్చు పెట్టింది రూ.12,24,877 కోట్లు, ఇంకా 2023–24 బడ్జెట్‌కి సంబంధించి ఫైనాన్షియల్ ఇయర్ పూర్తి కాలేదు, దాదాపుగా ఇప్పటికి అందులో రూ.1,48,000 కోట్లు ఖర్చు పెట్టారు. మొత్తం కలిపి రూ.13,72,000 కోట్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేండ్లలో ఖర్చు పెట్టింది. రూ.13,72,000 కోట్లను ఖర్చు పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీద్వారా సూటిగా అడుగుతున్నాను, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు రాలేదు, దళితులకు ఇస్తామన్న మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు? పేద పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తే రూ.4,000 పైచిలుకు కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో ప్రభుత్వం నుంచి ఆర్థికంగా నిధులు విడుదల కాకపోవడంతో ఈ రోజు ఆసుపత్రులు ఆఖరి క్షణాలల్లో ఉన్న పేషంట్లను తీసుకువెళ్లినా రాజీవ్ ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి హాస్టళ్లలో వంటలు వండే వాళ్లకు ఈ రోజు జీత భత్యాలు, ఖర్చులు ఇవ్వలేని పరిస్థితి. మధ్యాహ్నం భోజనం వండే కార్మికులకు జీత భత్యాలు ఇవ్వలేని పరిస్థితి. సచివాలయంలో పని చేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాలు ఇవ్వకపోవడం వల్ల కొత్త ప్రభుత్వం వచ్చిన అదే రోజు సచివాలయంలో వందలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వచ్చి నిరసన తెలిపే పరిస్థితి. బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులకు సరైన వసతులు, నాణ్యమైన భోజనం అందించకపోవడం వల్ల విద్యార్థులు చనిపోవడమే కాకుండా నెలల తరబడి ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మొహం చాటేసింది తప్ప ఏ సందర్భంలో కూడా మేము ఉన్నామని చెప్పలేని పరిస్థితి.

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తారీఖునాడు జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత నుంచి బిఆర్ఎస్

ప్రభుత్వం జీత భత్యాలు ఇవ్వలేని పరిస్థితికి వచ్చింది. నేను మీ పెద్ద కొడుకును, కెసిఆరే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేదోల్లకు, పెద్దోల్లకు, ఆసరా పెన్షను వచ్చే వాళ్లకు పెద్దకొడుకును అన్నారు. ఈ రోజు రెండు నెలలు, మూడు నెలలు కూడా ఆలస్యంగా పెన్షను పేదవాళ్లకు ఇచ్చే పరిస్థితి. ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక దివాళా దిశగా వారు నడిపించారు.

GHMC పరిధిలో లో కాంగ్రెస్ పార్టీ సృష్టించిన 159 కి.మీ ఔటర్ రింగ్ రోడ్డును ఆనాడు కష్టపడి రూ.6,500 కోట్లతో, 6,000 ఎకరాల భూ సేకరణతో ఒక అద్భుతాన్ని, కొన్ని లక్షల కోట్ల రూపాయల ఆస్తిని మేము సృష్టిస్తే రూ.7,300 కోట్లకు ఈ ప్రబుద్ధులు తెగనమ్ముకొని బంగారు గుడ్డు పెట్టే బాతును కోసుకొని తిన్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు డిసెంబర్, జనవరి తరువాత పిలవాల్సిన వైన్ షాపుల టెండర్లను నాలుగు నెలల ముందు పిలిచి, అప్లికేషన్‌కు రూ.50,000/– వసూలు చేసి, రూ.2,500 కోట్ల పేదవాళ్ల సొమ్మును కొల్లగొట్టారు. ఇవ్వాళ నాలుగు నెలల ముందే ఇట్లాంటి పాపాలకు పాల్పడి ఉన్నదంతా తెగనమ్ముకొని, వచ్చేవాడు కనీసం నిలదొక్కుకోడానికి, గౌరవంగా బ్రతకడానికి ఉపయోగం లేకుండా రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసి, ఇంత నిర్వాకం చేసినా మేము సంయమనంతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఈ వాస్తవాలను ప్రజలకు చెప్పడం ద్వారా ఎట్లా మనం ముందుకు వెళదాము, ఇప్పటికైనా మీ ఆలోచన మార్పు రావాలి, మీ విధానం వల్ల తెలంగాణ ప్రజలకు మేలు జరగాలి, మీరు సహకరించండి అని మేము అంటుంటే, పద్నాలుగు లక్షల కోట్లు మేము దిగమింగినం మీరేమి చేశారని మమ్మల్ని అడుగుతారు. మేము ఏం చేశామో ఉప ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు, మీరు ఎన్నికలలో ఇచ్చిన హామీలల్లో ఇంకా మాట్లాడాల్సివస్తే ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఏ నియోజకవర్గానికి అయినా వెళ్దాం పదా.. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి కడతామని అన్నారు, ప్రతి మండలంలో ముప్పై పడకల ఆస్పత్రి నిర్మిస్తామన్నారు, ఇట్లా చెప్పుకుంటూ వెళితే కెజి టు పిజి ఉచిత నిర్బంధ విద్య అని అన్నారు, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ అన్నారు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అన్నారు, ఇంకా ఇంటికో ఉద్యోగం గురించి చెప్పాల్సిన పని లేదు.

తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు ఇదే సభలో చిన్నారెడ్డిగారు, మేమందరం ప్రశ్న అడిగితే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుగారు ఇక్కడే నిలబడి మొట్టమొదటి శాసనసభ సమావేశంలో రాష్ట్ర విభజన సందర్భంగా ఒక లక్షా ఏడు వేల ఉద్యోగాల ఖాళీలు వచ్చాయి, ఇంకో సంవత్సరంలో పరిపాలన సౌలభ్యం సందర్భంగా యాభై వేల ఉద్యోగాలు భర్తీ చేసుకోవాలి, సంవత్సరం తిరిగే వరకు లక్షా యాభై వేల ఉద్యోగాలను భర్తీ చేస్తా అని ఇక్కడ నుంచి ఆనాడు చంద్రశేఖర్‌రావు గారు అన్నారు. వారే నియమించిన పిఆర్‌సి ఛైర్మెన్ బిస్వాల్ IAS గారు ఏం నివేదిక ఇచ్చారు, 1,91,378 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని 2020–21వ సంవత్సరంలో వారు నివేదిక ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు 1,07,000 పైచిలుకు ఉద్యోగ ఖాళీలు ఉంటే ఐదు సంవత్సరాల ప్రయాణం తరువాత ఆరవ సంవత్సరం 1,91,378 ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని మీరు నియమించిన పిఆర్‌సి ఛైర్మెన్ బిస్వాల్ గారు ఇచ్చిన కమిటీతో నివేదిక వచ్చిందంటే మీరు వచ్చాక కొత్త నియామకాలు చేపట్టారా? ఉన్న వాళ్ల ఉద్యోగాలు ఊడిపోయాయా? ఇట్లాంటి విషయాలపై ఇన్ని తప్పులు చేసి, రాష్ట్రాన్ని మొత్తం ఎందుకు పనికి రాకుండా మొత్తం దివాళా తీయించారు. ఇప్పుడు వారు ఏమంటున్నారంటే అయ్యా మేము లోపభూయిష్టంగా పరిపాలన చేశాము, మీరు ఎవ్వరికీ చెప్పకండి మా సిగ్గు పోతది అంటున్నారు, నిజాలు చెబితే వాళ్ల సిగ్గు పోతది బాగానే ఉంది కానీ, ఊరుకుంటే మన ప్రాణం పోయేటట్లు ఉంది. వాళ్ల సిగ్గును కాపాడాల్నా, నాలుగు కోట్ల మంది ప్రజల ప్రాణాలు కాపాడాలా? వాళ్ల ఆస్తులను, హక్కులను కాపాడాలా? ఇట్లా చెప్పుకుంటూ వెళితే ఎన్నో విషయాలు ఉన్నాయి కాబట్టి మీద్వారా మిత్రుడికి సూచన చేస్తున్నాను. భేషజాలకు పోకండి. ఇంటి దగ్గర ఆయన ఉండి టివి లో చూస్తుంటాడు, వెళితే మీకు కొంత ఇబ్బంది ఉంటుంది. వివరణ చెప్పకోలేని మీసమస్యను మేము అర్థం చేసుకుంటాం. కాకపోతే ఈ ప్రభుత్వంలో వెట్టిచాకిరికి విముక్తి కలిగించాం కాబట్టి మీరు

స్వేచ్ఛగా ఉండండి. వెట్టిచాకిరిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధించింది. ఈరోజు మళ్లీ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలనలో వెట్టిచాకిరిని నిషేధించాం. స్వేచ్ఛగా ఇప్పటికైనా నిజాలు ఒప్పుకొని ముందుకు రావలసిందిగా మా మిత్రులకు సూచన చేస్తున్నాను.

7.50 రా. **శ్రీ టి. హరీష్ రావు** :- అధ్యక్షా, దయచేసి ఒక్క విషయం మీరు ఆలోచించండి. నేను ఉదయం మాట్లాడుతుంటే మధ్య, మధ్యలో ముఖ్యమంత్రిగారితో సహా తొమ్మిది మంది మంత్రులు లేచి మాట్లాడితే నేను ఎంత డిస్టర్బ్ అవుతాను? ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్ను మాట్లాడనివ్వకుండా పదే పదే అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు కూడా నేను మాట్లాడుతుంటే రెండు సార్లు ముఖ్యమంత్రిగారు లేచారు, రెండు సార్లు ఉప ముఖ్యమంత్రి గారు లేచారు, అంటే వారు ఒక స్ట్రాటజిక్‌గా ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వొద్దని పదే పదే నేను మాట్లాడటానికి లేవగానే ఒక మంత్రిగారు లేస్తారు, వారికి పది నిమిషాల సమయం ఇస్తారు. వారు కూర్చున్న తరువాత మరలా కొద్ది సేపటికే ఇంకొక మంత్రిగారు లేస్తారు వారికొక పది నిమిషాల సమయం ఇస్తారు, ఇది కరెక్టు కాదు.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, మీరు మాట్లాడుతుంటే మధ్యలో తొమ్మిది మంది మంత్రులు లేచి మాట్లాడినప్పటికీ మీరు రెండు గంటల పది నిమిషాలు మాట్లాడారు.

శ్రీ టి. హరీష్ రావు:-మీరు సభ రికార్డులను బయట పెట్టండి. ఎనిమిది మంది సభ్యులు ఉన్నవాళ్లకు ఎంత సమయం ఇచ్చారు, ఏడుగురు సభ్యులు ఉన్న వాళ్లకు ఎంత సమయం ఇచ్చారు, ఒక్కరు ఉన్న వాళ్లకు ఎంత సమయం ఇచ్చారు, ముప్పై తొమ్మిది మంది ఉన్న వాళ్లకు ఎంత సమయం ఇచ్చారు, మేం మాట్లాడుతుంటే మమ్మల్ని ఎన్నిసార్లు మంత్రులు డిస్టర్బ్ చేశారనేది బయటపెట్టండి.

మిస్టర్ స్పీకర్:-హరీష్‌రావు గారూ, రెండు నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, రెండు నిమిషాలు అనకండి. ముఖ్యమంత్రిగారు పావు గంటసేపు ఇష్టమొచ్చినట్లుగా మా మీద స్వీపింగ్ రిమార్క్స్ చేయొచ్చు, భట్టిగారు ఇష్టమున్నట్లు మాట్లాడొచ్చు, మీరు మా గొంతు ఎందుకు నొక్కుతారండీ?

మిస్టర్ స్పీకర్ :- హరీష్‌రావు గారూ, వారు లీడర్ ఆఫ్ ద హౌస్. కేసీఆర్ గారు సభకు వస్తే వారికి కూడా ఎంత సమయం అంటే అంత సమయం ఇస్తాము. కానీ మీరు ఆ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు.

SRI T. HARISH RAO:- I am talking on behalf of my party. మా పార్టీ పక్షాన నేను మాట్లాడినప్పుడు నాకు సమయం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, మీరు క్లారిఫికేషనే మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా,గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని సభలో పొద్దుటి నుంచి చూస్తున్నాను, నిన్న, మొన్న కూడా చూశాను. వారు ఇంకా సభా నాయకుడిగా కాకుండా ఒక ప్రతిపక్షంలో మాట్లాడినట్లు, గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడిగా మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. సర్కాస్టిక్‌గా మాట్లాడటం వారు మానేసి విషయం మీద మాట్లాడితే మేం ఎంతసేపైనా మాట్లాడతాం. పదే పదే మా మీద సర్కాస్టిక్ కామెంట్లు మానేయాలని నేను కోరుతున్నాను. నిజంగా వారు మంచిగ చేస్తే మేం వారికి సహకరిస్తాం, వాళ్ల మేనిఫెస్టో అమలు చెయ్యమనండి మేం సంపూర్ణంగా సహకరిస్తాం, వాళ్లను మంచి పనులు చెయ్యమనండి మేం సహకరిస్తాం.

ఇవ్వాళ కాళేశ్వరం మీద మళ్లీ వారు మాట్లాడారు. మేం కాళేశ్వరం గురించి గతంలో అన్నదేమంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు 80 నుంచి 83వేల కోట్ల రూపాయలు ఖర్చయితే వీళ్ల నాయకుడు రాహుల్‌గాంధీ గారు లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తప్పుదోవ పట్టించారని మేం మాట్లాడటం జరిగింది. కానీ ఈరోజు ముఖ్యమంత్రి గారు మళ్లీ అదే విషయాన్ని వారు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. నాకు తెలిసి

కాళేశ్వరంలో 2వ టిఎంసిని కూడా కలిపి 90వేల కోట్ల రూపాయలు ఖర్చు అయిందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అయినా లక్ష కోట్ల రూపాయలు కాలేదు కదా? అంటే మేం చెప్పిందే నిజం, ఇవ్వాళ ఈ సభను, రాష్ట్రప్రజలను తప్పుదోవ పట్టించింది కాంగ్రెస్ పార్టీ అనేది మరొకసారి వారే చెప్పకనే చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రెండవది - విద్యుత్తు సంస్థల విషయంలో మేమేదో అప్పులు తెచ్చామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 2014వ సంవత్సరంలో ఈ రాష్ట్రాన్ని మాకు అప్పజెప్పినప్పుడు విద్యుత్తు సంస్థల ఆస్తుల విలువ 44వేల 438 కోట్ల రూపాయలైతే ఈరోజు మా ప్రభుత్వం క్రియేట్ చేసిన ఆస్తుల విలువ లక్ష ముప్పై ఏడు వేల 571 కోట్ల రూపాయల విలువ కలిగిన ఆస్తులను ఇవ్వాళ మేం వాళ్లకు అప్పగించాం. చివరగా ఆర్టీసి విషయంలో ఆర్టీసి కొత్త బస్సులు కొనుక్కోవడానికో, సంస్థను బలోపేతం చేయడానికో మేం గ్యారంటీ ఇచ్చాం తప్ప ఆ డబ్బులేదో రాష్ట్రప్రభుత్వం వాడలేదు. నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ మేం నిర్ణయం తీసుకున్నాం కాబట్టి దయచేసి ఆ డేట్ ఆఫ్ అపాయింట్‌మెంటు తేదీని డిసైడ్ చేసి కొత్త సంవత్సరంలో ఆర్టిసి ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా వేతనాలు చెల్లించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను.

ఇవ్వాళ భట్టి గారు చెప్పిన అంశాలకు సంబంధించి గాని ఇతర అంశాలకు సంబంధించి గాని నేను చివరగా ప్రభుత్వానికి చేసే అప్పీల్ ఏమిటంటే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విషయాలు చెప్పొద్దని అనలేదు, మీరు ఏ విషయమైనా చెప్పండి, ఎన్ని వైట్ పేపర్లైనా పెట్టండి, ఎన్ని రోజులు చర్చ పెట్టినా మేం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం, మంచి పని చేస్తే సహకరించడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. మేం చెప్పే ప్రయత్నం ఏమిటంటే మనకు ముఖ్యంగా పదవుల కంటే ఈ వ్యవస్థలు చాలా ముఖ్యం. రాజకీయాలకంటే రాష్ట్రం ముఖ్యం, ప్రజల ప్రయోజనాలు ముఖ్యం, రాష్ట్ర భవిష్యత్తును దెబ్బతీసే విధంగా మీరు ....

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, ఈరోజు గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు విడుదల చేసిన శ్వేత పత్రానికి సంబంధించి వారు ఏ రకంగా డిఫెండ్ చేసుకున్నప్పటికీ ఈరోజు శ్వేత పత్రం ఇవ్వాల్సి ఉండెనా లేదా అనే లోతుకు వెళ్లకుండా అంటే అది ఆల్‌రెడీ టేబుల్ అయింది కాబట్టి దానిమీద ఇంక చర్చ అవసరం లేదు. మనం ఏ రకంగా ముందుకెళ్లాలనేదే చాలా ముఖ్యమైన అంశం. ఈరోజు రాష్ట్రం పూర్తిగా ధ్వంసమైందనేది నిజం, అది ఎవరైనా ఒప్పుకోవాల్సిన అవసరమున్నది. ఇది వాస్తవం . ఈ రాష్ట్రం దాదాపు ఏడు లక్షల కోట్ల రూపాయలో, ఎన్ని లక్షల కోట్ల రూపాయలైనా ఈ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు ఉన్న అప్పులకు ఇప్పుడున్న అప్పులకు దాదాపు పది రెట్లు. ఆ రకంగా అదే ప్రపోర్షనేట్‌గా రెవెన్యూ పెంచుకున్నామా, అదే ప్రపోర్షనేట్‌గా ఆస్తులు పెంచుకున్నామా అనే దానికి కూడా వారు సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. ఈరోజు యావత్ తెలంగాణ ప్రజలకు తెలిసిపోయింది. ఈరోజు జరిగినటువంటి ధ్వంసాన్ని ఏ రకంగా పునర్‌నిర్మాణం చేసుకోవాల్సిన అవసరమున్నదో, ఏ రకంగా పునర్‌నిర్మాణం చేస్తారనేది ముఖ్యమంత్రిగారు ఈ సభ ద్వారా రాష్ట్రప్రజలకు చెప్పాల్సిన అవసరమున్నది. కేవలం ఈ రాష్ట్రం ధ్వంసమైంది, అప్పులపాలైంది, అప్పుల ఊబిలో మేమున్నాం అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తే భారతీయ జనతా పార్టీ ఊరుకునే సమస్యనే లేదు.

ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పదే పదే సంక్షేమ కార్యక్రమాల విషయంలో కేవలం ఇందిరమ్మ ఇండ్ల గురించి, ప్లాట్ల గురించే మాట్లాడుతున్నారు. ఇంకా చాలా అంశాలు కూడా వారు మాట్లాడాల్సి ఉన్నాయి. అవన్నీ కలిపి మాట్లాడితే బాగుండేది. వాటిన్నింటికి కావలసిన రెవెన్యూ రిసోర్సెస్‌ను కూడా ఏ రకంగా జమ చేస్తారనేది సభకు, సభ ద్వారా ప్రజలకు చెప్పాల్సిన అవసరమున్నది. భట్టి గారు మాట్లాడితే ఇందిరమ్మ ఇండ్లగురించి, ప్లాట్ల గురించి మాత్రమే చర్చిస్తున్నారు.

అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ పదే, పదే కేవలం ఇందిరమ్మ ఇండ్ల గురించి, ప్లాట్ల గురించే

8.00 మాట్లాడుతున్నారు. ఇంకా చాలా అంశాలున్నాయి, వాటన్నింటి గురించి కూడా కలిపి మాట్లాడితే బాగుండేది. వాటన్నింటికి కావలసిన రెవెన్యూ రిసోర్సెస్‌ని ఏరకంగా సమకూర్చుకుంటారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. నిన్న, ఈరోజు కూడా కేవలం ఇందిరమ్మ ఇండ్ల మీదనే వారు కాన్సన్‌ట్రేషన్ చేస్తున్నారు. చాలా సంతోషం, ఇందిరమ్మ ఇండ్లు అవసరమే. ఇందిరమ్మ ఇండ్లు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ, నిరుద్యోగ భృతి గురించి కూడా ఆలోచించాలి. ఈరోజు 35 లక్షల మంది నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కొరకు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోగ్యశ్రీ విషయం మరియు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్స్ గురించి మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు కాబట్టి, వారు రైతు రుణమాఫీ చేయలేదు కాబట్టి, మేము కూడా ఆ బాటలో నడుస్తామని దయచేసి చేయవద్దని నేను మీద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని, వారు ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లు వేసి పదవులు ఇచ్చి, అధికారం ఇచ్చారు. కాబట్టి, ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఖచ్చితంగా వారిమీద ఉన్నది. ప్రభుత్వం ఏదైతే శ్వేతపత్రం విడుదల చేశారో, అందులో పెట్టిన చాలా అంశాల్లో గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్యలో కొంత నంబర్స్‌లో తేడా ఉన్నప్పటికీ, ఆరు లక్షల యాభై వేలా? ఏడు లక్షలా? అనేది పక్కకు పెడితే, ఏడు లక్షల కోట్లు అప్పు అనేది వాస్తవం అధ్యక్షా. ఈ ఏడు లక్షల అప్పులను ఏరకంగా తీరుస్తారు? రూ.90,000కోట్లు అని వారు, లక్షకోట్లు అని వీరు కాళేశ్వరం మీద మాట్లాడుతున్నారు. అది రూ.90,000కోట్లా? లక్ష కోట్లా? అక్కడ మాత్రం ప్రజా ధనం దుర్వినియోగం అయిన మాటా వాస్తవమా, కాదా? ఇన్ని వేల కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయినప్పుడు దానిమీద ప్రభుత్వం సిబిఐ ఎంక్వయిరీ వేస్తారా? సిట్టింగ్ జడ్జిచే ఎంక్వయిరీ వేస్తారా? ఖచ్చితంగా గౌరవ ముఖ్యమంత్రి గారు దానిమీద ముందుకు నడవాలి. మేము వారికి బాసటగా ఉంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సాంబశివ రావు గారు మీరు మాట్లాడండి. కేవలం క్లారిఫికేషన్స్ మాత్రమే.

శ్రీ కూనంనేని సాంబశివ రావు :- అధ్యక్షా, ఆర్‌టిసి అంశం ప్రస్తావనకు వచ్చింది. ఆర్టీసీకి సంబంధించిన ఆస్తులన్నీ కూడా చాలాచోట్ల తాకట్టు పెట్టబడ్డాయి. ఆర్టీసీ బస్ స్టేషన్స్‌కి సంబంధించిన స్థలాలను కూడా అమ్ముతున్నారు. అలాగే సమ్మె చేసే అవకాశమే లేకుండా ఆర్టిసి కార్మికుల యూనియన్లనే రద్దు చేయడం జరిగింది. వారికి ఇస్తామన్న పిఆర్‌సి కూడా ఇవ్వలేదు.

అలాగే జెన్‌కోలో ఆర్టిజన్స్ లాంటి వారు కొన్ని వేల మంది అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. సింగరేణి లాంటి ప్రాంతాల్లో పర్మనెంట్‌గా పనిచేసే వాళ్లు ఎంతమంది ఉన్నారో, దాదాపు అంతే మంది కాంట్రాక్ట్ వర్కర్స్ కూడా ఉన్నారు. వీటన్నింటినీ, అప్పుడు జరిగినటువంటి లోపాల్ని ఈ ప్రభుత్వం సరిదిద్దగలదని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, శ్వేతపత్రం మీద చాలా వివరంగా తెలియజేయడం జరిగింది. అయినా గానీ, గౌరవ సభ్యులు హరీష్ రావు గారికి ఇంకా కొన్ని క్లారిఫికేషన్స్ కావాలని అడిగారు. ఎఫ్‌ఆర్‌బిఎం లిమిట్స్‌లో రాష్ట్రం తీసుకున్న అప్పులు ఎన్ని? కార్పొరేషన్స్ ద్వారా తీసుకున్న అప్పులెన్ని? ఇంకా కొన్ని కార్పొరేషన్స్ వారు అప్పులు తీసుకుంటే, ప్రభుత్వాలు గ్యారంటీ ఇచ్చి కార్పొరేషన్స్ చెల్లించకపోతే ప్రభుత్వం చెల్లించేవి ఎన్ని? ఇంకా కొన్ని కార్పొరేషన్స్ వారు, వారే అప్పులు తీసుకొని వారే చెల్లించేవి ఎన్ని? వీటన్నింటికీ అప్పు ఎక్కడ తీసుకున్నా, ప్రభుత్వం తీసుకున్నట్లే అధ్యక్షా. అప్పు తీసుకున్నామా, లేదా అనేదే ముఖ్యం. అధ్యక్షా, అప్పు తీసుకున్నామా, లేదా?

ప్రభుత్వమే డైరెక్ట్‌గా లోన్ తీసుకుంటే, ప్రభుత్వమే చెల్లిస్తుంది. కార్పొరేషన్స్ లోన్ తీసుకొని ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం ఓనర్‌షిప్స్‌తో ఉన్న

కార్పొరేషన్స్ లోన్స్ తీసుకుంటే ఓనర్ ప్రభుత్వమే కాబట్టి, కార్పొరేషన్ కట్టినా ప్రభుత్వమే చెల్లించినట్లు. ఎట్లా చేసినా, ఏమి చేసినా అంతిమంగా చెల్లించేది ప్రభుత్వమే. ఏదో వెసులుబాటు కోసం ఎఫ్ఆర్‌బిఎం లోంచి బయటకు వచ్చి ఏదోరకంగా మేనేజ్ చేద్దాం, అది చేద్దాం, ఇది చేద్దామని రక, రకాల మాయ చేసి తీసుకున్నారు. కానీ, వాస్తవం ఏమిటంటే మొత్తం కలిపి తీసుకున్న అప్పులు రూ.6,71,757కోట్లు. రమారమి రూ.7లక్షల కోట్లు. ప్రతి కుటుంబంపై రూ.7కోట్ల అప్పు భారం. ఇది వాస్తవమే కదా.

అప్పు అప్పే కదా, తీసుకున్నావా, లేదా? ప్రభుత్వమైనా, కార్పొరేషనైనా ఏదో ఒకటి. రూ.7 లక్షల కోట్లు అప్పు చేశామని హరీష్ రావు గారు ఒప్పుకుంటున్నారు. దానికి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రెవెన్యూ ఆదాయం బాగా వస్తుంది, రెవెన్యూ రిసీట్స్ బాగా పెరిగాయని వారు ఇంకో మాట కూడా చెప్పారు. జిఎస్‌డిపి కూడా బాగా పెరిగిందని చెప్పారు. రెవెన్యూ బాగా పెరిగితే, జిఎస్‌డిపి బాగా పెరిగితే, ఆదాయం బాగా పెరిగితే అప్పులు తగ్గాలి. ఆదాయం అద్భుతంగా పెరుగుతుంటే, అప్పులు తగ్గాలి, అప్పులు ఎక్కువ చేసుకోరు. అప్పులు ఎప్పుడు చేస్తారు? వారికి ఆదాయం రానప్పుడు అప్పులు ఎక్కువ చేస్తారు. ఒక పక్కనేమో ఆదాయం విపరీతంగా పెరుగుతుందని చెబుతారు, జిఎస్‌డిపి పెరుగుతుందని అంటారు, మరోపక్క అప్పులు మాత్రం ఏడు లక్షల కోట్లు చేశారు.

మాకు రెవెన్యూ రిసీట్స్ ఇంత పెరిగింది, జిఎస్‌డిపి ఇంత పెరిగింది. దాని గురించి చెప్పట్లేదని అంటున్నారు వారు. అలాంటప్పుడు, అంత బాగా పెరిగినప్పుడు OD ఎందుకు తీసుకున్నారు? ఆర్‌బిఐ నుండి ఓ.డి. ఎందుకు తీసుకున్నారు వారు. ఓ.డి. అంటే ఏమిటీ? నేను పూర్తిగా చెప్పితే బాగుండదు. రాష్ట్రప్రయోజనాలు దెబ్బతింటాయి కాబట్టి, రాష్ట్ర ఇమేజ్ భారతదేశంలో బయట పడకూడదు కాబట్టి, నేను పూర్తిగా లోతుగా వెళ్లి చెప్పడం లేదు. ఓ.డి. అంటే ఏమిటీ? దివాళా తీయడం, bankrupt కావడం. ఈ పరిస్థితికి తీసుకువచ్చారు వారు. ఇంకా మళ్లీ మరొకసారి సమాధానం చెప్పండి అని అడుగుతున్నారు. ఒక్కసారి చెప్పడానికే బాధగా ఉంది నాకు. రెండవసారి చెబితే ఇంకా బాధగా ఉంటుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు వచ్చారు, మసిబూసి మారేడుకాయ చేశారని అన్నారు. రాహుల్ గాంధీ వచ్చారు, లక్ష కోట్లు అవినీతి జరిగిందన్నారని వారన్నారు. రాహుల్ గాంధీ గారు కూడా లక్ష కోట్లని అంటున్నారని అన్నారు. ఇంకో 2 టిఎంసిలది కలిపి చెబుతున్నారు. అంత లేదు, అక్కడ జరిగింది అంతా కలిపితే కూడా రూ.97,000కోట్లే కదా అని అంటున్నారు. నిజమే లక్షకోట్లు కాదు. రూ.97,000కోట్లు అవినీతి జరిగిందని ఒప్పుకుంటున్నారు కదా.

మీరే అన్నారు కదండీ రూ. 97,000 కోట్లని.

టెక్నికల్ శాంక్షన్ రూ.1,27,872 కోట్లు, తరువాత రూ.96,876 కోట్లు, బడ్జెట్‌లో ఇచ్చింది రూ.32,076 కోట్లు, లోన్స్ 8.10 రూ.61,616 కోట్లు, పెండింగ్ బిల్స్ రూ.3,124 కోట్లు మొత్తం కలిపితే మీరు అన్నదే రూ.97,000 కోట్లు. చాల సంతోషం. కనీసం ఇప్పటికైనా కాళేశ్వరం పేరుమీద రూ.97,000 కోట్లు ఈ రాష్ట్రప్రభుత్వ సంపద దుర్వినియోగం అయిపోయిందని కనీసం ఇప్పటికైనా ఒప్పుకున్నారు. చాలా సంతోషం.

ఇంకోమాట అన్నారు., మీరు వేస్ అండ్ మీన్స్‌కి పోకుండా ఉంటారా అన్నారు. ఏం మాటిచ్చాం? మీ దెబ్బకి మాటిచ్చేటట్టు ఉందా? మొత్తం రాష్ట్రాన్ని ఖతం చేసి మాటిస్తారా అంటే, yes, 2014వ సంవత్సరంలో .. మేము మాత్రం మీలాగా చేయం. చాలా ఆర్థిక క్రమశిక్షణతో ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కిస్తాం, అభివృద్ధి పథంలోకి నడిపిస్తాం. ఆ అభివృద్ధితో ఆస్తులు సృష్టించి వాటి ద్వారా వచ్చే సంపదతో సంక్షేమ కార్యక్రమాలు కూడా చేస్తాం. రెండింటిని కలగలిపి ముందుకు తీసుకుపోతాం. అంతే తప్ప మీలాగ చేయం.

మిత్రుడు ఇంకోమాట అన్నారు. మీరు అసలు మాకు మాట్లాడటానికే అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. హరీష్‌రావు గారు నేను చెపుతున్నాను. మీరు ఎప్పుడు మాట్లాడతాం అంటే అప్పుడు అవకాశం ఇస్తాం...

శ్రీ టి. హరీష్ రావు :- సార్ మైక్ ఇవ్వండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- ఒక్క నిమిషం. హరీష్‌రావు గారు ఒక్క నిమిషం. ఈ సభే కాదు అధ్యక్షా, ఈ ప్రభుత్వం మాటలు ప్రజలందరూ వినాలని మేము చాలా స్పష్టంగా నిర్ణయం తీసుకున్నాము. దాని కొరకు మేము ప్రజావాణి అని కూడా పెట్టాం. చివరికి సభ లేకపోతే మమ్మల్ని కలవడానికి అవకాశం లేకపోతే ప్రజావాణి ఓపెన్‌గా ఉంటది. ప్రజలే కాదు అందరం కలిసి కూర్చుని మాట్లాడుకోవచ్చు. ఎప్పుడంటే అప్పుడు కలవచ్చు. మా ద్వారాలు ఎప్పుడూ తెరిచే వుంటాయి. మేము ద్వారాలు మూసి ఉంచము. 24 గంటలు తెరిచే వుంటాయి. ఎప్పుడైనా ఎక్కడికైనా రావచ్చు, కలవచ్చు. వంద శాతం కలుస్తాం.

శ్రీ టి. హరీష్ రావు :- ప్రజావాణిలో మమ్మల్ని రమ్మన్నందుకు చాలా ధన్యవాదాలు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- మిమ్మల్ని కాదు, అందరినీ కలుస్తామని చెప్పాము. మహేశ్వర రెడ్డి గారు చెప్పిన సలహాలను కూడా తీసుకుంటాము అధ్యక్షా. తప్పనిసరిగా మీరు ఎప్పుడు సలహాలు చెప్పినా, ప్రభుత్వానికి ప్రజలకు పనికి వచ్చేది ఏమి చెప్పినా తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పే సలహాలను తీసుకుంటాము. మాకేం భేషజాలు లేవు. మేము ప్రతిపక్షాలను గౌరవిస్తాం. ప్రతిపక్షాలు ఉంటేనే ప్రజాస్వామ్యం ఉన్నట్టు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకపోతే మేము బ్రతకలేము. ప్రజాస్వామ్యం కావాలని కోరుకుంటున్నాము. కాబట్టి వంద శాతం మీరు చెప్పే మాటలను మేము గౌరవిస్తాం.

నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని అడిగారు. మేము నిరుద్యోగ భృతి గురించి ఆరు గ్యారెంటీలలో చెప్పలేదు. మేము ఉద్యోగాలు ఇస్తామని చెప్పాము. మీరు కావాలంటే మరొకసారి వెరిఫై చేసుకుని మాట్లాడండి. అట్లాగే ఈ ఏడు లక్షల కోట్ల అప్పుల భారం తీసుకోవడం కోసం మీ సలహాలు, సూచనలు కూడా కావాలి.

మిత్రులు సాంబశివరావు గారు కూడా ఆర్.టి.సి కార్మికుల గురించి, మిగతా కార్మికుల గురించి చెప్పారు. తప్పనిసరిగా కార్మికులు, కర్షకులు, పేదవాళ్ళు, మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు అందరి గురించి ఈ ప్రభుత్వం సహేతుకంగా మంచి మనసుతో వారి సమస్యలు పరిష్కారం చేయడం కోసం ఆలోచిస్తుంది. మా ఆర్థిక పరిస్థితుల ద్వారా మేము సంపాదించేది, సాధించేది, సమకూర్చేది అంతా ప్రజలకే పంచుతాం. అంతిమంగా ప్రజలకే పంచుతాం. ఈ సంపద, ఈ వనరులు అన్నీ ప్రజలకే అంకితం, ప్రజలకే పంచుతాం, ఇది ప్రజల ప్రభుత్వం. నమస్కారం.

MR SPEAKER :- Now, the House is adjourned to meet at 11.00 a.m. on Thursday, the 21st December, 2023.

(The House then adjourned at 8.15 p.m. to meet again at 11 a.m. on Thursday, the 21st December, 2023.)

* * * * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."